A-000477

సంపుటము - III
నంబరు - 1

26, ఫిబ్రవరి 1997,
బుధవారం.
(శక సం. 1918,
ఫాల్గుణం - 7)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

ఆదివారం సంచిక

విషయసూచిక

		పేజి నెం.
1.	ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు.	1
2.	సభాసమక్షములో ఉంచిన పత్రము.	23
3.	1997-98 సంవత్సరమునకు బడ్జెట్ (ఆదాయ, వ్యయపట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన (మొదటి రోజు) :	23
	1. అభ్యర్థన నెం. V రెవెన్యూ మరియు జిల్లా పరిపాలన	
	2. అభ్యర్థన నెం. VI స్టాంపులు, రిజిస్ట్రేషన్	
	3. అభ్యర్థన నెం. XXVIII సహాయ, పునరావాసం	
	4. అభ్యర్థన నెం. XXIX ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు సహాయం	
	5. అభ్యర్థన నెం. VIII వాణిజ్య పన్నులు	
	6. అభ్యర్థన నెం. XLVI సర్వేలు, గణాంకాలు	
	7. అభ్యర్థన నెం. XXX దేవాదాయ, ధర్మాదాయశాఖ	
	8. అభ్యర్థన నెం. VII ఆబ్కారీ పరిపాలన	

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము
హైద్రాబాదునందు ముద్రించబడినది.
1997

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉపసభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీమతి వై సీతాదేవి
	:	శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
	:	శ్రీమతి కె. ప్రతిభాభారతి
	:	శ్రీ కర్రా సుబ్బారెడ్డి
	:	శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
	:	శ్రీ డి రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి. సుబ్బారావు
	:	శ్రీ ఎస్.డి. కమాలాకర్
	:	శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు
	:	శ్రీ కె తుల్జానంద సింగ్
	:	శ్రీ అహమద్ అతావుల్లా
	:	శ్రీమతి టి అంజనిబాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
	:	శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
	:	శ్రీ ఖాజా మొయినుద్దీన్
	:	శ్రీ ఆర్. భాస్కరన్
	:	శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి
	:	శ్రీ ఆర్ అంజయ్య
	:	శ్రీ సయ్యద్ అహమద్
	:	శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
	:	శ్రీమతి పి: జయకుమారి
	:	శ్రీమతి ఇందిరాగాంధి
	:	శ్రీ పి. కాశిరాజు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ వి. లక్ష్మీనారాయణ

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

Mr. Speaker :- Q.No. 3599 is postponed at the request of the Member. Now. Q.No. 3596.

PARKING FACILITIES AT FUNCTION HALLS

102 -

*3596 - Q. **Sarvasri M. Kodanda Reddy (Mushirabad), M. Sashidhar Reddy (Sanath Nagar), D. Nagendar (Asifnagar) E. Pratap Reddy (Athmakur) and N. Varadarajula Reddy (Proddutur)** :- Will the Minister for Minicipal Administration be pleased to state :

(a) whether the Government are aware that most of the function halls in the twin cities are not having parking facilities and the guests attending the functions are parkng their vehicles on the roads causing obstructions to the traffic; and

(b) whether the Government will permit only such function halls which have parking facilities?

Minister for Municipal Administration (Sri. B. Satyanarayana Murthy) :- (a) Yes, Sir.

(b) In case of new construction of Function Halls, parking space as per Zoning Regualtions is being ensured before approval of Building plans. In future also this will be ensured.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, జంట నగరాలలో మేరేజ్ హాల్స్ కాని, ఫంక్షన్ హాల్స్ కాని చాలా వచ్చాయి. విచ్చలవిడిగా వున్నాయి. మ్యారేజ్ హాల్ కాని, ఫంక్షన్ హాల్ కాని వుండాలి కాని మినిస్టర్ గారు ఏమన్నారంటే "కొత్తగా" నిర్మించబోయే ఫంక్షన్ హాల్స్‌కు భవన నిర్మాణ ప్లాన్స్ ఆమోదించే ముందు వాటిని పరిశీలన చేసి పర్మిషన్ ఇస్తాము అని

అన్నారు. మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్ వీటి రెండింటిని దృష్టిలో ఉంచుకుని ఫంక్షన్ హాల్స్‌కు పర్మిషన్ ఇవ్వాలి మీరు కూడా మ్యారేజ్‌కు వెళ్లే ఉంటారు. ఒక్కొక్క రోడ్‌లో నాలుగైదు ఫంక్షన్ హాల్స్ ఉంటాయి. రోడ్లపైన పార్కింగ్ చేయడం వల్ల మనం మ్యారేజ్‌కు వెళ్లవలసిన చోటకు వెళ్లకుండా అక్కడే ఆగిపోయే పరిస్థితులు వచ్చాయి. తమ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను మీ జవాబులో "క్రొత్తగా వచ్చేవి" అన్నారు ఇంత వరకూ మ్యారేజ్ హాల్ క్రింద వాడుకుంటున్న వాటి గురించి ఆలోచించి వాటిని రెగ్యులరైజ్ చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకుంటారా? పార్కింగ్ లేని ఫంక్షన్ హాల్స్‌కు మీరు ఏ విధంగా అనుమతిని ఇస్తారు? ఇంత వరకు వచ్చిన వాటి గురించి జవాబు చెప్పాలి. క్రొత్తగా రావడానికి స్థలాలు కూడా లేవు. అందువల్ల ఇదివరకే వచ్చిన వాటి గురించి ఏ నిర్ణయం తీసుకుంటారు?

శ్రీ చి. సత్యనారాయణ మూర్తి :- అధ్యక్షా, కోదండరెడ్డిగారు చెప్పిన మాట వాస్తవం. హైదరాబాదునగరం మొత్తం మీద 147 ఫంక్షన్ హాల్స్ ఉన్నాయి. అందులో మనం ఏదైతే మునిసిపల్ కార్పొరేషన్ జోనల్ రెగ్యులేషన్స్ పెట్టామో. ఆ ప్రాతిపదికన కట్టిన బిల్డింగ్స్ 8 వున్నాయి. ఆ 147లో మనకు అనుకూలంగా ఒక నిర్దిష్టమైన విధానాన్ని అవలంభిస్తున్నారా అని అడిగారు. దానికి నిర్దిష్టమైన పద్ధతిని మునిసిపల్ కార్పొరేషన్ నిర్దేశించింది. 1000 స్క్వేర్ యార్డ్ ఉన్నఫంక్షన్ హాల్స్‌కు కార్లకు 660 స్క్వేర్ మీటర్లు, స్కూటర్లకు 300 స్క్వేర్ మీటర్లు - 20 కార్లకు, 3 స్కూటర్లకు, 4 సైకిల్స్‌కు మొత్తం 3.3., 10.2. 25 శాతం లెక్కన ఒక సిస్టమ్ అడాప్ట్ చేయగలుగుతున్నాము. 20 మీటర్ల ఏరియా వున్నట్లయితే. దానికి 30 సీట్స్ కెపాసిటీ - ఆయా ఫంక్షన్ హాల్స్ కెపాసిటీని బట్టి అనుమతినివ్వాలనే పద్ధతి వుంది. ఎప్పటినుండో వున్న రెసిడెన్షియల్ బిల్డింగులు, కమర్షియల్ బిల్డింగులు ఇతర భవనాలను ఫంక్షన్ హాల్స్‌గా మార్చారు. మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా ఈ 147 ఫంక్షన్ హాల్స్‌లో ఏవైతే ట్రాఫిక్‌కు, జోనల్ రెగ్యులేషన్స్‌కు అనుకూలంగా లేవో, వాటిని పరిశీలించి. అవసరమైన చర్య. గౌరవసభ్యులు చేసినసూచనల మేరకు తీసుకునే అవకాశం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :- ఈ ఫంక్షన్‌హాల్స్‌కు అసలు పార్కింగ్ స్థలం లేకుండా అనుమతినివ్వడం ఆగుతుందా? మీరు అడిగిన ప్రశ్నను చూడండి అందులో 'అవునండీ' అని సమాధానమిచ్చారు. పార్కింగ్ సౌకర్యాలు ఉన్నటువంటి వాటికి మాత్రమే ప్రభుత్వం పర్మిషన్ ఇస్తుందా? ఎంత కాలం నుంచి ఫంక్షన్ హాల్స్ నడుస్తున్నాయి? ఎప్పుడు వాటికి మీరు అనుమతినిచ్చారు? ఆ అనుమతినిచ్చిన వాటిని అపు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? అన్ని సౌకార్యలు లేకుండా ఉన్న వాటిని ప్రభుత్వం ఆపుచేయడానికి ప్రయత్నం చేస్తుందా? ఎంతకాలం క్రితం పర్మిషన్ ఇవ్వబడింది? ఏ సంవత్సరంలో పర్మిషన్ ఇచ్చారు?

శ్రీ చి. సత్యనారాయణ మూర్తి :- నాకు తెలిసినంత వరకూ చాలా కాలం నుంచి పాత బిల్డింగ్స్‌కి ఫంక్షన్ హాల్స్‌గా కొనసాగుతున్నాయి. క్రొత్తగా ఇచ్చే వాటికి మాత్రమే జోనల్స్ రెగ్యులేషన్స్ అమలు జరిపే విధంగా ఆలోచిస్తున్నాం. పాతభవనాల విషయంలో ఏమి చేయాలనేది ప్రభుత్వం పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటుంది. గౌరవసభ్యుల ఆందోళనను అర్థం చేసుకున్నాము. ట్రాఫిక్ సమస్యకు సంబంధించి అక్కడ పనిచేసే ఉద్యోగులకు ఒక

సిస్టమ్ పెట్టారు. దానిపై కొన్ని కోర్టు అభ్యంతరాలున్నాయి ట్రాఫిక్ ఇబ్బంది వున్న ఫంక్షన్ హాల్స్ విషయంలో ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మేము అడిగిన దానికి జవాబు చెబుతూ, 147 ఫంక్షన్ హాల్స్ జంటనగరాలలో పని చేస్తున్నాయన్ని చెప్పారు ఈ ఇన్‌ఫర్మేషన్ మీకు అధికారులు ఇచ్చారా, లేకపోతే మీరే కలెక్ట్ చేసుకోగలిగారా? ఎందుకంటే, మా నియోజకవర్గంలో సుమారు 100 ఫంక్షన్ హాల్స్ వున్నాయి. అందులో పాత భవనాలు డిలాపిడేటెడ్ కండిషన్‌లో వున్నవి కూడా పనిచేస్తున్నాయి. మొన్ననే మనం మధ్యప్రదేశ్‌లో జరిగిన సంఘటనను చూశాము. అటువంటి అవాంఛనీయ సంఘటనలు ఏమీ జరగకుండా పాత ఫంక్షన్ హాల్స్ విషయమై మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారు? ఇంక రెండో విషయం, ఈ ఫంక్షన్ హాల్స్ ద్వారా మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎంత ఆదాయం వస్తుంది? చట్టప్రకారం వారు చేస్తున్నారా? చట్ట వ్యతిరేకంగా చేస్తున్నారా, అక్కడ పార్కింగ్‌తో పాటు ప్రతి ఫంక్షన్ హాల్‌లో వాటర్ ఫెసిలిటీ కాని, లెట్రిన్స్ కాని, ఇంకా ఇతర ఫెసిలిటీస్ కూడా వుండాలి అప్పుడే అతిధులకు అన్ని సదుపాయాలు వుండే అవకాశం వుంటుంది. ప్రత్యేకంగా కొన్ని ఫంక్షన్ హాల్స్‌కు మెయిన్ రోడ్లు మీద I just do not want to make mention of such function halls. వారిక ప్రత్యేకంగా సెల్ఫ్ విట్‌నెస్ వున్నట్లు కనపడుతుంది. మెయిన్ రోడ్లు మీద పార్కింగ్ చేసిన వారిపై మునిసిపల్ కార్పొరేషన్ వారు ప్రత్యేకంగా చర్య తీసుకుని, ఫిక్స్‌డ్‌గా ఇన్‌కం వచ్చే విధంగా చేయగలుగుతారా అని అడుగుతున్నాను.

9.10 ఉ॥ శ్రీ బి. సత్యనారాయణ మూర్తి :- ఫంక్షన్ హాల్స్‌కి సంబంధించి ఆదాయం గురించి నాగేందర్ గారు అడిగారు. మునిసిపల్‌కార్పొరేషన్‌కి దీనికి సంబంధించి ఏ ఆదాయం లేదు. ఫంక్షన్‌హాల్ బిల్డింగ్ అంటే ప్రాపర్టీటాక్స్ మినహా మనకు వచ్చేది ఏమీ లేదు. అయితే ఫంక్షన్ హాల్‌లో గార్బేజికి సంబంధించినంత వరకూ ఒక బాక్స్‌లాగా ఆరేంజ్ చేయాలి. గతంలో డేంజరస్ అఫెన్స్ యాక్ట్ ఉండేది. యాక్ట్ నెం. 521లో కొంత అమౌంట్ పెట్టడం జరిగింది. వంట చేసే వారికి ఎవరికయినా ఏమయినా ప్రమాదం జరిగితే దాని కోసం పెట్టారు. అది కంపల్‌సరీ కాదు, మీరు వసూలు చేయడానికి వీలులేదని అంటే పెట్టవచ్చు కానీ బలవంతంగా వసూలు చేయడానికి వీలులేదని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది అది మినహా వేరే ఆదాయం లేదు ట్రాఫిక్ ఇబ్బంది ఉండే ఫంక్షన్ హాల్స్ ఏవయితే ఉన్నాయో అటువంటి వాటిని క్రమబద్ధీకరించడం కోసం మునిసిల్ కార్పొరేషన్ తప్పకుండా చర్యలు తీసుకుంటుంది.

శ్రీ పి.జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :- ఇంతకుముందు రెసిడెన్షియల్ పర్పస్‌కి ఉన్నవి ఇప్పుడు ఫంక్షన్ హాల్స్ అయ్యాయి. ఈ ఫంక్షన్ హాల్స్ వద్ద కార్ పార్కింగ్ పెద్ద ఎత్తున జరగడం వల్ల జనానికి రాకపోకలుగా ఇబ్బందిగా ఉంది. ఈ మధ్యనే సికిందరాబాద్ కంటోన్‌మెంట్ ఏరియాలో ముఖ్యమంత్రి పి.ఎస్. కూతురో, కొడుకుదో పెండ్లి జరిగింది. ఆ ఏరియా హైదరాబాదు, సికిందరాబాదు మధ్యదారి. అక్కడ ట్రాఫిక్ సబ్ ఇన్స్‌పెక్టర్, కానిస్టేబులు ఆ రోజు రెండు, మూడుకిలో మీటర్లు డైవర్షన్ చేశారు. పారడైజ్ దగ్గర. ఇటువైపు బోయినపల్లి నుండి కూడా రావద్దని ట్రాఫిక్‌ను అటు కూడా డైవర్ట్ చేసారు. ఈ విధంగా ముఖ్యమంత్రి

సంబంధం ఉన్న వారి పెళ్లిళ్లకు అటువంటి వాటికి ఈ ట్రాఫిక్ డైవర్షన్ చేయడం వల్ల ప్రజలకు అనేక విధాలుగా ఇబ్బంది అవసరమయితే ఆ ట్రాఫిక్ పోలీస్ వారితో ఎంక్వయిరీ చేయించమనండి. ఆ రోజు అలా జరిగింది. తమ ద్వారా మనవి చేసేది ఏమిటంటే. ఫంక్షన్ హాల్స్ దగ్గర హెవీ ట్రాఫిక్ వల్ల ప్రజలకు ఇబ్బంది ఉంది అది నివారించడం కోసం పార్కింగ్ విషయంలో ఏమి చర్య తీసుకుంటారో తెలియజేయమనండి అసలు చిన్న షాప్ పుట్‌పాత్ మీద పెట్టాలన్నా పర్మిషన్ అడిగితే మున్సిపల్‌వారు పర్మిషన్ ఇవ్వరు అటువంటిది పెద్ద ఫంక్షన్స్‌కి పర్మిషన్స్ ఇచ్చారు. ప్రజలకు ఇంత ఇబ్బంది ఉన్నా పర్మిషన్ ఇస్తున్నారు అబిడ్స్, లకడీకాపూల్‌లో కార్ పార్కింగ్, స్కూటర్ పార్కింగ్ చేస్తే చలాన్ వేస్తున్నారు. కాబట్టి ఇటువంటి చొట్ల ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :- ఇది చిన్నది. ట్రాఫిక్‌ను రెగ్యులేట్ చేయడమే

శ్రీ యం. కోదండరెడ్డి :- ప్రశ్న చిన్నదే. అయినా ఒక సినిమా హాలు నిర్మిస్తే దానికి లైసెన్స్ తీసుకోవాలి. అందులో కొంత మంది కూర్చుంటారు ఎంట్రన్స్ అనేది ఉండాలి ఎప్పుడయినా అగ్ని ప్రమాదం జరిగితే బయటకు పోవడానికి అవకాశం ఉండాలి ప్రభుత్వం, మున్సిపల్ కార్పొరేషన్ నిద్రపోతోంది ముఖ్యంగా ఇది బాగా లాభసాటి వ్యాపారం అయ్యింది. పార్కింగ్ విషయం అనేది అలోచించాలి ప్రజలకు ఇబ్బంది అవుతుంది పుట్‌పాత్ మీద కిళ్లీ కొట్టుకి లైసెన్స్ లేకపోతే మునిసిపల్ కార్పొరేషన్ పర్మిషన్ ఇవ్వదు. ఇన్ని ఈ విధంగా ఉంటే ట్రాఫిక్ విషయంలో కార్పొరేషన్ పట్టించుకోదు ఈనాడు నిమ్మకు నీరెత్తకుండా ఉంటే దానికి గాను గౌరవ మంత్రిగారు దీనిని రెగ్యులేట్ చేయడం కోసం ఎన్ని రోజులలో చర్య తీసుకుంటారు.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి) :- ఫంక్షన్ హాల్స్‌లో వసతులు తక్కువ అద్దెలు అదనంగా వసూలు చేస్తున్నారు ఫంక్షన్ హాల్స్ పేరుతో సప్లయి చేసే సప్లయిలలో విపరీతంగా దోపిడి జరుగుతోంది వాటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకుంటుందా?

శ్రీ బి సత్యనారాయణ మూర్తి :- గౌరవసభ్యులు జనార్ధనరెడ్డి గారు చెప్పారు ముఖ్యమంత్రి పి.ఎస్ కూతురి పెళ్లికాదు. పర్సనల్ సెక్రటరీ పెళ్లి అక్కడ ఒక్కటే కాదు గతంలో ఉస్మానియా యూనివర్సిటీ దగ్గర ఉన్న కళ్యాణ మంటపంలో కోదండరెడ్డిగారి అమ్మాయి పెళ్లికి నేను వెళ్లాను అప్పుడు కూడా ట్రాఫిక్ జామ్ అయ్యింది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి సంబంధించిన వారి పెళ్ళిళ్లకు ట్రాఫిక్ జామ్ అని అన్నారు రేపు జనార్ధనరెడ్డి గారి కూతురు పెళ్లికి ట్రాఫిక్ జామ్ అవుతుంది ఈ 147 ఫంక్షన్ హాల్స్‌కి సంబంధించి సర్వే ప్రారంభిస్తాను. లోపలగా అంటే 30 ఫీట్‌లాన ఉన్న ఫంక్షన్ హాల్స్ అన్నీ సర్వే చేసి తప్పకుండా గౌరవసభ్యుల సలహాల మేరకు ఏమి చర్యలు తీసుకోవాలో తీసుకుంటాము శిధిలావస్థలో ఉన్న భవనాలు కొన్ని ఉన్నాయి. వాటి మీద చర్య తీసుకొనే అవకాశం ఉంది తప్పకుండా సర్వే చేయించి చర్య తీసుకుంటాను చినమల్లయ్యగారు చెప్పారు హాల్ బుక్ చేసుకునే ఆసామి ఆ బిల్డింగ్ ఆవరణని బట్టి బుక్ చేయాలి. అది ప్రభుత్వానికి సంబంధం లేదు

నిజామాబాద్ జిల్లా, కందుకుర్తి గ్రామంలో ఎత్తిపోతల పథకం

103 -

*2819 - సర్వశ్రీ సి కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), ఆర్. చంద్రశేఖర రెడ్డి (వనపర్తి), జి వీరశేఖారెడ్డి (కమలాపురం), శ్రీమతి పై సీతాదేవి (ముదినెపల్లి) :- చిన్ననీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా .

(అ) నిజామాబాద్ జిల్లా, బోధన్ తాలూకా, కందుకుర్తి గ్రామంలో ఎత్తిపోతల పథకం కోసం 1978, జనవరి 3వ తేదీన శంకుస్థాపన జరగిన విషయం వాస్తవమేనా,

(3) అయినచో సదరు పథకం ప్రస్తుతం ఏ దశలో వున్నది దానిపై చేసిన వ్యయం ఎంత, దానికి ఎప్పటికి పూర్తి చేయతలపెట్టారు?

బారీ, మధ్యతరహా సాగునీటి మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) :- (అ) అవునండీ

(ఆ) శ్రీరామసాగర్ ప్రాజెక్టు వల్ల ముంపుకు గురైన ప్రజలకు పునరావాసం కల్పించడానికి, 3 6 94 తేదీ, ఎంఎస్ నెం 139 జి.ఓలో ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలలో రూ. 114.00 లక్షల అంచనా వ్యయంతో కందుకుర్తి ఎత్తిపోతల పథకం ఒకటి 3346 ఎకరాల విస్తీర్ణానికి సాగునీటి సౌకర్యాన్ని కల్పించడానికి 1995-96 ఎస్ ఎస్ ఆర్ లో ఈ అంచనాలను రూ 140.00లక్షలకు సంవరించడమయింది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది

శ్రీ ఆర్ చంద్రశేఖరరెడ్డి :- నిజామాబాద్ జిల్లాలో అప్పుడు బోధన్ తాలూకాలో అప్పటి మంత్రి వెంకటరావుగారు 1978, జనవరి 3వ తేదీన శంఖుస్థాపన చేసిన మాట నిజమేనా అంటే అవునని అన్నారు 1994లో మంజూరు చేశారని అన్నారు 1978లో శంఖుస్థాపన అయితే 94 వరకూ ఎందుకు ఆగింది అప్పటి అంచనా కెవలం రూ 41 లక్షలు. 1995-96 అంచనా లెక్కల ప్రకారం రూ. 1 కోటి 40 లక్షలని చెబుతున్నారు. దీనిని చేపట్టే ఆలోచన ఏమయినా ఉందా? 1978 నుండి ఎన్నో పార్టీల వారు పాలించారు ఈ పథకం పరిశీలనలో ఉందా పబ్లిసిటీ కోసం పెట్టారని ప్రజలు భావిస్తున్నారు అది ఎంతవరకూ నిజం

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- గౌరవసభ్యులు చెప్పినమాట వాస్తవం అనుమతులు, శాంక్షన్ ఏమీ లేదు 1994లో కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ ఇచ్చింది దానిని ఎట్టి పరిస్థితిలో అయినా పూర్తి చేయాలనే సంకల్పంతో ఇప్పుడు శ్రీరాంసాగర్‌కి వచ్చే ఏఐబిపి ఫండ్స్‌తో ఈ పథకాన్ని అమలు చేసి ఏ ఆధారం లేని ఆ ప్రజానీకానికి నీరు ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన

శ్రీ కె.ఆర్ సురేష్‌రెడ్డి (బాలకొండ) :- అధ్యక్షా, చీఫ్‌విప్ చెప్పినట్లు 1978లో శంఖుస్థాపన చేస్తే, 1994లో, జి.వో వచ్చింది ఇంతవరకూ పూర్తికాలేదు అంటే మేము ఈ హౌజ్‌లో ఎన్నో సందర్భాల్లో తమరి దృష్టికి తెచ్చాము తెలంగాణా ప్రాంతాన్ని ఈ విధంగా నిర్లక్ష్యం చేస్తున్నారు ఇది అందుకు బేస్ అనేది తమ దృష్టికి తెస్తున్నాను ఈ స్కీమ్స్ అన్నీ కూడా క్లియర్ కట్‌గా మినిస్టర్ జవాబులో చెప్పారు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌తో ముంపుకు గురయిన గ్రామాలకు పునరావాస కార్యక్రమంగా ఈ జిఓని 1994లో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసింది ఈ రోజు గోదావరి జలాలు కాదు ముంపు గ్రామస్థుల కన్నీరుతో ఆ ప్రాజెక్ట్‌లో నీరు పారుతోంది దాదాపు

15 సంవత్సరాలయినా ముంపుకు గురయిన వారికి ఇంతవరకూ పునరావాస కార్యక్రమాలు చేపట్టలేదు. కాబట్టి ఈ రోజు మంత్రిగారు చెప్పారు. ఏఐబిపి క్రింద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ టేకప్ చేస్తామన్నారు. 1994లో ఇచ్చిన ఉత్తర్వులో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ శాంక్షన్ చేశారు. ఆ చేసిన వాటికి ఎంత ఆయకట్టు వస్తుంది.

మిస్టర్ స్పీకర్ :- సబ్జక్‌కి రండి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- నేను మంత్రిగారు చెప్పిన ఉత్తర్వు గురించే మెన్షన్ చేస్తున్నాను. పునరావాస కార్యక్రమాలకు సంబంధించి ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ టేకప్ చేసామన్నారు. దీని క్రింద ఇచ్చిన జి.ఓలో ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కి ఇవ్వడం జరిగింది. దానికి ఎంత ఖర్చు అవుతుంది. ఈ ప్రెజెంట్ ఎస్.ఎస్.ఆర్‌లో దానికి ఏ విధంగా నిధులు రిలీజు చేయబోతున్నారో, ఎప్పటివరకూ పూర్తి చేస్తారో చెప్పమనండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- సురేష్‌రెడ్డి గారు చెప్పినట్లు. తెలంగాణాకి అన్యాయం అనే మాట దురదృష్టం. 1978లో ఏ విధంగా జరిగింది. తరువాత 20 సంవత్సరాలు ఎవరు అన్యాయం చేశారు. ఎవరు జి.వొ ఇచ్చారు. ఎవరు, ఏమి అన్యాయం చేశారనేది కాకుండా ముంపుకు గురి అయ్యారు కాబట్టి తప్పకుండా పూర్తి చేయాలని ఈ సంవత్సరం నిజామాబాద్‌లో, ఆదిలాబాద్‌లొ ఉన్న ముంపు గ్రామాలకు సంబంధించి ఎత్తిపోతల పధకాలకు ప్రియారిటీ ఇచ్చే విషయంలో మొదటిదశగా ప్రారంభించి. డబ్బులు ఖర్చుపెట్టి అలా పూర్తికాని వాటిని ఈ సంవత్సరం తీసుకున్నాము. 97-98లో టేకప్ చేయాలని 1998 ఆఖరుకి పూర్తి చెయాలని ప్రభుత్వానికి ఉంది. దానికి సంబంధించి సుమారు 8 ప్రాజెక్టులు నిజామాబాద్‌లో, 7 ప్రాజెక్ట్‌లు ఆదిలాబాద్‌లొ ఉన్నాయి. వాటి ఆయకట్టు వివరాలు సుమారు 20.575 ఎకరాలు. నిజామాబాద్‌లో వస్తుంది. దానికి అప్పుడు నవరించిన అంచనాలు రూ. 9 కొట్ల 50 లక్షలు వీటిని ఈ సంవత్సరం సుమారు 4 పధకాలను నిజామాబాద్ జిల్లాలొ టేకప్ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

9.20 ఉ॥ శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు ఉద్దేశించిన ప్రదేశంలో ప్రయివేటు పేపర్ మిల్ లక్ష్మీ సరస్వతి వారు నీటిని డ్రా చేయడం జరిగింది. 1978వ సంవత్సరంలో దీనికి శంకుస్థాపన చేశారు. మళ్లా తిరిగి 1994లో ఎన్నికల ముందు జి.ఓ. జారీ చేశారు. దీనిని బట్టి చూసే కేవలం పబ్లిసిటీ కోసమనే తెలుస్తోంది ప్రజలను మభ్య పెడుతున్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- మంచిది.

శ్రీ కె.ఆర్ సురేష్‌రెడ్డి :- అధ్యక్షా. ఆ జి.ఓ.లో ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్ పధకాలు సాంక్షన్ అయినవి.

మిస్టర్ స్పీకర్ :- ఇది డిఫరెంట్ ఇష్యూ. మీరు అడిగినదానికి జవాబు ఇచ్చారు ఇది కందుకుర్తికి సంబంధించింది.

(అంతరాయం)

శ్రీ కె.ఆర్ సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఇంతకు ముందు వారు చెప్పిన జి ఓ ప్రకారం ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్స్ దీంట్లో ఉన్నాయి ఈ సంవత్సరం నాలుగు ఎత్తిపోతల పధకాలు నిజామాబాద్‌లో తీసుకొంటామని చెప్పారు బ్యాలెన్స్ ఆ జి.ఓలో ఎన్ని ఉన్నాయి, వాటిని ఎప్పుడు పూర్తి చేస్తారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- మొదటి నాగపూర్. సిహెచ్ కొండూరు. డొంకేశ్వరు నాలుగు పధకాలు ఈ సంవత్సరం టేకప్ చేస్తామని స్పష్టంగా చెప్పాను.

(అంతరాయం)

శ్రీ వి. జనార్ధనరెడ్డి :- ఎప్పటిలోపు పూర్తి చేస్తారని అడగడం తప్పా?

మిస్టర్ స్పీకర్ :- 1998 కల్లా పూర్తి చేస్తామని చెప్పారు కదండి

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పాను

రేషన్ కార్డులపై కిరోసిన్ సరపరా

104 -

*3596 - సర్వశ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ) :- పౌరసరఫరాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ,

(అ) కొత్తగా జారీ చేసిన రేషన్ కార్డులపై కిరోసిన్‌ను సరఫరా చేయుటలేదను విషయం వాస్తవమేనా.

(ఆ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చక్యలెవ్వి ?

పౌరసరఫరాల శాఖమంత్రి (శ్రీ జి హనుమంతురావు) :- (అ) లేదండీ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులందరికీ కిరోసిన్‌ను పంపిణీ చేయడమవుతున్నది

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు

శ్రీ కె. సుబ్బరాజు :- గౌరవనీయ మంత్రిగారు ఇచ్చిన సమాధానం సత్యదూరమైనది ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1995-96వ సంవత్సరంలో క్రొత్తగా 14 లక్షల 94 వేల తెల్ల కార్డులు, 6 లక్షల 68 వేల గులాబీ కార్డులు ఇచ్చారు. ఈ పెరిగిన కార్డులకు గాను తగినంత కోటా రాకపోవడం కారణంగా ఉన్నటువంటి కోటాని తగ్గించారు. ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు లోనౌతున్నారు విజయవాడకి సంబంధించినంతవరకు 9 లీటర్ల కిరోసిన్ తెల్ల కార్డుల వారికి ఇస్తుండగా క్రొత్తగా ఇచ్చి తెల్లకార్డుల వారికి ఇవ్వలేని పరిస్థితి ఉంది. పింక్ కార్డ్ వారికి గతంలో 7 లీటర్ల కిరోసిన్ ఇస్తుండగా నేడు మూడు లీటర్లు మాత్రమే ఇస్తున్నారు ఈ మూడు లీటర్ల కిరోసిన్‌తో నెల మొత్తం ఎట్లా గడుపుతారు? ఈ విషయమై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది? పి డి యాక్ట్ ప్రకారం నిఘా విభాగం ప్రకారం ఎన్ని కేసులు నమోదు చేశారు? దీనికి సంబంధించినంత వరకు షాప్స్ వారికి వచ్చే

కమిషన్ చాలా పరిమితమైనది. కాబట్టే వారు అక్రమాలకు పాల్పడుతున్నారు. కమిషన్ పెంచే అవకాశం ఉందా?

శ్రీ జి. హనుమంతరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ సుబ్బరాజు విజయవాడ గురించి ప్రస్తావించారు. వైట్ కార్డుదారులకు 9 లీటర్ల కిరోసిన్ విజయవాడలో ఇవ్వడం జరుగుతోంది. అలా మొత్తం క్రొత్త కార్డులతో కలిపి 71 844 కార్డులు ఉన్నాయి. 647 కిలో లీటర్లు ఈ నెలలో ఇవ్వడం జరిగింది. పింక్‌కార్డ్ హొల్డర్లు 1 లక్ష 4 వేల 98 మంది ఉన్నారు. వారికి 314 కిలో లీటర్లు ఇవ్వడం జరిగింది పింక్ కార్డ్ హొల్డర్స్‌కి 3 లీటర్ల కిరోసిన్ ఇస్తున్నాము. అదే విధంగా కేసుల గురించి కూడా ఆయన అడిగారు అది సపరేట్ క్వశ్చన్. కాబట్టి వేరే క్వశ్చన్ వేస్తే రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న సమాచారం చెపుతాను.

శ్రీ ఎం. ఎ. గఫూర్ (కర్నూలు) :- అధ్యక్షా, ఇంతకుముందు ఇస్తున్న కోటా మాదిరిగానే నేడు ప్రతి కార్డుకి ఇస్తున్నారా? లేదా? మీరు తగ్గించి ఇస్తున్నారు ఇంతకు ముందు 9 లీటర్లు ఇచ్చేవారు నేడు 5 లీటర్లు మాత్రమే ఇస్తూ తగ్గించారు. క్రొత్త కార్డులు ఇచ్చిన వారికి కిరోసిన్ తగ్గించి ఇస్తున్నారు. ఇది వాస్తవం కాదా? హైదరాబాదు నగరంలో 23 లీటర్ల కిరోసిన్ ఇస్తున్నారు అనంతపూర్‌లో 15 లీటర్ల కిరోసిన్ ఇస్తున్నారు. విజయవాడలో 9 లీటర్ల కిరోసిన్ ఇస్తున్నారు. ఈ రకంగా నగరాలకు తేడా ఎందుకు పెట్టారు? దీనిని రేషనలైజ్ చేస్తారా? అందరికీ 20 లీటర్లు ఇస్తారా?

శ్రీ జి. హనుమంతరావు :- పూర్వం నుంచి హైదరాబాదు సిటీ వరకు ఎక్కువ కోటా ఇవ్వడం జరిగింది. అదే విధగా 23 లీటర్లు కంటిన్యూ చేస్తున్నాము మిగతా సిటీల్లో కూడా పూర్వపు పద్ధతి ప్రకారం ఇస్తున్నాము పింక్ కార్డుల వారికి ఎల్.పి.జి కనెక్షన్స్ ఉన్న వారికి తగ్గించడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి కేటాయించిన కిరోసిన్ ఎన్ని కిలో లీటర్లు? కార్డులపై ఎంత కిరోసిన్ సప్లయి చెస్తున్నారు. వైట్, పింక్ కార్డులపైన ఎంత కిరోసిన్ సప్లయి చేస్తున్నారు. మిగులుతున్న కిరోసిన్‌ని ఏమి చేస్తున్నారు. మిర్చీ బండీల వారికి, ఇడ్లీ బండీల వారికి తదితర చిన్న చిన్న వ్యాపారాలు రొడ్డుపై చేసుకొనే వారికి గత ప్రభుత్వం ఉన్నప్పుడు 50 లీటర్ల కిరోసిన్ ఇస్తుండేది. ఈ మధ్య అది అపివేయడం జరిగింది. మంత్రిగారు కార్డులపై ఇచ్చే వారికి ఆపడం లేదని అంటున్నారు. వీరికి మళ్లీ కిరోసిన్ ఇచ్చే ప్రయత్నం చేస్తారా? ఏమేమి చర్యలు తీసుకొంటారో చెప్పాలని కొరుతున్నాను

శ్రీ జి. హనుమంతరావు :- రాష్ట్రమొత్తంలో 67.264 కిలో లీటర్లు వస్తోంది. దేశ మొత్తంలో పర్ హెడ్ అలకేషన్ మన రాష్ట్రానికి చాలా తక్కువగా ఉంది. గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టే విషయంలో ఈ రాష్ట్ర తరపున సరైన చర్యలు తీసుకొకపోవడం వల్ల ఈ పరిస్థితి ఉత్పన్నమైనదని చెపుతున్నాను. కావాలంటే రికార్డులు వెరిపై చసుకోవాలని కూడా చెపుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, గత ప్రభుత్వం ఉన్నప్పుడు చర్యలు తీసుకొలేదని మంత్రి గారు అన్నారు. అందుకే కిరసనాయిల్ రాక ఇబ్బంది అవుతోందని కూడా అన్నారు. గత

ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి కోటా తీసుకొని వైట్ కార్డుల వారికి, పింక్ కార్డుల వారికి ఇవ్వగా మిగిలిన దానితో రోడ్డుపై వ్యాపారం చేసుకొనే చిన్ని చిన్న వ్యాపారస్తులకు 50 కిలో లీటర్ల వరకు ఇచ్చామా? లేదా? మీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి పొట్టలు కొట్టిన మాట నిజమా? కాదా? మీరు కిరోసిన్ ఇవ్వకుండా ఆపారా? లేదా? ఈ రాష్ట్రంలో చిన్న వ్యాపారస్థులు దాదాపు 10 వేల మంది వరకు ఉన్నారు. అటువంటి వారికి కిరోసిన్ ఇవ్వకుండా మీరు అన్యాయం చేస్తున్నారు.

శ్రీ జి. హనుమంతరావు :- అధ్యక్షా, కార్డులు లేకుండా డిస్ట్రిబ్యూషన్ చేయడం లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డైరెక్షన్ ప్రకారం గృహ అవసరాలకే ఇవ్వమన్నారు. ఆ విషయం పరిశీలించి చూస్తాను. అదీ కాకుండా పర్ హెడ్ 9 లీటర్లు చొప్పున సంవత్సరానికి అలకేషన్ ఉంది. కానీ, మిగతా రాష్ట్రాలకు 20 లీటర్ల చొప్పున కేంద్ర ప్రభుత్వం సప్లయి చేస్తున్నది.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం) :- అధ్యక్షా, క్రొత్తగా కార్డులు ఇచ్చారా లేదా? చెప్పండి. ఎందుకంటే..

మిస్టర్ స్పీకర్ :- కార్డులు కొత్తగా ఇవ్వడం ఏమిటండి

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత క్రొత్తగా కార్డులు ఇచ్చారు. I am going on record, Sir.

Mr. Speaker :- This relates to supply of kerosene on ration cards, not issue of new cards.

శ్రీ పి. నాగేశ్వరరావు :- కార్డులు అదనంగా ఇవ్వడం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా కోటా తెచ్చుకోలేదు. Now they are reducing it in every town, Municipality and Corportion. It is not a fact? Because new cards have been given. తగ్గించి కోటా ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా కోటా తెప్పించడానికి ప్రయత్నం చేస్తారా? లేదా? చెప్పండి.

9.30 ఉ. శ్రీ జి. హనుమంతరావు :- అధ్యక్షా, రాష్ట్రలో ఉన్నటువంటి తెల్లకార్డులు ఉన్న వారికి అందరికి కిరోసిన్ సప్లయి చేయడం జరుగుతుంది. పింక్ కార్డుల వారికి 3 లీటర్లు సప్లయి చేస్తున్నాము. కొత్త కార్డులతో సహా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్నీ కార్డులకు ఇస్తున్నాము.

డా. జి. విజయరామారావు (గజ్వేల్) :- అధ్యక్షా, రేషన్ కార్డుల మీద ఇచ్చేటటువంటి కిరోఉసిన్ జంటనగరాలలో కాని, జిల్లా హెడ్‌క్వార్టర్సులో కాని మండలం హెడ్‌క్వార్టర్సులో కాని సరిపోవం లేదు ఇచ్చే కిరోసిన్ సరిపోక ప్రజానీకం కోటా పెంచమని అడుగుతున్నారు. బయట అధిక ధరలకు బ్లాక్ మార్కెటులో అమ్ముతున్నారు. ప్రతి నెల కాని సంవత్సరంలో కాని బ్లాక్‌లో అమ్మే కిరోసిన్ క్వాంటిటీ ఎంత? వారి పై కేసులు పెట్టినారా? దానిని నిరోధించేందుకు ఏమి చర్యలు తీసుకున్నారు.

శ్రీ జి. హనుమంతరావు :- అధ్యక్షా, వారం రోజుల క్రితం అన్నీ పార్టీల సిటీ

ఎంఎల్ఏలతో మీటింగ్ జరిగింది దీని మీద అవకతవకలు ఎక్కడ ఉన్నా మా దృష్టికి తీసుకొస్తే. వెంటనే యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎస్ వెంకట వీరయ్య (పాలేరు) :- అధ్యక్షా, గతంలో చదువుకొనే విద్యార్థులకు బడింటిటీ కార్డుపై మీరు కిరోసిన్ ఇచ్చేవారు దానిని కట్ చేశారు. చిన్న వ్యాపారస్తులకు తోపుడ బండ్ల వారికి గతంలో 50 లీటర్ల కిరోసిన్ ఇచ్చేవారు దానిని రద్దు చేస్తూ జి.ఓ ఇచ్చారు. ఒక సిలిండరు ఉన్న వారికి కిరోసిన్ కోటా తగ్గించారు. ఇవి అన్నీ వాస్తవం కాదా? చిన్న వ్యాపారులకు కిరోసిన్ ఇచ్చేదానిని ఏమి చర్యలు తీసుకొంటున్నారు ఎండాకాలంలో పవర్ కట్ ఉంటుంది కాబట్టి విద్యార్థులకు బడెంటిటీ కార్డు మీద కిరోసిన్ ఇచ్చే దానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది?

శ్రీ జి హనుమంతరావు :- అధ్యక్షా, భారత ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగారు 20 వేల కిలో లీటర్లు అడగడం జరిగింది ఆ కోటా రావడంతో అడిషనల్ కోటా ఎలాట్ చేయడం జరుగుతుంది

శ్రీ ఎం కోదండరెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద పెద్ద పట్టణాలు మొదలుకొని చిన్న పట్టణాలు వరకు కిరోసిన్ కట్ చేశారు ఇది వాస్తవం. ఈ విషయం మంత్రిగారు ఒప్పుకోవాలి మొన్న మీటింగ్‌కు పిలిచారు, వెళ్లి సలహాలు కూడా ఇచ్చాము గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోఉన్నప్పుడు తినుబండారాలు తయారు చేసుకొనే వారి దగ్గర నుంచి పవర్ కట్ ఉన్నప్పుడు విద్యార్థులకు బడెంటిటి కార్డు మీద కిరోసిన్ ఇచ్చేవారు ఉద్యోగులకు, చిన్న పిల్లలను, టీ త్రాగే వారికి కిరోసిన్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ విషయలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకొచ్చి గతంలో ఏ విధంగా సప్లయి చేశారొ అంతకంటే ఎక్కువ ఇవ్వాలని దానికి ప్రభుత్వం ఏమి చేస్తుందో చెప్పాలి

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- అధ్యక్షా, కిరోసిన్ సప్లయికి సంబంధించి శాసనసభలో ఎన్నోసార్లు, ఎన్నో సందర్భాల్లో వచ్చింది ఈనాడు పట్టణాలలో కూడా కోత ఉన్నది పట్టణాల నుంచి గ్రామాల వరకు కార్డు మీద దొరకడం లేదు బ్లాక్‌లో మాత్రం కిరోసిన్ దొరకుతుంది. చాలా దారుణంగా ఉంది దీనిపైన కేసులు బుక్ చేయం లేదు సమస్య పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కోటానే రావడం లేదని మంత్రిగారు చెబుతున్నారు, ఇది వాస్తవం కాదు గతంలోనే మన స్టేటుకు ఎలాట్‌మెంటు వితరణ సరిగా రావడం లెదు దీనిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. అడిషనల్ కోటా సంగతి వేరు దీని మీద మంత్రిగారు సంబంధిత అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తే ఈ సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుంది కాబట్టి వెంటనే అన్నీ రాజకీయ పార్టీ నాయకులతో ఒక సమావేశాన్ని ఎర్పరచి పరిష్కారమార్గాన్ని కనుగొందాము

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి :- అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద కిరోసిన్ కొరత ఉన్న మాట వాస్తవం చిన్న వ్యాపారులకు, తినుబండారాలు అమ్ముకొనే వారికి కిరొసిన్ దొరికే పరిస్థితి లేదు పెట్రోలు బంకుల్లో అదల్‌బ్రేషన్ చేయడానికి రాష్ట్రం మొత్తం మీద ట్రక్కుల ట్రక్కుల కిరోసిన్ వస్తుంది ప్రతి రోజు రెండు, మూడు ట్రక్కులు పెట్రోల్లొ మిక్స్ చేయడానికి వస్తుంది పేద వారికి ఇచ్చే

దానికి కిరోసిన్ షార్టేజ్ వస్తుంది పెట్రోల్ బంకుల్లో మిక్స్ చేయడానికి కిరోసిన్ వస్తుంది దానిని నివారించండి. పేద వారికి పంపిణీ చేయడానికి కిరోసిన్ వస్తుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :- అధ్యక్షా కోటా తగ్గించలేదనేది అవాస్తవం ప్రభుత్వం పేరుతో ఒక ఆర్డరు జారీ అయినది దానిని పరిశీలించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి పంపుతున్నాను. మా ఖమ్మం జిల్లాకు సంబంధించినంత వరకు చిన్న వ్యాపారస్థులకు ఇచ్చే కోటా తగ్గించారు. రూములలో ఉండే విద్యార్థులకు కూడా కిరోసిన్ ఇచ్చేవారు దానినే తీసివేశారు. శ్రీ ఎన్ టి. రామారావు ప్రభుత్వం వచ్చిన తరువాత హోకప్ అని పేరు పెట్టి రెక్టా ఇచ్చి ఇంటింటికి తిరిగి సప్లయి చేశారు. ఆ పద్ధతి చక్కగా జరిగింది వాళ్లకి తగ్గించిన విషయం వాస్తవం. మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలి. తగ్గించిన మాట నిజం కాదా? ఆ విషయాన్ని వదిలి పెట్టి కొత్త కార్డులు విషయం చెబుతున్నాడు. మంత్రిగారు సరైన సమాధానం చెప్పాలి.

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి (గద్వాల) :- అధ్యక్షా, కల్తీ అనేది కంట్రోల్ చేస్తే గాని కిరోసిన్ ఈ రాష్ట్రంలో షార్టేజ్ అయ్యే పరిస్థారం లేదు 93 శాతం పీజీలోకిరోసిన్ కలిపితే వ్యత్యాసం లేదు అస్కారం లేదు ఈ రోజు పెట్రల్ బంకుల్లో 80 శాతం వరకు కల్తీ లేనటువంటి డీజిల్ఇంజిన్ లేదు. 60 శాతం పెట్రోల్ బంకుల్లో దొంగ పెట్రోల్ వస్తుంది ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి ఏరోజాటికో పెట్రోల్ అని చెప్పి దొంగ పెట్రోల్ వస్తుంది కిరోసిన్ షార్టేజ్ పోవాలంటే కల్తీని కంట్రోల్ చేస్తే అటొమ్యాటిక్‌గా కిరోసిన్ షార్టేజ్ పోతుంది

శ్రీ డి నాగేందర్ :- అధ్యక్షా, మంత్రిగారు కిరోసిన్ షార్టేజ్ విషయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో కిరోసిన్ షార్టేజ వలన ఎంతోమంది బలహీన వర్గాల వారు, అట్టడుగున ఉన్న పేదలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు రెక్టాకి ఏ విధంగా సబ్సిడీ ఇస్తున్నారో ఆ విధంగానే సబ్సిడీ, నాన్ సబ్సిడీ వెంటనే మొదలుపెట్టండి ఆ విధంగా చేసినట్లయితే ప్రాబ్లమ్‌సాల్వ్ అవుతుంది. కిరోసిన్ కోటా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి ఎప్పటి నుంచో చాలా రకాలుగా ఇబ్బందులు ఉన్నాయి. సబ్సిడీ, నాన్‌సబ్సిడీని వెంటనే ఇంప్లిమెంటు చేయండి

9.40 ఫ్రీ. కిరోసిన్ తగ్గించటం వలన ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ సమస్య పరిష్కారం అవ్వాలంటే సబ్సిడీ, నాన్-సబ్సిడీలను అమలులోకి తేవాలి దీని వలన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా కలుగుతాయి. కాబట్టి దీనిని వెంటనే పరిగణనలోకి తీసుకొని సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు) :- 'కిరోసిన్ ఈజ్ ది పూర్‌మెన్ ఫ్యూయల్' అనే ఒక సామెత ఉంది. కేంద్ర ప్రభుత్వం కిరోసిన్‌పై రూ 2,000 కోట్ల సబ్సిడీ ఇస్తుందన్నారు. ఈ రాష్ట్రానికి ఎన్ని కిలో లీటర్ల కిరోసిన్ వస్తుంది? కేంద్ర ప్రభుత్వం ఎంత వాటా తగ్గిస్తుంది? ఎడిషనల్‌గా ఎన్ని లీటర్ల కిరోసిన్ వస్తుంది? పెట్రల్‌లో కిరోసిన్ కల్తీచేయడం వల్ల కిరోసిన్ దొరకటం లేదని, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా పేద ప్రజలకు చేరటం లేదని ప్రతాప్‌రెడ్డి మొదలైన గౌరవసభ్యులు తమ ఆవేదన వ్యక్తం చేసారు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్స్‌ని స్ట్రెంగ్తెన్ చేసి కల్తీ చేసేవారిని పట్టుకుంటే పేద వారికి కిరోసిన్ సక్రమంగా అందుతుంది

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి) :- కిరోసిన్ 3 లీటర్లు ఇస్తున్నామని మంత్రివర్యులు చెప్పటం జరిగింది. కిరోసిన్ లేనందువల్ల, కరెంటు షార్టేజ్‌వల్ల పేద ప్రజానీకం బయట నుంచి పనులు చేసుకొని ఇంటికి వస్తే ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా లేడీస్ పంట చేసుకోవటానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. 3 లీటర్ల కిరోసిన్‌తో నెల అంతా గడపటం కష్టం. అయితే బ్లాకులో అయితే ఎంత కిరోసిన్ అయినా దొరుకుతుంది. 10 రూపాయలు పెట్టి బ్లాక్‌లో పేద ప్రజానీకం కొనలేకపోతున్నారు. గతంలో లాగా కిరోసిన్ కోటా తెప్పించటానికి ఏమైన ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) :- పేద ప్రజలు తమకు కిరోసిన్ సరిగా అందకపోవటంతో బ్లాక్‌మార్కెట్‌లో కొంటున్నారు. ఈ విషయమై సమావేశం కూడా జరిపాము వైట్ కార్డ్‌కు 23 లీటర్ల కిరోసిన్ సప్లై చేస్తున్నామని చెప్పారు. వైట్ కార్డ్ ఉన్న సామాన్య ప్రజానీకంకు 30 లీటర్ల కిరోసిన్ ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే సింగిల్ సిలిండర్ ఉన్న వారికి 15 లీటర్లు. రెండు సిలిండర్లు ఉన్న వారికి 10 లీటర్లు ఇవ్వాలని కోరుతున్నాను. రేషన్ డిస్ట్రిబ్యూషన్ అనేది బ్లాక్ మార్కెట్ లేకపోతే సక్రమంగా జరుగుతుంది. మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తక్కువ కోటా ఇస్తుందన్న మాట వాస్తవమేనా? ఇతర రాష్ట్రాలకు జనాభా రేషియో ప్రకారం ఎక్కువ అందుతుంటే మన రాష్ట్రమునకు తక్కువ అందుతుంది. దీనిపై మీరు తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ జి. హనుమంతరావు :- మన రాష్ట్రానికి 67,000 కిలో లీటర్ల కిరోసిన్ కోటా మాత్రమే వస్తుంది. పర్ హెడ్ 9 లీటర్లు ఉంటుంది మిగతా రాష్ట్రాలకు పెద్ద ఎలోకేషన్ ఉంది. దీనిని ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఎడిషనల్ కోటా కోసం ప్రయత్నం చేస్తున్నారు తప్పకుండా ఇస్తామని ప్రామిస్ చేసారు. సభ్యులందరికీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని మీటింగ్ పెట్టి తగినచర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు :- 1995-96లో కొత్త కార్డులు ఇవ్వకముందు 64,586 కిలో లీటర్లు కోటా ఉండగా, 22,00ల కొత్త కార్డులు ఇచ్చిన తరువాత ఆ కోటాను కేవలం 67,264కు. అనగా 3,000 లీటర్లు మాత్రమే , పెంచటం జరిగింది. ఇది ఎంత దారుణమైన విషయమో ఆలోచించాలి మణిపూర్, మన రాష్ట్రంలో ఒక చిన్న జిల్లా అంత ఉంటుంది. మనకంటే ఎక్కువ కిరోసిన్ సరఫరా చేసుకుంటుంది. అందువలన దీనిని సాధించటానికి చర్యలు తీసుకోవాలి హైదరాబాదులో 23 లీటర్ల కిరోసిన్ ప్రతి కుటుంబానికి ఇస్తుంటే, విజయవాడలో కేవలం 3 లీటర్లు, 9 లీటర్లు ఇస్తున్నారు. అదీ 6 గంటలపైన పడిగాపులు కాస్తేనే ఈ విషయం ఆలోచించాలి.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్ :- దీని మీద కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు బాగుంటుంది కిరోసిన్ సరఫరాలో నగరానికి, నగరానికి మధ్య తేడా ఉంది కొన్ని నగరాలలో 9 లీటర్లు ఇస్తున్నారు, కొన్నింటిలో 7, మరి కొన్నింటిలో 15 లీటర్లు ఇస్తున్నారు దీనిని రేషనలైజ్ చేస్తారా? కనీసం కొత్త కోటా వచ్చిన తరువాత అయినా రేషనలైజ్ చేస్తారా? అందరినీ ఈక్వల్‌గా ట్రీట్ చేస్తారా?

శ్రీ జి. హనుమంతురావు :- ఎడిషనల్ కోటా వచ్చిన తరువాత పరిశీలిస్తాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- సర్ గ్రామాల నుండి వచ్చి రూములలో ఉండి చదువుకొనే విద్యార్థులలో చాలామంది కిరోసిన్‌తో వంట చేసుకుని తింటారు అటువంటి వారికి కూడా కిరోసిన్ ఆపటం జరిగింది. తినుబండరాలు తయారు చేసి అమ్ముకునే చిన్నచిన్న వ్యాపారస్థులకిచ్చే 50 లీటర్ల కిరోసిన్ కూడా ఆపివేసారు. వారికి కిరోసిన్ ఇప్పించుతారా?

శ్రీ జి. హనుమంతురావు :- ఎడిషనల్ కోటా వచ్చిన తరువాత ప్రయత్నం చేస్తాను

APPOINTMENT OF A.P.Ps

105 -

*3532 - Q. :- **Sarvasri S. Venkata Veeraiah, D. Raja Gopal (Achanta), Ch. Raji Reddy (Janagam), N. Narasimha Reddy (Nalgonda) and N. Rama Mohan Rao (Gannavaram)** :- Will the Chief Minister be pleased to state :-

(a) whether it is fact that scheduled caste candidates are not being appointed as Additional Public Prosecuters in the District Sub-ordinate Courts in the State, eventhough eligible candidates are available in the panel lists;

(b) the total number of persons working as Law Officer in District Sub-ordinate Courts in the State and the number of Scheduled Castes among them; and

(c) if not, what steps are being taken for selecting the scheduled caste candidates as Law Officers?

Sri P. Ashok Gajapati Raju (Deputy Hon'ble Chief Minister) :- (a) No, Sir. They are being appointed as Public Prosecutors basing on availability.

(b) The total number of posts of Law Officers is 422 So far 296 posts have been filled up. According to quota for Scheduled Castes there shall be 63 candidates belonging to Scheduled Caste Category. At present 10 candidates belong to Scheduled Caste Category have been appointed as Law Officers. While filling the remaining vacancies the balance of 53 Scheduled Caste Candidates will be appointed.

(c) The panels for appointment of Law Officers will be prepared by the District Collector in consultation with the District Judges and will be forwarded to the Government for appointment If the panle consists the names of Advocates who belong to Scheduled Caste such candidates are being appointed to the required quota District Collectors are being asked in a number of cases to send fresh panels in consultation with District Judges by observing rule of reservation for Scheduled Castes, Scheduled Tribes, Backward Classes and Women.

Government have also issued orders to impart training to Scheduled Caste, Scheduled Tribe candidates for two years on a monthly stipend to enable their selection as Law Officers of the State Government.

శ్రీ ఎస్ వెంకట వీరయ్య :- స్పీకర్ సర్, మీరు చెప్పిన ప్రకారం 422కి గాను 296 పోస్టులు ఫిలప్ చేశామని అన్నారు. సుమారు 126 ఫిలప్ చేయలేదు. ఎస్ సి. కేండిడేట్స్ పేనల్స్‌లో ఎవైలబిలిటీ ఉన్నప్పటికి విశాఖపట్నం, నరసాపురంలలోనే గాక చాలా జిల్లాల్లో మెరిట్ అనేది ప్రాతిపదిక మీద పబ్లిక్ ప్రాసిక్యుటర్‌గా వారిని సెలక్ట్ చేయకుండా వారికి అన్యాయం చెశారు. ఎస్ సుధాకర్, ప్యానల్‌లో ఫస్ట్ నేమ్, కలెక్టర్, డి.జి.పి గారు కూడా రికమెండ్ చేశారు,మెరిట్ అనే ప్రాతిపదిక మీద సెలక్ట్ చేయలేదు. పొలిటికల్ డెసిషన్ తీసుకున్నారు సి ఎమ్ గారు, మాకు తెలుసు మీకు తెలుసు. ఈ విషయమై వారికి ఏదైనా జి వో ఇచ్చి న్యాయం చేస్తారా? సుమారు 126 పొస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు అవి ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు? ఎస్.సి , ఎస్ టి., బి సి ప్యానల్ ఉన్నప్పటికి రిక్రూట్‌మెంట్ చేయలం లేదు వీరిని సబార్డినేట్ కోర్టులు మొదలైన వాటిలొ నియమించటానికి డిస్ట్రిక్ కలెక్టర్ ద్వారా గాని, డి.జె ద్వారా గాని ప్యానల్ లెప్పించి వారికి న్యాయం చేస్తారా?

9.50 **Sri P. Ashok Gajapathi Raju** :- Sir, the Hon'ble Member had mentioned an individual case and I will look into that. Sir, the subject of reservations came into existence in the year 1976. In the year 1984, reservations were first introduced. Again in 1990 they were removed . Then in 1996 they were re-introduced Sir, this Government is committed in implementing reservations So, what the Hon'ble Member said is untrue. A lot of panels have been sent back because the District Judge has no say but only the District Collector has a say in it. In fact, this Government is keen in implementing reservation. In fact, this Government passed a G.O. enabling Law Officers to get Rs. 1,000/- as Stipend during training period. This Government will see that the Reservations will be implemented.

శ్రీ ఎన్ నర్సింహారెడ్డి :- అధ్యక్ష్, యిపుడు లా ఆఫీసర్సుకు సంబంధించి ఎస్.సి. బ్యాక్‌లాగ్‌లో 63 పోస్టులకు గాను, 10 పొస్టులు ఫిలప్ చేశారు నింపవలసిన 53 పొస్టులు

ఖాళీగా ఉన్నాయి. యివి ఎప్పటి ఉంచి వున్నవి? ఎప్పటివరకు నింపుతారో ఏమి చర్యలు తీసుకుంటారో మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను

Sri P. Ashok Gajapathi Raju - Sir, as and when the vacancies will arise, the District Collectors are sending us the Panel, But if tne Government feels that the quota of reservations was not followed in a particular case, the panel was again sent back to District Collector. asking him to send another panel, in consultation with the District Judge

శ్రీ ఎస్. వెంకటవీరయ్య :- అధ్యక్షా, రాష్ట్ర హైకోర్టులో 50 మందిని ఎ పి పి లుగా నియమించడం జరిగింది. అందులో 8 మందిని ఎస్ సి. వాళ్లను నియమించవలసి వుండగా కేవలం యిద్దరినీ మాత్రమే నియమించిన విషయం వాస్తవమెనా? ఈ విషయింలో ఎందుకని అన్యాయం జరిగింది బ్యాక్‌లాగ్ ప్రకారం ఎనిమిది మందికి యివ్వవలసి వుండగా యిద్దరికి మాత్రమే ఎందుకిచ్చారు మిగతా ఆరుగురిని రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఆ బ్యాక్‌లాగ్ పోస్టులలో నియమించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

శ్రీ ఎన్. వరదరాజులరెడ్డి :- అధ్యక్షా, కడప జిల్లా నుంచి కలెక్టర్, జడ్జిగారు పంపించిన ప్యానెల్‌లో ప్రదీప్‌కుమార్ అనే ఒక ఎస్ సి అభ్యర్థి వున్నప్పటికినీ, వాళ్లకు యివ్వకుండా కావలసిన వాళ్లకు యిచ్చిన మాట నిజమనా?

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్) :- అధ్యక్ష, మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను యిపుడు బ్యాక్‌లాగ్ పోస్టులు నింపే ముందుగా జిల్లా కలెక్టర్స్ పంపే ప్యానెల్‌లో కంపల్సరీగా ఎస్.సి. అభ్యర్థులనే పంపాలన్నదానికి మీరు డైరెక్షన్ యిస్తారా?

(2) ఈ వేళ సుప్రీం కోర్టులో ఒక పి పి వుండదరు ప్యానెల్ ఆఫ్ పి.పీస్ వుంటారు అందుకనే మనం నియమించే ముందు వారిపైన ఆధారపడవలసి వస్తుంది దీనివల్ల మన క్లయింట్స్‌కు న్యాయం జరుగడం లెదు. కాబట్టి ప్యానెల్ ఆఫ్ పి.పీస్ వుండేటట్లు చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి కె. ప్రతిబా భారతి (ఎచ్చెర్ల) :- అధ్యక్షా, ఈ లా ఆఫీసర్స్‌కు రిజర్వేషన్ గురించి, ఎస్.టి., ఎస్.సి. మరియు బి.సి ల కొరకు ప్రప్రదమంగా రిజర్వేషన్లు వుండాలని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో గౌరవనీయులైనమంత్రివర్యులు గారు చెప్పినటువంటిది నూటికి నూరు శాతం కరెక్టే ఈ రిజర్వేషన్ గురించి నిర్ణయం తీసుకున్న తర్వాత చాలామంది దళితులు లా ఆఫీసర్స్‌గా రావడం జరిగింది. 1989లో కాంగ్రెస్ గవర్నమెంట్‌లో శ్రీ సమరసింహారెడ్డి గారు లా మినిస్టర్‌గా వున్నప్పుడు, తమరు కానివ్వండి నేను కానివ్వండి ముఖ్యమంత్రి గారు కానివ్వండి ఆర్థికశాఖా మంత్రిగారు కానివ్వండి, శతవిధాలా పోరు పెట్టినా కూడా. గొడవ చేసినప్పటికీ కూడా ఆ వేళ రిజర్వేషన్స్ తీసే సిమెంట్ అనెటువంటి ఒక పేపర్ తో రిజర్వేషన్స్ లేకుండా చేశారు మరి తిరిగి రిజర్వేషన్స్ అమలు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి, ఆంధ్రరాష్ట్రంలో వున్నటువంటి దళితుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను 1983లో లా గ్రాడ్యుయేట్స్ ఎవరైతే వున్నారో..

(అంతరాయం)

ఎస్. యిటీజ్. కరెక్ట్. నేను చెబుతున్నాను. క్వశ్చన్ వస్తోంది సార్. నిజాలు తెలుసుకోవాలి సార్.

(అంతరాయం)

అడుగుతున్నాను. గౌరవ కాంగ్రెస్ సభ్యులకు తొందర అక్కర్లేదు. ప్రశ్న అడుగుతున్నాను. నిజాలు కూడా చెప్పవలసిన బాధ్యత ఈ సభ్యులకు ఉంది.

(అంతరాయం)

వెంకటరెడ్డి గారు మీకు కూడా తెలుసు. వరదరాజులరెడ్డి గారుమీరు కూడా వున్నారు. మీకు నిజాలు తెలుసు. దయచేసి కూర్చోండి. అధ్యక్షా, నేను ఒక్కటే తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా లా గ్రాడ్యుయేట్స్‌కు 1983-84 నుంచి స్టైపెండ్ యివ్వడం జరిగింది. మూడు సంవత్సరాలకు శిక్షణ యిచ్చారు. స్టైపెండ్ ఇచ్చారు. 23 జిల్లాలలో చాలామంది లా గ్రాడ్యేయేట్స్ అవైలబిలిటీలో వున్నారు. కాబట్టి లేట్ చేయకుండా చర్యలు తీసుకోవాలి. యిప్పటికే బ్యాక్‌లాగ్ చాలా వుంది. ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి 63పోస్టులకు గాను కేవలం 10 మంది మాత్రమే ఫిలప్ కావడం జరిగింది. త్వరితగతిన ఫిలప్ చేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా కన్‌సర్న్ కాకపోయినా కూడా మంత్రిగారు తెలియజేశారు సార్. రిజర్వేషన్ స్ట్రీలకు కూడా పెడతామని, ఎస్.సి. ఎస్.టి., బి.సి.లకు ఏ విధంగా అయితే స్టైఫండ్ యిస్తారో, మూడు సంవత్సరాలకు శిక్షణ యిస్తారో, అలాగే మహిళలకు కూడా ఈ విధంగా శిక్షణ యివ్వవలసిందిగా తమరి ద్వారా గౌరవనీయులైన మంత్రి గారిని కోరుతున్నాను. Sir I request the Hon'ble Minister through you to extent stipend facility also to women.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, what the Hon'ble Member says is correct. Sir, you are also aware of this fact, and it is not necessary to discuss all thethese things now. Sir, the point here is whether stipend should also be extended to women, because that G.O. has not gone out yet. Sir, we will examine the suggestion and we would welcome it. We do Want that women should come in to the picture. the G.O. is there with regard to other cases, and I will certainly look into the individual cases mentioned by some of the Members.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, యిందులో మంత్రిగారు చెప్పినట్లు గతంలో జరిగినటువంటి దానిని తలచుకుంటే లాభం లేదు. సమరసింహారెడ్డి గారు వున్నప్పుడు చాలా అల్లరి జరిగింది. వాకౌట్ కూడా చేయడం జరిగింది. ఆ రిజర్వేషన్ గురించి కాంగ్రెస్ వాళ్లు పోరాటం చేశారుకాబట్టి, ప్రజలు వారికి కేవలం 26 స్థానాలను మాత్రమే అసెంబ్లీలో రిజర్వ్ చేసారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :- తమరికి ఎన్ని వున్నాయో?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మనకి మూడు సార్ (నవ్వుతూ).. అధ్యక్షా, మంత్రి గారి జవాబులో the panel consists the names of advocates who belong to Scheduled Caste.. మరి యిందులో 'ఇఫ్'ను పెట్టారు. అందుకే నేను మంత్రి గారికి మనవి చేసేదేమిటంటే, యిదివరకే రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ప్లవుట్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 53మంది అర్హులైన ఎస్.సి., ఎస్.టి. అవైలబిలిటీ లేనట్టుగానే యిన్ని రోజుల నుంచి చాలా అన్యాయం జరిగింది. యిప్పిటికైనా లా ఆఫీసర్స్ పోస్టులు ఈ విధంగా మంత్రి గారు సమాధానం చెప్పినటువంటి పద్ధతిలో పోతే మళ్లీ ఫిలప్ కావు. కాబట్టి ప్రభుత్వమే జిల్లాల వారీగా ఎంతమంది లా ఆఫీసర్స్ నియామకం జరగవలసి వుంది అనే అంశాన్ని మీరే నిర్ణయం చేసి, జిల్లాల వారీగా పంపితే, విధిగా జిల్లా కలెక్టర్, జడ్జెస్ ఆ పేర్లు పంపే అవకాశం ఉంటుంది. అది లేకపోతే మళ్లీ యిదే పాట కంటిన్యూ అవుతుంది కాబట్టి మీరు యిక్కడే ఫ్రేమ్ చేయండి. ప్యానెల్ వచ్చేంతవరకూ చూడకుండా, ప్రతి జిల్లా కలక్టరుకు, జడ్జీకి విధిగా యిన్ని పేర్లు పంపాలని మీరు ఆదేశిస్తే, లా ఆఫీసర్స్ నియామకం జరుగుతుంది మంత్రిగారు ఆ చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

Sri Gade Venkat Reddy :- Sir, through you, what I would like to know from the Government is - how many Scheduled Caste Pubic Prosecutors were appointed during this Government's perid. Because, this Government is teling day in and day out that it has got special consideration for Scheduled Caste people. How far they implemented this policy while recruting Public Prosecutors? That is one thing.

10 00 గం॥ Secondly, it was stated by this Government that after they came into power in March, 1995 they had appointed about hundred Public Prosecutors, Assistant Public Prosecutors, Tribunal Pleaders etc. I would like to know from the Government that how many Scheduled Castes people were appointed after issuing this G.O. Our Member has rightly said that only two or three persons were appointed from Scheduled Castes.

The other point is that there are certin qualifications and guidelines prescribed for sending the panels to districts. I would like to know whether the panel that has been sent by the District Judge include the arrears or not. They said they have written but I would like to know as to how many cases they have written.

Sri P. Ashok Gajapathi Raju :- All the relevant information has been furnisehd. This Government is determined to see that the reservation is implemented.

Sri Gade Venkat Reddy :- Speaker Sir,..

Mr. Speaker :- Please, I cannot help, resume your seat. I gave ample time for this question. Already we have crossed 10'o clock.

Mr. Speaker :- Question No. 3598 has been postponed at the request of the member.

పార్యపుస్తకాల ప్రభుత్వ ముద్రణలయంలో దినసరి వేతన ఉద్యోగుల క్రమబద్ధీకరణ

107 -

*3526 - సర్వశ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్), ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), జి. విజయరామారావు :- పారశాల విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ;

(అ) పార్యపుస్తకాల ప్రభుత్వ ముద్రణాలయంలో గత పది సంవత్సరాలుగా దినసరి వేతనాలపై పనిచేస్తున్న పనివారలను పర్మినెంటు చేయమని లోకాయుక్త. లేబర్ కమిషనర్ వారు ఆదేశించినప్పటికి వారిని పర్మినెంటు చేయని విషయం వాస్తవమేనా.

(ఆ) అయినచో, వారిని పర్మనెంట్ చేయడంలో జాప్యానికిగల కారణములెవ్వి?

పారశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్) :- (అ) లేదండీ. అయితే, 1982 నుండి నేటివరకు ఆఖరి గ్రేడు సర్వీసులలో కళాసీలుగా 290 మంది రోజు వారీ వేతన కార్మికులను విలీనం చేసుకోవడమైనది. మరో 127 మంది రోజువారీ కార్మికులు ఇంకా పని చేస్తున్నారు క్లియర్ వేకెన్సీలు ఏర్పడినపుడల్లా మాత్రమే వీరిని విలీనం చేసుకోవడం జరుగుతుంది

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ :- శ్రీ ఇ. పెద్దిరెడ్డి ..

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- ఇ. పెద్దిరెడ్డి . ..

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రివర్యులు సమాధానమిస్తూ, 'ఎ' ప్రశ్నకు లేదండీ, 'బి' ప్రశ్నకు ఉత్పన్నం కాదండీ అన్నారు

(అంతరాయం)

Mr. Speaker :- The Members should understand that after 10'o clock I will not take up further supplementaries

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా సీరియస్ మ్యాటర్ దయచేసి సభ్యులు సహకరించాలి.

(అంతరాయం)

Mr. Speaker :-The members should understand that after 10'o clock I will not take up further supplementaries. Please take your seats.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- అధ్యక్షా, ఇది చాల సీరియస్ మ్యాబర్. దయచేసి సభ్యులు సహకరించాలి.

(అంతరాయం)

Mr. Speaker :- I am sorry, I do not take up I will go according to the procedure. This is not good at all At 10'o clock. I will stop the proceedings. I do not allow. Please take your seats.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం హైదరాబాదు నడిబొడ్డున ఖైరతాబాదులో ఉంది 10, 12 సంవత్సరాల నుండి దినసరి కూలీలుగా రూల్స్ ప్రకారం ఎంప్లాయ్‌మెంటు ద్వారా నియామకమైనప్పటికీ. వారి సర్వీసులను ఇంతవరకు రెగ్యులరైజ్ చేయలేదు. నేను ఆ ఉద్యోగుల సంఘాధ్యక్షుడుగా ఉన్న రోజులలో వారిని పెర్మినెంట్ చేయాలనే విషయాన్నిప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పుడు. లేబర్ కమిషనర్ గారు టెక్స్‌బుక్ ప్రెస్ డైరెక్టరు గారికి వారిని పర్మినెంట్ చేయమని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

Mr. Speaker :- You cannot prolong the issue. This is not good.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ప్రభుత్వ టెక్స్ట్ బుక్స్ ప్రెస్‌లో గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న రోజువారీ కార్మికులను పర్మనెంట్ చేయాలని లోకాయుక్త, లేబర్ కమిషనర్... ...

(అంతరాయం)

Mr. Speaker :- Thisi is the routine procudure and I don't allow you to speak on that question again.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయంలో 1982 ఉంచి వేకెన్సీలలో వారి యొక్క అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ ద్వారా సుమారు 175 మంది రోజువారీ కార్మికులను పనిలోకి తీసుకున్నది. ఆ తరువాత వారిని క్రమక్రమంగా పర్మనెంట్ వేకెన్సీలలో కొందరినీ భర్తీ చేసినప్పటికీ. ఇంకా 127 మంది కడచిన 13, 14 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. నేను ఆ ఉద్యోగుల సంఘ అధ్యక్షునిగా ఉన్న రోజులలో ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. లోకాయుక్త, లేబర్ కమిషనర్ గారు కూడా వారిని పర్మినెంట్ చేయమని ఆదేశించడం కూడా జరిగింది. వారిని పర్మనెంట్ చేయని మాట వాస్తవమేనా అని అడిగినపుడు మంత్రిగారి సమాధానంలో లేదండీ అన్నారు అంటే వారందరినీ పర్మినెంట్ చేశారని అర్థం చేసుకోవాలని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. రెండవ ప్రశ్నకు వారిని పర్మనెంట్ చేయడంలో జరుగుతున్న జాప్యానికి గల

కారణాలను అడిగినపుడు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని నేను కూడా ఆమోదిస్తున్నాను అంటే అందరిని పర్మనెంటు చేసుకున్నప్పుడు ఆ ప్రశ్న ఉత్పన్నం కాదని నేను కూడ ఆమోదిస్తాను ఇంకా 127 మంది కార్మికులు పనిచేస్తున్నారని వారి సమాధానంలో చెప్పి. క్లియర్ వేకెన్సీలు ఉన్నప్పుడు వారిని పర్మనెంట్ చేస్తామని చెప్పడం జరిగింది క్లియర్ వేకెన్సీలంటే నాకు అర్థం కాలేదు 127 మంది దాదాపు 15 సంవత్సరాల నుండి పనిచేయుట కొరకు అవసరమైనపుడు వాళ్లు వేకెన్సీలలో పని చేస్తున్నారా, లేక ఊరికే ఫ్యాక్టరీకి వెళ్లివస్తున్నారా అనే అనుమానం వచ్చేందుకు ఆ సమాధానం అవకాశమిస్తున్నది ఇది చాల తీవ్రతరమైన విషయం. ఒక నిండుప్రాణం కూడా బలికావడం జరిగింది

Mr. Speaker :- I said after 10'o clock I will stop further supplementaries and I will go to next question. There are several ways to raise the issue. You come in another form, I will admit it.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి :- జనరల్ సెక్రటరీ శ్రీ పాండు గారు కూడా వారు ఆత్మాహుతి చేసుకున్న విషయం తమ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లితే, ఈ ఫైలు ఫైనాన్స్‌లో ఉన్న మాట వాస్తవమే, వీరిని వెంటనే పర్మనెంట్ చేయడానికి ..

Mr. Speaker :- (Addressing Sri. E. Peddi Reddy) Why dont' you follow the procedure? This is question hour, you put supplementary. If you don't understand about the question hour, how can I help you.

శ్రీ కె ఇ. ప్రభాకర్ :- స్పీకర్ సార్ గౌరవ సభ్యులు చెప్పినట్లు మొదటి ప్రశ్నకు సమాధానం 'లేదండీ' అని చెప్పాము. అయితే 1982 నుండి నేటివరకు ఆఖరి గ్రేడ్ సర్వీసులలో కళాసీలుగా 290 రోజువారీ కార్మికులుగా విలీనం చేయడం జరిగింది ఇంకా 127 మంది రోజూ వారీ వేతన కార్మికులు పనిచేస్తున్నారు. ఈ 127 మందిని రెగ్యులర్ పోస్టులలో విలీనయం చేయడానికి క్లియర్ వేకెన్సీలు అవసరం. ప్రస్తుతం ఆరు వేకెన్సీలు మాత్రమే ఉన్నాయి. అయితే ఉద్యోగం చేస్తూ, చనిపోయిన వారి కుటుంబ సభ్యుల ఉద్యోగ దరఖాస్తులు వాలుగు, అదేవిధంగా ఉద్యోగ విరమణం చేసిన వారి సభ్యుల దరఖాస్తులు ఏడు మొత్తం 11 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. జి.ఓ.ఎం.ఎస్ నెం 212. ఫైనాన్స్ ప్రకారం క్లియర్ వేకెన్సీలుంటే అబ్జార్బ్ చేసుకోవాలి అని ఉంది. కాబట్టి వారికి మినిమమ్ క్వాలిఫికేషన్, ఉంటే అటెండరు, వాచ్‌మ్యాన్ పోస్టుల్లో తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ డి నాగేందర్ :- సార్, ఇందులో ఒక వ్యక్తి ఆత్మహత్యచేసుకొన్నాడు

శ్రీ పి జనార్ధనరెడ్డి :- సార్. ఒక సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండి లేకపోతే పోస్ట్‌పోన్ అయినా చేయండి

Mr. Speaker .- O.K., I will get it postponed.

చేనెత పనిచారలకు మగ్గాల పంపిణీ

108 -

"3518 - సర్వశ్రీ పి జనార్ధనరెడ్డి , ఎం. కోదండరెడ్డి, డి.ఎల్ రవీంద్రారెడ్డి, గాదె వెంకటరెడ్డి (పరూరు), కె. కాంమాపాలరెడ్డి (పాణ్యం), డి నాగేందర్, ఇ ప్రతాపరెడ్డి ,

వి వెంకటేశ్వరరావు , టి వెంచయ్య (సంతనూతలపాడు), పి. రామయ్య (నిడుమోలు), శ్రీమతి పి. భారతి,. సర్వశ్రీ జె. వెంకయ్య (అల్లూరు), ఎన్ రామువరెడ్డి, ఎన్. రామమోహనరావు, ఎస్ వెంకటవీరయ్య :- చేనేత జౌళి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) చేనేత శాఖ అధికారుల అసమర్థత కారణంగా కోట్లాది రూపాయల కేంద్ర సహాయం మురిగిపోతూ పేద చేనేత పనివారలకు ఇక్కట్లు కలుగుతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) కేంద్ర సబ్సిడీ క్రింద కొనుగోలు చేసిన మగ్గాలను ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత పనివారలకు సక్రమంగా పంపిణీ చేయకుండా, మద్రాసు రాష్ట్రంలో ప్రయివేటు పార్టీలకు అమ్మిన విషయం కూడా వాస్తవమేనా.

(ఇ) అయినచో, వారిపై తీసుకున్న చర్య ఏమి?

చేనేత, జౌళి పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎన్ కిష్టప్ప) :- (అ) లేదండీ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొత్తాలను రిజర్వు బ్యాంకు ద్వారా రాష్ట్ర ఖాతాకు జమ అవుతాయి రాష్ట్ర ఖాతాకు మొత్తాలు జమ అయిన తర్వాత, నిధులను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేనేత, జౌళి పరిశ్రమల శాఖ డైరెక్టరుకు అధికారం ఇస్తూ నిధులను విడుదల చేస్తుంది వివిధ పధకాలు అమలు చేసే నిమిత్తం చేనేత, జౌళి పరిశ్రమ ల డైరెక్టరు, అసిస్టెంటు డైరెక్టర్ల (చేనేత, జౌళి పరిశ్రమ) ద్వారా నిధులను విడుదల చేస్తారు అందువల్ల విడుదలయిన కేంద్ర నిధులు మురిగిపోయే ప్రమాదం లేదు.

(ఆ) లేదండీ సబ్సిడీలు మగ్గాలు ఆధునికీకరించే పధకం ఉంది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం విరాళంతో 1992-93 వరకు కేంద్ర పధకం. తర్వాత దీనిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీచేయడమయింది

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు

రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో సహాయ వాణిజ్యపన్నుల శాఖ కార్యాలయాలను ఏర్పాటు చేసి, అన్ని వ్యాపార వర్గాల నుండి సక్రమంగా పన్నులు వసూలు చేయనందుకు మరియు క్రయ, విక్రయ బిల్లులు జారీ చేయించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 119,86,49,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

రాష్ట్రంలో వాణిజ్య, పన్నుల శాఖాధికారులు, వ్యాపార వర్గాలపై ఖచ్చితమైన పరిశీలనలను జరిపి, వాస్తవ క్రయ, విక్రయాలను, బిల్లులను పరిశీలించక వారు చిత్తు సారం వ్యాపార వర్గాలపై స్వార్థ ప్రయోజనాలనాసించి విదించే పన్నుల విధానాన్ని మరియు ప్రభుత్వ ఆదాయాన్ని తగ్గించే విధానాలకు నిరసనగా

Sri D.L. Ravaindra Reddy :- I beg to move

To reduce the allotment of Rs. 119,86,49,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

Government imposed huge taxes on consumer goods but they are not checking of standardness of the consumeer goods, quality

Sri K. Subba Raju : I beg to move :

To reduce the allotment of Rs. 119,86,49,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

విజయవాడ నగరంలో వాణిజ్య పన్నుల శాఖ స్వంత భవన నిర్మాణమునకు నిధులు కేటాయించనందులకు నిరసనగా

Smt. P. Bharati : I beg to move :

To reduce the allotment of Rs. 119,86,49,000/- for Commercial Taxes Administration by Rs. 1/-

రాష్ట్రంలో అమ్మకపు పన్నును నియమబద్ధంగా వసూలు చేయలేకపోతున్నందుకు నిరసనగా

Sri D. Chinamallaiah : I beg to move :

To reduce the allotment of Rs. 119,86,49,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

కమర్షియల్ టాక్సెస్ సరిగ్గా వసూలు చేయబడుటలేదని అమ్మకం పన్నులలో జీరో వ్యాపారాన్ని అరికట్టుబడుట లేనందుకు నిరసనగా

Sri K. Ramulu : I beg to move :

To reduce the allotment of Rs. 119,86.49,000/- for Commercial Taxes Administration by Rs. 1/-

రాష్ట్రంలో వాణిజ్యపన్నుల శాఖ యంత్రాంగం అసమర్థత, స్వార్థపరత్వం కారణంగా వ్యాపార వర్గాల నుండి సక్రమమైన పన్నుల వసూళ్ళను సాగించి రాష్ట్ర ఆదాయ వనరులను పెంచలేని దురదృష్ట వైఖరిని విమర్శించుటకు.

DEMAND NO. XXVIII - RELIEF AND REHABILITATION

Rs. 8.29,000/-

Sri P. Janardhan Reddy :- I beg to move :

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

గృహ నిర్మాణ పథకాలలో లబ్ధిదారుల నుండి డిపార్ట్‌మెంట్ వారు ఇంటికి 1000/- రూపాయల చొప్పున వసూలు చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

తుఫాను సంభవించిన జిల్లాల్లో బాధితులకు పక్కా గృహాలు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

తుఫాను బియ్యంను మంత్రులు, ఎమ్.ఎల్.ఏలు దొంగచాటున అమ్ముకున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 8,29,000/- for Relief and Rehabilitation by Rs 100/-

రాష్ట్రంలో ఇటీవల సంభవించిన తుఫాను జిల్లాలో సరిఅయిన సహాయ సహకారాలు అందించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

రాష్ట్రంలో కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs 100/-

తుఫానులో నష్టపోయిన రైతులకు భూమిశిస్తు వసూళ్లు రద్దు చేయనందుకు నిరసనగా

Sri B. Venkateswara Rao :- I beg to move :

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs 1/-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ టి.యన్. డి.యన్.టి.సి.ల స్టాఫ్ అసోసియేషన్ గుర్తింపు ఇవ్వమని ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికి అంతకంటే కొద్ది సభ్యులు గల ఆంధ్రప్రదేశ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్‌కు గుర్తింపు ఇచ్చి పై సంఘానికి గుర్తింపు ఇవ్వడంలో అనవసరంగా జరుగుతున్న జాప్యము మరియు వివక్షత చూపిస్తున్నందుకు నిరసనగా.

Sri K. Subba Raju :- I beg to move :

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన వారికి అందించిన సహాయం పెంచనందులకు నిరసనగా.

Sri K. Ramulu :- I beg to move :

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత సంవత్సరము రెండు మండలాలలో వడగండ్ల వర్షము వల్ల రైతులు 10 కోట్ల రూపాయలు నష్టపోయి ఇండ్లు పూర్తిగా

దెబ్బతిన్నా, ప్రభుత్వం కేవలం ఒక బస్తా ఎరువు 50 పర్సెంట్ సబ్సిడీపై ఇచ్చినందుకు నిరసనగా

Smt P. Bharathi :- I beg to move

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 1/-

గుంటూరు జిల్లా పిరంగిపురం మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామానికి చెందిన దిబ్బయ్య అను హరిజన యువకునకు పోలీస్‌కాల్పుల్లో తీవ్రమైన గాయాల వల్ల రెండు కాళ్లు చచ్చుపడిపోయి పనిచేసుకొని బ్రతకడానికి వీలుకాని దుర్భర పరిస్థితులలో ఉన్నప్పటికి అతనికి ఏ విధమైన ఆర్థిక సహాయం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 1/-

ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారుల నుండి ఇల్లు ఒక్కింటికి 1000/- రూపాయలు డిపార్ట్‌మెంట్‌వారు వసూలు చేస్తున్నందకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 1/-

గృహ నిర్మాణ పథకంలోని గృహాలను బీదలకు కేటాయించడంలో కుల ధృవీకరణ పత్రాలు కావాలని వేధిస్తూ తప్పుడు పద్ధతులను అవలంబిస్తున్నందుకు నిరసనగా

Sri N. Narasimha Reddy :- I beg to move :

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 1/-

నల్లగొండ జిల్లాలో గత మార్చిలో వచ్చిన వడగండ్ల వానకు నష్టపోయిన పంటకు చెల్లించిన రిలీఫ్ హెక్టారుకు 525/-రూపాయలకు బదులు 200/- రూపాయలు చెల్లించినందుకు నిరసనగా.

Sri D. Chinamallaiah :- I beg to move :

To reduce the allotment of Rs. 8,29,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

అధిక వర్షాల వలన కూలిపోయిన ఇండ్లకు అట్లాగే కొట్టుకుపోయిన పంటలకు, వరి పాలాలకు చచ్చిపోయిన పశువులకు నామమాత్రపు నష్టపరిహారం చెల్లించనిదానికి నిరసనగా

DEMAND NO. XXIX - RELIEF ON ACCOUNT OF NATURAL CALAMITIES Rs. 133,10,81,000/-

Sri P. Janardhan Reddy :- I beg to move :

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

కేంద్రం నుంచి తగినంత నిధులు రాబట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

తుఫానులో మృతుల కుటుంబాలకు వాగ్దానం చేసిన నష్టపరిహారం ఒకేసారి నగదు రూపంలో చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

తుఫానులో నష్టపోయిన రైతాంగానికి సరిఅయిన నష్టపరిహారం చెల్లించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs 100/-

For not receiving parametres relating to Drought and Cyclone

Sri B. Venkateswara Rao :- I beg to move :

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs 100/-

ఆంధ్రప్రదేశ్ కొబ్బరి దింపు కార్మిక సంఘం (రాజోలు) వారి వినతిపత్రం పరిశీలించి తుఫాను బాధితకేంద్రాలలో ఆ కార్మికులకు సహాయ చర్యలు చేపట్టని తుఫాను కార్యకల్పనా సహాయం కమిషనర్ గారి చర్యలు నిరశించుటకు గాను

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

1996 తుఫాను, భారీ వర్షాలమూలంగా నష్టపోయిన తూర్పు గోదావరి జిల్లా ఉమాకోటేశ్వర స్వామి దేవస్థానం భూముల కౌలుదారులకు లీజును రద్దు చేయనందుకు నిరసనగా.

Sri J. Venkaiah :- I beg to move :

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

అతివృష్టి, అనావృష్టి పీడిత ప్రాంతాల్లో దీర్ఘకాలిక నివారణ చర్యలకు పూనుకొని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకు

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

రాష్ట్రంలో 1996 నవంబరులో జరిగిన తుఫాను, భారీ వర్షాల కారణంగా రైతులకు కొబ్బరి తోటలు, మామిడి తోటులు, యితర భారీ నష్టములకు బాధితులైనప్పటికి అట్టివారికి ఇంతవరకు తగిన సహాయక చర్యలను గైకొనని ప్రభుత్వ వైఖరిని నిరసించుటకుగాను.

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

రాష్ట్రంలో 1996 నవంబరులో జరిగిన తుఫాను, భారీ వర్షాల వల్ల తెగిపోయిన గండ్లుపడిన పాలాలకు, యిసుక మేటలు వేసి వ్యవసాయయోగ్యం కాని పొలాలకు అవసరమైన సహాయక చర్యలను, ఋణసౌకర్యాలను కల్గించని ప్రభుత్వ విధానాలను నిరసించుటకుగాను.

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

రాష్ట్రలో 1996 నవంబరులో జరిగిన తుఫాను. భారీ వర్షాల కారణంగా పాడయిన అన్ని రకాల పంటలకు, భూమిశిస్తు, సెస్సులు రద్దు చేయుచూ పంటలు పండించుటకు అవసరమైన ఋణసహాయాన్ని కలుగచేయని ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ.

Sri D. Rajagopal :- I beg to move :

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలములో 1996 డిశంబర్‌లో వచ్చిన తుఫాను వలన నష్టపోయిన, ఇండ్లు పడిపోయిన వారికి ప్రభుత్వ సహాయం చెల్లించకుండా నష్టపడనివాన్కి యిచ్చినందుకు నిరసనగా.

Sri K. Subba Raju :- I beg to move :

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

విజయవాడ నగరం పరిసర ప్రాంతాలలో వరద శాశ్వత నివారణ చర్యలు చేపట్టని దానికి నిరసనగా.

Sri N. Narasimha Reddy :- I beg to move :

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 1/-

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఏజ్జూరు గ్రామంలో కురిసిన భారీ వర్షములో నష్టపోయిన ఇండ్లకు నష్టపరిహారము చెల్లించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 1/-

పంటల భీమా పధకంలో గ్రామం యూనిట్‌గా తీసుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 1/-

నల్లగొండ జిల్లాలోని కనగల్లు మండలంలో 1993-94లో కురిసిన భారీ వర్షములకు నష్టపోయిన కూలిన ఇండ్ల స్థానే ఇందిరా ఆవాస్ యోజన ఇండ్లు నిర్మించుటకు నిరసనగా.

Sri K. Ramulu :- I beg to move

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గములో ఎకగండ్ల వర్షము 1996 సంవత్సరములో పడి సంవత్సరము గడిచినా నష్టపరిహారం నిబంధనలను మార్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గములో 1996వ సంవత్సరములో వడగండ్ల వాన వలన రైతులు 10 కోట్ల రూపాయలు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించనందుకు నిరసనగా

Smt. P. Bharathi - I beg to move .

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 1/-

గుంటూరు జిల్లా పిరంగిపురం మండల పరిధిలోని గ్రామాలలోను. నత్తినపల్లి మండలానికి చెందిన పల్లపు ప్రాంతాలకు చెందిన గత సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా పేదలు నివసిస్తున్న గుడిసెలు కూలిపోయినప్పటికి వారికి నష్టపరిహారం ఇవ్వనందుకు నిరసనగా

Sri D. Chinamallaiah :- I beg to move :

To reduce the allotment of Rs. 133,10,81,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

తుఫానులు, వరదలు రాకుండా రాష్ట్రం నష్టపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా.

DEMAND NO. XXX - ADMINISTRATION OF RELIGIOUS ENDOWMENTS Rs. 11.42,62,000/-

Sri P. Janardhan Reddy :- I beg to move .

To reduce the allotment of Rs. 11,42.62.000/- for Administration of Religious Endowments by Rs. 100/-

For stopping of Coommon good Fund.

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రాష్ట్రంలో గవర్నమెంట్ దేవస్థానాలలో హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాల వారికి అర్చక పదవులు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,42,62,000/- forAdministration of Religious Endowments by Rs. 100/-

దేవాదాయ ధర్మాదాయ శాఖవారి భూములను ధనిక వర్గాల వారు పట్టాలు చేయించుకుని అనుభవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

తిరుమల తిరుపతి దేవస్థానంలో అనేక అవినీతి కార్యక్రమాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రాష్ట్రంలో భూస్వాములు బినామీ పేర్లతో దేవాదాయ భూములను అనుభవిస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

దేవాదాయ ధర్మాదాయ శాఖలకు చెందిన భూములను పేదవారికి తక్కువ రేట్లకు కౌలుకు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రాష్ట్రంలో ధర్మాదాయ సంస్థల నిధుల నుండి ఇతర సాంఘీక చర్యలు చేపట్టనందుకు విరసనగా.

Sri B. Venkateswara Rao :- I beg to move .

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs 100/-

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గోవిందాపురం - ఆళ్ళవాడు గ్రామంలో గల ఆలయ పాలక వర్గం ఏకపక్షంగా వున్నందున రద్దుపరచి గ్రామంలోని ఇన్ని వర్గాల వారిని చేర్చమని డిమాండ్ చేయుటకు

Sri K. Ramulu :- I beg to move :

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ భూములను చిన్నతరగతులు పట్టా చెయించుకొని అనుభవిస్తున్నా ప్రభుత్వము చర్య తీసికొనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలములో సంవత్సరాల కొలది సాగుచేస్తున్నా బలహీనవర్గాల వారికి దేవాలయభూములపై హక్కు కల్పించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,42,62 000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలము కొంగరకలాన్ దేవాలయ భూములను 57 ఎకరాలు గ్రామ పరిపాలనాధికారి గారి కుటుంబాలు పట్టా చేసుకొని అనుభవిస్తున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,42,62 000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గములో భూస్వాముల దేవాలయ భూములు పట్టా చేసుకొని అనుభవిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములో దేవాలయం భూములను సాగుచేస్తున్న సన్న, చిన్నకారు రైతులకు హక్కు కలిగించనందుకు నిరసనగా

Sri J. Venkaiah :- I beg to move :

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రాష్ట్రంలోని అన్ని దేవాలయం, ధర్మాదాయ భూములలో వాస్తవ హక్కుదారులను గుర్తించి, బినామీ కౌలుదారులను తొలగించి, దేవాదాయ ధర్మాదాయ భూముల లీజులను పునర్నిర్ణయించి, దేవాలయ ధర్మాదాయ సంస్థల ఆదాయ వనరులను పెంచని ప్రభుత్వ వైఖరిని నిందిస్తూ

To reduce the allotment of Rs. 11,42,62,000/- forAdministration of Religious Endowments by Rs. 100/-

రాష్ట్రంలో మత ధర్మాదాయ సంస్థల నిధుల నుండి నిధులను తెప్పించి యితర సాంఘిక సర్వీసులను చేపట్టనందుకు నిరసనగా

Sri J. Ranga Reddy :- I beg to move

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 1/-

నల్లగొండ జిల్లా సూర్యాలగూడ పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో కళ్యాణ మంటపం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనందున నిరసనగా

Sri K. Subba Raju :- I beg to move

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

విజయవాడ నగరంలో పాతబస్తీలో టి.టి డి ఆధ్వర్యాన కళ్యాణమండప నిర్మాణానికి చర్యలు చేపట్టనందులకు నిరసనగా.

Sri N. Narasimha Reddy .- I beg to move :

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 1/-

నల్లగొండ అసెంబ్లి నియోజకవర్గంలోని దేవాలయ భూములపై కౌలు చేయుచున్న పేదవారికి తక్కువ రేటులో దేవాలయ భూమిని ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 1/-

నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్నేపర్తి సీతారామచంద్రస్వామి దేవాలయంనకు కమిటీ నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 1/-

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని శాపెల్లి గ్రామ దేవాలయ కమిటీని నియమించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs 1/-

నల్లగొండలోనిసీతారాముచంద్రస్వామి మరియు హనుమాన్ దేవాలయాలకు కమిటీలు వేయనందుకు నిరసనగా

Smt P. Bharathi :- I beg to move .

To reduce the allotment of Rs 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 1/-

గుంటూరు పట్టణంలో 100 ఎకరముల దేవాదాయ భూములను ఇండ్ల స్థలముల కొరకు అక్రమంగా విక్రయాలు జరిగినట్లు ప్రభుత్వానికి పూర్తి ఆధారంతో సమాచారం తెలియజేసినప్పటికీ ఈ విక్రయాలను అరికట్టి దేవాలయ భూములు కాపాడుటలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs 1/-

గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని వేణుగోపాల స్వామి ఆలయ భూములలో గత 25 సంవత్సరాలుగా నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs 1/-

దేవాదాయ శాఖకు చెందిన కార్య నిర్వహణ అధికారులకు ఎండోమెంటు యాక్టు నెం. 30/87లోని సెక్షన్ 29 (6) ప్రకారం మరియు పరిపాలనా ట్రిబ్యునల్ ఉత్తర్వు నెం 3139/9, తేది 20.7.94 ప్రకారం జీతభత్యాలు వగైరా ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించవలసిన విధానమును అమలు జరపనందుకు నిరసనగా

Sri D. Chinna Mallaiah : I beg to move .

To reduce the allotment of Rs. 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

దేవాదాయ, ధర్మాదాయ భూములను వాస్తవ సాగుదారులైన పేదలను కౌలుదారులుగా గుర్తించబడనందులకు నిరసనగా

To reduce the allotment of Rs 11,42,62,000/- for Administration of Religious Endowments by Rs 100/-

తిరుమల తిరుపతి మరియు వేములవాడ రాజేశ్వర స్వామి నిధుల నుండి మండల హెడ్ క్వార్టర్‌లలో కళ్యాణ మండపాలు మంజూరి యిస్తామని ప్రస్తుతం ఇవ్వబడుల లెనందులకు నిరసనగా.

DEMAND NO. XLVI - SURVEYS AND STATISTICS Rs. 13,52,95,000/-

Sri E. Pratap Reddy :$ I beg to move .

To reduce the allotment of Rs 13.52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

రాష్ట్రంలో సర్వేయర్స్ కొరత ఉన్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

ప్రభుత్వం సర్వేలు నిర్వహిస్తున్నప్పుడు మల్టీపర్పస్ గుర్తింపు కార్డులు ఇస్తాము అని చెప్పి, పంపకాన్ని ఇంతవరకూ ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

గణాంకశాఖ సేకరిస్తున్న సామాజిక, ఆర్థిక, ఇతర గణాంక వివరాలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు అన్ని శాఖలకు కేటాయించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 13,52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

రాష్ట్ర గణాంక శాఖ సేకరిస్తున్న సమగ్ర నివేదికలను పరిశీలించి ప్రజోపయోగకర విషయాలపై తక్షణ చర్యలు గైకొననందుకు నిరసనగా

Sri J. Venkaiah :- I beg to move :

To reduce the allotment of Rs. 13,52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

రాష్ట్ర గణాంక శాఖ సేకరిస్తున్న వివిధ విషయాలపై సమగ్ర నివేదికలను పరిశీలించి ప్రజోపయోగకర విషయాలపై తక్షణ చర్యలను గైకొనుటలో విఫలమైన విధానాలను ప్రభుత్వ దృష్టికి నిరసనగా

To reduce the allotment of Rs. 13,52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం సాధారణ జనాభా లెక్కల సర్వేలు నిర్వహించునప్పుడు ఆయా కుటుంబాలకు మల్టీ పర్పస్ గుర్తింపు కార్డుల ఇచ్చాడా చేయునట్లు చెబుతున్న పంపకాన్ని యింతవరకు ప్రారంభించి పూర్తి చేయనందుకు నిరసనగా

Sri K. Subba Raju - I beg to move :

To reduce the allotment of Rs. 13,52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

విజయవాడ నగరంలో ప్రస్తుత పరిస్థితుల కనుగుణంగా రీసర్వే చర్యలు చెపట్టనందులకు

Sri K. Ramulu :- I beg to move :

To reduce the allotment of Rs. 13,52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వ గణాంకశాఖ పేకరిస్తున్న సామాజిక, ఆర్థిక యితర గణాంక వివరాలకు అనుగునంగా ప్రభుత్వం సరైన నిధుల కేటాయింపులను అన్ని రాబడులకు కేటాయించనందులకు నిరసనగా

To reduce the allotment of Rs 13,52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము ముచ్చర్ల సాయిరెడ్డి గూడెం గ్రామంలో పేదలకు ప్రభుత్వ భూములు పట్టాలు ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా సర్వే చేయక, భూములను పేదలకు స్వాధీనం చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs 13,52,95,000/- for Surveys and Statistics by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా రాచులూరు గ్రామంలో ప్రభుత్వ భూమి 1992 సంవత్సరం పేదలకు పట్టాలు ఇచ్చి సర్వే చేయకుండా భూములు పేదలకు స్వాధీనం చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 13,52,95,000/- for Surveys and Statistics by Rs 100/-

రాష్ట్రంలో సర్వేయర్ కొరత తీర్చనందుకు నిరసనగా

Mr. Speaker :- Cut Motions moved.

ప్రకటన

వ్యవసాయరంగానికి విద్యుచ్ఛక్తి సరపరా గురించి

మిస్టర్ స్పీకర్ :- స్టేట్‌మెంట్ బైది చీఫ్ మినిస్టర్

(స్టేట్‌మెంట్ కాపీలు తమకు అందలేదంటూ కొందరు సభ్యులు గౌరవ సభాపతి దృష్టికి తీసుకొని వచ్చారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- సర్క్యులేట్ చేయలేదా?

శ్రీ పి జనార్ధనరెడ్డి :- చేయలేదు

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- మాకు రాలేదండి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- 50 సంవత్సరాల లెధార్జీ ఇంకా కొంచెం టైమ్ పడుతుంది.

(కాంగ్రెస్ సభ్యులనుండి అంతరాయం)

మీరు చెప్పనక్కర్లేదు. ముందుకు వెళ్తున్నామా, వెనక్కు వెళ్తున్నామా మీరు చెప్పనక్కర్లేదు ప్రజలే చెపుతారు

శ్రీ పి. జనార్దనరెడ్డి :- ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్ చెపుతుంటే ఇంకా నోట్ సర్క్యులేట్ కాలేదు. మరి ముందుకు వెళుతున్నామా, వెనక్కి వెళ్లుతున్నామా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితిని, ముఖ్యంగా వ్యవసాయరంగానికి 9 గంటలపాటు విద్యుత్ సరఫరాకు సంబంధించిన విషయాన్ని నేను స్వయంగా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాను. వర్షాలు సమృద్ధిగా కురిసి, భూగర్భ జలాలు పుష్కలంగా వున్న కారణంగా, వ్యవసాయ రంగం క్రింద విద్యుత్ వినియోగం 1996. ఫిబ్రవరిలో రోజుకు 29.59 మిలియన్ యూనిట్లుగా వుండగా, 1997, ఫిబ్రవరిలో వినియోగం రోజుకు 37.7 మిలియన్ యూనిట్లకు చేరుకున్నది. 1997, మార్చిలో రోజుకు 40.2 మిలియన్ యూనిట్లకు ఇంకా పెరగవచ్చునని ఆశించడమయింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ, 1996. ఫిబ్రవరిలో రోజుకు సుమారుగా 95.1 మిలియన్ యూనిట్ల చొప్పున సరఫరా చేస్తుండగా, ఇపుడు ఫిబ్రవరి మొదటి వారంలో రోజుకు 102 37 మిలియన్ యూనిట్లకు పెంచింది. ప్రయివేటు సెక్టారు ప్లాంట్ల నుండి సుమారుగా 240 మెగావాట్ల విద్యుత్తును అదనంగా ఉత్పత్తి చేయడం, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ నుండి 30 మెగావాట్ల నుంచి 60 మెగావాట్ల మేరకు మిగులు విద్యుచ్ఛక్తిని కొనుగోలు చేయడం, 1996. జనవరిలో 85 99 శాతంగా వున్న రాష్ట్ర విద్యుత్ సంస్థ ధర్మల్ స్టేషన్ల పి.ఎల్.ఎఫ్.ను ఇది వరకు ఎప్పుడూ లేనంతగా 1997, జనవరి మాసంలో 88 53 శాతానికి పెంచడం వంటి చర్యలతో సహా వివిధ చర్యల ద్వారా ఈ పెంపుదలను సాధించడం జరిగింది. అయినప్పటికీ, 1996. ఫిబ్రవరిలో 95 1 మిలియన్ యూనిట్లుగా వున్న దినసరి సరఫరా 1997, ఫిబ్రవరిలో సుమారుగా 104 మిలియన్ యూనిట్లుగా వున్నా కూడ, రోజుకు సుమారుగా 17 మిలియన్ యూనిట్లు చొప్పున విద్యుత్ కొరత ఉన్నట్లు కనుగొనడమయింది వ్యవసాయరంగానికి చేస్తున్న 9 గంటల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా, వ్యవస్థ అవసరాలను తీర్చేందుకు వీలుగా, రాష్ట్రమంతటా, పరిశ్రమలపై 30 శాతం నుండి 40 శాతం మేరకు విద్యుత్ కోతను విధించడమయింది. గృహావసరాలకు పగటిపూట రోజుకు 4 గంటల చొప్పున లోడ్ షెడ్డింగును ప్రవేశపెట్టడమయింది ఈ చర్యలను తీసుకొన్నప్పటికీ, గత కొన్ని రోజులలో వ్యవస్థ అవసరం రోజుకు 109 మిలియన్‌యూనిట్ల వరకు చేరుకున్నది. ఇందువల్ల, రోజుకు సుమారుగా 4 7 మిలియన్ యూనిట్ల మేరకు సగటున దినసరి లోడ్ రిలీఫ్ అవసరమయింది. ఫలితంగా, పగటిపూట నిర్ణీతేతర సమయాల్లో విద్యుత్ కోత సమస్యలు ఎదురయ్యాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థ, ఈ విద్యుత్ కోతలకు పరిహారంగా రాత్రి సమయాల్లో విద్యుత్‌ను సరఫరా చెసినప్పటికి నిర్ణీతేతర సమయాల్లో ఈ విద్యుత్ సరఫరా కోత పట్ల రైతులు, తమ తీవ్ర నిరసను తెలియజేశారు. వ్యవసాయదారులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో వుంచుకొని, రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితిని మెరుగుపరచేందుకు అనేక చర్యలు తీసుకొన్నాను.

1. ఎన్.టి.పి.సి తూర్పు ప్రాంతం నుండి 150 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ప్రక్రియను ఖరారు చేశాము. ఈ విద్యుత్తును ఒరిస్సాలోని 'గ్రిడ్కో' ద్వారా బలిమెల అప్పర్ సీలేరు వరకు తరలించడమవ్వతుంది. ప్రస్తుత లైన్ల సామర్థ్యానికి ఇది గరిష్ట లోడుగా ఉంటుంది. దీనిని తూర్పు ప్రాంతం నుండి తరలించాల్సి వుంటుంది. ఈ ఏర్పాటు వల్ల, రాష్ట్రంలో రోజుకు 3 మిలియన్ యూనిట్ల చొప్పున విద్యుత్‌ను అదనంగా సరఫరా చేయడానికి వీలవుతుంది.

2. రాష్ట్ర విద్యుత్ సంస్థ 20.2.97 నుండి ఈ అదనపు సంపదాను తీసుకొవడం ప్రారంభించడంతొ, విద్యుత్ సంస్థ. విద్యుత్‌ను సంతృప్తికరంగా సరఫరా చేయకలుగుతుందని ఆశిస్తున్నాను. అయినప్పటికీ, వ్యవసాయానికి చెసె విద్యుత్ సరఫరా భారం, మార్చిలొ ముఖ్యంగా పంటలు కొతలకు వచ్చే సమయంలొ ఇంకా పెరగగలదు. జల ఎద్యుదుత్పాదనను మార్చిలొ రోజుకు 2.5 మిలియన్ యూనిట్లు అంటె రోజుకు 19 మిలియను యూనిట్ల నుండి 21.5 మిలియన్ యూనిట్లకు పెంచెందుకు నేను కార్యక్రమాన్ని చూపించించగా, వ్యవసాయ విద్యుత్ సరఫరా భారం దీనికంటే ఇంకా పెరగవచ్చును. అందుచేత, వ్యవసాయానికి రోజుకు 9 గంటల చొప్పున కనీస సరఫరాను నిర్వహించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుందన్న విషయాన్ని దృష్టిలో వుంచుకొని, ఈ అదనపు సరఫరా కొసం. పరిశ్రమలపై విద్యుత్ కొత అధికం చేయాల్సి వుంటుందని, గృహావసరాలపై పగటి సమయంలో ఇంకొక గంట, విద్యుత్ వినియోగం ఎక్కువగా వుండే సాయంత్రం వెళ అర్ధ గంట నుండి ఒక గంట వరకు విద్యుత్ కొతను విధించాల్సి వుంటుందని నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

3. విద్యుత్ సరఫరా వ్యవస్థలో కొన్ని లొటుపాట్లు ఉన్నందున, రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో రాష్ట్ర విద్యుత్ సంస్థ, సక్రమయిన వోల్టేజిలతొ తగినంత విద్యుత్‌ను సరపరా చేయలేకపొతున్నది లేదా ట్రాన్స్‌ఫార్మర్లలో ఓవర్ లొడింగ్ ఫలితంగా, విద్యుత్ కొత నిర్దిష్ట సమయాలను పాటించలెకపొతున్నది. యన్.టి.పి.సి. యొక్క రామగుండం దర్మల్ పవర్ స్టెషను వద్ద గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా విద్యుత్ సరపరా అవుతున్న ప్రాంతం. పైన తెలియజేసిన సమస్యను ఎదుర్కొంటున్న అట్టి ప్రాంతాలొ ఒకటి ఈ ట్రాన్సఫార్మర్లు ఆదిలాబాదు. నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లోను, మెదక్, నల్గొండ, వరంగల్లు జిల్లాలలొ కొన్ని ప్రాంతాలలోను వున్న 22 ఫీడర్ లొడ్‌లకు విద్యుత్‌ను సరఫరా చెస్తున్నాయి. రబీ కాలంలో ఈ ట్రాన్స్‌ఫార్మర్లు ఓవర్ లొడ్‌కు గురి అవుతున్నాయి. ఈ ఫీడర్లను ట్రిప్పింగ్ చేస్తూ, లొడ్ రిలీఫ్‌ను పొందడం జరుగుతున్నది. ఈ సమస్యను అధిగమించడానికి, ప్రత్యేకంగా ఈ ఫీడర్ల క్రింద సరఫరా అవుతున్న ప్రాంతాల కోసం ప్రత్యేక షెడ్యూలును రూపొందించి. ఈవిషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయడమయింది. పై జిల్లాల్లొని అన్నీ లొడ్‌లకు వర్తించే విధంగా, ఒక్కొక్క దపాలో 2 గంటల పాటు వుండేలాగ 3 దఫాలుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గించే ఒక షెడ్యూలు ఇదివరకే అమలులో ఉంది అయితే, రైతులకు తొమ్మిది గంటలపాటు విద్యుత్ సరఫరా జరుగుతున్నది. తమట్రాన్సఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుకొవలసిందిగా యన్.టి.పి.సి. రాష్ట్ర విద్యుత్ సంస్థ కోరింది. ఈ విషయలో వారు, తమ అశక్తతను వెలిబుచ్చిన దృష్ట్యా, రాష్ట్ర విద్యుత్ సంస్థ, తమ సొంత ఖర్చులతో ఈ పనులను చెపట్టవలసిందిగా నేను కొరాను విద్యుత్ ఆర్థిక సహాయ సంస్థ నుండి రాష్ట్ర విద్యుత్ సంస్థకు రూ 8 16 కోట్ల రుణాన్ని నెను నమీకరించగలిగాను. యన్.టి పి.సి. స్విచ్ యార్డులో 315 యం పి.లు ఒక ట్రాన్స్‌ఫార్మరును స్థాపించే పనిని రాష్ట్రవిద్యుత్ సంస్థ చేపట్టింది. ఈ పని మె చివరి నాటికి పూర్తి కాగలదని ఆశించడమయింది

4. వ్యవసాయరంగానికి విద్యుత్‌ను సరఫరా చేయడంలొ రాష్ట్ర విద్యుత్ సంస్థ ఎదుర్కొంటున్న ప్రధాన కారణాలలో, రాష్ట్రవ్యాప్తంగా అధికసంఖ్యలో అనదికారిక విద్యుత్ కనెక్షన్లు విస్తరించి ఉండడం అతి ముఖ్యమయినదన్న విషయం ఏ కుందరకు విదితమే.

హెచ్.పి. ఒక్కింటికి రూ. 1000/-లు నామమాత్రపు ధరను చెల్లించడం ద్వారా ఈ పంపుసెట్లను క్రమబద్ధీకరించే ఒక పథకాన్ని ప్రకటించడమయింది. ఈ పథకం 30.9.96 తేదీ నాటితో ముగియవలసి ఉండగా, మీ అందరి నుండి విన్నపాలు అందినందున. 31.10 96 నాటికి. అటు పిమ్మట 30.11.96 వరకు ఆపై 15.1.97 తేది వరకు పొడగించడం జరిగింది ఇంతవరకు 1,45,265 మంది రైతులు, తమ విద్యుత్ కనెక్షన్లను క్రమబద్ధీకరించడానికి ఆసక్తిని తెలియజేశారు. రాష్ట్ర విద్యుత్‌సంస్థ, ఈ కనెక్షన్లను సముచిత సామర్థ్యం గల కండక్లర్లను, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తూ, విద్యుత్ సంస్థ ప్రమాణాల మేరకు తీసుకురావడానికి చర్య తీసుకుంది. అయితే, ఈ పని పూర్తి కావడానికి మరికొన్ని మాసాలు పట్టవచ్చును. ఇది ఇలా ఉండగా, మిగిలిన పంపుసెట్లను క్రమబద్ధీకరించవలసిందిగా కోరుతూ ఇప్పటిక కూడా అనేక సంఖ్యలో విన్నపాలు అందుతున్నట్లు నేను గమనించాను ఒక ప్రత్యేక కేసుగా పరిగణించి, హెచ్.పి. ఒక్కింటికి రూ. 2000/-లు కనీస ఛార్జీని చెల్లించడం ద్వారా అక్రమ పంపుసెట్ల కనెక్షన్లను క్రమబద్ధీకరించుకొనడానికి 15.3.97 వరకు మరో అవకాశాన్ని కల్పిస్తున్నాను ఈ కాలపరిమితిని మరోమారు పొడగిండం జరిగదని, నక్రమ వినియోగదార్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని. ఈ తేది తరువాత అక్రమ కనెక్షన్లను అన్నింటిని తొలగించడానికి రాష్ట్ర విద్యుత్ సంస్థ కరిన చర్యలు తీసుకుంటుంది. ఈ పథకం క్రింద మీ నియోజకవర్గంలో అన్ని అక్రమ కనెక్షన్లు క్రమబద్ధీకరించబడేలా చూడవలసిందని మిమ్ములను నేను కోరుతున్నాను

5., వ్యవసాయ అవసరాలను తీర్చడానికి సకల విధాల కృషిసలుపుతూ, విద్యుత్ చౌర్యాన్ని కనుగొనడానికి అక్రమ హీటర్లు, కుక్కర్లు, వ్యవసాయ కనెక్షన్లు తొలగించడానికి రాష్ట్ర విద్యుత్ సంస్థతో మీరందరూ సహకరించవలసిందిగా నేను మిమ్ములను కోరుతున్నాను లోగడ తెలియజేసిన విధంగా, మార్చి మాసంలో వ్యవసాయ లోడ్‌లు మరింత పెరగగలవు. ఇందువల్ల, మరింత విద్యుత్ కోతను విధించవలసిన అవసరం ఏర్పడుతుంది రాత్రి సమయాలలో విద్యుత్ కోత విధించినట్లయితే, ప్రజలందరూ, ముఖ్యంగా విద్యార్థులు, ప్రస్తుత విద్యుత్ కోతను మరింతగా పెంచినట్లయితే. పరిశ్రమలు ఎంతో ప్రయాసలకు గురి అవుతారన్న విషయం నాకు తెలును. ఈ సందర్భంగా, ఈ అక్రమ లోడ్‌లు తొలగించవలసిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయని నేను మరో మారు తెలియజేస్తున్నాను. విచక్షణ లేని కొంతమంది వల్ల రాష్ట్ర విద్యుత్ సంస్థకు చెందిన 95 లక్షల మంది వినియోగదార్లను ఇబ్బందులకు గురి చేయలేము. విద్యుత్ చౌర్యం ఒకసామాజిక నేరం. ఈ అక్రమ లోడ్‌లను తొలగించడానికి ఒక ముమ్మర కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్న రాష్ట్ర విద్యుత్ సంస్థకు మీరందరూ చేయూత నివ్వవలసిందిగా వేమ మరో మారు కోరుతున్నాను. పట్టణ ప్రాంతలు, గ్రామీణ ప్రాంతాలలోని అక్రమ కనెక్షన్లను సమర్థవంతంగా తొలగించడానికి పోలీసు, రెవెన్యూ యంత్రాంగాన్ని ఉపయోగిస్తూ రాష్ట్రమంతటా 15.3.97 తేదీ లగాయతు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడమవుతుంది. రాష్ట్ర విద్యుత్ సంస్థకు చెందిన వాస్తవ వినియోగదారులకు ప్రత్యేకించి, అధీకృత కనెక్షన్లను కలిగి వున్న వ్యవసాయదారులకు న్యాయం చేకూరేటట్లు చూడడానికి ఈ చర్య ఎంతయినా అవసరం

6. జిల్లా కలెక్టర్లు. తమ జిల్లాలలో విద్యుత్ సరఫరాను రోజు వారి ప్రాతిపదికపై విశితంగా పర్యవేక్షించి, జిల్లా ప్రణాలిక మండలి చెయిర్మనతో పాటు ఆ జిల్లా మంత్రులకు,నాకు వివేదికలను పంపవలసిందిగా వారిని కోరాను. రాష్ట్ర విద్యుత్ సంస్థకు చెందిన నియోజకవర్గ

స్థాయి సంఘాల సమావేశాలను మీరు నిరంతరం నిర్వహిస్తున్నారని నేను విశ్వసిస్తున్నాను. పంటకోత పనులు చాలా వరకు పూర్తి అయ్యే ఏప్రిలు మూడవ వారం వరకు ప్రతి శనివారం / ఆదివారం నాడు వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా గురించి జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించవలసిందిగా జిల్లా కలెక్టర్లను నేను ఆదేశించాను. శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్తుల చెయిర్మన్లు అందరినీ ఈ సమావేశాలకు ఆహ్వానించడమవుతుంది. ఈ సమావేశంలో, ఇతర విషయాలతో పాటు, రైతులు, 9 గంటల పాటు సరఫరాలో తమ పూర్తి కోటాను పొందుతున్నారా, ఆ సరఫరాలో అంతరాయాలు, ఏవైనా ఉన్నట్లయితే, వాటి స్వభావం, వోల్టేజీలు తగినంతగా వున్నాయా, ట్రాన్స్‌ఫార్మర్లను 48 గంటల నిర్ణీత వ్యవధి లోపల తొలగించి, కొత్తవాటిని వుంచుతున్నారా అనే విషయాలను సమీక్షించడమవుతుంది. ఏదైనా ప్రాంతం లో వోల్టేజ ఏర్పడినట్లు కనుగొన్న సందర్భంలో, అదనంగా అరగంట నుంచి ఒక గంటపాటు విద్యుత్ సరఫరాకు అనుమతించాలని కూడా నేను ఉత్తరువు చేశాను. అయినప్పటికీ,కొత్త సబ్‌స్టేషన్లను నిర్మించకుండా మెరుగుపరచడానికి వీలుకాని ఈ లో వోల్టేజి ప్రాంతాలను మొదట్లోనే గుర్తించవలసి ఉంటుంది. అట్టి అదనపు సరఫరాకు పూర్వమే రాష్ట్ర విద్యుత్ సంస్థ ఆమోదాన్ని ముందుగానే పొందడమయింది. ఈ సమావేశాలకు మీరు హాజరై, మీ నియోజకవర్గంలోని సమస్యలను సకాలంలో పరిష్కరించవలసిందిగా నేను కోరుతున్నాను. వ్యవసాయరంగానికి 9 గంటలపాటు విద్యుత్‌ను సరఫరా చెయాలనే ప్రభుత్వ హామీ నెరవేరేటట్లు చూడడానికి ఈ సమీక్షా సమావేశాల మినిట్లను నేను స్వయంగా సమీక్షిస్తాను. కొన్ని విషయాలను మీ దృష్టికి తెస్తాను. రాష్ట్రంలో ఈసారి వర్షాలు బాగాపడ్డాయి. గత సంవత్సరం జనవరిలో వ్యవసాయానికి 89.44 మిలియన్ యూనిట్స్ వాడితే, ఈ సారి జనవరిలో 33.5 మిలియన్ యూనిట్స్ వాడారు. గత ఫిబ్రవరిలో 29.59 మిలియన్ యూనిట్స్ వాడితే ఈ సారి 37.7. మిలియన్ యూనిట్స్ రోజుకి వాడకం ఉంది. గత మార్చిలో 29.7 మిలియన్ యూనిట్స్ రోజుకి వాడడం జరిగితే ఈ సారి 40.2 మిలియన్ యూనిట్స్‌కి పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ రోజున ఇండస్ట్రియలిస్ట్స్‌కి 40 శాతం నుండి 50 శాతం, 60 శాతం వరకూ కూడా కోత పెట్టే అవకాశ ఉంది. ఏప్రిల్‌లో విద్యార్థులకు పరీక్షలు ఉంటాయి. తప్పనిసరిగా వారికి కూడా పవర్ కట్ పెట్టి, వారిని బాధపెడుతున్నాము. వర్షాలు బాగా పడ్డాయి. హైదరాబాద్ జిల్లా విషయం చూస్తే హైదరాబాద్ జోన్‌లో 30 శాతం అదనంగా విద్యుత్ లోడ్ పెరిగింది. పి.ఎల్. లాస్ట్ ఇయర్ కంటే పెరిగింది. గత జనవరిలో 91.4 మిలియన్ యూనిట్స్ ఉంటే ఈసారి 97.7. మిలియన్ యూనిట్స్ చేశాము. ఫిబ్రవరి, 96లో 95.1 మిలియన్ యూనిట్స్ ఉంటే ఫిబ్రవరి, 1997లో 104 మిలియన్ యూనిట్స్ కాగా, మార్చిలో 1996లో 97.1 మిలియన్ యూనిట్స్ కాగా, ఈసారి 108 మిలియన్ యూనిట్స్ చెయ్యాలని ప్లాన్ చేస్తున్నాము. ఇదే కాకుండా రికార్డ్ స్థాయిలో జనవరిలో 88.53 శాతం పి.ఎల్.ఎఫ్ సాధించడం జరిగింది. ఆల్ ఇండియా స్థాయిలో కానీ లేదా ఇతర స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ లేదా ఎన్.టి.పి.సిలతో కంపేర్ చేస్తే హయ్యస్ట్ పి.ఎల్.ఎఫ్ చెయ్యడం జరుగుతోంది. ప్రికాషనరీ మెజర్స్ తీసుకుని విజయవాడ, ముద్దనూరుల వద్ద 112 టన్నుల బొగ్గు స్టాక్ చేశాము. మరొక విషయం, డిస్ట్రిబ్యూషన్ ఎ.పి.ఎస్.ఇ.బి.కి సంబంధించి డిసిప్లిన్ కావాలి. దొంగ కరెంటు, మీటర్లు లేకుండా వాడుతున్నారు. ఎ.సి.లు పెట్టుకుని, మీటర్లని వెనక్కితిప్పి, వాడుతున్న సందర్భాలు చాలా ఉన్నాయి. రెవెన్యూ

10.30 ఉ॥

కలెక్షన్స్‌ను ఈ మధ్య పెంచడం జరిగింది. ఇంకా పెరగవలసి ఉంది. ఇటీవల 1,45,000 కనెక్షన్స్‌ని రెగ్యులరైజ్ చేశాము. ఫైనల్‌గా రాబోయే రోజులలో మార్చి, 15 వరకూ టైం ఇచ్చాము అప్పటిలోగా హెచ్.పి.కి రూ. 2000 కడితే రెగ్యులరైజ్ చేస్తాము. అప్పటికి కూడా రెగ్యులరైజ్ చేసుకోకుండా, ఇంకా మిగిలి ఉంటే, ఇంకా దొంగ కరెంటు వాడుతుంటే స్టబర్న్‌గా చర్య తీసుకుంటాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. వర్సింహులు (ఆలేరు) :- అధ్యక్షా.. ఎస్.సి. ఎస్.టి.లకు

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- నేను చెప్పిన తరువాత అడగండి దొంగ కరెంటు వాడడం విషయంలో కులాల ప్రాతిపదిక తేవద్దు.

శ్రీ డి. నాగేందర్ :- ఇండస్ట్రీస్‌లో కూడా వాడుతున్నారు

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ప్లీజ్ వినండి టోటల్‌గా ఎ.పి.ఎస్.ఇ.బిలో డిసిప్లిన్ తేవాలని నిర్ణయం తీసుకున్నాము. స్వార్థపరులు కరెంటు దొంగతనంగా వాడడం లేదా వాడిన దానికి డబ్బు కట్టకుండా ఉండడం జరుగుతోంది. ఆ రకంగా కొందరు చెయ్యడం, వారి మీద చర్య తీసుకోవడం లేదని మిగతా వారు కూడా అదే రకంగా, చెయ్యడం కూడా ఉంది విపరీతంగా కరెంటును దొంగలిస్తున్నారు కనుకనే నిర్ణయం తీసుకున్నాను. 95 లక్షల మంది కన్‌స్యూమర్స్ ఉన్నారు. 1,45,000 మంది రెగ్యులరైజ్ చేసుకున్నారు ఇంకా చేసుకోని వారు కొందరు ఉన్నారు. ఎవరయిన దొంగతనంగా కరెంటు వాడుకుంటున్న వారిని పట్టించినట్లయితే వారికి ఇన్‌సెన్టివ్‌గా రూ. 50 వేల మాగ్జిమం పెట్టి పర్సంటేజి కట్టి ఇస్తాము. ఇండస్ట్రీస్ అంటున్నారు. ఆ మేరకు సమాచారం ఉంటే ఇవ్వండి ఇచ్చిన వారి పేరును గుర్తిస్తాము గంటలోగా రెయిడ్ చేయిస్తాము. ఆ రకంగా సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను కఠిన చర్యలు తీసుకోకపోతే నిలబడే పరిస్థితి కూడా లేదు. రాబోయే రోజులలో అందరూ ఒప్పుకుంటె బిల్లు తెస్తాము. ప్రజాప్రతినిధులు దొంగ కరెంటు వాడితే డిస్‌క్వాలిపై చేస్తాము. ఉద్యోగస్తులు వాడితే లేదా వాడడానికి సహకరించినా వారిని డిస్‌మిస్ చేసే ప్రపోజల్ పెడతాము. కన్‌స్యూమర్స్ దొంగ కరెంటు వాడితే ప్రాసిక్యూట్ చేసే అవసరం ఉంది. అందరూ సహకరిస్తే ఎ.పి.ఎస్.ఇ.బి. వారు, మనం కూడా పబ్లిసిటీ ఇద్దాము. మీరంతా కూడా పబ్లిసిటీ ఇవ్వండి. ఆ రకంగా చేద్దాము. 15వ తేదీ తరువాత ఎవరయినా దొంగ కరెంటు వాడితే స్టబర్న్ యాక్షన్ ఉంటుంది డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటాము. కొందరు సభ్యులు అంటున్నారు. దొంగ కరెంటు వాడితే రేషన్ కార్డ్ రద్దు చెయ్యమని. అది కూడా పరిశీలిస్తాము. 102 శాతం వారి కోసం 95 శాతాన్ని శాక్రిఫైస్ చెయ్యలేము. ఒక శాతం చెడ్డవారు ఉండవచ్చు. వారిని శిక్షించడం అవసరం. మళ్లీ అసెంబ్లీ ఉంటుంది. అప్పుడు చేద్దాము. రెగ్యులేట్ కావాలి. మన సమావేశాలలోనే ఇవన్నీ ఫైనలైజ్ చేస్తున్నాము. 9గంటల పాటు అగ్రికల్చర్‌కి కరెంటు ఇస్తాము. అందకపోతే చెప్పండి యాక్షన్ తీసుకుంటాము. ఫెయిల్ అయితే నేనే స్వయంగా మానిటర్ చేసి, సంబంధిత ఎం.ఎల్.ఏని తీసుకువెళ్లి చూపిస్తాను. స్టబర్న్ యాక్షన్ తీసుకోవాలి. అవసరమయితే పనిష్‌మెంట్ ఎక్కువగా ఉండాలి కన్‌స్యూమర్స్‌ని ప్రొటెక్ట్ చెయ్యాలి. రైతుల పంటలు కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ డి. నాగేందర్ :- 9 గంటలు నాన్‌స్టాప్‌గా ఇస్తారా?

10.40 ఉ॥ శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- ఇంతకు మునుపే చెప్పాను. 9 గంటలలో డే టైం గంటలు, నైట్ టైం 3 గంటలు నోటిపై చేస్తాము ఆ టైం ప్రకారం కరక్టుగా ఇస్తాము

మిస్టర్ స్పీకర్ .- ఓన్లీ వన్ ఆర్ టూ క్లారిఫికేషన్స్ స్టేట్‌మెంట్ తరువాత అంతే ఉంటాయి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, నేను తమరి ద్వారా ముఖ్యమంత్రి గారికి మనవి చేసేది, వారు 6 పేజీల స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ 6 పేజీల స్టేట్‌మెంట్‌లో ఎఫిషియన్సీస్ పెరిగింది అని చెప్పడం జరిగింది. ఎన్.టి.పిసి కాని ఇతరుల మీద కాని కఠినమైన చర్యలు తీసుకుని ఎఫిషియన్సీ పెంచామని అన్నారు. ఎఫిషియన్సీ పెంచిన తరువాత ఎవరయితే దొంగ కరెంటు వాడుతున్నారో వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్టేట్‌మెంటే కాకుండా ఎవరయినా ప్రజాప్రతినిధులు ఇలా ఇల్లీగల్‌గా కరెంటు వాడితే వారిని డిస్‌క్వాలిపై చేయాలంటే మనకున్న చట్ట ప్రకారం కాదు. కాబట్టి కాన్‌స్టిట్యూషనల్ ప్రకారంగా చేయాలి అది ఏదయినా రికమెండ్ చేసి పంపించమనండి కాన్‌స్టిట్యూషనల్ మార్పు చేయడానికి ప్రయత్నం చేయమనండి. ఇంత పెద్ద స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఈ గవర్నమెంట్ కన్‌స్యూమర్స్‌కి కాని రైతులకు కాని ఇండస్ట్రీస్‌కి కాని చేసిన సదుపాయం ఏమిటో నాకు అర్థం కావడం లేదు ఇంత ఎఫిషియన్సీ పెంచిన తరువాత అదే పవర్ కట్ ఉంది 4 గంటలు డొమెస్టిక్ కట్ ఉంది ఇంకా గంటో, అరగంటో పెంచుతామంటున్నారు. ఇంకా పవర్‌కట్ పెంచుతామంటున్నారు. మీరు పెద్ద స్టేట్‌మెంట్ యిచ్చారు. ఎఫిషియన్సీ పెరిగింది. అయినా పవర్‌కట్ తగ్గడం లేదు

అంతేకాకుండా రైతులకు 15 గంటలు పవర్‌కట్ ఉందని వారు చెప్పవచ్చు కాని 20 గంటలు పవర్‌కట్ ఉంది. .4 గంటలు మాత్రమే పవర్ ఇవ్వడం జరుగుతోంది. ఎక్కడంటే అక్కడ ఉదాహరణకు రంగారెడ్డి జిల్లాలో 20 గంటలు కట్ చేస్తున్నారు అన్ని జిల్లాలో అలాగే ఉంది. ఇండస్ట్రీస్‌లో పవర్ కట్ ఉంది. డొమెస్టిక్ పవర్ కట్ ఇంకా పెంచుతామంటున్నారు. పిల్లలకు ఎగ్జామినేషన్స్‌టైం 4 గంటల పవర్ కట్ లీగలైజ్ చేశారు. ఇంకా పెంచుతామంటున్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు చేసే సదుపాయాలు ఏమిటో, అభివృద్ధి కార్యక్రమాలు ఎమిటో నాకు ఏమీ అర్థం కావడంలేదు. కరంటు ఒరిస్సా నుంచి పర్చేజ్ చేస్తామంటున్నారు. ఎన్ టి.పీ సి నుంచి తీసుకుంటామంటున్నారు. ఈ సంవత్సరం వర్షాలు భారీగా వచ్చి రిజర్వాయర్స్ అన్ని బాగా నిండి ఉన్నాయి దాని నుండి హైడ్రాలిక్ ఎఫిషియన్సీ బాగా ఉంది డొమెస్టిక్ పవర్ కట్ లేకుండా ఏమయినా చర్యలు తీసుకుంటారా? ఇండస్ట్రీస్‌కు పవర్ కట్ లేకుండా ఏమయినా చర్యలు తీసుకుంటారా?

శ్రీ డి. చినమల్లయ్య - అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు గత సంవత్సరం కరీంనగర్ జిల్లాకు 600 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తామని చెప్పి అక్కడి పరిస్థితిని బట్టి వాగ్దానం చేశారు. 300 లోపే ఇచ్చారు ఇంకా 300 పైన ఇవ్వవలసిన అవసరం ఉంది లోడ్ ఎక్కువ అయిపోయి మోటార్లు కాలిపోవడం వల్ల రైతాంగం విపరీతంగా నష్టపోతున్నారు డబ్బు కట్టాలంటే కరెంటు

మోటారుకు, కనెక్షన్లకు రెండిటికీ ఒకేసారి కట్టేమంటే కట్టలేకపోతున్నారు. వారు కరీంనగర్‌జిల్లాలో చేసిన వాగ్దానం ప్రకారం ఒక నెలలో ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఇండివిద్యుయల్ ఇష్యూస్ వద్దు. అవి ఏమయినా ఉంటే పవర్ డిమాండ్‌లో మాట్లాడండి.

శ్రీ డి. చినమల్లయ్య :- నవభారత్ ఫెర్రో ఎలైస్ 4 ఫ్యాక్టరీలు ఉన్నాయి. రు.6 కోట్లకు మనం ఫ్రీగా సప్లయ్ చేస్తున్నాము. అందులో ఇది పెద్దది కాదు. దానిని కూడా కంట్రోలు చేయవలసిన పరిస్థితి . ఆలోచించండి. ప్రభుత్వానికి కొంత ఆదాయం వస్తుంది. కాబట్టి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- స్టేట్‌మెంట్ అయిన తరువాత లీడర్లకు వన్ ఆర్ టూ క్లారిఫికేషన్స్‌కు వస్తుంది. అందరికీ రాదు. ఇవ్వాళ బ్యాక్ ఏరియాల మీద డిస్కషన్ ఉంది. 10 గంటలకు స్టార్ట్ చేయవలసి ఉంది. ఇప్పటికే వనవర్ దాటి పోయింది. ప్రతి దానికి టైం వేస్ట్ చేయకండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గత సంవత్సరం వ్యవసాయానికి 9 గంటలు కరెంటు ఇస్తామని చెప్పి ఇచ్చి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది. కాని ప్రస్తుతం కారణాలు ఏమిటో కాని మాట నిలుపుకోవడం లేదు. జనగాం లోనే 300 ఎకరాల పంట ఎండిపోయింది. నా సూచన ఏమంటే లక్షపై చిలుకు కట్టారు. కట్టనివారు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. వారిలో చాలా చిన్నవారు ఉన్నారు. ఎక్జామిన్ చేసి అలాంటి వారికి ఎక్జంప్షన్ ఇచ్చి రు.1000 లు వసూలు చేయండి. వాటిమీద ఆధారపడి దొంగతనంగా కరెంటు తీసుకునే వారిమీద చర్య తీసుకోండి. దానితోబాటు నా సూచన ఏమంటే ముఖ్యమంత్రి గారికి ఏ జిల్లా మంత్రి ఆజిల్లా తన నియోజకవర్గం అని మాత్రం చూసుకునే పరిస్థితి కాకుండా మొత్తం అన్ని నియోజక వర్గాలు నెలకు ఒకసారి సమీక్ష చేసే బాధ్యత తీసుకోవాలి. శాసన సభ్యులూ తీసుకోవాలి. అన్న సూచనతో నేను ఏకీభవిస్తున్నాను. దొంగ కనెక్షన్లు తీసుకునే వారి మీద, అధికారులెవరయితే ఉన్నారో వారికి రిపోర్టు ఇవ్వాలి మీరు ప్రకటించిన దాని ప్రకారం కఠినమైన చర్య తీసుకుంటే తప్ప ఆ రకంగా ఆగదు. రైతులు చిన్నవారు స్వార్థంతో తీసుకునే మాట వాస్తవం. కాని అధికారులు కుమ్మక్కయ్యి తీసుకుంటున్నారన్నది సరయినది కాదు. అలాంటి అధికారుల పట్ల కూడా కఠినమైన వైఖరి అవలంభించండి. చిన్నవారు డబ్బు కట్టలేని వారుంటే రు.1000 లు వసూలు చేయండి. కట్టే వారుంటే రు.2000 లు వసూలు చేయండి. అది ప్రభుత్వం పరిశీలనలో ఉంచుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్.సి కార్పొరేషన్ ద్వారా, డి.ఆర్.డి.ఎ, ఇతర సంస్థల సహకారంతో ఎన్.సి., ఎస్.టి వారికి బావులు తవ్వించడం జరిగింది. దానికి సంబంధించి విద్యుచ్ఛక్తి కోసం రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు కార్పొరేషన్ చెల్లించడం జరిగింది. అయినప్పటికీ గత 3,4 సంవత్సరాల నుంచి ఎస్.సి లు ఎలక్ట్రిసిటీ

పంప్‌సెట్స్ కొనుకున్నారు. బావులు తవ్వుకుని పోల్స్ కూడా వేసుకున్నారు. కేవలం వైర్స్ లేక రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది లబ్ధి పొందలేకపోతున్నారు దానిమీద కఠినమైన నిర్ణయం తీసుకోవాలి. రెగ్యులరైజ్ అన్న దానిమీద ముఖ్యమంత్రి గారు పదే పదే మాట్లాడుతూ దొంగ కరెంటు, దొంగ కరెంటు అంటున్నారు. ఈ రాష్ట్రంలో అసలు కరెంటు, దొంగకరెంటు ఉన్నదని అర్థం అవుతోంది. మేము అసలు కరెంటే వాడుతున్నాము రెగ్యులరైజేషన్ విషయానికి వస్తే లక్షపైగా పంప్‌సెట్స్ రెగ్యులరైజ్ చేశారు నాలుగు లక్షల పైన పంప్‌సెట్స్ కోసం అప్లికేషన్స్ ఉన్నాయి. ప్రభుత్వం ఈనాడు సక్రమంగా కనెక్షన్లు ఇచ్చినా, విద్యుచ్ఛక్తి ఇచ్చినా డబ్బు కట్టుకోడానికి సిద్ధంగా ఉన్నారు ఆ విషయం ఇదివరకే తేలిపోయింది ఓన్ యువర్ ట్రాన్స్‌ఫార్మర్ అన్న పథకం వచ్చినప్పుడు లక్షల రూపాయలు ఎంతో మంది రైతులు డిపాజిట్ చేశారు. కాబట్టి మీద్వారా మనవి చేసేది రెగ్యులర్ అప్లికేషన్స్ వచ్చినా కూడా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. రెగ్యులర్‌గా పోతే ఇవ్వడం లేదు కాబట్టి వైర్ వేసి తీసుకొవాలనే ఆలోచన చేయవచ్చు. ఇవన్నీ దొంగ కనక్షన్లవుతాయి కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అప్లికేషన్స్ అన్ని కూడా గతంలో ఏవిధంగా అయితే రు.1000 లు కట్టారో అవన్నీ కూడా రెగ్యులరైజ్ చేయాలి ప్రతి ట్రాన్స్‌ఫార్మర్ సబ్‌స్టాండర్డ్‌గా ఉంది ఆ స్థాయిలో లేదు. ట్రాన్స్‌ఫార్మర్స్ వరకూ కరెంట్ అందించే కేబుల్ వైర్స్ రైతులనే కొనుక్కోమని బోర్డు వారు అంటున్నారు బోర్డువారు చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు. అది కూడా ఆలోచించండి. ట్రాన్స్ ఫార్మర్స్ యొక్క స్థాయిపెంచడం కాని, కేబుల్ వైర్స్ వేయడంకాని వేల రూపాయలకు సంబంధించి పరికరాలు వైర్స్ లేకపోవడం వల్ల కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తున్నది. దానిని వివరించడానికి సమావేశం ఏర్పాటు చేసి దానిలో ఉన్న దుర్గుణాలు, కారణాలు ఏమిటో కనుక్కోండి అందరినీ డిస్ క్వాలిపై చేసే ప్రయత్నం చేయడం సరయినది కాదు. దీనిమీద విస్తృతమైన సమావేశం ఏర్పాటు చేయండి. దాని తరువాత నిర్ణయాలు తీసుకోమని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను

శ్రీమతి ఎన్. లక్ష్మీ పార్వతి :- (పాతపట్నం) అధ్యక్షా, ఈరోజు విద్యుచ్ఛక్తి ఛార్జీలు రైతులమీదకాని, వినియోగదారుల మీద కాని విపరీతంగా పెంచడం జరిగింది మూడు నెలల డిపాజిట్ కట్టమన్నారు. దాదాపు ఈ రాష్ట్రానికి 20 వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరం ఉంటే వినియోగంలో 6వేల కంటే తక్కువే కనిపిస్తున్నది. ఇంత డిపాజిట్ పెంచి అధికమైన భారం రైతులమీద, వినియోగ దారులమీద వేసిన ప్రభుత్వం దానిని అధిగమించడానికి ఏమిచర్యలు తీసుకుంటున్నది ముఖ్యమంత్రి ప్రసంగంలో స్పష్టంగా చెప్పలేదు. అక్రమ వినియోగ దారులను నివారించడానికి కొన్ని పథకాలు ప్రవేశ పెడుతున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఈనాడు అక్రమ వినియోగ దారుల నుంచి, పారిశ్రామికవేత్తల అక్రమ వినియోగ దారుల నుంచి ఈ విద్యుచ్ఛక్తిచౌర్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలలో కొంతమంది పోలీసు సిబ్బందిని, కొంతమంది అధికారులను వేస్తామని చెబుతున్నారు కాని ఇప్పుడు వస్తున్న రిపోర్టులు ప్రకారం అక్రమ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నది ప్రభుత్వ సిబ్బందే ఎక్కువ అన్నది ప్రభుత్వ దృష్టికి వచ్చిందో లేదో తెలియడం లేదు అసలైన చోట సరయిన యాక్షన్ తీసుకోకపోతే అక్రమ వినియోగం కంటిన్యూయస్‌గా జరుగుతుంది. వారు రు. 100కు రు.1000 టీకు పాల్పడి అక్రమ కనెక్షన్లకు వారు ప్రోత్సహిస్తున్నారన్న అభియోగం మీద ప్రభుత్వం ఏ విధమైన ఎంక్వయిరీ తీసుకుంటుందో చెప్పాలి.

10.50 ఉ॥ శ్రీ పి. చంద్రశేఖర్ .- (మహబూబ్ నగర్) అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రోలింగ్ స్టాక్ గురించి చెప్పారు. రోలింగ్ స్టాక్ అంటే అవసరానికి ఉపయోగపడేటట్లు వుండాలి రోలింగ్ స్టాక్ ట్రాన్స్‌మీటర్స్ అన్నీ రిపేర్‌లో వున్నాయి రోలింగ్ స్టాక్ అంటే చెడిపోయిన ట్రాన్స్‌మీటర్స్ వస్తే ఇమిడియట్‌గా రిపేరీ చేసేటట్లు వుండాలి. దాని కొరకు సరైన చర్య తీసుకొంటారా? తరువాత ఎక్స్‌టెండ్ ఆఫ్ టైమ్ ఇచ్చారు. మార్చి 15 అంటే మనం అంతా ఇక్కడనే వుంటాము. రైతులకు మొబిలైజ్ చేసి చెప్పడానికి కొంత సమయం పడుతుంది. కనుక మార్చి 15వ తేదీకి బదులుగా ఏప్రిల్ 15వ తేదీ పెట్టండి పంటలు కూడా చేతికి వస్తాయి. డబ్బు కట్టడానికి కూడా రైతులకు ఇబ్బంది వుండదు ఎప్రిల్ 15వ తారీఖు వరకు ఎక్స్‌టెండ్ చెయ్యండి. రోలింగ్ స్టాక్ రడీగా రీప్లేస్ పెట్టండి

శ్రీ ఎం. నరసింహులు , అధ్యక్షా, రాష్ట్రంలోని రైతుల బాధ విషయంలో ముఖ్యమంత్రిగారికి సరైన సమాచారం వచ్చినట్లు నేను అనుకొవడం లేదు. వేసిన పంటలు 50 శాతంకు పైగా పాడయిపొయాయి. ఎండిపొయయి. రైతులు వాళ్లంతట వాళ్లే బజారులోకి వచ్చి ఆందొళన చేస్తున్నారు ఇంకొక విషయం సభ దృష్టికి తెస్తున్నాను ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ పరంగా ట్రాన్స్‌ఫార్మర్ కొనుక్కొమంటే నా నియోజక వర్గంఅయిన ఆలేరులో రు.50 లక్షలు పెట్టి ట్రాన్స్‌ఫార్మర్ కొని సంవత్సరం అయింది లొ వొల్టేజ్ సమస్య తీర్చుకోడానికి ప్రజలు ముందుకు వచ్చి రు. 50 లక్షలు ఖర్చుపెట్టి 156 ట్రాన్స్‌ఫార్మర్లు ఎలక్ట్రిసిటీ బోర్డు ద్వారా కొనుక్కున్నారు. ఇప్పటివరకు మెటీరియల్ లేదు. ఇది బాధాకరమో చూడండి. లో ఓల్టేజ్ సమస్య ఎలా తీరుతుంది? ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ విషయాన్ని అర్థం చేసుకొని ఆలేరు నియోజక వర్గం ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో ముఖ్యంగా ఆయకట్టు కొనటువంటి ప్రాంతాలొ బావుల మీద ఆధారపడి వున్న రైతులు సన్నకారు, చిన్నకారు, హరిజనులు, గిరిజనులు, బలహీన వర్గాల వాళ్లంతా కూడా రెండువేల రూపాయలు పెట్టి పంపుపెట్టుకొంటే రు.6,000 లు ఇచ్చి కరెంట్ కనెక్షన్ తీసుకోవడం అనేది ఎంతవరకు సబబు? మొన్న పెట్టిన రు 1000 లను మార్చి 31వ తేదీ వరకు పెట్టండి. అన్ని చేసుకొంటారు. అప్పుడు వారికి కూడా మంచిపేరు వస్తుంది. తెలుగు దేశం పార్టీ రైతులకు, హరిజనులకు, గిరిజనులకు, పెదవర్గాలకు పెట్టబడిన పార్టీగా ఎన్.టి.ఆర్. పేరుతో వచ్చిన పార్టీది. దయచేసి ముఖ్యమంత్రిగారు నా బాధను అర్థంచేసుకొని అట్టడుగు వర్గాలకు, ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతులకు మార్చి 31వ తేదీ వరకు రు.1000 లు వుంచగలిగితే కొంతమేలు జరుగుతుందనెది నా అభిప్రాయం

మిస్టర్ స్పీకర్ :- ఉపొద్ఘాతాలు చెబుతూ వుండే టైమ్ ఎలా సరిపొతుంది.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి - అధ్యక్షా, ఒక్క విషయం.

మిస్టర్ స్పీకర్ .- వెరీ సారీ అన్ని ఎజెండాలో పొస్ట్ చేయబడ్డాయి. ఇలా స్పీచెస్ కాదు యివ్వవలసింది.

శ్రీ ఎం నరసింహులు :- రైతుల ఆందొళనను అర్థంచేసుకొవాలి. పోలీసులు వాళ్ల మీద కెసులు పెడుతున్నారు. అక్కడున్న వాళ్లు పట్టించుకోవడం లెదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు

ఈ విషయంలో స్పందించాలి. ఎప్పటి వరకు మెటీరియల్ ఇవ్వగలుగుతారో, దయచేసి ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి .- (కల్వకుర్తి) అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అంటే రైతులను ఆదుకునే పార్టీగా ప్రజలు చెప్పుకొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి 9 గంటలు కరెంట్ సరఫరా చేయడానికి ప్రభుత్వం ఏదయితే నిర్ణయం తీసుకున్నదో ఆ నిర్ణయం వలన సాగు నీటి సౌకర్యం లేక, బావులపైన, బోర్లపైన ఆధారపడి వ్యవసాయం చేసుకొని, తరచుగా కరువు పరిస్థితులను చవిచూస్తున్న తెలంగాణా, రాయలసీమ రైతాంగానికి న్యాయం చేసినట్లు కాదు గత సంవత్సరం క్రితం కూడ గౌరవనీయ ముఖ్యమంత్రిగారికి మేము విజ్ఞప్తి చేయడం జరిగింది దయచేసి బోర్లపైన, బావులపైన ఆధారపడిన రైతాంగానికి సమయాన్ని పెంచాలని విజ్ఞప్తి చేస్తూ, హరిజన గిరిజన రైతులకు దయచేసి రు 2,000లకు బదులుగా రు 1000 నిర్ణయించి వాటిని రెగ్యులరైజ్ చేసుకొడానికి అవకాశం కల్పించాలిని కోరుతున్నాను.

శ్రీ కె. దయాకరరెడ్డి :- (అమరచింత) అధ్యక్షా. ఇప్పుడు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలో రైతులకు ఇల్లీగల్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేసుకోడానికి 15-3-97 వరకు గడువు పెంచుతామన్నారు. గడువు దానిని 31-3-97 చేస్తే బావుంటుంది. ఎవరు ఏమి అనుకొన్నప్పటికి ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తప్పని పరిస్థితి. మనలను మనం మోసం చేసుకొనే పరిస్థితి మనం దాటిపోవలసిన అవసరం ఈ రోజు వున్నది. కాబట్టి 31-3-97 వరకు సమయాన్ని పెంచడం ఒకటి, రెండవది సెప్టెంబర్ నుంచి మనం ఇల్లీగల్ కనెక్షన్స్‌ను లీగలై చేసుకొనే విషయాన్ని చెబుతున్నాము అయితే ఆ రోజు నుంచి డబ్బులు కట్టిన వాళ్లందరికీ కూడా మరుసటి నుల నుంచి బిల్లులు మొదలు అయ్యాయి. మరల ఇప్పుడు క్రొత్తగా మనం అవకాశం ఇస్తున్న వాళ్లు 5 నెలలు బిల్లులు ఎలాగు లేవు కాబట్టి రు. 2,000 లు పెంచడంలో ఏ మాత్రం తప్పలేదు. ఖచ్చితంగా దానిని అమలు జరపడానికి నిర్ణయం తీసుకోవాలి. ఇప్పుడు లీగలైజ్ చేసిన వాళ్లకు మెటీరియల్ ఎప్పటికి వరకు ఇస్తామో ఖచ్చితంగా ఈ ప్రకటనలో వుంటే బాగుండేది. ఎందుకంటే 31-3-97 దాక కట్టమంటున్నాం. అందరి అభ్యర్థన మేరకు నాలుగుసార్లు ఎక్స్‌టెండ్ చేశారు.

శ్రీ వై. కిష్టారెడ్డి .- అధ్యక్షా, జిల్లాల్లో లో ఓల్టేజ్ వల్ల కరెంటు సరఫరాకు తరచు అంతరాయం వలన రైతులు ముఖ్యమంత్రిని. శాసనసభ్యులు ఘెరావ్ చేస్తున్న పరిస్థితి వున్నది. దయచేసి రోలింగ్ స్టాక్ పెట్టి అక్కడ కావలసినంత ఏర్పాట్లు చేయించి 48 గంటల లోపల కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో మంచి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి పంటలు కాపాడడానికి ప్రయత్నం చేయాలి. నియోజక వర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసి మేమందరం కూడా ఏకగ్రీకంగా రైతు ప్రయోజనాలు, రైతులు పంటలు కాపాడడానికి తీర్మానాలు చేసినప్పటికి కూడా తీర్మానాలకు వ్యతిరేకంగా సీనీయారిటీ వున్న వాళ్లకు ఇవ్వకుండా, ఒక పద్ధతి అనేది లేకుండా చేస్తున్నారు. కమిటీ నిర్ణయించిన ప్రకారంగా, సీనియారిటీ ప్రకారంగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి :- అధ్యక్షా, తమ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకరాదలచు కొన్నాను. ఈ రోజు 9 గంటలు కరెంటు ఇస్తున్నాము అంటున్నారు. దానిలో హై ఓల్టేజ్. లో ఓల్టేజ్ కడా వుంటుంది. ముఖ్యంగా కొన్ని మండలాల్లో సబ్ స్టేషన్స్ లేకపోవడం వల్ల అక్కడ ఎక్కువ లో ఓల్టేజ్ కారణంగా మొత్తం ప్రజలంతా బాధపడుతున్నారు సబ్ స్టేషన్స్ లేని మండలాల్లో క్రొత్త సబ్ స్టేషన్స్ ఏర్పరచడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ కె. రాంభూల్ రెడ్డి .- అధ్యక్షా...

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి :- స్పీకర్ సర్..

మిస్టర్ స్పీకర్ :- దయచేసి కూర్చోండి. మీరు నోటీసు ఇవ్వండి.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి :- మరి ఎందుకు స్టేట్‌మెంట్ ఇప్పించారు

మిస్టర్ స్పీకర్ :- ముఖ్యమంత్రిగారు నిలబడ్డారు. కూర్చోండి

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు .-అధ్యక్షా, చాలా మంది సభ్యులు తమ ఆవేదనను వెలబుచ్చారు. చాలా సజషన్స్ ఇచ్చారు ఈ రోజు ఎ.పి.ఎస్.ఇ.బి పరిస్థితి చూస్తే మనం లాస్ట్ యియర్‌లో ఇవన్నీ పెంచిన తరువాత కూడా రు. 2.145 కోట్లు ఇప్పటికే బకాయిలు వున్నాము. ఈ రోజు పెండింగ్ పేమెంట్స్ చూస్తే ఎన్.టి.పి.సి. రు. 77 కోట్లు పే చేయాలి. ఎన్.ఎల్ సి.కి రు. 528 కోట్లు పే చేయాలి. ఎన్ పి సి.కి రు. 73 కోట్లు పే చేయాలి తమిళనాడుకు రు. 23 కోట్లు ఈ విధంగా మొత్తం డ్యూస్ వున్నాయి వేరే దగ్గర నుంచి మనం తీసుకున్న పవర్‌కు రు. 854. 25 కోట్లు చేయాలి. ఇది గాకుండా సింగరేణి కాలరీస్‌కు రు. 102 కోట్లు పే చేయాలి. అదే మాదిరిగా రైల్వే ప్రాజెక్లుకు రు. 21 కోటి, ఎన్‌సిఎల్‌కు రు. 28 కోట్లు ఇవన్నీ ట్రన్స్‌పార్టేషన్‌కు కానీ, పోల్స్‌కు కానీ సుమారు రు. 157 కోట్లు పే చేయాలి. అదే మాదిరిగా ఎపిఇపిసి యల్, బిహెచ్ ఇయల్ సుమారు రు. 123 కోట్లు పే చేయవలసి వున్నది. పేమెంట్ డిఫాల్ట్ పియఫ్‌సి, యల్‌ఐసి, ఆర్‌ఐసి, ఇవన్నీ రు. 405 కోట్లు పే చేయాలి. ఇవి కాకుండా సప్లయర్స్, కాంట్రాక్టర్స్ రు. 3,131 కోట్లు పే చేయాలి. ఇప్పటికే రు. 2,147 కోట్లు బకాయిలు వున్నాము. ప్రతిరోజూ, యన్‌టిపిసికి ఫోన్ చేసినప్పుడు బకాయిలు పే చేయలేదు కనుక పవర్ కట్ చేస్తామని అంటున్నారు. వన్ మంత్ ప్రయత్నం చేస్తే, ఈస్టరెన్ గ్రిడ్ తో గొడవ పడిని తరువాత, ఒకవేళ మీరు యివ్వకపోతే సింగరేణి కాలరీస్ నుండి రావలసిన బొగ్గును కట్ చేస్తాము అని బెదిరించిన తరువాత యిచ్చారు. ఎప్పుడు డబ్బు పే చేయకపోతే ఆ మరుసటి రోజేపవర్ కట్ చేయడమే కాకుండా మన ఎకౌంట్స్ సీజ్ చేసి పరిస్థితి పెట్టారు ఈనాడు సెంట్రల్ గవర్నమెంట్ నుండి మనకు వచ్చే అసిస్టెన్స్ కట్ చేస్తామని మాట్లాడతున్నారు ఈ సంవత్సరం రేట్స్ పెంచినప్పటికి దగ్గర, దగ్గర రు. 700 కోట్ల డెఫిసిట్ లో వున్నాము. కొంతమంది అన్నారు ఎగ్రికల్చర్‌కు అని వ్యవసాయానికి యిచ్చే కరెంట్‌కు సంబంధించి ఫిగర్స చెప్పాను రు. 3,770 కోట్లు టోటల్ కలెక్ట చేస్తే, వ్యవసాయదారులందరూ ప్రాంప్ట్‌గా కడితే రు. 233 కోట్లు మాత్రమే వస్తుది. ఇట్ ఈజ్ ఎ ఫ్యాక్ట్. ఈ రోజు కెటిపియస్‌లో చూస్తే మనం యూనిట్ విద్యుత్తును తయారు చేయడానికి రు. 2 ఖర్చువుతోంది. ట్రాన్స్‌మిషన్ లాసెస్ 33 శతం పోతున్నాయి.

11.00 ఉ॥

సుమారు రెండురూపాయల 80 పైసలుకు ఒక యూనిట్ చేసి, పెంచిన రేటు ప్రకారమే కాలిక్యులేట్ చేసి 15 లేక 16 పైసలను ఎగ్రికల్చర్‌కు ఒక యూనిట్ చొప్పున యిస్తున్నాము మనం ప్రైవేట్ జనరేషన్‌కు కూడా పోతున్నాము. ట్రాన్స్‌మిషన్ లాసెస్ కూడా కలుపుకుంటె రు. 2.50 నుండి రు. 3 వరకు యూనిట్ కాస్ట్ పడుతోంది. ఈ వాస్తవాలను యిలా పెటుకొని, మిరు యివ్వడం లేదు, యివన్నీ చేయండి అనడం కర్టెకు కాదు వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తున్నాము. ఇన్ని చేసినా, పవర్ జనరేషన్ పెంచినా యింకా డిమాండ్ పెరుగుతూనే వుంది. దాన్ని మిట్ చేసే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను. పియల్ యుప్ విషయం మీరు చూస్తే 1994-95లో 75శాతం, 1995-96లో 78.16 శాతం చేశాము. ఈ సంవత్సరం ఎరౌండ్ 84 నుండి 85 శాతం ఏవరేజ్‌ను పెంచుతున్నాను. మేక్సిమం ఎంతవరకు పెంచాలో అంతవరకు ఎఫిషియెంట్‌గా పెంచాము. ఇంట్లో దీపాల వరకు కరెంట్ వాడుకుంటే ఫరవాలేదు కుకింగ్ కొరకు, హీటర్స్ కొరకు కూడా వాడుతున్నారు. డైరెక్టుగా లైన్ నుండి తీసుకొని విపరీతంగా మిస్‌యూజ్‌చేస్తున్నారు. కొన్ని గ్రామాలకు ఎం ఎల్ ఏలు కూడా పోతూ వుంటారు. డైరెక్ట కనెక్షన్స్ తీసుకున్న వారితో ఏమి మాట్లాడరు. అవన్నీ ఎక్కడ చెప్పరు. అలాంటివి చెబితే మీకు చెడ్డ పేరు వస్తుందని భయం. అందరూ కలిసి ఫ్రీగా యివ్వండని యిక్కడ అడుగుతే మంచిపేరు వస్తుందనుకుంటే మంచిపేరు రాదు. మీరు గుడ్డు పెట్టుకోవాలి ఇవన్నీ వాస్తవాలు నేను అవేదన పడుతున్నాను. ఈరోజు మీరు లో వోల్టేజ్, హై వోల్టేజ్ అని చెబుతున్నారు. ఎందకు లా వోల్టేజ్ వస్తోంది? ఒక ట్రాన్స్‌ఫార్మర్‌కు 20 సర్వీసెస్ యిస్తే, మరొక 30 సర్వీసెస్ యిల్లీగల్‌గా తీసుకున్నారు. ఈ రోజు మేము టైము యిచ్చము. పబ్లిసిటి యిచ్చాము. ఎన్నో సందర్భాలలో చెప్పాము. 1 లక్షా 45 వేలు మాత్రం రెగ్యులరైజ్ చేశారు. వెయ్యి రూపాయలు పే చేయాలని చెబుతూ రెండు నెలల టైమ్ అదనంగా యివ్వాలని అడుగుతున్నారు. మనం డిజ్ ఆనెస్టును, అవినీతిని, అందరం కలిసి ప్రోత్సహించాలని అనుకోవడం మంచిది కాదు.

(శ్రీ యం. నరసింహులునుండి యింటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబూనాయుడు : ప్లీజ్. ఏనండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :- Please take your seat. You observe Parliamentary procedures. Please take your seat.

శ్రీ యం. నరసింహులు :- నిన్న గాక మొన్న ఉచితంగా యిస్తామని చెప్పారు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :- Please take your seat. We are after the time.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- ఈనాడు 95 లక్షలమంది కంజూమర్స్ వున్నారు. ఈ రోజు ఈ విధంగా పర్మిషన్ లేకుండా, డిపార్టుమెంట్ అనుమతి లేకుండా కనెక్షన్స్ తీసుకున్న వారు కూడా లక్షా, రెండు లక్షల మందో వున్నారు. వీరు లీగల్‌గా తీసుకోలేదు. వీళ్లు తమ డిమాండ్స్,

అవసరాల కోసం డైరెక్ట్ లైను నుండి తీసుకొని నడిపిస్తున్నారు ఇప్పటి కనీసం రెండేళ్లు, మూడేళ్లు నడిపించారు. దాని గురించి నేను బాధపడలేదు రెగ్యులరైజ్ చేసుకోండని ఏడు నెలలుగా చెబుతున్నాము. ఇదే అసెంబ్లీలో రాఘవరెడ్డిగారు, అందరూ చెబితేరెండు సార్లు పోస్ట్‌పోన్ చేయమంటే చేశాము. ఎక్స్‌టెంట్ చేయండి తగ్గించండి అంటే చేశాము రెండు యిన్‌స్టాల్‌మెంట్స్ యిచ్చాము. అన్ని చేశాము. ఇప్పుడు మరలా ఈ రకంగా మాట్లాడడం భావ్యం కాదని తెలియజేసుకుంటున్నాను. ఈనాడు ఎవరియతే న్యాయమైన కంజూమర్స్ వున్నారో...

(శ్రీ యం. నరసింహులు నుండి యింటరప్షన్)

(శ్రీ యం. నరసింహులు వెల్ లో కూర్చున్నారు.)

Mr. Speaker :- Mr. Narasimhulu, please take your seat. Mr. Narasimhulu, please take your seat. Mr. Narasimhulu, please take your seat. Mr. Narasimhulu, please take your seat. Otherwise, I will have to name the person. (Looking at Sri P. Ashok Gajapathi Raju) Move the motion.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, as you have made the regulations you can suspend him for the day.

Mr. Speaker :- Mr. Narasimhulu, please leave the house, Do not obstruct the proceedings. You are under suspension for the day. Leave the House.

(Sri M. Narasimhulu continued to sit in the well of the House)

Marshals, take him out of the House. What is this? You have to follow the procedure. I am very sorry. I have requested him.

(At this juncture, Sri P. Indra Reddy, Sri R. Damoder Reddy, Sri D. Nagender and some other members from opposition approached the podium)

I have requested him. Please, I am very sorry. Please take your seats. I have requested. Please take your seats. You have to follow the procedure. Please take your seats. Mr. Narasimhulu, please leave the House.

11.10 ప.ు. (శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి, శ్రీ వై. కృష్ణారెడ్డి, శ్రీ ఎం. నర్సింహులు, శ్రీ పి. ఇంద్రారెడ్డిలు తమ తమ స్థానాల వద్దకు వెళ్లి అంతరాయం కల్గించసాగారు)

(ఇంతలో శ్రీ ఎం. నర్సింహులును సభ నుండి బయటకు తీసుకొని వెళ్లడానికి సభలోకి మార్షల్స్ ప్రవేశించారు)

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి) :- సార్ ఇది అన్యాయం.

(శ్రీ. ఆర్. దామోదర్ రెడ్డి పోడియం దగ్గరకు వచ్చారు)

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- ఇది అన్యాయం [illegible] మంచి పద్ధతి కాదు

శ్రీ ఆర్ దామోదర్ రెడ్డి - సార్, ఆయన శ్రీ ఎం నర్సింహులు తన సీటు వద్దకు వెళ్లిపోయాడు కదా. మళ్లీ మార్షల్స్ రావడం ఏమిటి?

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా పోడియం దగ్గరకు వచ్చి, మార్షల్స్‌ను వెనక్కి పంపాలని గౌరవ సభాపతిని కోరారు)

Mr. Speaker :- I respect your feelings. All of you, take your seats. Please ask him to take his seat Please do not obstruct the proceedings.

(At this juncture, the Hon'ble Speaker directed the Marshals to withdraw from the House)

శ్రీ డి. నాగేందర్ - సార్, ఒక హరిజన ఎం.ఎల్.ఏ.ను పోలీసులకు పట్టిస్తారా?

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఇంకా స్పీకర్ పోడియం దగ్గర ఉండంటంతో)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు -సార్, దిస్ ఈజ్ టూ మచ్

Mr. Speaker :- I will go according to the rules I will go according to the system. Please hear me. After the statement is made by the Chief Minister one or two clarifications, which are not even supposed to be asked. have been allowed by me. That too, the leaders have to ask.

శ్రీ ఎమ్. నర్సింహులు :- అది కాదు సార్, రైతులు అవినీతిపరులు అంటే ఎట్లా సార్?

(తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం)

Mr. Speaker :- In respect of those who have come to the podium do you take the responsibility? Inspite of rules, I am Permittings so many members to task clarifications. Today, we have posted an important issue for discussion which you have been asking for a long time. You should keep all these things in mind. ప్రతి దానికి, నిమిష, నిమిషానికి లేచి అడిగితే ఎట్లా? రిప్లయ్ అయిన తరువాత, You can ask for clarifications. I will permit. That is my request. It does not mean that I went to punish ever body, You are expected to respect the Chair and co-operate for the conduct of the proceeding smoothly. I will take action on any member irrespective of party affiliation.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి) :- సార్, మీరు క్లోజ్ చేయండి. ఆయన్ని సజేషన్ అడిగితే మళ్లీ మీరు సజేషన్ ఇవ్వవలసి వస్తుంది

Mr. Speaker :- (Pointing attention towards Sri P. Ashok Gajapathi Raju) : plase withdraw your motion.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, with great pain I have moved that motion. I have no the intemtion of moving the motion. What pained me is that, for the first time, when the leader of the house is on his legs it has happened. It is an unfortunate situation which has never happened. Sir, on your direction, I withdraw the motion.

Mr. Speaker :- Let us stick to the procedure and rules. If you ask I will permit definitely. We have to observe the time.

(పొడియం దగ్గరకు వచ్చిన సభ్యులు తిరిగి తమ తమ స్థానాలకు వెళ్లారు)

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు :- ఈ రోజు అందరి ఆవేదన కూడా రైతులు ఎక్కువ పంటలు పెట్టుకున్నారు. ఒక నెల కరెంట్ కరెక్టుగా ఇస్తే, ఆ పంటలు పండుతాయి. దాని కోసం ఏ విధంగా అయినా సరె పంటలు కాపాడాలనే ఉద్దేశ్యంతో చెప్పడంతో, ఈ చర్యలన్నీ తీసుకొంటున్నానని మీకు మనవి చేసుకుంటున్నాను. సాయంత్రం పూట ఆరగంట పీక్ అవర్స్‌లో డొమెస్టిక్ సప్లయ్ కట్ చేస్తున్నాం. ఆ అరగంట కరెంట్ ఎవరికి ఇస్తున్నాం? రైతులకే ఇస్తున్నాం. రైతులు చాల బాధలు పడుతున్నారు వారిని కాపాడాలనే ఉద్దేశ్యంతోనే ఇంతకు మునుపు కూడా మనం ఎన్నోసార్లు రెగ్యులరైజ్ గురించి డిసకస్ చేసుకున్నాం. ఈ రోజు ఉదాహరణకు 1,45,285 సర్వీసులను రెగ్యులరైజ్ చేసుకోవడం వల్ల ఎ.పి.ఎస్.ఇ.బి.కి 75 కోట్ల రూ.ల కలెక్షన్స్ వచ్చాయి. 1000 రూ లఛార్జీలతో, వాటన్నింటిని రెగ్యులరైజ్ చేసే దానికి కావలసిన మెటీరియల్ గాని, ఓవర్‌లోడ్‌ను నార్మలసీకి తీసుకొని రావడానికిగాని 375 కోట్ల రూ.లు ఖర్చు అవుతుంది. అదే మాదిరిగా రెండు పోల్స్ అయితే, దానికి 170 కోట్ల రూ.ల అదనంగా ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అదె మాదిరిగా, దానికి కావలసిన ట్రాన్స్‌ఫార్మర్స్ లెక్క వేసుకుంటే 375 కోట్ల రూ.ల ఖర్చు అవుతుంది. రెగ్యులరైజ్ ఉద్దేశ్యం కూడ ఏమిటంటే, ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్ మీద ఎన్ని సర్వీసు కనెక్షన్స్ ఉన్నాయి ఒకవేళ ఓవర్‌లోడ్ అయితే ఏవిధంగా చేయాలి అనేది స్పష్టంగా తెలుస్తుంది. దాని ప్రకారం చర్యలు తీసుకోవచ్చునని, దాని వల్ల నిజమైన కన్స్యూమర్స్‌కి న్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతోనే ఈ చర్యలన్నీ తీసుకోవడం జరుగుతుందని మీకు మనవి చేసుకుంటున్నాను

అదేవిధంగా డి.పి.ఎ.పి. క్రింద ఎవరికయితే ఎస్.సి., ఎస్.టి.లకు లోన్స్ ఇచ్చి, కనెక్షన్స్ ఇవ్వలేదో, వారందరికీ టాప్‌ప్రయార్టీ క్రింద ఇవ్వదలచుకున్నాం. అయితే మార్చి 31వ తేది లోపల ఎవరికి అడిషినల్ కనెక్షన్స్ ఇవ్వదలచుకోలేదు. మార్చి లోపల ఇచ్చినట్లయితే, రైతులకు విద్యుత్ సరఫరా చేయడంలో ఇబ్బంది ఏర్పడి, వారి పంటలు పాడైపోవలసి వస్తుంది. కాబట్టి ఏప్రిల్‌లో రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నంచేస్తాం.

అదే మాదిరిగా కొంతమంది మాట్లాడుతూ, పవర్‌కట్ లేకుండా పవర్ కావాలని

చెప్పారు. జనరేషన్ పెంచేందుకు అన్ని చర్యలు తీసుకొంటున్నాం. అత్యధికంగా ఉత్పత్తి చేసేందుకు అప్పులు తీసుకొని అయినా సరే, రైతుల్ని కాపాడాలనే ఉద్దేశంతోనే పవర్ కట్ విధించాం. అయితే నా దగ్గర మంత్ర దండం లేదు. మీరు చెప్పినట్లుగా చేయడానికి డిమాండ్ అండ్ సప్లయ్‌ను బేస్ చేసుకొని చేయాలి. డిమాండ్ కెపాసిటీ ఎవరూ చేయలేం నేను చెప్పిన ప్రకారం 1995-96 లో ఇంకా ట్రాన్స్‌ఫార్మర్స్, కనెక్షన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది అది కూడ ఆలోచిస్తాం. ఆ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను కూడ మార్చి 31 లోపల ఇవ్వడం లేదు మార్చి 31వ తేదీ వరకు కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్స్ ఏవైనా ఉంటే, 48 గంటల్లో రీప్లేస్ చేసి, కరెంట్ సక్రమంగా సప్లయ్ చేయాలని పెట్టుకున్నాం.

కొంతమంది మాట్లాడుతూ, కొన్ని విషయాలు చెప్పారు కొంతమంది స్వంతంగా, ఎ.పి.ఎస్.ఇ.టి. పర్మిషన్ లేకుండా కనెక్షన్స్ తీసుకొని అనుభవిస్తున్నారు. ఆలోచిస్తే, కొన్ని గ్రామాల్లో అయితేవేమి, టౌన్స్‌లో అయితేనేమి లే మిషన్స్ పెట్టుకున్న వాళ్లుకూడ ఇష్టం వచ్చినట్లు డైరక్టుగా కనెక్షన్ పెట్టుకొని విద్యుత్ వాడుకుంటున్నారు కాబట్టి ఒక డిసిప్లేన్‌గా వ్యవహరించకపోతే, మనం ఎప్పటికీ కరెంట్ ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. కాబట్టి ఎ.పి.ఎస్.ఇ.టి.కి ఆ దుస్థితి రాకూడదనే కొన్ని కఠిన నిర్ణయాలు తప్పనిసరిగా తీసుకొనవలసి వస్తున్నదని మీకు మనవి చేసుకొంటున్నాను

రైతాంగాన్ని కాపాడేందుకు, పంటల్ని కాపాడేందుకు మాత్రమే ఇప్పుడు ఈ చర్యలన్నింటిని తీసుకొంటున్నాం. దయచేసి సభ్యులందరూ కోఆపరేట్ చెయండి. అవసరమయితే మళ్లీ రెండు, మూడు గంటలపాటు డిస్‌కస్ చేసుకొందాం ఎ.పి.ఎస్.ఇ.బి.ని రివైవ్ చేయాలని, క్వాలిటీ ఆఫ్ పవర్ సప్లయ్ చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ చర్యలు తీసుకొంటున్నాం అని మీకు మనవి చేసుకొంటున్నాను. దయచేసి సభ్యులందరూ కోఆపరేట్ చేయాలని కోరుతూ, అందరి దగ్గర నుండి సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- సార్, ఒక్క సప్లిమెంటరీ

Mr. Speaker :- I am leaving it to you . We have no time. కావాలంటే మీరు నోటీసు ఇవ్వండి. లేకపోతే పవర్ మీద డిమాండ్స్ వచ్చినపుడు మాట్లాడండి A lot of things can be discussed on the Power Demand. Now, short Discussion on Backward Areas.

సభాకార్యక్రమం

Sri P. Ashok Gajapathi Raju :- With regard to Short discussion on Backward Areas in the Note there is a corresction in Page 24. Through you, I request all Hon'ble Members to have a look at Page 24. In page 24 under 1990-91 the literacy rate - What is printed as 'Males' should have been 'total', 'Females' should be 'Males' and what is printed as 'total' should be 'Males'. Kindly, make a note of it. It is a mistake crept in Page 24.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- సార్, లాస్ట్ సప్లిమెంటరీ.

మిస్టర్ స్పీకర్ :- పవర్ డిమాండ్ వచ్చినపుడు డిటేల్డ్‌గా అడగండి.We are after the time.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి - సార్, తెలుగుకు ఏమి తెగులు వచ్చింది? తెలుగులో నోట్ ఇవ్వవచ్చు కదా.

మిస్టర్ స్పీకర్ :- కరెక్షన్ గురించి చెబుతున్నారు. చెప్పనీయండి

Sri P. Ashok Gajapathi Raju :- Basically, the mistake is with regard to statistics. In page 24 in 1990-91 under literacy rate'total' has been printed as 'Males'. Instead of 'Males' it, should be 'To talk' and instead of 'Female' It should be 'Males', Insted of 'Total' it should be 'Female' I am sorry for this.

11.20 ఉ॥

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి - అధ్యక్షా,మినిస్టరు గారిని అగుడుతున్నాను ఈ శాసనసభలో తెలుగు సమాచారం యిప్పించడానికి ఏమి యిబ్బంది? తెలుగు రాకపోవడం వల్ల లెజిస్లేచర్ మినిస్టరుగారు ఈ విధంగా చేస్తున్నాడు. తెలుగురానివాళ్లను పెట్టి మమ్మల్నెందుకు చంపుతారు? ఆయనకు తెలుగురాదు. తెలుగు మీద గౌరవం లేదు. అభిమానం లేదు. ఎందుకిట్లాంటివాళ్లను పెడతారు?

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, బి.ఎ.సి.లో వెనుకబడిన ప్రాంతాల గురించి అప్పటికప్పుడు శాసనసభలో చర్చించం సాధ్యం కాదు కాబట్టి సోమవారం నాడు మెటీరియల్ యివ్వాలని చెప్పారు. తమరు కూడా వున్నారపుడు. ఇప్పుడు తెచ్చి టేబిల్ మీద పెడితే మేము ఏ రకంగా చర్చ చేయాలి? మినిస్టరు గారికి యింగ్లీషు మాట్లాడే పరిస్థితి వుండి, తెలుగులో యిబ్బంది వుండే వుండవచ్చు. తెలుగులో ఈ సమాచారం యివ్వవచ్చు కదా? ఎందుకివ్వరు? ఈ ఉదయం మాకు యిస్తే మేము ఏ విధంగా మాట్లాడతాము తమరు రూలింగివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు:- అధ్యక్షా, గౌరవమంత్రిగారు చెప్పారు. మేము కర్రెక్టు చేసుకున్నాం.I am drawing the attention of the Hon'ble Minister to page -2. On pae -2 per centrage of male population and per centage of female population is given. According to that per centage it is 50.71% and 97.21% in respect of Males and Females respectively. And in Nimambad an Srikalulam no male memeber is availabale as per this census particulars. Iam not able to understand that.

మిస్టర్ స్పీకర్ - అది కరెక్టు చేస్తారు

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు .- మేము ఏం చర్చించాలండీ?

Sri P. Ashok Gajapathi Raju :- What happened is a blunder it just cannot be. I am extremely sorry for that.

Sri Ch. Vidyasagar Rao :- You have removed all the male members from Nizamabad and Srikakulam districts. How to introduce the male members here?

Mr. Speaker :- Yes, he will correct it within no time.

Sri Ch. Vidyasagar Rao :- How to start the idscussion?

Mr. Speaker :- Yes, he started. Mr. Jeevan Reddy, continue the debate.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి :- చాలాసార్లు అడిగేము తెలంగాణా గురించి చర్చించాలని It is a very serious issue, Sir....After three adjournment motions this has been posted today.

(Interruptions)

Today when the discussion come, the sincerity of the Government is very clearly shown in the note itself.

మిస్టర్ స్పీకర్ :- డిబేట్‌లో చెప్పండి.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి :- ముఖ్యమంత్రిగారు కూడా సభలో లేరండి.

మిస్టర్ స్పీకర్ :- వస్తారు, రిప్లయి చెబుతారు, డిస్‌కషన్ స్టార్ట్ చేయండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల) .- అధ్యక్షా, రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు, తెలంగాణాప్రాంతం గురించి సమస్యలు చర్చిస్తున్నప్పుడు ముఖ్యమంత్రి గారు సభలో వుంటే బాగుంటుంది. ఆయన జవాబు చెప్పాలి. ప్రభుత్వపరంగా యింత నిర్లక్ష్యం పనికిరాదు. చర్చకు ఈ విధంగా అనుమతించి, స్టాటిస్టిక్సు తప్పుల తడక యిచ్చారు. ఫ్యాకట్సు, ఫిగర్సు కరెక్టుగా లేనపుడు, దీనిని ఆధారం చేసుకుని ఏ విధంగా మాట్లాడమంటారు? స్వయంగా ఆర్థిక శాఖామంత్రిగారే తప్పులను కరెక్టు చేసుకోమని చెబుతున్నారు ఏ విధంగా చర్చించమంటారో చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, బి.ఎ.సి.లో చెప్పారు, డిస్‌కస్ చేయడానికి జిల్లావారీగా సమాచారం యిస్తారని. మేము రీజినల్‌వైజు అడిగేము. ఆ పబ్లిక్యులర్సు లేవు. ఎన్ని ఉద్యోగాలు సిక్సు పాయింట్ వధకం ద్వారా యిచ్చారని అడిగేము. అవి యివ్వలేదు. ఎస్‌సి. ఎస్‌టి పాపులేషను యిచ్చారు తప్ప ఆ సమాచారం యివ్వలేదు. రెండు రోజుల ముందు యివ్వాలంటే ఈ రోజు ఉదయం యిచ్చారు.

(Interruptions)

Mr. Speaker :- Social indicators are given. At 5 00 p m I will ask the Chief Minister to reply. Up to 5.00 p.m you can discuss it 5.00 to 6.00 p.m reply will be given. There is working lunch today

Sri P. Ashok Gajapathi Raju :- Sir, there are certain mistakes. On page-2 what should have been 'Male' has been printed as 'Total' Taht is what created the problem. Nothing else. Like that there are a few corrections. I am sorry for this. Sir, on the backward areas the discussion was supposed to come in the preceding two sessions also. At that time we have given statistics also for the discussion In the recent business advisory committee meeting, the Floor Leaders have requested for certain information We have collected it and it has come. We had tried to compile and bring it here. There have been certain problems, Sir. When there were 18 to 19 parametres, we have gone up to 26 parametres. So, the Hon'ble Memebers may appreciate the difficulty here. We have tried to compile it Please accept the spirit of it. Let us have a meaninguful discusson. The Government wants to eardicate the backwarkdness of any part in the State. We are working at it. Any suggestiion are most welcome for that

ANNOUNCEMENTS

Mr. Speaker :- 1) I am to announce to the House that a working lunch has been arranged to all the members at 1.30 p.m today, i.e., 26.2.1997 in the Lobbies of Assembly. All the members are requested to prticipate in the lunch.

2) I am to announce to the House that it has been decided to conduct the A.P. Legislature Sports and Cultural Meet between 11th and 25th March, 1997. The Cultural programme will be conducted on 25th march. All the members desiring to participate in the Teams and Individual Events of the Sports and Games and Cultural Programme may give their willingness to M.S. section before 5th March, 1997. The details of the sports and cultural events can be had from the members counter.

సభాకార్యక్రమం

11.30 ఈ॥ శ్రీ సి హెచ్. విద్యాసాగర రావు- అధ్యక్షా, డిస్కషన్‌లో పార్టిసిపేషన్ కావడం కోసం/ బి.ఏ.సి.లో ఎంతో పోరాడి తెచ్చుకొన్న ఈ అవకాశం జార విడుచుకోడానికి సిద్ధంగా లేము. ఇందులో కెనాల్స్ గురించి డిస్కస్ చేయాలంటే పేజి నెం. 12లో నిజామాబాద్ జిల్లాలో 51 లో 18వేల కెనాల్స్ ఉన్నాయని 56-57 లో ఎన్.ఆర్. ఎస్. పి వచ్చిన తరువాత 14వేల 624

మాత్రమే వున్నాయని చెబుతున్నారు. కెనాల్స్ ఎక్కడయినా ఎక్కువవుతాయి గానీ తక్కువ అవుతాయ సార్?

మిస్టర్ స్పీకర్ - కొన్ని మూసుకుపోయాయేమో?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఇక అన్నింటికన్నా విచిత్రం ఏమిటంటే, పేజి నెం. 1లో హైదరాబాద్ జనాభా 1971లో 27 లక్షలు ఉంది. 1981లో అది 22 లక్షలు అయింది. 5 లక్షలు తగ్గింది. ఎందుకు హైదరాబాద్‌లో మతఘర్షణ ఏమయినా అయిందా?

మిస్టర్ స్పీకర్ - ఫామిలీ ప్లానింగ్ వలన తగ్గిందేమో?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- హైదరాబాద్‌లో ఫామిలీ ప్లానింగ్ ఎక్కడ వుంది సార్? అంతా ఫాల్స్ సమాచారం ఉంది. ఇప్పుడు కెనాల్స్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ప్రైమరీ ఎడ్యుకేషన్, మునిసిపల్ స్కూల్స్ ఇవన్నీ డిస్కస్ చేయాలి. So many mistakes are there. The entire thing is a bogus one. Government is supposed to furnish proper report.

(Interruptions)

మిస్టర్ స్పీకర్ :- మీరు డిస్కస్ చేయకపోతే

Sri Ch. Vidyasagar Rao :- We have pointed out all the mistakes. We have to discuss the mistakes only now. It will take about one hour. ప్రాపర్ రిపోర్టు లేకుండా డిస్కస్ చేయాలంటే ఏమి చేయాలి? కాబట్టి తమరు 15నిమిషాలు ఎక్జర్న్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :- 1,2 మిస్టేక్స్ ఉంటే ఎక్జర్న్ చేయమంటే ఎట్లా? I have no other time except this hour. It has been fixed by the B.A.C let us not waste the time.

(Interruptions from Sri. N. Gaghava Reddy, Sri P. Janardhan Reddy and others)

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు .- బ్యాక్‌వర్డ్ ఏరియాల గురించి డిస్కస్ చేయాలా? లేక మిస్టేక్స్ గురించి డిస్కస్ చేయాలా?

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- వాళ్లు చెప్పే లెక్కలు శుద్ధతప్పు అనడానికి, మేము వాళ్లమీద 4 రాళ్లు వేస్తాము ఒప్పుకుంటారా? కావలసిన సమాచారం ఇవ్వకుండా.....

మిస్టర్ స్పీకర్ :- డిస్కషన్ మానివేద్దామా? మరి ఇంకేమిటి?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- ఎందుకు నిర్లక్ష్యం చేయాలి?

మిస్టర్ స్పీకర్ :- నిర్లక్ష్యం అని ఇంకొక గంట ఆపండి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్.

మిస్టర్ స్పీకర్ :- పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అని మీరు సమయం వేస్ట్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- లెక్కలు ఇవ్వకుండా డిస్కషన్ పెడితే ఎట్లా డిస్కస్ చేయాలి?

మిస్టర్ స్పీకర్ .- మీరు అడిగారు డిస్కషన్ కావాలంటే పోస్ట్ చేయడం జరిగింది పోస్ట్ చేస్తే వద్దంటారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి - ఈ లెక్కల మీద ఆధారపడి డిస్కషన్ చేయాలా? మీరు ప్రభుత్వాన్ని అడగండి

మిస్టర్ స్పీకర్ .- మీ డిస్కషన్‌లో ఎప్పుడూ మీ దగ్గర ఎవైలబిలిటీ వున్న ఫిగర్‌మీద నడుస్తుంది.

(Interruptions)

No, you are losing time. I cannot help it. You are losing time for the debate.. At 4.00 p.m. I will stop the debate. మీ వద్ద వున్న ఫిగర్స్ మీద డిస్కస్ చేయండి. తప్పు ఉంటే చెప్పండి.. ఇప్పుడు వాయిదా వేద్దామని అంటారా? వాయిదా వేద్దామంటే నాకు అభ్యంతరం లేదు. I cannot say when it comes again.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, wigh regard to Hyderabad,

(Interruptions)

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- వాయిదా వేయిద్దామని తప్పుడు లెక్కలు ఇచ్చారా?

మిస్టర్ స్పీకర్ :- రాఘవ రెడ్డిగారూ, అన్నీ మీకే కావాలి. I cannot help it.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి - ఇన్నాళ్లనుండి ఎదురుచూస్తే ఇప్పుడు తప్పుడు లెక్కలు ఇస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :- ఎన్ని మిస్టేక్స్ వున్నాయో చెప్పండి. మీరు కరక్టు చేశారు కదా?

Sri P. Ashok Gajapathi Raju :- Sir, I am surprised that the objection is coming from the Congress .....

(Interruptions)

Mr. Speaker :- Please take your seats .....

శ్రీ కె. బాపిరాజు :- ఆ రోజు బి.ఏ.సిలో మీరు చాలా ప్రయారిటీ ఇచ్చారు

Sri P. Ashok Gajapathi Raju :- In the year 1978, a district called Ranga Reddy district was carved out of Hyderabad district Canals also form part .....

(Interruptions)

మిస్టర్ స్పీకర్ :- ఇంకో డిస్కస్ చేద్దామంటారా వద్దంటారా? చెప్పండి. దీనిగురించి బ్రైం వేస్ట్ చేస్తే ఎట్లా?

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి - రెండు రొజులు వాయిదా వేసి డిమాండ్స్ మీద చర్చ పెట్టండి రెండు రోజుల తరువాత సరైన లెక్కలు ఇవ్వమనండి

శ్రీ వి. వెంకటేశ్వర రావు - నేను సూచన చేస్తాను తమరు దయచేసి వినండి బి.ఏ.సి లో ఈ అంశం మీద రెండుసార్లు చర్చ జరిగింది అంతా ఏకగ్రీవంగా అంగీకరించిన తరువాత లెక్కలు కరక్టుగా ఇవ్వండి, ఎలొకేషన్ మొత్తం వివరాలు కనీసం రెండురోజుల ముందయినా ఇవ్వాలని చెప్పాము. దాని గురించి గంటసేపు చర్చ జరిగింది ఆ రోజు యునానిమస్‌గా అంగీకరించి దానికి వ్యతిరేకంగా - ఏదయితే ఈ రకమయిన సెంటిమెంట్లు వచ్చాయో దానిమీద ఈ రకమయిన చర్చ జరపడం ఏ రకమయిన న్యాయమో తమరు చెప్పండి. లెక్కలు, ఎలొకేషన్ సరిగా లేదు ఇది చాలా కీలకమయిన సమస్య కాబట్టి రీజనల్ సెంటిమెంట్స్‌కు దారితీస్తుంది మరొకరోజు బి ఏ సి పెట్టి కరక్టు లెక్కలు ఇవ్వమనండి. ఎలొకేషన్ మంచిచెడ్డలు పరిశీలించండి రెండు రోజుల నుండి పదే పదే అడుగుతున్నా లెక్కలు ఇవ్వక ఈ రోజు టేబుల్ మీద పెట్టారు తమ సమక్షంలో జరిగిన చర్చ ఇది ఇందులో లోతుపాతులు ఆలోచించి ఈ చర్చ మరొకరొజు పెట్టండి

శ్రీ పి. అశోక గజపతిరాజు - అధ్యక్షా, బి.ఏ.సిలొ.....

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి (నర్సపూర్) - అధ్యక్షా, తమదృష్టికి తెస్తున్నాను బి ఏ సిలొ

శ్రీ పి. అశోక గజపతిరాజు - ప్లోర్‌లీడర్స్ కూడా మాట్లాడినివ్వకపోతే ఎట్లా? బి.ఏ సిలొ కొన్ని విషయాలు అడిగారు. ఏ ఏ విషయాలు అంగీకరించామో అవన్నీ ఇక్కడ వున్నాయి కొన్ని వివరాలు నేను ఇవ్వను అన్నాను అవి ఎప్పుడూ ఇవ్వను

(అంతరాయం)

The State is one. We are going towards development We are concerne about the backward areas. We are not concerned with regional feelings.

మిస్టర్ స్పీకర్ - మీ తరపునే చెబుతున్నాను నన్ను చెప్పనివ్వండి నన్ను కూడ చెప్పనివ్వకపోతే ఎట్లా? వాళ్లు మీ ... .

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి .- అధ్యక్షా మీరు అడిగింది..

మిస్టర్ స్పీకర్ -ఇప్పుడు మీరు ఇక్కడ పెట్టిన స్టేట్‌మెంట్‌లో చాలా మిస్టేక్స్ వున్నాయి.

శ్రీ పి పురుషోత్తమరావు - (సిర్‌పూర్) ఉన్నాయి సార్

మిస్టర్ స్పీకర్ :- నన్ను చెప్పనివ్వండి వినపడడం లేదా? మిస్టేక్స్ వున్నాయనే చెబుతున్నాను. కానీ మీవద్ద వున్న అంకెలతో బేరీజు వేసుకోకండి కొన్ని పేజీలలో మిస్టేక్స్ వున్నాయి. కరక్షన్ చేసిన తరువాత మళ్లీ స్టేట్‌మెంట్ పెడితే, దానిమీద డిస్కస్ చేయడం బాగుంటుందని వాళ్ల సూచన.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, Iam sure that the Hon'ble members have some thing in mind to project in their discussion. Sir, just because Ranga Reddy district was formed out of Hyderbad district, things and statistics cannot be divided. Vizianagaram district was formed out of the backward areas of Srikakulam and Visakhapatnam. So, that difficulty is there. There are a few typographical errors. We can correct them along the way. There is no need to waste the time of the house. I have supplied the information as requested on all the parametres of developement, Sir. What more can I do, Sir?

శ్రీ పి. జనార్ధన రెడ్డి .- ఈ హౌస్‌కు తప్పుడు సమాచారం చెబుతున్నారు సార్.

(అంతరాయం)

11.40 ప్రా॥ శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- సర్. నాదొక సలహా ఈ సబ్జక్ట్ మీద చర్చ చేయడానికి జీవన్‌రెడ్డిగారు సిద్ధంగా వున్నారు. ప్రారంభం కూడా చేయబోతున్నారు. దానికి ఎటువంటి అభ్యంతరమూ లేదు. పిగర్స్ సరిగా లేవని మేము చెబుతున్నాము. అనేక అంశాలపైన సమాచారం సమగ్రంగా లేదు సమయం ఇంకా వృధా కాకుండా మీరు వెంటనే హౌజ్‌ను ఎడర్స్ చేసి మీ చాంబర్‌లో ఏ ప్రాతిపదికన చర్చ చెద్దామని మాట్లాడదాము ఇంతలో అధికారులు ఆ స్టేట్‌మెంట్‌ను కరెక్ట్ చేసి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. 15నిమిషాలు హౌజ్‌ను ఎడ్జర్స్ చేసి డిస్కషన్ మొదలు పెట్టండి.

మిస్టర్ స్పీకర్ -డిస్కషన్ జీవన్‌రెడ్డి గారు మొదలుపెడతారు In the meanwhile, let the Floor Leaders have discussion in my Chamber. There is no need t stop this discussion. We will proceed with this.

శ్రీ సిహెచ్. విరల్‌రెడ్డి .- ఏ ప్రాంతాలలో ఎంతెంత నిధులు ఖర్చయ్యాయి ఎక్కడెక్కడ ఎన్నెన్ని ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వచ్చాయి అనే వివరాలను ఇవ్వలేదు. ఉద్యోగాల గురించిన సమాచారం లేదు. అన్నీ తప్పులెక్కలు ఇచ్చారు. కాబట్టి దీనిమీద చర్చ జరిగినట్లయితే ఏమైనా ఉపయోగకరంగా వుంటుందా అనేది దయచేసి తమరు పరిశీలించండి. అన్ని వివరాలూ సరిగా ఇచ్చినట్లయితే, లెక్కలు సరిగా ఇచ్చినట్లయితే చర్చించడానికి అవకాశం వుంటుంది. సలహా ఇవ్వడానికి అవకాశం ఉంటుంది కాబట్టి లెక్కలలో తప్పులున్నాయి.

మిస్టర్ స్పీకర్ - లెక్కలన్నిటిలో తప్పులెక్కడున్నాయి? ఒకటి రెండు చోట్ల తప్పులున్నాయి. లెక్కలన్నీ తప్పులెట్లా అవుతాయి? One or two mistakes may be there. But you cannot say that the total informaton is wrong.

శ్రీ ఎం. కోదండ రెడ్డి :- అధ్యక్షా, మీరు దయతో చాలా ప్రయత్నం చేశారు. వెనుకబడ్డ ప్రాంతాల గురించి చర్చ జరగాలి. ఫలితం రావాలని ఆదుర్దాతో వున్నారు. మీకు మా పార్టీ తరపున ధన్యవాదాలు. మీరు చాలా శ్రమ పడి బి.ఎ.సి.కు పిలిచి చాలా స్పష్టంగా చెప్పారు ప్రభుత్వానికి. పూర్తి లెక్కలు 2 రోజులలో - సోమవారంనాడు పూర్తిలెక్కలు ఇవ్వాలని ప్రభుత్వానికి చెప్పారు. కాని వారు ఆ విధంగా ఇవ్వలేదు. ఇవక్కడ, శాసనసభ సమావేశం మొదలైన తరువాత

కాగితాలు వచ్చాయి గతంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు, 1992లో తెలుగులో దాదాపు అన్ని వివరాలతో 20 పేజీల వివరణ ఇవ్వబడింది నేను చెబుతున్నాను చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత పలుసందర్భాలలో ఈ శాసనసభలో ప్రస్తావన వచ్చింది తెలంగాణా, రాయలసీమ, కొస్టల్ ఎరియాలలో డవలెప్‌మెంట్ యాక్టివిటీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి దీనిపైన చర్చ జరగాలని అనుకున్నాము ఎడర్జ్‌మెంట్ మోషన్స్ కూడా ఇవ్వబడ్డాయి. సుదీర్ఘంగా పదే పదే అడిగిన తరువాత తమరు ఇంత శ్రద్ధ తీసుకున్న తరువాత కూడా ఈ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నది? చివరకు ఈ రొజు వారు ఆ వివరాలు అందిస్తే, ఇంగీషులో ఇచ్చారు, తెలుగులో కాదు అందులొనూ తప్పుల తడక ఈ ప్రభుత్వాని చిత్తశుద్ధిలేదు. ఈ ప్రభుత్వానికి వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధిక ఏమైనా చేయాలని తలంపు వుంటే ఈ రకంగా పేపర్స్ ఇచ్చేవారు కాదు దీనిపైన నిరసన వ్యక్తం చేస్తున్నాము అందుచేత మీరు హౌజ్‌ను ఎడ్జర్న చేసి, ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి పరిష్కారం ఏమిటి? ఏ విధంగా చర్చ చేయాలనేది ఆలోచించండి.

Mr. Speaker :- Sorry, I will not adjourn the House. Already lot of time was wasted Please resume your seats and participate in the debate.

శ్రీ ఎన్ రాఘవ రెడ్డి - వెనుకబడ్డ ప్రాంతాల గురించి చర్చించాలని గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని మేము అడుగుతున్నాము వారు చర్చిద్దామని అంటున్నారు ఇదివరకు ఒకసారి నోట్ కూడా ఇస్తామని చెప్పి ఇవ్వలేదు ఎన్నో త్యాగాలు చేసి ఈ రాష్ట్ర సమైక్యతను నిలుపుకున్నాము చివరకు దీనికి నిప్పు పెట్టాలని కొంతమంది వ్యక్తులు ప్రయత్నిస్తుంటే ప్రభుత్వం కూడా వారిని ప్రోత్సహించే విధంగా ప్రవర్తిస్తోంది కాని ఆరికట్టే విధంగా చేయడం లేదు. ఏ జిల్లాలో ఏ ప్రాంతం వెనుకబడింది. దానికి మీరు చేసిన ప్రయత్నం ఏమిటి, తగ ప్రభుత్వాలు చేసిన ప్రయత్నమేమిటి. అది ఈనాడు ఎందుకు వెనుకబడి వుంది అనే వివరాలు మీ నోట్‌లో వుంటే ప్రయోజనకరంగా వుంటుంది. అట్లాగే ఏ ప్రాంతాలలో వుంటే ప్రాజక్టులను ఏ విధంగా ముందుకు తీసుకుపోవడానికి గత ప్రభుత్వాలు ప్రయత్నాలు చేశాయి. మీ ప్రభుత్వం ఏ విధంగా చేస్తోంది అనేది కూడా సవివరమైన నోట్ ఇస్తే ప్రయోజనకరంగా వుంటుంది. అట్లా కాకుండా ఊరికే లెక్కలు ఇచ్చి చూసుకుంటూ కూర్చుంటే ప్రయోజనమేముంది? మీ నోట్‌లో ఏ రకమైన కామెంటూ లేదు. డబ్బు లెక్కలు లేవు. ఏ లెక్కలూ లేవు పాప్యులేషన్ ఎక్కడెక్కడ ఎంతెంత వున్నది చెబితే సరిపోదు. తమరు ప్రశాంతంగా విని ఆలోచిస్తే ఎక్కువ ప్రయోజనకరంగా వుంటుంది. లెక్కలు ఏ విధంగా వుండాలంటే, వెనుకబడ్డ ప్రాంతాలుగా అయా ప్రాంతాలను ఎందుకు గుర్తిస్తున్నాము, వాటి అభివృద్ధికి గత ప్రభుత్వం తీసుకున్న చర్యలూ, మీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలూ తెలియజేస్తూ ఒక సవివరమైన నోట్ ఇవ్వండి. దానివల్ల మీకు ప్రయోజనం, రాష్ట్ర ప్రజలకూ ప్రయోజనం. ఎవరు ఏమి చేస్తున్నారనేది తెలుస్తుంది రాష్ట్ర సమైక్యతకు చిచ్చు లేకుండా వుంటుంది. మీరు ఏమి చేయదలచాలరో చెప్పి, రాష్ట్రసమైక్యతనూ, రాష్ట్ర సమగ్రతనూ కాపాడడానికి ప్రయత్నించండి. అది ప్రభుత్వ బాధ్యత. ఆ విధంగా కాకుండా ఇట్లా ఏదో హర్రీగా చేసి మా నోరు మూయదలచుకుంటే ఉపయోగంలేదు. కాబట్టి దీనిని వాయిదా వేసి, రెవిన్యూ డిమాండ్స్‌ను తీసుకోండి. దీనిని మరో రోజు పెట్టి సవివరమైన నోట్

వచ్చాక చర్చిస్తే బాగుంటుంది ఈ నోట్ ఏ మాత్రం సమగ్రంగా లేదు. అదికూడా ఎట్లా వుందంటే, అప్పటికప్పుడు ఆదరా బదరాగా చేసి ఇచ్చారు

మిస్టర్ స్పీకర్ - అయిపోయిందా?

(అంతరాయం)

There is no question of adjourning the house. If the members are not interested there is no question of continuing with the debate.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, we are second to none in safeguarding the interests of our state....

(Interruptions)

Mr. Speaker :- We have to complete the debate by 2 0'clock. Members have to observed the time.

(శ్రీ డి. చినమల్లయ్యచే అంతరాయం)

ఇటువంటి ఇస్యూస్ వచ్చినపుడు లీడర్స్ మాట్లాడతారు. బ్యాక్ బెంచెస్ వారు ఎందుకు మాట్లాడతారు? బ్యాక్ బెంచ్ వారు కూడా సజెషన్స్ ఇస్తారా? What is this? You hav to observed some restraint.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, I have given district-wise information in alphabetical order. I had alsogiven social and economic index, staing what is backward and how to identify the backward areas

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి - సర్, మీరు ఇచ్చిన నోట్‌లో, పేజి నెంబరు 36లో 22 జిల్లాలు మాత్రమే చూపించారు.

Sri Asaduddin Owaisi (Charminar).- Hyderabad District was not shown here. It has been disappeared.

Sri P. Ashok Gajapathi Raju :- Hyderabad is an uban District, and here the subject is related with rural water supply. I am sure that the Hon'ble Members can understand this fact. Sir, we had given district-wise statistics. Let them explain what more they want? I do not know as to why they are protesting. This I do not understnad.

11.50 ఉ॥

శ్రీ పి. జనార్దన రెడ్డి .- వాటర్ సప్లయ్ ఏముందో హైదరాబాదులో అదన్నా చెప్పాలిగా?

(ఇంటరప్షన్)

శ్రీ పి. పురుషోత్తమ రావు - అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్ :- డిబేట్‌లో మీకు ఛాన్స్ వచ్చినప్పుడు చెప్పండి. కూర్చోండి.

శ్రీ పి. పురుషోత్తమ రావు - ఒక్కనిమిషం అధ్యక్షా, బ్యాక్‌వర్డ్ ఏరియాస్ గురించి గత సంవత్సరాలలో ఏ ప్రాంతంలో ఎట్లా అభివృద్ధి చేశారు. ఎంత డబ్బు కేటాయించారు అనేది వివరంగా ఇస్తారని అనుకున్నాను. రంగారెడ్డి మెదక్, ఆదిలాబాద్ మోస్ట్ బ్యాక్ వర్డ్ ఏరియాస్ అని ఎప్పుడో డిక్లేర్ చేశారు. డ్రాట్ ప్రోన్ ఏరియాస్, వివరాలు ఏమీ లేకుండా చర్చించాలి ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :- డిబేట్‌లో చెప్పండి.

శ్రీ డి. నాగేందర్ - మైనారిటీస్. బిసిల విషయంలో ఎక్కడా మెన్షన్ చెయ్యలేదు లిటరీస్ రేటు గురించి ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ - కూర్చోండి జీవన్‌రెడ్డిగారూ ప్రారంభించండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి - అధ్యక్షా, మూడు వాయిదా తీర్మానాల తరువాత వెనుకబడిన ప్రాంతాలు, తెలంగాణా గురించి సమస్యలపై చర్చించడానికి మీరు అవకాశం ఇచ్చినందుకు సంతోషిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరికి మాత్రం విచారంచకుండా ఉండలేకపోతున్నామని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్)

ఆర్థిక శాఖామంత్రిగారు మనవి చేసినట్లు వారు ఇచ్చిన నోట్‌లో అంకెలు పొరపాటుగా వచ్చాయని వారే స్వయంగా అంగీకరించారు ఈ రోజు చర్చ ఉంటుందని తెలిసినప్పుడు రెండు రోజుల ముందయినా వివరణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి ఉందని చెప్పవలసి వస్తోంది అంతేకాదు. ముఖ్యమంత్రిగారు ఇంతవరకూ సభలో ఉంది. సమస్య పైన చర్చకి పూనుకున్నప్పుడే సభ్ల నుంచి వెళ్లిపోవడం ఏ మాత్రం సమంజసంగా లేదు. వారి కార్యాలయంలో ఉండి ఉంటారు. వారిని సభలోకి వచ్చేట్లు చెయ్యండి. సభ్యుల అనుమానాల నివృత్తికి తోడ్పడుతుంది

మిస్టర్ స్పీకర్ .- రిప్లయ్ సి.ఎం.గారే ఇస్తారు. నోట్ చేసుకోకుండా ఇవ్వరు. నోట్ చేసుకుంటున్నారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- గతంలో కూడా ఈ విధంగా సమస్యలు చర్చించడం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రి జనార్థన రెడ్డిగారు స్వయంగా సభలో ఉండి, మొత్తం చర్చల సారాంశాన్ని తీసుకుని, వారు జవాబు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :- 40 మంది పేర్లున్నాయి. అరగంటలో ముగించండి.

లఘుచర్చ :

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- తెలంగాణాలో దురదృష్టం ఏమంటే ఈ గడ్డ మీద పుట్టిన శాసన సభ్యుల తెలంగాణా సమస్యలమీద చర్చించడానికి తమకు నోటీసు ఇస్తే, తెలంగాణా అని పేరు

పెట్టడానికి కూడా శాసన సభలో వెనక్కిపోయి, వెనుకబడిన ప్రాంతాలు అన్నారంటే అంతకంటే దురదృష్టం ఏముంటుంది? ఆంధ్రప్రదేశ్ అవతరణ ఏ పరిస్థితిలో వచ్చిందో నాకు తెలియదు అప్పటికి నేను చిన్నవాడిని 1956 నుంచీ ఈనాటివరకూ తెలంగాణాలో పోరాటం చెయ్యక తప్పడం లేదు. ఆంధ్రప్రదేశ్ అవతరణ వ్యవహారం చూస్తే, ఆంధ్ర రాష్ట్ర అవతరణ తరువాత తెలంగాణా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చెయ్యవలసి వస్తోంది మరొక ముఖ్యమైన విషయం. ఆ నాడు ఆంధ్రప్రదేశ్ అవతరణ సమయంలో ఈ రాష్ట్రానికి ఆంధ్ర, తెలంగాణా అని పేర్లు పెట్టాలని అప్పటి ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు కర్నూలులో శాసనసభ ఉండగా అక్కడ తీర్మానం పెడితే పుచ్చలపల్లి సుందరయ్యగారు బలపరిచారు. అటువంటిది తెలంగాణా పేరు రానివ్వకుండా చెశారంటె ఇంత కంటె దురదృష్టం ఏముంటుంది? ఆంధ్ర ప్రదేశ్ అవతరణలో, తెలంగాణా ప్రజానీకానికి మీరు ఇచ్చిన రక్షణ ఏమిటి ఆంధ్రలో తెలంగాణా విలీనానికి ఎప్పుడూ అంగీకరించలేదు తెలంగాణా ప్రాంతం సామాజికంగా వెనుకబడిన విషయం వాస్తవంగాదృష్టిలో ఉంచుకొని విశాలాంధ్ర ఏర్పడితే తెలంగాణాకు అన్యాయం జరుగుతుందని భావించడం జరిగింది ఆనాడు కొందరు జంటిల్‌మెన్ అగ్రిమెంట్ ద్వారా తెలంగాణా హక్కులు రక్షిస్తాము, ఏ పరిస్థితిలోను తెలంగాణాకు అన్యాయం చేయరాదు, తెలంగాణా వణరులను ఇక్కడె ఖర్చు చేస్తామని మనవి చేసిన తర్వాత అంగీకరించడం జరిగింది. కాని ఈ రోజు ఆ ఒప్పందాలు ఏమి అయ్యాయో అందరికి తెలుసు అంతేకాదు ఆనాడు తెలంగాణా రీజనల్ కమటీ ఏర్పాటు చేస్తే అది మాయం అయింది 1961 నుంచీ తెలంగాణాలో నిధులను ఇక్కడ ఖర్చు చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతోందని తెలంగాణా ఉద్యమం వస్తే, రు. 64 కోట్లు ఇతర ప్రాంతాలకు తరలించడం జరిగిందని చెబితే మళ్లీ వాటిని మళ్లించి, తెలంగానాకు ఖర్చు చేస్తామని మనవి చేశారు కానీ జరిగిందేమిటి? మాకున్న హక్కులను కోల్పోయాము. 1969లో తెలంగాణా ప్రాంతం నిర్లక్ష్యానికి గురి అవుతోందని ఉద్యమం వస్తే మళ్లీ బుజ్జగించి, మా హక్కులను కాపాడుతామని అన్నారు 1972లో సుప్రీంకోర్టు తెలంగాణా ప్రాంతం హక్కుల పరిరక్షణకోసం ముల్కీ రూల్స్ అమలు చెయ్యాలని తీర్పు ఇచ్చింది. తెలంగాణా ప్రాంతానికి న్యాయం వేసే హక్కులను కాలరాయాలని ఆంధ్రలో ఉద్యమం తెచ్చారు అంతకు ముందు ఉద్యమానికి ఏ విధంగా పరిష్కారం లేకుండా, నీరు చల్లాలని 1972లో వచ్చిన ముల్కీ రూల్స్‌ని బలి పెట్టారు సంపూర్ణ అధికారాలున్న, రీజనల్ కమిటీని రద్దుచేశారు. దానిస్థానంలో రీజనల్ డెవలప్‌మెంట్ బోర్డును పెట్టారు ఇది తెలంగాణా ప్రాంత సమస్యలతో పాటు, ఇక్కడి నిధులను ఇక్కడే ఖర్చు చేసే విధంగా చూసేందుకు పెట్టారు. ముల్కీ రూల్స్ ప్రకారంగా స్థానికంగా ఇక్కడ 15 సంవత్సరాలుంటే ముల్కీ అవుతారు ఆ తరువాత 6 పాయింట్ ఫార్ములా పెట్టి 4 సంవత్సరాలుంటే చాలా ముల్కీ అనేది పెట్టారు. అది కూడా ఎంతవరకూ అమలు జరుగుతోంది అనేది మీ ద్వారా అడుగుతున్నారు.

12.00 మ॥ మరి ఆ సిక్స్ పాయింట్ ఫార్ములాలో మీరు చేసిన తెలంగాణా రీజనల్ 'డెవలప్' మెంట్ బోర్డు' ఏమైంది దీనికి బాధ్యులు ఎవరు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అంతవరకు అమలులో ఉన్న తెలంగాణా రీజనల్ డెవలప్‌మెంట్ బోర్డుని రద్దుచేసి ఈరోజు తెలంగాణా ప్రాంతానికి ఈ విధంగా ఘోషించే పరిస్థితి ఏర్పడిందని చెప్పకోకతప్పదం లేదని గుర్తుచేస్తున్నాను. నా తెలంగాణాను కోటి రతనాల వీణగా పాగడడం

జరిగింది అటువంటి తెలంగాణాలో ప్రజా ప్రభుత్వం ఉందా? ఒక వైపు తీవ్రవాదులు మరోవైపు పోలీసు వర్గాలు రాజ్యం చేస్తున్నారు దీనికి కారణమేమని అడుగుతున్నాను. ప్రజలలో ఉన్న అసంతృప్తి కాదా? అని ప్రశ్నిస్తున్నాను తెలంగాణా ప్రజలు తమ న్యాయమైన కోర్కెల కోసం ఆనాటి నుంచి ఈనాటి వరకు పోరాటం చేయక తప్పడంలేదు. తెలంగాణా విస్తీర్ణం తీసుకొంటే రాష్ట్ర విస్తీర్ణంలో 42శాతం తెలంగాణా ప్రాంతం ఉంది ఒక కోటి 14 లక్షల 73 వేల హెక్టార్ల విస్తీర్ణం తెలంగాణా ప్రాంతంలో ఉంది ఇటువంటి తెలంగాణాను సస్యశ్యామలం చేయడానికి ఆంధ్రరాష్ట్రం అవతరణ ఏర్పడిన తరువాత మీరు కల్పించిన సాగు నీటి వనరులు ఏమిటి? కనీసం 5 శాతం కూడా సాగునీటి వనరులు ఏర్పాటు చేయకపోతే ఇంతకంటే దురదృష్టం ఏమి ఉండదు. 1963వ సంవత్సరంలో ఎస్.ఆర్ ఎస్.పి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పటికి 33 సంవత్సరాలైంది అయినప్పటికీ పూర్తి కాలేదు పూర్తిస్థాయిలో దీనిక్రింద మీరు సూచించిన విస్తీర్ణం సాగులోకి వచ్చిందా? కనీసం మొదటి దస కూడా పూర్తి కాలేదని మనవి చేస్తున్నాను దీనికి బాధ్యులు ఎవరు? పాలకవర్గం. అది ఏ పార్టీ అయినా కాని ఏదో ఒక పార్టీని నిందించాలన్న ఉద్దేశ్యంతో అనడం లేదు. పాలక వర్గంలో ఏ పార్టీ ఉన్నా నిర్లక్ష్య ధోరణి అవలంభించిందని చెప్పక తప్పడం లేదు. ఈనాడు రాష్ట్రంలో ఉండే ప్రాజక్టులకు ఒక పద్ధతి ఎస్ ఆర్ ఎస్ పి. కి ఒక పద్ధతా? ఈ ఎస్.ఆర్ ఎస్.పి లో నీరు ఉంది. ఆ నీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోడానికి తరికి అంటే వెట్ కల్టివేషన్‌కి నీరు కావాలని మా డిమాండ్ ఉంటే ఈ ప్రభుత్వం చేసిందేమంటే ఆరువేడికి మాత్రమే నీరు ఇస్తాము. వెట్ కల్టివేషన్ చేయడానికి వీలు లేదంటున్నారు ఈ కండిషన్స్ ఏవైతే ఉన్నాయో అవి ఎస్ ఆర్.ఎస్ పి కి వర్తిస్తుందా? రాష్ట్రంలోని ఇతర ప్రాజక్టులకు కూడా వర్తిస్తుందా? ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఇంతవరకు రిహాబిలిటేషన్ సెటల్ చేయలేదు కరీంనగర్ జిల్లాలో సారంగాపూర్ కానీయండి. మల్లాపూర్ మండలం కానీయండి ఇబ్రహింపట్నం కానీయండి. బాల్కొండ గ్రామాలలో కానీయండి నిర్వాసితులకు, భూములు కోల్పోయిన వారికి సెటిల్ చేయడానికి మీరు తీసుకొన్న చర్యలేమిటి? ఈ విధంగా ఎస్ ఆర్.ఎస్ పి. ద్వారా ఎస్.టి.పి.సి కి 3 టి ఎం సి.ల వాటర్ 1993వ సంవత్సర వరకు వాడుకోవచ్చునని హక్కులు కల్పిస్తే, 1993వ సంవత్సరంలో లోపైనా పెద్దపల్లి ప్రాంతములో ఎల్లవరం ప్రాజక్టుపై ఒక ఆయకట్టు నిర్మాణం చేస్తుకొని ఎస్.ఆర్.ఎస్ పి. వాడుకోవడంలో మూడు టి ఎం.సి.ల వాటర్ తెలంగాణాకి విడుదల చేయాలని ఒప్పందం ఉంది ఈనాడు 1993 నుంచి 97వ సంవత్సరానికి వచ్చాము ఎస్.ఆర్.ఎస్.పి.లో ఆ మూడు టి ఎం.సి ల నీరు అదనంగా ఉపయోగపడుతుంది రెండవ దశ. మూడవ దశ, ఈ విధంగా చూస్తే తెలంగాణా ప్రాంతములో సాగునీటి సౌకర్యం కొరకు మీరు న్యాయం చేశారని అనుకొంటున్నారు ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో సహజవనరులు గోదావరి, కృష్ణానదీ జలాలతో 70 శాతం తెలంగాణా బేసిన్ ఉంది ఉంటే, గొదావరి, కృష్ణా నీటిని ఎంతవరకు తెలంగాణా ప్రాంతానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకొంటున్నారు అడవులు. మినరల్స్, బొగ్గు తెలంగాణా ప్రాంతములో ఉన్నంత వేరెక్కడా లేవు. దురదృష్టం ఏమంటే ఆ ఉన్న వనరులను ఉపయోగములోకి తీసుకు రాలెకపోతున్నాము. 1963లో ఎస్.ఆర్.ఎస్.పి. మొదలు పెట్టడం జరిగింది. ఈనాటి వరకు కేవలం 970 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టారు. తెలుగుగంగ 1983లో ప్రారంభించారు. తెలుగు గంగపై మీరు

డబ్బులు వెచ్చించినందుకు నేను అనడం లేదు వ్యత్యాసం మాత్రమే చెపుతున్నాను 20 సంవత్సరాల తరువాత మొదలుపెట్టిన తెలుగుగంగపై మీరు చూపిన శ్రద్ధ ఎంత? ఎస్ ఆర్.ఎస్.పి.పై మీరు చూపిన శ్రద్ధ ఎంత? అని మీ దృష్టికి తెస్తున్నాను మీ దృష్టికి తీసుకురావడం తప్పా? ఎస్ ఎల్.బి సి. తెలంగాణా ప్రాంతమైన నల్గొండలో సాగుకి తీసుకు రావడమే కాకుండా పవర్ ఇరిగేషన్ ప్రాజక్టు అది ఆనాటి నుండి ఈనాటి వరకు దీనిని లిఫ్ట్ ద్వారా తీసుకువెళ్లడమా? లేక టన్నెల్ ద్వారా తీసుకు వెళ్లడమా? అనే ఆలోచనతోనే ఇంతకాలం వెళ్లబుచ్చారు నల్గొండ జిల్లాకి న్యాయం చేయాలన్న భావం మీకు ఉంటే ఏ స్థాయిలో ఎస్.ఆర్.బి.సి.ని కంప్లీట్ స్థాయి చేయడానికి తీసుకొన్నారో ఆస్థాయికి ఎస్ ఎల్ బి.సి పూర్తి చేయడానికి చర్యలు ఎందుకు తీసుకోలేదని అడుగుతున్నాను ఇది పక్షపాత ధోరణికాదా? ఈ రోజు ఎస్ ఆర్ బి.సి పూర్తి అయ్యింది. అక్కడ పవర్ కూడా జనరేట్ కాబోతోంది ఎస్ ఎల్ బి సి. కి కేవలం ప్రాజక్టుక్లియరెన్స్ మాత్రమే పొంది అందులో ఏదైతే ఉందొ అది రాకుండా పోతోంది ఏ ప్రాజెక్టు తీసుకొన్నా అలాగే ఉంది ఇచ్చంపల్లి ప్రాజక్టు ఆంధ్రప్రదేశ్. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మూడు రాష్ట్రాల అంతర్ ప్రాజక్టు ఈ ఇచ్చంపల్లి ప్రాజక్టు ఎత్తుపెంచితే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో సబ్‌మెర్షన్ ఎక్కువగా వస్తుందన్న భావనతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజక్టు ఎత్తు తగ్గించుకొంటే క్లియరెన్స్ ఇవ్వడానికి అభ్యంతరం లేదని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చంపల్లి ప్రాజక్టు నిర్మాణం చేస్తే తెలంగాణా ప్రాంతములో 30 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకు వెళ్లవచ్చని చెపుతున్నాను కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలు ఈ ప్రాజక్టు వస్తే బాగుపడతాయి. దీని గురించి మీరు ఆలోచించరూ మీరు పోలవరం ప్రాజక్టు విషయం చెపుతున్నారు సంతోషం పోలవరం ప్రాజక్టునిర్మించండి. కానీ ఇచ్చంపల్లి ప్రాజక్టుపై ఎందుకు శ్రద్ధచూపడం లేదు. సెంట్రల్ వాటర్ కమీషన్ వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రాజక్టు ఎత్తు / తగ్గించుకొంటే వారు క్లియరెన్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని. ఈ ప్రాజక్టు ఎత్తు తగ్గిస్తే ఏ మాత్రం నష్టం రాదని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్రీ శ్రీనివాస్‌రావు కూడా చెప్పారు. ఎత్తు తగ్గించి లిఫ్ట్‌ద్వారా చిన్న చిన్న చెరువులు, కుంటలు నింపుకొంటే దాని ద్వారా మరో 30 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకు రావడానికి కూడా అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రాజక్టు ప్రాజక్టు విషయంలో జాప్యం చేయకుండా ఎంత త్వరగా ప్రాజక్టు సాంక్షన్ చేసుకొంటే అంతమంచిదని సూచిస్తున్నాను మీరు ఇప్పటికైనా ఈ ప్రాజెక్టు విషయంలో చర్యలు తీసుకోండి. తెలంగాణా ప్రాంతం అభివృద్ధి పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చంపల్లి ప్రాజక్టు తప్పకుండా తీసుకోవాలని కోరుతున్నాను మహబూబ్‌నగర్ జిల్లా ఆంధ్రరాష్ట్రంలోనే వెనుకబడిన జిల్లా జూరాల ప్రాజక్టు నిర్మాణం మొదలుపెట్టి ఎన్ని సంవత్సరాలైంది?

(అంతరాయం)

(అధ్యక్షస్థానంలో మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఉన్నారు)

అధ్యక్షా, ఇంతవరకు పాలకవర్గం, ఏ పార్టీ వారైనా కానీయండి మనలో మన మధ్యన తగాదాలు పెట్టి కాలం వెళబుచ్చి పబ్బంగడుపుకొన్నాయి. ఈనాడు తెలంగాణా శాసనసభ్యులు ఏ పార్టీవారైనా కానీయండి. అందరం ఒకటౌదామని చెపుతున్నాను. తెలంగాణా ప్రాంతానికి సరైన

న్యాయం చేయడానికి అందరం కలసికట్టుగా పోరాడుదాం ఈ మాట నేను ఈనాడు అనడం లేదు. అనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము తెలుగుదేశం పార్టీ మిత్రులకు సహాయం తీసుకొని ఢిల్లీకి వెళ్లి ప్రధానికి మెమోరాండం కూడా ఇవ్వడం జరిగింది 12 10 ము॥ ఈనాడు కూడా కలిసివద్దాం సమైక్య పోరాటం చేద్దాము 1972 ఇదే విషయంలో జరిగిన చర్చలను మీరు రికార్డు తీసి చూడండి కాంగ్రెస్‌పార్టీఅధికారంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని ఎదిరించడానికి మేము ఎప్పుడూ వెనుకకు పోలేదు

(అంతరాయం)

ఇందులో రాజకీయాలు తీసుకురాకండి, తెలంగాణా అభివృద్ధి కొరకు కలసికట్టుగా పాటుపడుదాము రాష్ట్రంలో ఉన్నటువంటి 23 జిల్లాల్లో మహబూబ్‌నగర్‌జిల్లా వెనుకబడిన జిల్లా దానికొరకు ప్రత్యేకంగా కార్యక్రమాలు రూపొందించండి రాయలసీమలో అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా దానిని అభివృద్ధి పథంపైపు తీసుకుపోవాలి బీమా ప్రాజెక్టు పాయింది ఒక్క తెలంగాణా ప్రాంతంలోనే 33 మధ్య తరహా నీటి ప్రాజెక్టులు మనముందు ఉన్నాయి తెలంగాణా ప్రాంతానికి జరిగేటటువంటి అసమానతలు తొలగించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయదలచుకొంటే ఈ 33 మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజక్టులు క్లియర్ చేయండి కెవలం 500 కోట్ల రూపాయల ఖర్చుతో 80 నుంచి 100 టిఎంసి వాటర్‌ను మీరు ఉపయోగంలోకి తీసుకురాగలుగుతారు. ఆ విధంగా మనం వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయగల్గుతాము ఈ శాసన సభ లోపల 107 మంది తెలంగాణా ప్రాంతానికి చెందిన ఎంఎల్ఎలు ఉంటే మిగతా వాళ్లు వారు ఉన్నారు అధికారంలో ఉన్నాకాని ఆ సంఖ్యాబలంతో ఎప్పుడు అణగత్రొక్కడం జరుగుతున్నది. తెలంగాణా ప్రాంతానికి న్యాయం చేయాలనే భావనతోనే పనిచేయాలని మనవిచేస్తున్నాను నాగార్జునసాగర్ ప్రాజెక్టుద్వారా నల్గొండజిల్లాలో 3 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకొచ్చే అవకాశం వుంది ఇప్పుడు 3 లక్షల ఎకరాల భూమే సాగు అవుతోంది ఎందుకు ఈ వ్యత్యాసం? ఉదాహరణకు ఇరిగేషన్ రంగం గురించి చెప్పాను. 1995-96లో అతివృష్టి వల్ల. అధికారుల నిర్లక్ష్యంవల్ల కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తలేకపోవడం వలన కరీంనగర్ జిల్లాలో ధర్మపురి ప్రాంతంలో ఇసుక మేటవల్లఎన్నోవేల ఎకరాలు నేలమట్టం అయ్యాయి. ముఖ్యమంత్రిగారు స్వయంగా కడేం ప్రాజెక్టు, ధర్మపురి సందర్శించారు జరిగిన నష్టాన్ని పూరిస్తామని, ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేవారు ఇప్పటికి 2 సంవత్సరాలు అయినది, ఏమిచేశారు? కడెం ప్రాజెక్టు 40 లక్షల రూపాయలతో రిపేరు అవుతుంది. 2 సంవత్సరాలు అయినది దానిని పెండింగ్‌లో పెట్టారు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఈ సంవత్సరం 70 వేల ఎకరాలు రైతులు సాగును కొల్పొయారు కోస్తా జిల్లాలో తుపాను వచ్చినప్పుడు ఆ నష్టాని భర్తీ చేయడానికి సహాయం ఆర్డించి కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలంగాణా ప్రాంతంలో అతివృష్టి, అనావృష్టి వచ్చినప్పుడు వారికి కావలసినటువంటి రిలీఫ్ మిజర్సు టేక్‌అప్ చేయడానికి ఎందుకు ఆలోచన రాలేదని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను ఈ పరిస్థితి ఇదేవిధంగా కొనసాగితే ఎక్కడికి దారితీస్తుందో చెప్పలేని పరిస్థితి ఉన్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వం అప్పులో మునిగిపోతే ప్రపంచ బ్యాంకు, వాబార్డు కేంద్రప్రభుత్వం. వివిధసంస్థల

నుంచి దాదాపు 16వేల కోట్ల రూపాయలు ఎక్స్‌టర్నల్ ఎయిడ్ తీసుకురావడం జరిగింది. 16వేల కోట్ల రూపాయలలో తెలంగాణా ప్రాంతంలో ఎంత ఖర్చుపెట్టారో వైట్ పేపర్ పబ్లిశ్ చేయండి. ప్రభుత్వం చేసిన అప్పుల్లో తలసరి భాగం మేము పంచుకోవలసి వస్తుంది. ముఖ్యమంత్రిగారు పవర్ ప్రాజెక్టు గురించి సప్లయ్ గురించి మనవిచేశారు. తెలంగాణా ప్రాంతంలో ఈ జలవనరులు పుష్కలంగా ఉన్నాయి. గ్రౌండ్‌వాటర్ పుష్కలంగా ఉన్నది. ఆ నీటిని పూర్తిస్థాయిలో వినియోగానికి తీసుకురాలేకపోతున్నాము ఒకవైపు ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేయబడుతున్నాయి. ఇంకోవైపు భూగర్భ జలవనరులను వినియోగంలోకి తీసుకురాలేక పోతున్నాయి తెలంగాణా ప్రాంతంలో అత్యధికంగా విద్యుత్‌ను ఉపయోగించుకొంటుందని ఫైనాన్స్ మంత్రిగారు ఇచ్చిన నోటులో ఉన్నది I will go by his record only. This power is being utilised for agricultural purpose and not for the industrial purpose.

తెలంగాణా ప్రాంతంలో అత్యధికంగా వినియోగం ఉంటే ప్రాజెక్టులు ఎక్కడ కడుతున్నారు? ఆంధ్రరాష్ట్రం అవతరణ ముందు తెలంగాణా ప్రాంతంలో విద్యుత్ సర్‌ప్లస్ ఉండేది, ఇతర ప్రాంతాలకు సరఫరా చేసే పరిస్థితి ఉండేది ఈనాడు అత్యధిక వినియోగం ఉన్నా తెలంగాణా ప్రాంతంలో ప్రాజక్టులను మీరు నెలకొల్పడం లేదే ' కొత్తగూడెం, రామగుండం థర్మల్ ప్రాజెక్టులు మినహా ఏ ఒక్క ప్రాజెక్టు తెలంగాణా ప్రాంతంలో నెలకొల్పడం లేదే? తెలంగాణా ప్రాంతంలో కేవలం 1743 మెగావాట్ల ఉత్పాదన జరుగుతుంటే ఇతర ప్రాంతాలలో 7.477 మెగావాట్లు ఉత్పాదన జరుగేటటువంటి పరిస్థితిని ప్రభుత్వం కల్పిస్తున్నది దీనివల్ల భారం ఎవరిపైన వేయబోతున్నారు? తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేస్తున్నట్లు తెలుస్తున్నది రాయలసీమ టిపిఎస్ థర్మల్ ప్రాజక్టు విజ్జేశ్వరం, జేగురుపాడు, కాకినాడ కంబైండ్ సైకిల్ థర్మల్ ప్రాజెక్టు విశాఖపట్నం కోల్డుబెస్డ్ ప్రాజెక్టు, కృష్ణపట్టణం దర్మల్ స్టేషన్ ఇట్లా 8 ప్రాజెక్టులు ఉన్నాయి తెలంగాణా ప్రాంతంలో 4 ప్రాజెక్టులు పెడదామనే ఆలోచన ప్రభుత్వానికి ఉండకూడదా? ఎంతవరకు మాకు ఇన్‌జెస్టిస్ జరగాలి? మేము సహించే ఊరుకోవాలా? చెప్పండి

12 20 మ॥ | విశాలాంధ్ర అవతరణకు ముందు సర్‌ప్లస్‌గా ఉన్న తెలంగాణా ప్రాంతం ఇప్పుడు ఇతర ప్రాంతాలపై ఆధారపడవలసిన పరిస్థితి ఉంది. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ పంపుసెట్ల కనెక్షన్లు ఈ సంవత్సరం జీరో మొత్తం రాష్ట్రంలో ఎవరికీ ఇవ్వడంలేదంటున్నారు. రాష్ట్రం మొత్తం మీద 1,15,000 ల పంపుసెట్ల కొనం దరఖాస్తులు రాగా, ఒక్క తెలంగాణా ప్రాంతం నుండి 2,00,000ల పంపుసెట్లు కొరకు సింపారంలు దాఖలు చేస్తే అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి మాకు ప్రాజెక్టులు కావాలంటే కట్టరు. మా స్వశక్తి మీద ఆధారపడి బావులు త్రవ్వుకొని వ్యవసాయం చేసుకుంటామంటే విద్యుచ్ఛక్తి ఇవ్వరు. ఏవిధంగా మీరు మాకు న్యాయం చేయగలరు? ఇదే పరిస్థితి కొనసాగుతుంటే మేము భరించాలా? తెలంగాణాప్రాంతంకు చెందిన ఒక్క వ్యక్తికూడా ఎలక్ట్రిసిటీ బోర్డులో లేడు. తెలంగాణా ప్రాంతంలో చదువుకున్నవారు లేరా? విద్యుదుత్పాదన ప్రాజెక్ట్‌లు ప్రతిపాదించినప్పుడు తెలంగాణా ఆలోచనలోకి రాదు. వాకౌట్లు చేసిన వారందరూ వేరే ప్రాంతాల గురించి చేసినవారే. తెలంగాణా ప్రాంతం మరిచిపోయారు. ఆట్లయితే మాకు న్యాయం ఎలా జరుగుతుంది. తెలంగాణా ప్రాంతంవారి శ్వాసం పొందండి అప్పుడే ఆంధ్రరాష్ట్రం సమైక్యంగా నిలబడగలదు. ఇరిగేషన్ విద్యుత్

రంగాలలోనే కాదు విద్యారంగంలో కూడా వెనుకబడిన ప్రాంతంగా తెలంగాణా మిగిలిపోయింది సిక్స్ పాయింట్స్ ప్రోగ్రాంకు అనుగుణంగా తెలంగాణాకు కావలసిన విద్యాలయాలు నెలకొల్పాలని సూచనలు చేయడం జరిగింది. దీనికి ఎంతవరకు న్యాయం చేశారు? ఫైనాన్స్ మినిష్టర్‌గారు ఇచ్చిన స్టాటిస్టిక్స్ ఆధారంగా నేను మాట్లాడుతున్నాను అక్షరాస్యతా శాతం 44 09 అని పేర్కొనడం జరిగింది ఏ జిల్లాకూడా 44 శాతం కాదు కదా 30 శాతం కూడా లేదని మనవి చేస్తున్నాను. వెనుకబడిన తెలంగాణా ప్రాంత ప్రజలకు కావలసిన విద్యావకాశాలు కల్పిస్తేవారు ముందుకు రాగలుగుతారు ఎవరు వారి విద్యావకాశాల గురించి ఆలోచన చేశారు? తెలంగాణాలో విద్యా శాతాన్ని పరిశీలిస్తే, ఆదిలాబాద్ - 32.96, కరీంనగర్ - 37 17, మహబూబ్‌నగర్-29.58, మెదక్-32.41, నల్గొండ -38 శాతం, వరంగల్ - 39.30 ఏ జిల్లా తీసుకున్నా అక్షరాస్యతా శాతం మిగతా అన్ని జిల్లాలతో పోల్చినప్పుడు చాలా తక్కువగా ఉందని చెప్పక తప్పదు. ప్రైమరీ స్కూల్స్ స్టాటిస్టిక్స్ ఇచ్చారు మొత్తం రాష్ట్రంలో 40.461 ఉంటే తెలంగాణాలో కేవలం 10.000 ఉన్నాయి అంటే నాట్ ఈవెన్ 25 శాతం. ప్రభుత్వ పాఠశాలలు లేవు. ఎయిడెడ్ పాఠశాలలు లేవు. అన్నీ ఇతర ప్రాంతాలలో ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలోని పాఠశాలలకు ఎయిడ్ కల్పించాలి ప్రభుత్వ పాఠశాలలు తీసుకురావాలి మమ్మల్ని మీరు విద్యావంతుల్ని చేయలేరా? మరి ఏవిధంగా అభివృద్ధిపథంలోకి మమ్మల్ని మీరు తీసుకుపోగలరు? అప్పర్ ప్రైమరీ స్కూల్లు రాష్ట్రంలో 4.543 ఉంటే తెలంగాణా ప్రాంతంలో 1 167 ఉన్నాయి. 25 శాతం కూడా లేదు రాష్ట్రంలో ఎయిడెడ్ స్కూళ్లు 477 ఉంటే తెలంగాణాలో 102 మాత్రమే లెస్‌దేన్ 25 శాతం ఆంధ్రరాష్ట్ర అవతరణ నుండి ఈనాటి వరకు ఎయిడెడ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ మీద ఎంత ఖర్చుపెట్టారో చెప్పమనండి ఎయిడెడ్ స్కూల్స్ ఆర్ నథింగ్ బట్ గవర్నమెంట్ స్కూల్స్‌గా మనము స్వీకరించవచ్చు. ఎందుకంటే ప్రభుత్వం పాఠశాలలను ఏర్పాటు చేయలేనప్పుడు ప్రయివేట్ విద్యాసంస్థలు ముందుకు వచ్చిన సందర్భంలో ఎయిడ్ ఇవ్వడం జరిగింది ప్రభుత్వ విద్యాలయాలు పెట్టలేనప్పుడు ప్రయివేట్ విద్యాలయాలు మాప్రాంతంలో ఎందుకు పెట్టలేరు ? జూనియర్ కాలేజ్‌ల విషయానికి వస్తే ప్రతి మండల కేంద్రానికి ఒక జూనియర్ కాలేజ్ పెడుతున్నామంటున్నారు అది ఎంతవరకు సాధ్యమయినది? మొత్తం రాష్ట్రంలో వీటి సంఖ్యం 473, కాని తెలంగాణాలో కేవలం 175 మాత్రమే. ఇది కూడా 25 శాతం. మీరు మమ్మల్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలంటే మాకు విద్యావకాశాలు కల్పించండి మండల కేంద్రాలలో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయండి ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు రాష్ట్రంలో 210 ఉంటే, తెలంగాణాలో 32 ఉన్నాయి 15 శాతంమాత్రమే ఇవి మీరిచ్చిన స్టాటిస్టిక్స్ డిగ్రీ కళాశాలలు 47 మాత్రమే. కనీసం శాసనసభా నియోజకవర్గానికి ఒకటి కూడా లేదు హైదరాబాద్ కలుపుకొని తెలంగాణాలో శాసనసభా నియోజకవర్గాలు 107 ఉన్నాయి ప్రతి శాసనసభా నియోజక వార్గనికి కనీసం ఒక్కొక్క కాలేజ్ చొప్పన ఇవ్వాలి. ఉద్యోగాలు ఇస్తారో ఇవ్వరో మాకు తెలియదు కాని కనీసం చదువుకొనైనా బాగుపడతాము ఎయిడెడ్ డిగ్రీకళాశాలలు రాష్ట్రంలో 187 ఉంటే, తెలంగాణాలో కేవలం 20 మాత్రమే ఉన్నాయి ఇది ఏ పర్సంటేజో నాకు తెలియదు. లెస్‌దేన్ 10 పర్సంటేజ్ తెలంగాణాకు న్యాయం చేస్తున్నామంటున్నారు ఎక్కడి న్యాయం? ఏవిధమైన న్యాయం చేస్తున్నారు. గవర్నమెంట్ ఐ.టి.ఐ.లు మొత్తం 78 రాష్ట్రంలో

ఉంటే తెలంగాణాలో కేవలం 26 మాత్రమే ఉన్నాయి. నాట్ ఈవెన్ 1/3. ప్రైవేట్ ఐ.టి.ఐ.లు మొత్తం రాష్ట్రంలో 382, తెలంగాణాలో 109. కనీసం టెక్నికల్‌గా ఐ.టి.ఐ సర్టిఫికెటైనా సంపాదించి ఏదో ఒక ప్రయివేటు ఉద్యోగం చేసుకుందామన్న లేని పరిస్థితి అక్కడ యువకులకు ఉంది పాలిటెక్నిక్‌లు రాష్ట్రంలో 91 ఉంటే, తెలంగాణాలో 20 మాత్రమే ఉన్నాయి. ఇది ఏ శాతం? 40 శాతం ప్రజలు తెలంగాణాలో ఉన్నారు అయితే ఎడ్యుకేషన్‌పర్సంటేజ్ చూస్తే మాత్రం 20 శాతం దాటడంలేదు. ఇంత వెనుకబడినతనం తెలంగాణాలో ఉంటే ఎలా అభివృద్ధి చెందగలదు? తెలంగాణాలో ఒక ఖమ్మం, వరంగల్ జిల్లాలో తప్పిస్తే ఎక్కడా కూడా ఇంజనీరింగ్ కళాశాలలు లేవు. హైదరాబాద్‌లో మాత్రం మాకు స్థానం ఉన్నదో లేదో మాకు తెలియడంలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు 3 ఇంజనీరింగ్ కాలేజీలు క్లియర్ చేశారు. అయితే అడ్మిషన్లు మాత్రం

12.30 | నిలిపివేయడం జరిగింది మెడికల్ కాలేజీలు తీసుకుంటే, తెలంగాణాలోని వరంగల్‌లో
మ॥ | ఒకటి ఉంది హైదరాబాద్‌లోని ఉస్మానియాగాంధీ మెడికల్ కాలేజీలలో మా స్థానం ఏమిటో మాకు తెలిసిపోయింది. ఇతర ప్రాంతాలలో కృష్ణా, గుంటూరు, విశాఖపట్నం జిల్లాలు, కాకినాడ, కర్నూలు, తిరుపతిలలో ఉన్నాయి ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేయండి. మాకు అభ్యంతరం లేదు దయచేసి మమ్మల్ని నిర్లక్ష్యం చేయకండి. తెలంగాణాలో ఒక కాలేజీ ఉంటే ఇతర ప్రాంతాలలో 6 కాలేజీలున్నాయి ఆరు సూత్రాల ఫార్ములా ప్రకారం 1971 జనాభా లెక్కల మేరకు తెలంగాణాలో 36 శాతం జనాభా ఉందన్న భావంతో ఉస్మానియా యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలను 36.42:18 నిష్పత్తిలో ఉన్న జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. 1991 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణా జనాభా 39 శాతానికి చేరుకుంది ఆరు సూత్రాల ప్రణాళిక ప్రకారం జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని నిర్ణయించడం జరిగింది. 1981లో 38కి, 1991లో 39కి చేరుకున్న తెంగాణా జనాభాకు 1981 నుంచి నేటివరకు 3 శాతం సీట్లు కోల్పోవలసి వస్తున్నది. హాస్పిటళ్ల సంఖ్యలోగాని, పడకల సంఖ్యలోగాని అన్ని రంగాలలో తెలంగాణాకు అన్యాయం జరుగుతోంది. లైవ్‌స్టాక్ యూనిట్లు తీసుకుంటే....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్. .దయాకర్‌రెడ్డిగారూ ...దయచేసి కూర్చోండి.

శ్రీ బి. జీవన్ రెడ్డి .- మనుషులకు ఎలాగూ న్యాయం జరగడం లేదు. కనీసం పశువులకైనా ఈ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదు. లైవ్‌స్టాక్ యూనిట్లు తెలంగాణాలో 1,51,59,791 ఉంటే, ఇతర ప్రాంతాలలో 1,77,00,000 అంటే 47 శాతం ఉన్నాయి. వైద్య సౌకర్యాల కొరకు తీసుకున్న చర్యలేమిటి? తెలంగాణాలో 90 శాతం పశువైద్య శాలలుంటే, ఇతర ప్రాంతాలలో 120 ప్లస్ 50 మొత్తం కలిపి 170 ఉన్నాయి. లైవ్‌స్టాక్ యూనిట్స్ 47 శాతముంటే, పశువైద్యశాలలు 30 శాతం, న్యాయం ఎక్కడ? అదేవిధంగా సూపర్‌వైజరీ యూనిట్స్ 647 తెలంగాణాలో ఉంటే, ఇతర ప్రాంతాలలో దాదాపు 100 ఉన్నాయి. అంటే తెలంగాణా శాతం 35. ఈ విధంగా తెలంగాణా ప్రాంతం అన్ని రంగాలలో వెనుకబడిందని 1988లో స్వర్గీయ యన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా అభిప్రాయం వ్యక్తం

చేసి, తెలంగాణా ప్రాంతానికి ఒక రూరల్ యూనివర్సిటీ. ఒక మెడికల్ కాలేజీ, రెండు ఇంజనీరింగ్ కాలేజీలు. ఒక అగ్రికల్చర్ కాలేజీ. జిల్లాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్‌స్టిట్యూట్స్ నెలకొల్పుతామని ఎనౌన్స్ చేశారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రెవిన్యూ మినిస్టర్ గారూ .....

శ్రీ టి. జీవన్ రెడ్డి :- అధ్యక్షా, ఇవన్నీ వారు నోట్ చెసుకుంటున్నారో లేదో అర్థం కావడంలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉంటారనుకుంటే ఫైనాన్స్ మినిస్టర్ గారికి చెప్పారన్నారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు లేరు కాని రెవిన్యూ మినిస్టర్‌గారున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- నోట్ చేసుకుంటున్నాము అధ్యక్షా.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- నోట్ చేసుకోవడం కాదు. న్యాయం చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- జీవన్‌రెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- 1988 లో విద్యాలయాలు ప్రకటించారు. 1997 వచ్చింది. తొమ్మిది సంవత్సరాలయింది. ఒక్క కళాశాలకూడా నెలకొల్పలేదు. పేపర్లలో చూస్తే రోజుకొక కాలేజీ ప్రకటన వస్తోంది. అక్కడ పెడుతున్నారు. ఇక్కడ పెడుతున్నారని, ప్రైమరీ స్కూల్సులేవు. అప్పర్ ప్రైమరీ స్కూల్సు లేవు. జూనియర్ కాలేజీలు లేవు. డిగ్రీ కాలేజీలు లేవు. ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు లేవు. తెలంగాణా ప్రాంతంలోని జగిత్యాలలో ఒక వ్యవసాయ కళాశాలను నెలకొల్పడానికి కావలసినంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. నేను గత ప్రభుత్వ కాలంలో కూడా కోరడం జరిగింది. ఇవాళ కూడా అడుగుతున్నాను. తెలంగాణా ప్రాంతంలో ఒక వ్యవసాయ కళాశాలను నెలకొల్పండి. జగిత్యాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఏ విధంగా ఈ తెలంగాణా ప్రాంతాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలో ఆలోచించండి. హైదరాబాద్ నగరం రాష్ట్ర రాజధానిగా ఉంది? ఇక్కడ అన్ని ప్రాంతాలవాళ్లు ఉన్నారు. ఇతర ప్రాంతాలలో జనాభా పెరుగుదల 29 శాతం ఉంటే, హైదరాబాద్ నగర జనాభా పెరుగుదల 59 శాతం. దానికి కారణం హైదారాబాద్ రాష్ట్ర రాజధాని కాబట్టి ఇతర ప్రాంతాలలోని వాళ్లు కూడా వచ్చి స్థిరపడుతున్నారు. హైదరాబాద్ నగరానికి కాలసినటువంటి వసతి సౌకర్యాలు కల్పించడంలో ఎంతవరకు చర్యలు తీసుకున్నారు? హైదరాబాద్ నగరానికి మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఏమి ఆలోచించారు. 10 సంవత్సరాల నుంచి కృష్ణా, గోదావరి అని కాలం వెళ్లబుచ్చుతున్నారు. గత ప్రభుత్వంలో కృష్ణా జలాలను తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. మద్రాసు నగరానికి నీరు ఇవ్వడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు. కాని అందులో 10 వంతు హైదరాబాద్ నగరం మీద చూపించండి. ఇంత బేదభావం ఉంటే ఎలా? శివారు మునిసిపాలటీలను కలిపి హైదరాబాద్ గ్రేటర్ హైదరాబాదుగా చేస్తామని ప్రకటించారు. హైదరాబాదు నగరాన్ని తెలంగాణా గడ్డ అని చెప్పే పరిస్థితి ఇప్పుడు లేదు. ఆ పరిస్థితి రంగారెడ్డి జిల్లాకు కూడా పట్టుకొస్తారా? ఇలా చేస్తే ఇక తెలంగాణా ఎక్కడుంటుంది?

శ్రీ జి. దేవేందర్ గౌడ్ - ఈవిషయం ఎవరు చెప్పారో వారు చెప్పలేదు ఆ ప్రయత్నం చేస్తే మేము వ్యతిరేకించాము వాట ఇడెంటిటీ అలాగే ఉంటుంది

శ్రీ జి. జీవన్ రెడ్డి .- 1995లో స్వర్గీయం యన్.టి రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శివారు మునిసిపాలిటీలను కలిపే గ్రేటర్ హైదరాబాద్ ప్రతి పాదన తెచ్చారో లేదో మీరు చెప్పండి.

12.40 మ॥ దయచేసి ఈ ప్రాంతీన్ని పరిరక్షించుకోవడానికి ఈ సమస్యలు పరిష్కరించడానికి మీరు వెనకడుగు వేయకండి. మనం ఈనాడు చితశుద్ధితో పనిచేయనట్లయితే రాబోవు తరం మనలను క్షమించదు ఈ 40 సంవత్సరాల్లో, ఆంధ్రరాష్ట్ర అవతరణ తర్వాత మనం 40 సంవత్సరాలు వెనుకబడిపోయాం కనీసం ఈవేళ కూడా చేసినటువంటి పొరపాట్లను సరిదిద్దుకోకుంటే రాబోవు తరం మనలను క్షమించదు, ఈ ప్రభుత్వాన్ని విమర్శించాలని కాదు. మీరు యిపుడు అదికారంలో వున్నారు. జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోండి అధ్యక్షా. నేను మనవి చేసినటువంటి వాటికి శ్వేత పత్రాలను ప్రకించండి ఏనాడు ఈ ప్రాంతానికి అన్యాయం జరిగిందో. మీరు 1974 వరకే ప్రకటించండి. 74 వరకు క్లియర్‌గా వుంది అన్యాయం జరిగిందని అందరూ ఒప్పుకున్నారు. 74 తర్వాత అంటే ఈవేళటి వరకు 22 సంవత్సరాల వరకు ఏ కాలంలో జరిగిందో ప్రకటించండి. ప్రకటించిన దానితో చర్యలు చేపట్టండి తెలంగాణాకు కావలసిన యిరిగేషన్ ప్రాజెక్టు, పవర్ ప్రాజెక్ట్, వైద్య సదుపాయాలు విద్యా సదుపాయాలు వీటన్నింటి కొరకు మీరు సత్వరమే చర్యలు చేపట్టండి ఒకవేళ అశ్రద్ధ చేసినట్లయితే ఈ ఆంధ్ర రాష్ట్ర విచ్ఛిన్నతకు మీరే కారకులు అవుతారని నేను మనవి చేస్తున్నాను మీరు సమైక్య ఆంధ్రరాష్ట్రం కొనసాగాలని కోరుకున్నట్లయితే, తెలంగాణాకు జరిగినటువంటి అన్యాయన్ని నివారించడానికి ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రాము అనౌన్స్ చేయండి రాబోవు మూడు సంవత్సరాలలో మేము ఈ ప్రాజెక్టులు చేపడుతామని చెప్పండి ఈవేళ రాష్ట్రంలో వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం చేపడుతామని, ఎస్.ఎల్.బ సి ను ఒక రెండు సం॥లలో పూర్తి చేస్తామని, ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు ఈ మాసంలో పని మొదలు పెడతామని చెప్పండి. శ్రీరామ్ సాగర్ సెకండు ఫేజ్ స్టార్ట్ చేస్తామని చెప్పండి శ్రీరామ్‌సాగర్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ వుంది. అధ్యక్షా, శ్రీరామ్‌సాగర్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు సెంట్రల్ గవర్నమెంట్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ వుంది స్వయంగా ప్రధానమంత్రిగారే ఫౌండేషన్ వేశారు 45 సంవత్సరాలు అయిపోయింది. 147 కోట్ల రూపాయలు దానికి బడ్జెట్ కేటాయించడం జరిగింది అసలు ఆ ప్రాజెక్ట్ ఏమయిందో వాళ్లకు తెలుసా అధ్యక్షా? ఒక్క పైసాఖర్చుకాలేదు మీరు ఈ అశ్రద్ధ మానండి యింకొకసారి ఈ సమస్యలను ఈ శాసనసభలో లేవనెత్తనటువంటి పరిస్థితి చూడండి

శ్రీ వంకా సత్యనారాయణ :- (పెనుగొండ) అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రంలో వున్నటువంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం డిబేట్ జరుగుతున్నటువంటి సందర్భంలో నేను మీద్వారా సభ్యులందరికీ మనవి చేసేదేమంటే, ఆంధ్రప్రదేశ్‌ను సమైక్యంగా వుంచడానికిన్నీ, అలాగే వెనుకబడిన ప్రాంతాలను కూడా సిస్టమేటిక్‌గా ప్రయారిటీ బేసిస్ మీద అభివృద్ధి చేయడానికిన్నీ, తద్వారా మన ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ పటంలో అభివృద్ధి పధంలో వున్నటువంటి రాష్ట్రంగా ఒక ముఖ్యమైన స్థానాన్ని సంపాదించడానికి ఈ డిబేట్ ఉపయోగపడాలని మనవి

చేస్తున్నాను. వాస్తవమే, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో ప్రధానంగా రాయలసీమ, అలాగే కొన్ని ప్రాంతాలు తెలంగాణాలో కూడా వున్నాయి. ఈ రెండింటితోబాటు, సర్కారు జిల్లాలో కూడా వెనుకబడిన ప్రాంతాలు వున్నాయనే విషయాన్ని మనమందరం గుర్తించాలని మనవి చేస్తున్నాను. అందుచేత, వెనుకబడిన ప్రాంతాలన్నింటిని కూడా ప్రయిరటీ బేసిస్ మీద అభివృద్ధి చేయడం కోసం కేటాయింపులు జరగాలి. అలాగే అన్ని రంగాలలో కూడా ప్రధానంగా ఎడ్యుకేషన్ గాని, నీటిపారుదల గాని, వ్యవసాయంగాని, విద్యగాని, యవస్థీగూడా ఆయా ప్రాంతాల వెనుకబడిన తనాన్ని బేసిస్‌గా తీసుకుని, మనం సిస్టమేటిక్‌గా అభివృద్ధి చేయకపోతే, ఈ ఎచ్చిన్న పోకడలు ఆలోచనలు గాని వస్తాయని మీకు మనవి చేస్తున్నాను అధ్యక్షా అందుచేత ఈ వెళ తెలంగాణా వెనుకబడిపోయిందని ఆందోళన చేస్తే, ఆవిషయంలో తప్పు పట్టవలసింది ఏమీ లేదు. వాస్తవంగా ఆ ప్రాంతాలు అభివృద్ధి కావలసినంతగా అభివృద్ధి కాలేదు, వాస్తవమే. అలాగే రాయలసీమలో కూడా అటువంటి పరిస్థితి వుందని మీకు మనవి చేస్తున్నాను దానితోబాటు వాళ్లు ఏమనుకుంటున్నారోగాని, సర్కారు జిల్లాలు కూడా అంతగా అభివృద్ధి చెందలేదు అక్కడ చాలా ప్రాంతాలు వెనకబడి వున్నాయి ట్రైబల్ ఏరియా అంతా వెనుకబడి వున్నది అలాగే 80 శాతం భూమికి నీటి వసతులు లేవు. అందుచేత మూడు ప్రాంతాలలో వెనుకబడిన ప్రాంతాలను క్రైటేరియాగా తీసుకుని, కేటాయింపులు చేయకపోతే మాత్రం ఈ సమైక్యత నిలబడదని నేను మనవి చేస్తున్నాను. అందుచేత తెలంగాణా సోదరులు గాని, రాయలసీమ సోదరులుగాని, సర్కారు జిల్లాల సోదరులను, వారిక ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యులను, ఆప్రాంతాల పార్టీలను గాని అపార్థం చేసుకోకూడదని మనవి చేస్తున్నాను. ఈ మూడు ప్రాంతాల అభివృద్ధి కోసం ఎట్టి పరిస్థితులలోవారు అడ్డుపడరని, వాళ్లు కూడా అభివృద్ధి చెందాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నారని నేను మీకు మనవి చేస్తున్నాను అధ్యక్షా. కొంతకాలం అధికారంలో వుండి. అధికారం పోయిన తర్వాత విభజన వాదనలను తీసుకురావడం మన అనుభవంలో వున్నవని నేను మీకు మనవి చేస్తున్నాను. అధికారం పోయిందని. దానిని నిలబెట్టుకోవడం కోసం వెనుకబడినతనాన్ని ఆధారంగా చేసుకుని, ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వచ్చిందని మీకు నేను మనవి చేస్తున్నాను. ఆ పని అయిన తర్వాత భూసంస్కరణల చట్టం వచ్చిందని, భూస్వాములందరూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని ఎజిటేషన్ చేశారు. ఈ రెండు ఎజిటేషన్స్ వల్ల మన రాష్ట్ర పురోభివృద్ధికి చాలా నష్టం వచ్చిందని మీకు మనవి చేస్తున్నాను. అయితే యిందులో వెనుకబడినతనాన్ని గుర్తించడం కోసం కొంతమేరకు వుపయోగపడినా, మొత్తంమీద మన రాష్ట్రం వెనుకబడిపోవడానికి ఈ విభజన విషయాలే కారణమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. యింతకాలం అధికారంలో వున్నవారు సభలో వున్నారు. వారు సమాధానం చెప్పవలసివుంటుంది. అధికారం చేతిలో పెట్టుకొని, ముఖ్యమంత్రులుగా వుంటూ, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిరాకరిస్తూ, కేవలం రాజకీయ అధికారం కాపాడు కోవడం కొసం వీరు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీని వుద్దేశించి దుష్ట ప్రయత్నాతలవల్ల ఈనాడు రాష్ట్రంలో ఈ రకమైన దుస్థితి వచ్చిందని మీకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

దయచేసి మీరు భుజాలు తడుముకోకండి. నేను వాస్తవాలు చెబుతున్నాను. ఈ రోజు ఎవరు

దానికి బాధ్యులు? హూఈజ్ రెస్పాన్సిబుల్? వుచ్ పార్టీ ఈస్ రెస్పాన్సిబుల్? ఐయామ్ సేయింగ్.

(అంతరాయం)

వాస్తవం చెబితే మంచిగా వుండదు. రుచిగా వుండదు. చేదుగా వుంటుంది. యిందులో తప్పేముంది. సార్ నేను కూడా ప్రతిపక్షంలో వున్నాను ప్రజలు మిమ్ములను కూడా యిక్కడ కూర్చోబెట్టారు కాబట్టి సరిగా లోచించి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడానికి, కేంద్రప్రభుత్వం నుంచి వనరులను సాధించడానికి మనం ప్రయత్నించాలి. గతంలో జరిగిపోయిందేదో జరిగిపోయింది. మనం ఈరాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళాలి. అందుచేత నాప్రక్కన వున్న సోదరులకు, ప్రత్యేక తెలంగాణా వస్తేనే అభివృద్ధి అవుతామని ఆలోచించే సోదరులకువిజ్ఞప్తిచేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా వుంది. వ్యవసాయం ఎలా వుంది. పరిశ్రమలు ఎలా వున్నాయి. పవర్ పరిస్థితి ఎలావుంది? దారిద్ర్యరేఖకు దగ్గరగా మన రాష్ట్రం వుంది. విడిపోతే జరిగేది దారిద్ర్యాన్ని పంచుకోవడమే తప్ప, దారిద్ర్యం ఆధారంగా మనం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేమని మనవి చేస్తున్నాను. దారిద్ర్యాన్ని పారద్రోలడం ద్వారా, పరిశ్రమలను అభివృద్ధి చేయడం ద్వారా, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా, అన్నిటికంటే ముందు విద్యుత్‌ను పెంచుకోవటం, వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత యివ్వటం ద్వారా మాత్రమే మనం మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లి అభివృద్ధి చేయగలమని మీకు మనవి చేస్తున్నాను. తెలంగాణా, రాయలసీమలలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వుంటుంది గాని కేటాయింపుల విషయంలో తేడా చూపిస్తుందని నేను అనుకోవడం లేదు.

మాకు మీరు లెక్కలు యిచ్చారు. మీరు యిచ్చిన లెక్కల ఆధారంగా చెప్పవలసివస్తుంది. మన ఆంధ్రప్రదేశ్‌లో స్వరాజ్యం వచ్చిన తర్వాతగాని, మన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత గాని ఒక 40 సంవత్సరాలలో ముఖ్యంగా భూమి అభివృద్ధి విషయంలో వ్యవసాయాభివృద్ధి విషయంలో మా ఎదురుగుండా మీరు లెక్కలు పెట్టారు. 1956-57 మొదలుకొని, 1994-95 వరకు 40 సం॥లలో 3 రీజియన్‌లలో సాగులోకి తెచ్చినటువంటి భూమి విషయంలో ఒక పరిశీలన చేస్తే, మనం ఎక్కడ వున్నామో అర్థం అవుతుంది. అపుడు సాగు లేకైనా యిపుడు విడిగా వున్న భూమి తెలంగాణాలో 1956-57లో మూడు లక్షల అరవైమూడు వేల హెక్టార్ల వుంది. 12.50 మ॥ రాయలసీమలో 7 లక్షల 74 వేల హెక్టార్లు ఉంది. అయితే 40 ఏళ్ల తరువాత సాగుకు లాయక్ అయిన భూమి విస్తీర్ణ ఎంత తగ్గిపోయిందంటే ఈనాడు తెలంగాణాలో 1 లక్షా 94 వేల హెక్టార్లు మాత్రమే ఉన్న పరిస్థితి ఉంది. అలాగే రాయలసీమలో 7 లక్షల 70 వేల హెక్టార్ల సాగుకు లాయక్ అయిన భూమి బంజరు బూమిగా పడివుందని చెబుతున్నారు. ఒకప్పుడు సాగులో వుండి ఇప్పుడు సాగుచేయబడకుండా వదిలిపెట్టబడి బీడు మారిన భూమి ఎంత వుందంటే - 40 ఏళ్లకు పూర్వం బీడు భూమి 8 లక్షల 63 వేల హెక్టార్లు వుంటే ఇప్పుడు ఆ విస్తీర్ణం 18 లక్షల 82 వేల హెక్టార్లకు పెరిగింది. ఒకప్పుడు సాగుచేయడానికి అనుకూలంగా వుండి సాగుచేయబడిన భూములు తరువాతి కాలంలో పెట్టుబడి లేక, కరెంట్ లేక, రైతుల

ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోవడంవల్ల సాగుయోగ్యమై వుండి బీడుగా మారిన భూమి విస్తీర్ణం 8 లక్షల 63వేల హెక్టార్లమంచి 18 లక్షల 82 వేల హెక్టార్లకు పెరిగిందని మనవి చేస్తున్నాను. ఒకవైపు సాగు చేయబడే భూమి విస్తీర్ణం ఈ విధంగా తగ్గిపోతే అప్పటికీ ఇప్పటికీ మన జనాభా బాగా పెరిగిపోయింది. జనసంఖ్య 7 కోట్లకు చేరుకొంది. అలాంటప్పుడు వ్యవసాయ రంగంలో ఏరకంగా ఉత్పత్తి తగ్గిపోయి వ్యత్యాసం వచ్చిందో ప్రభుత్వం ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాయసీమలో 4 లక్షల 93 వేల హెక్టార్ల భూమి సాగుచేయడానికి అవకాశంవుండీ బీడుగా మారిపోయిన పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను: అట్లాగే తెలంగాణాలో మొత్తం నికర సాగు భూమి 43 లక్షల 36 వేల హెక్టార్లు వుందని మనవి చేస్తున్నాను. 40 సంవత్సరాల పూర్వం తెలంగాణాలో 43 లక్షల 36 వేల హెక్టార్లమేరకు నికర సాగు భూమి వుంటే ఇప్పుడు దాని విస్తీర్ణం ఇంతగా ఎందుకు తగ్గిపోయిందో ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని.విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదే ట్రెండ్ రాష్ట్రం మొత్తం మీద ఉంది. ఆవాడు రాయలసీమలో సాగుకు ఉపయోగపడే భూమి 30 లక్షల 8వేల హెక్టార్లు వుంటే ఇప్పుడు ఆ విస్తీర్ణం 26 లక్షల 50 వేల హెక్టార్లకు తగ్గిపోయిందని మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద ఈ విధంగా తీసుకొంటే సాగుయోగ్యమైవ భూమి 114 లక్షల హెక్టార్లనుంచి 1 లక్షా 3 వేల హెక్టార్లకు తగ్గిపోయిందని మనవి చేస్తున్నాను. సాగుచేయడానికి అనుకూలంగా వుండీ సాగు చేయకుండా వదలివేయబడి బీడుగా మారిన భూములు లెక్కలు చూస్తే ఈ లెక్కలు రైతుల దుస్థితిని తెలియజేస్తున్నాయి. మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం అయినప్పటికీ, వ్యవసాయం చేయడానికి అనువైన భూమి చాలా వున్నప్పటికీ పెట్టుబడి లేకపోవడంవల్ల నీటిపారుదల సౌకర్యాలు లేకపోవడం వల్ల పరపతి లేకపోవడం వల్ల అలాగే గిట్టుబాటు ధరలు లేక పంటలు పండించిన రైతులు దివాళా తీసిన కారణంగా ఇలా అనేక కారణాల వల్ల వ్యవసాయరంగందెబ్బతిన్న పరిస్థితి చాలా స్పష్టంగా కనపడుతోంది. అందువల్ల భవిష్యత్తులో మన ప్రభుత్వం దీనిగురించి తీవ్రంగా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుచేత సాగుయోగ్యమైన బూమి బీడు భూమిగా మారిపోతున్నది. ఎందుచేత రైతాంగం వ్యవసాయం పట్ల శ్రద్ధచూపించడం లేదు. ఎందువల్ల ఉత్పత్తి తగ్గిపోతున్నదే అంశాల గురించి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆల్ ఇండియా మాప్‌లో చూస్తే వ్యవసాయ రంగంలో మనం తిరోగమిస్తున్నామన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని మనవి చేస్తున్నాను. అందువల్ల వెనుకబడి ప్రాంతాలైన తెలంగాణా, రాయలసీమలలోని సాగుయోగ్యమైన భూముల్ని సాగుచేసేట్టు చేసి రైతుల్ని నిలబెట్టేందుకు ప్రయత్నం చేయకపోతే రాష్ట్ర సమగ్రతను కాపాడుకోవడం కూడా కష్టమవుతుందని మనవిచేస్తున్నాను. ఇలాంటి విషయాలను గుర్తించాలి. అయితే వనరుల సమీకరణ విషయానికి వచ్చేసరికి వనరుల సమీకరణకు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అభివృద్ధి చేయలేము. ముందు ప్రాజెక్టుల పనులను మనం పూర్తి చేసుకోవాలి. అన్‌గోయింగ్ ప్రాజెక్టు విషయానికి వస్తే రాయలసీమలోని పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వుంది. అదేవిధంగా తెలంగాణాలోని ప్రాజెక్టుల విషయానికివస్తే ఎప్పటికప్పుడు బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నామేగాని ఆ డబ్బును ఖర్చుపెట్టలేకపోతున్నాం. రాయలసీమలో కూడా ప్రాజెక్టులకు కేటాయింపులు చేస్తున్నాంగాని ఆ కేటాయింపుల్ని పూర్తిగా ఖర్చుపెట్టలేకపోతున్నాం. దీనికి

కారణం ఏమిటి? లెఫ్ట్ కెనాల్ పనులను పూర్తి చేయకపోతే తెలంగాణాను అభివృద్ధి చేయలేం. అట్లాగే రాయలసీమలోని అన్ గొయింగ్ ప్రాజెక్ట్ను పూర్తిచేయలేకపోతే, రేపు రెండువేల సంవత్సరం నాటికి బచావత్ ట్రిబ్యునల్ ఎవార్డ్ ప్రకారం నీటిని వాడుకోకపోతే మన బ్రతుకు ఏమౌతుంది? అదేవిధంగా ఇచ్చంపల్లి ప్రాజెక్టును పూర్తిచేయకపోతే తెలంగాణా ప్రాంతాన్ని ఏవిధంగా అభివృద్ధి చేయగలుగుతామని అడుగుతున్నాను. గోదావరి వాటర్ను వాడుకొనేందుకు ప్రాజెక్టుల్ని పూర్తి చేసుకోవలసిన అవసరం ఉంది. అదేవిధంగా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పూర్తిచేయడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. తెలంగాణా మరియు రాయలసీమ ప్రాంతాలలోని వెనుకబడిన ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రాజెక్టులకు కేటాయించిన నిధుల్ని పూర్తిగా ఖర్చుపెట్టడమే కాకుండా సకాలంలో వాటిని పూర్తి చేసేందుకు వీలుగా కేటాయింపుల్ని ఎక్కువ చేయాలని మనవి చేస్తున్నాను తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు చాలా వెనుకబడి వున్నాయి. కాబట్టి అక్కడ కేటాయింపుల్ని ఎక్కువ చేయాలని మనవి చేస్తున్నాను అట్లాగే సర్కారు జిల్లాలలొని కొన్ని ప్రాంతాలు కూడా వెనుకబడి వున్న విషయాన్ని మనవి చేస్తున్నాను ఉదాహరణకు ప్రకాశం జిల్లాలో చాలా భూమి సాగుకు అనువుగా వున్నప్పటికీ నీటి వసతి లేకుండా వెనుకబడి వున్నాయని మనవిచేస్తున్నాను. అట్లాగే ఉత్తరాంధ్రలోని కొన్ని ప్రాంతాలు వెనుకబడి వున్నాయి ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలోని నక్సలైట్ల సమస్య వున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను. తెలంగాణాలోగాని, వెనుకబడిన ఇతరప్రాంతాలలొగానీ ఏ ప్రాంతాలైతే వెనుకబడి వున్నాయో ఆర్థికంగా వెనుకబడివున్నాయో ఆ ప్రాంతంలొనే నక్సలిజం పుట్టిన విషయాన్ని జ్ఞాపకం చేస్తున్నాను నక్సలిజం వల్ల అభివృద్ధి దెబ్బతింటొంది. కాబట్టి నక్సలైట్లు జీవన స్రవంతిలో కలవాలని తెలుగుదేశం ప్రభుత్వం చెపుతొంది. కాబట్టి ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికొరకు వివిధ కార్యక్రమాలను ప్రయారిటీబేసిస్పై చేపట్టకపోతే విచ్చిన్నకర ఉద్యమాలు రావడానికి పునాది ఏర్పడుతుంది. అందువల్ల రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలను ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను ప్రధానంగా విద్యుచ్ఛక్తి రంగంలో, అదేవిధంగా నీటి పారుదల రంగంలొ, విద్యారంగంలో ఈ ప్రాంతాలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి చేయాలి. అదేవిధంగా సర్కారు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలలో నీటిపారుదల అవకాశాలను కల్పించాలి రోడ్ల వసతులు కల్పించాలి అండర్గ్రౌండ్ వాటర్టాపింగ్కు అవకాశం కల్పించాలి వెనుకబడిన ప్రాంతాలు ఎక్కడ వున్నప్పటికీ ఆ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలే తప్పితే సర్కారు జిల్లాలోని ఎం.ఎల్ ఏ ల మెజారిటీలో వున్నారు. మేము మైనారిటీలొ ఉన్నాం కాబట్టి మమ్ముల్ని కదలనివ్వడంలేదని ఒక సోదరుడు సెలవివ్వడం సమంజసంకాదు ఈ డెమొక్రసీలోని మెజారిటీ వున్నవారు అధికారంలో ఉంటారు. మైనారిటీలో వున్నవారు ప్రతిపక్షంలో ఉంటారు అంతేతప్ప వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయం వచ్చేసరికి మేమేం దాడిచేశామండి? మొన్నటి దాకా అధికారంలో వున్నది మీరేకదా? అంచువల్ల నేను మనవి చేసేది ఎలాంటి వేర్పాటు ధొరణులకు అవకాశం లేకుండా రాష్ట్ర సమైక్యత గురించి ఆలోచించాలి. రాష్ట్ర సమైక్యత కావాలంటే ఎకనమికల్ బేక్వర్డ్నెస్ను, ఎగ్రికల్చరల్ బేక్వర్డ్నెస్ను, ఎడ్యుకేషన్ రంగంలో బేక్వర్డ్నెస్ను - ఈ విదంగా అన్ని రంగాలలోనూ

బేక్‌వర్డ్‌నెస్‌ను పోగొట్టే విధంగా సమతూకంగా అభివృద్ధిచేసేందుకు కృషిచేయాలి తప్పితే కేవలం ఒకరిపై ఒకరు బురదజల్లే పనులవల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని మనవి చేస్తున్నాను అందువల్ల ఒక క్రమబద్ధమైన ప్రణాళికను రూపొందించి ఈ మూడు రంగాలకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి చేసేందుకు పూనుకొన్నట్లయితే వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం జరుగుతుంది అట్లాగే సర్వీసెస్‌లో కూడా అన్యాయం జరిగిందని కొందరు అన్నారు అందువల్ల ఇలాంటి వాటిని పరిష్కారం చేయాలి. సర్వీసుల్లోగానీ, ఇతర రంగాలలోగాని సమతూకంగా అభివృద్ధిని సాధించేందుకు కృషి చేసినట్లయితేనే ఈ డిబేటు ఉపయోగకరంగా వుంటుందని సమతుల్యమైన అభివృద్ధికి దోహదపడే విధంగా ఈ డిబేటు వుండాలని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

1.00 ము॥ శ్రీ యస్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, ప్రధానంగా 50 ఏళ్ళ ప్రభుత్వ పాలనలో 41 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో వుంది 9 సంవత్సరాలు తెలుగుదేశం అధికారంలో వుంది. కాంగ్రెస్ కాలంలోనే ఒకసారి తెలంగాణా వాదం చాలా బలంగా తీసుకురాబడ్డది కాంగ్రెస్ వారికి పదవులు పోయినప్పుడు తెలంగాణా వాదాన్ని తీసుకురావడం సాధారణంగా జరుగుతూ వుంది. అది అర్థం చేసుకోవలసిన అవసరం వుంది తిరిగి పదవుల్లోకి రావడం, మరిచిపోవడం కూడా సాధారణంగా జరుగుతోంది కానీ వాస్తవంగా వెనుకబడిన ప్రాంతాలయొక్క అభివృద్ధి అనేది మాత్రం జరగలేదనేది అర్థం చేసుకోవలసిన అవసరం వుంది ఎందుకంటే వారి కాలంలో పెద్ద బలమైన తెలంగాణా వాదం వచ్చినప్పుడు నేను శాసనసభ్యుడిగా వున్నాను. దాన్ని ఎదుర్కున్న దానిలో మా పార్టీ వుంది మా పార్టీ దాన్ని బలంగా ఎదుర్కున్నది సమైక్య ఆంధ్ర రాష్ట్రాన్ని నిలబెట్టుకొని అభివృద్ధి చేసుకోవాలే తప్ప ప్రత్యేక వాదంతో అభివృద్ధి చేయలేము అని మేము చాలా తీవ్రంగా భావించి పనిచేసిన వారిలో వున్నాము ప్రజలను కూడగట్టడంలో కూడా మేము వున్నాము. ప్రత్యేక వాదం అనేది పదవులు పోయినప్పుడు వస్తోంది ప్రత్యేకవాదం వల్ల ఉపయోగం ఏమి జరగలేదు ప్రత్యేక వాదము లేవనెత్తినవారు అధికారంలోకి వచ్చాక వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పూనుకున్నారా అంటే అదీలేదు ఇప్పటికీ మనం చూస్తున్నాము ఉదాహరణకు మహబూబ్‌నగర్, నల్గొండ, ఇట్లాంటి వెనుకబడిన ప్రాంతాలు తెలంగాణాలో ఎక్కువగా వున్నాయి వీటి అభివృద్ధి కొరకు మనం చేసిన కృషి ఏది? మిగతా ప్రాంతాల్లో కూడా వెనుకబడిన ప్రాంతాలు వున్నాయి. ఆంధ్రలో ఉత్తరాంధ్ర పాంత్రం వెనుకబడి వుంది ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రాజెక్టుల ఎడల ఏమి శ్రద్ధ తీసుకున్నారు? రాయలసీమ విషయంలో ఎంతో గొడవ చేసినా జరిగింది ఏమిటి? కాంగ్రెస్ పరిపాలనా కాలంలో రాయలసీమకు ఎంతమేరకు న్యాయం చేశారనేది ఆలోచించండి అట్లాగే ప్రపంచ బ్యాంకు నుండి యస్‌ఆర్‌యస్‌పికి, యస్‌ఆర్‌టిసి కి.

శ్రీ యం. కోదండరెడ్డి :- మీరు మాకు చెబుతున్నారా ప్రభుత్వానికి చెబుతున్నారా?

శ్రీ యస్ రాఘవరెడ్డి :- మీ కాలంలో జరిగింది కొంత అన్యాయం వుంది. 1992లో ఈ వాదం తీసుకురాబడిన తరువాత కొన్ని హామీలు యివ్వబడ్డాయి. వాటిని ఎంతవరకు అమలు చేశారు? అమలు చేయలేదు. ఈ సందర్భంగా ఒక్కమాట నేను చెప్పవలసిన అవసరం వుంది. ఎక్కువకాలం, 40 ఏళ్ళ కాలం కాంగ్రెస్‌వారు అధికారంలో వున్నారు ఈ నలభై ఏళ్ళ

కాలంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి వారు చేసిన ప్రయత్నం ఏది? 9 ఏళ్ల కాలంలో తెలుగుదేశం వారు చేసిన ప్రయత్నం ఏది? ఎక్కువ లేదనే చెప్పాలి. దురదృష్టం ఏమిటంటే ఈ ప్రభుత్వం ఆదరాబాదరా యిచ్చిందే తప్ప సరియగు లెక్కలు యివ్వలేకపోయింది. గత 40 ఏళ్ల కాలంలో, గత రెండేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ఏమిటి? ప్రాంతాల వారీగా చేసిన ప్రయత్నం ఏమిటి. వాటిని అభివృద్ధి చేయడానికి ఏమి ప్రయత్నం చేశారనేది చూసుకుంటే ఏమీలేదు. నేను అనుకునేది ఏమంటే మీరు అనుసరిస్తున్న అభివృద్ధి విధానంలో ఆన్‌ఈవెన్ డెవలప్‌మెంట్ వుంది. అసమానాభివృద్ధి అనేది ప్రధానంగా వుందనేది గుర్తించవలసినదిగా కోరుతున్నాను. మీరు కొంతమంది కొపలు కూల్చకుండా కొంతమందికి మేడలు కట్టే ప్రశ్నేలేదు. మేడలు లేపాలనుకున్నప్పుడు కొన్ని కొంపలు కూల్చకుండా ఎలా సాధ్యమో, ఎట్లా అభివృద్ధి చేయగలరో అర్థం కాలేదు. మీ ఆర్థిక విధానంలోనే ఆ పరిస్థితి వుంది. ప్రభుత్వం అనుసరించే విధానంవల్లే ఈ అసమానాభివృద్ధి జరుగుతోంది. జిల్లాల వారీగా, ప్రాంతాలవారీగా తీసుకున్నా, రాష్ట్రాలవారీగా తీసుకున్నా, ఏవిధంగా తీసుకున్నా ఈ అసమానత కడబడుతోందని నేను చెప్పగలుగుతాను. ఆ విధంగా మీరు చూపిన అసమానత కనబడుతోంది. పేదరికం మరింత పెరుగుతోంది. ప్రాంతీయ అసమానతలు పెరుగుతాయే తప్ప యింకో విధంగా అభివృద్ధి జరగదు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి, పేదవారిని పైకి తీసుకురావడానికి చేస్తున్న కృషి ఏమిటి? మాటలు చెప్పడం కాదు. ఈనాడు క్రమంగా వెనక్కు పోతున్న విధానం కనబడుతోంది. ఉదాహరణకు, 1992లో శాసనసభలో ప్రభుత్వం కొన్ని హామీలు యిచ్చింది. అవి ఎంతవరకు జరిగాయి? ప్రాజెక్టులకు సంబంధించి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయంలో ప్రపంచబ్యాంకు యిచ్చిన డబ్బు ఖర్చుచేయలేక పోయారు. అది గుర్తించండి. గత కాలంలో ఖర్చు చేయలేదు. ఇప్పుడూ అదే పరిస్థితి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మొదటి దశ ఏనాడో పూర్తి అయి రెండవ దశ అమలు జరగవలసి వున్నది. కాని యిచ్చిన డబ్బు ఖర్చు చేయకుండా దాన్ని మరొక దానికి ఖర్చు చేసిన ఉదాహరణలు వున్నాయి. వాటిని కూడా మనం గమనంలోకి తీసుకోవాలి. నేను ప్రభుత్వాన్ని ఒక విషయం అడగదలచుకున్నాను. యస్‌యస్‌బిసి విషయంలో చెప్పిన ఒక్క మాట కూడా ఆచరణలో అమలు జరగలేదు. కాంగ్రెస్ కాలంలో తెలుగుదేశం కాలంలో కూడా అదే చేశారు. రు.100 కోట్లు విరుడు కేటాయించి రు.13 కోట్లు ఖర్చుచేశారు. అంతకుముందు కూడా యస్‌యల్‌బిసికి సున్న పెట్టారు. జనార్ధనరెడ్డిగారు నల్గొండలో ఉపన్యాసం చేస్తూ వెనకటి తరాల వాళ్లు కాల్వ త్రవ్వారు అని చెప్పుకోవడానికి మాత్రమే పనికి వస్తుందని చెప్పారు. అభివృద్ధి కోసం వీరు చేసిన ప్రయత్నం పెద్దగా లేదు. ఇప్పటికైనా వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయనట్లయితే, మాటలతో అభివృద్ధి జరగదు. చేతలతో అభివృద్ధి జరపవలసిన అవసరం వుంది. అందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నం చాలా తక్కువ అని చెబుతున్నాను. గత సంవత్సర కాలంలో ఆ ప్రయత్నాలు లోపభూయిష్టంగా వున్నాయని చెప్పదలచుకున్నాను. కాంగ్రెస్ కాలంలో కూడా వెనుకబడిన ప్రాంతాల విషయంలో విధానం లోపభూయిష్టంగా వుంది. ఇందులో అనుమానపడవలసిన అవసరం లేదు. కాంగ్రెస్ కాలంలో వెనుకబడిన ప్రాంతాలను ఎప్పుడు అభివృద్ధి చేశారు? శ్రీశైలం ప్రాజెక్టును కట్టాము అని చెబుతున్నారు. కానీ ఆ ప్రాజెక్టు నీటిని రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు

యివ్వడానికి చేసిన ప్రయత్నం తక్కువగా వుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును పూర్తి చేసి తెలంగాణాలో 20 లక్షల ఎకరాలకు నీరు యివ్వవలసి వుండగా, 1963 నుండి ఆ ప్రాజెక్టు వెనుకబడి పోచంపాడు వుండడానికి కారణం ఏమిటి? ఎప్పుడో పూర్తి కావలసిన ప్రాజెక్టు పోచంపాడు ప్రాజక్టే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు. పోచంపాడు కట్టాలని చెప్పారు. కానీ దానిని
1.10 ఉపయోగించడంలో 20 లక్షల ఎకరాలకి గాను 5లక్షల ఎకరాలకే నీరు ఇస్తున్నారు.
మ॥ వారిమీద, వీరిమీద పెట్టి చెప్పడం కాదు. అసలు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఉంటే ఈ రకంగా జరగదని చెప్పదలచుకున్నాను. ఇచ్చిన వివరాలు వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసే పద్ధతిగా కనపించడం లేదు. ఏవో లెక్కలు ఇచ్చి తృప్తి చెందడం సరికాదు. మొత్తంగా వెనుకబడిన రాయలసీమ, తెలంగాణాలలో కరువుకి గురిఅయిన ప్రాంతాలను అభివృద్ధి చెయ్యడానికి ప్రత్యేకంగా కేటాయింపులు చేసే అవసరం ఉంది. అది లేకుండా ఏదీ పాసగదు. సిక్స్ పాయింట్ ఫార్ములా ఉంది. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో దీనిని అమలు చెయ్యాలని పదిసార్లు చెప్పాము. చేశారా? లేదే. కనీసం అమలు చేసే ప్రయత్నం కూడా చెయ్యడం లేదు. ఇది అధికారుల ఇష్టా ఇష్టాల మీద ఉంటుంది. మొత్తుకున్నాము. అయినా చెయ్యలేదు. ఇప్పుడూ చెబుతున్నాము. ఇంతవరకూ ఆచరణకి రాలేదు. కేవలం చెప్పుకోడానికే అధికారం లేనప్పుడు అధికారం తెచ్చుకోడానికే పనికివస్తుంది తప్ప చెయ్యడానికి మాత్రం లేదు. ఇప్పుడయినా రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అమలు చెయ్యాలి. మామూలు జూనియర్ అసిస్టెంట్స్, చప్రాసీ ఇటువంటి వారిని ఇష్టం లేకపోతే ఏ శ్రీకాకుళమో వేస్తారు. ఎందుకు చెప్పండి. కారణాలు కనిపించడం దేదు. ప్రాజెక్టుల విషయానికి వస్తే, వీటికి ఖర్చు చేసింది ఎంత? కేటాయింపులు ఎంత? చెప్పండి. అసలు ఖర్చే చెయ్యడం లేదు. దీనిమీద తీవ్రమైన అభిప్రాయాలు ప్రజలలో వస్తున్నాయి. వాటిని రెచ్చగొట్టే ప్రయత్నాలు తప్ప అరికట్టే ప్రయత్నాలు లేవు. విద్యుత్ విషయం తీసుకుంటే వెనుకబడిన ప్రాంతాలకు విద్యుత్ ఇస్తున్నారు తప్ప అక్కడ నీరులేదు. భూగర్భ జలాలు వినియోగించే పద్ధతి లేదు. ఏ ప్రాంతంలో ఏరకంగా ఉందనే వివరాలు అడిగాము. ఆ లెక్కలు లేకుండా జనరల్‌గా మాట్లాడవలసిన పరిస్థితి వచ్చింది. ఇచ్చిన లెక్కలు కూడా పూర్తిగా తప్పు. అడిగితే, సవరిస్తాము అన్నారు. సరైన లెక్కలు లేకుండా, సరైన వివరణ ఇవ్వకుండా, అ చర్చ పెట్టడం తప్పు. ముందే వివరణ ఇస్తే, చదువుకుని, ఎక్కడ తప్పు ఉంది, వాస్తవంగా ఏమిటి అనేది చెప్పడానికి ఉంటుంది. ఉదయం ఇచ్చారు. అదీ తప్పుల తడకగా ఉంది. అంకెలు తప్ప వివరాలు అనే లేవు. ఏరకంగా చర్చలో పాల్గొన్నాలి. న్యాయం చెయ్యగలమా అనేది చెప్పాలి. రాయలసీమకు హంద్రీ-నీవా, హెచ్.ఎల్.సి ఉంది.తుంగభద్ర హై లెవెల్ కెనాల్ గురించి ఎప్పటినుంచి చెబుతున్నారు? ఎంత కేటాయిస్తున్నారు? ఎంత ఖర్చు చేశారు? ఎప్పటికి పూర్తి చేస్తారు? చెప్పండి. ఎస్.ఎల్.బి.సి., ఎస్.ఆర్.ఎస్ పి మొదటి దశ, రెండవది పూర్తి కాకుండా వెనుకబడిన ప్రాంతాలకు ఆభివృద్ధి ఎట్లా జరుగుతుంది? ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఉంది. శివరామకృష్ణయ్యగారు చెప్పారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు కట్టడం అవసరమా? దాని బదులు లిఫ్ట్ ఇరిగేషన్ పెడితే, 50 లక్షల ఎకరాలకు నీరు పారుతుందని వారు చెప్పారు. దానిని ఆచరణలోకి తెస్తే, వాస్తవంగా తెలంగాణా అభివృద్ధి అవుతుంది తెలంగాణాలో 50 లక్షల ఎకరాలకు, ఆంధ్రలో 8 లక్షల ఎకరాలకు పనికి వస్తుంది.

అది వస్తే తప్ప మరొకటి వల్ల కాదు ఆ స్కీము అమలులోకి త్వరగా తీసుకు రావాలని మనవి చేస్తున్నాము. ఆపనిచేస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుంది. మాటలతో కాలం దొర్లించుకుని పోయే పరిస్థితిగానేఉంది. 20 సంవత్సరాల నుంచీ ఈ చర్చలలో నేను పదిసార్లు పాల్గొన్నాను. కానీ జరిగిన అభివృద్ధి మాత్రం లేదు ఎవరికి వారు చేస్తామనే అంటారు ఇంజనీరింగ్ కాలేజీలు మూడు ఇచ్చారు అదిలేదు వివరణలో ఇన్నారు ఎన్ని ఇచ్చారు అనేది కాదు. దానివల్ల కొందరు బాగుపడే అవకాశం ఉంది అంతే తప్ప ప్రజలందరికి అభివృద్ధి జరుగుతుందనే సంగతి లేదు. దానివల్ల వచ్చేది లేదు. మొత్తం జనంలో తలసరి ఆదాయం పెరిగిందా? ఎంతమందికి బ్రతుకుతెరువు ఇస్తున్నారు ఎంతమందికి ఉపాధి లభ్యం అయింది. విద్యాస్థాయి ఎట్లా ఉంది. అనేది ఒక్కొక్కటి తీసుకుని చూస్తే తప్ప కాదు వనరులు కాలవలసినవి ఉన్నాయి మినరల్స్ ఉన్నాయి. వాటిని ఉపయోగంలోకి తెమ్మని మొత్తుకుంటున్నాము అది చెయ్యలేకపోతున్నారు. ఎంతసేపూ పరిశ్రమలుతెస్తామని, ఇతర దేశాల వారిని రమ్మని పిలవడం వేస్తారు స్థానిక వనరులను ఉపయోగించండి మానవశక్తిని ఉపయోగంలోకి తెండి ఉద్యోగావకాశాలు కల్పించండి దానివల్ల రాష్ట్రాభివృద్ధి ఆవుతుంది ఇతర దేశాల వారిని పిలిచి, వారికిస్తే, ప్రయివెటైజేషన్ అవుతుంది తప్ప ఉపయోగం లేదు. ఈ ప్రాజెక్టులకు అవసరమయిన కేటాయింపులు చెయ్యాలి. ఇది ప్రధానం. మనకున్న వనరులను ఉపయోగించి అభివృద్ధి చేస్తే తప్ప కేవలం మాటలతో కాదు. దీనికి ప్రభుత్వం కృషి చెయ్యాలని మనవి చేస్తున్నాను వెనుకబడిన ప్రాంతాల ఎడల. రాలయసీమ ఉత్తరాంధ్ర పట్ల శ్రద్ధ తీసుకోవాలి ఉత్తరాంధ్రలో వనరులు ఉండి. చక్కటి భూమి ఉండి వారు ఇబ్బంది పడుతున్నారు శ్రీకాకుళం, ఆ జిల్లాలు చూస్తే బాధ కలుగుతుంది ఇవన్నీ కూడా అభివృద్ధి చెయ్యవలసిన అవసరం ఉందని మనవిచేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపైన చర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు ఎన్నోసార్లు ఈ అంశం చర్చకు వచ్చింది ఈ సందర్భంగా ప్రభుత్వపరంగా ఇచ్చిన నోట్ సరైన పంధాలో లేదని స్పష్టం అయింది అదరాబదరా చేసి, సభ్యుల ముఖాన కొట్టాలనే దృష్టితో ప్రభుత్వం అందించడం చాలా శోచనీయం ఇందులో ఏ వివరాలు సరిగ్గా లేవు ప్రాంతాల వారీగా వివరాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి ఉన్నప్పటికీ రాష్ట్రం మొత్తం మీద ఇచ్చారు. నిజం చెప్పాలంటే దీనిలో ఎన్నో తప్పులు ఉన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను ఏదెమయినా, స్వతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా, అప్పటినుంచీ పరిపాలిస్తున్న పార్టీలు, నాయకులు వెనుకబడిన ప్రాంతాలకు ముఖ్యంగా తెలంగాణాకు అన్యాయం చేశారు దానిని ఇక్కడ ప్రజలు ఎప్పటికీ మరువలేకుండా ఉన్నారు ఆనాటినుంచీ, ఈనాటివరకూ ఈ ప్రాంత సి.ఎం వచ్చినా, మంత్రులు వచ్చినా ఏ మాత్రం న్యాయం జరపలేదు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యాలంటే ఎన్నో రకాలుగా ప్రభుత్వం శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. ఆ మేరకు ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారనే అనుమానం ఉంది ఎందుకంటే ప్రాజెక్టులు పూర్తి చెయ్యాలంటే పూర్తిస్థాయి బడ్జెటును కేటాయించే అవసరం ఉంది కానీ ఈ విధంగా కేటాయించకుండా, కేవలం శంఖుస్థాపన చేసి, ఇప్పుడిస్తాం అప్పుడిస్తాం అంటూ కాలయాపన చెయ్యడం తప్ప, పూర్తిచేసే ప్రయత్నం చెయ్యడం లేదు. పెండింగ్ ప్రాజెక్టుల

గురించి గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉందగా కేంద్రంలో రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పెండింగ్ ప్రాజెక్టుల గురించి ఉద్యమాలు నడిపిన వ్యక్తులు. ప్రతిపక్షంలో ఉండగా అడిగినవారు, ఈరోజు అధికారంలో ఉండి ఎంత శ్రద్ధ చూపుతున్నారు. అని నేను అడుగుతున్నాను. రహదారులు సరిగ్గా లేకపోవడంవల్ల కూడా తెలంగాణాను అభివృద్ధిని

1.20 | తేలేకపోతున్నారు. ఇక్కడున్నటువంటి గ్రామస్థాయి రోడ్ల నుంచి జిల్లాస్థాయికి జిల్లాస్థాయి

మ॥ | నుంచి ఆర్ అండ్ బి రోడ్‌గా తీర్చిదిద్దడానికి సక్రమమైన పద్ధతిలో షెడ్యూల్ ప్రకారం ప్రణాళికా పద్ధతిలో డబ్బు కేటాయించపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందలేకపోతున్నాయి. రహదారుల విషయంలో కూడా ఏ ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపకపోవడం చాలా శోచనీయం. అదే రకంగా ఆగ్రోబేస్ క్రింద ఇండస్ట్రీస్ నెలకొల్పవలసిన అవసరం ఉంది. మనకు స్వతంత్ర్యం వచ్చిన తరువాత జాతిపిత మహాత్మా గాంధీ కుటీర పరిశ్రమలు పెంచాలని చెప్పినా కూడా విదేశీ ఉత్పత్తుల మీద మోజు పడుతున్నాము. కానీ స్వదేశీ ఉత్పత్తులను పెంచే దానిలో ఏమాత్రం శ్రద్ధ చూపించలేకపోతున్నాం.

ముఖ్యంగా రైతులు దేశానికి వెన్నెముక. రైతు దేశానికి రాజు అని చెప్పిప్రతిసారి ఎలక్షన్లులో రైతులను వాడుకునే వ్యక్తులు ఈనాడు రైతులను దివాళా తీస్తున్నారు రైతులు పండించే పంటలకు, పండ్లుకాని కూరగాయలకు కాని నిజంగా ఆగ్రో బేస్‌క్రింద ఇండస్ట్రీని తెచ్చారా? ప్రతిజిల్లాలో, ప్రతి గ్రామీణ ప్రాంతంలో తెచ్చినట్లయితే రైతు ఎంతో బాగుపడేవాడు. ఈరకంగా దిగజారిపోయే వాడుకాదు. అప్పులపాలయ్యేవాడు కాదు. పట్టణాలకు వచ్చే పరిస్థితి, కూలీ నాలీ చేసుకునే పరిస్థితి ఉండేదికాదు. ఈరోజుకూ బ్రిటీష్ గవర్నమెంట్ బ్రైన్‌లైన్స్ విషయంలో మాట్లాడుతూ వచ్చాము. కాని మన ప్రభుత్వాలు వచ్చిన తరువాత, కేంద్ర ప్రభుత్వంకాని, రాష్ట్ర ప్రభుత్వాలు కాని బ్రైన్‌లైన్స్ ప్రతి దగ్గరా, తెలంగాణా ప్రాంతంలో వేయలేకపోయాము. దానివల్ల డెవలప్‌మెంట్ కాకపోవడానికి కూడా ఒక కారణమైంది. బ్రైన్ లైన్స్ విషయంలో ఈనాటి వరకూ ఎవరూ ముందుకు రాక ఉన్న రోడ్లమీద బస్‌లు పెంచుకుంటూ పోయాము. కాని బ్రైన్ లైన్స్ పెంచలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకూ ఏ ప్రభుత్వమూ ప్రయత్నం చేయలేదు. నాకు తెలిసినంతవరకూ నడికుడి రైలు మార్గం ఒక్కటే స్వతంత్రం వచ్చిన తరువాత వచ్చిన మార్గం మరొకటి రాలేదు.

అదేరకంగా ఈనాడు రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర దొరకక పోవడంవల్ల సతమతమవుతున్న పరిస్థితి మనం చూస్తున్నాము. కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్నట్లుగా పరిస్థితి ఉంది. రైతులకు మార్కెట్ యార్డులు పెట్టినా కూడా కోల్డ్ స్టోరేజి సౌకర్యం నిర్మాణం చేయలేకపోయాము రైతు పండించే పంట కోల్డ్‌స్టోరేజీలో నిల్వ చేసుకోవడానికి అవకాశం కల్పించలేకపోయాము. ఈ ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు తాత్కాలికంగా ఏదోరకంగా మభ్యపెట్టడం మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తున్నాయి. ఈ 50 సంవత్సరాల నుంచీ చిత్తశుద్ధితో ఎవరు వచ్చినా ప్రణాళికా బద్ధంగా జాతి సంపదను. రాష్ట్ర సంపదను వినియోగించుకుని ఉంటే సశ్యశ్యామలంగా ఉండేది. రాయలసీమ రాళ్ల పాలయ్యేది కాదు తెలంగాణా ప్రాంతం ఆకలి చావులకు గురయ్యే పరిస్థితి ఉండెది కాదు. ఈ రోజులలో మనకున్న పరిస్థితిలో ఏనాడు కూడా వ్యవసాయం, ఆర్థిక విధానం పట్ల ప్రభుత్వాలు ముందుకు పోకపోవడం వల్లనే రైతాంగాన్ని దెబ్బతీసిన వారం అవుతున్నాము ఈనాడు నిజం చెప్పాలంటే

కొన్ని విషయాలు మీ దృష్టికి తెస్తున్నాను. మీకు ఇంతకు ముందు ఎంతో మంది సభ్యులు వారి యొక్క పార్టీ పరంగా మాట్లాడటం జరిగింది. ప్రాంతాల వారిగా విభజించడం లేదు. ప్రాంతీయ తత్వం గురించి మాట్లాడే పరిస్థితి కూడా కాదు. కాని ఇవ్వాళ సమైక్య ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి త్యాగ ధనులు ఎంతో మంది తమ ప్రాణాలను బలికొన్నారు. తరువాత ఇక్కడ తెలంగాణా ప్రాంతంలో తెలంగాణా ఉద్యమం వచ్చిన తరువాత ఆ ఉద్యమంలో 360 మంది చనిపోయారు. ఆంధ్ర ప్రాంతానికి పొట్టి శ్రీరాములు అమరజీవిగా నిలిచిపోయారు. ఎంతోమంది త్యాగం చేస్తే కాని ఆంధ్రరాష్ట్రం ఏర్పడలేదు ఆంధ్రరాష్ట్రం సమైక్యం గురించి మనం అభివృద్ధి చేస్తున్నామా అంటే ఏమీలేదు. తెలంగాణా ప్రాంతం పట్ల అశ్రద్ధ చూపుతున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా, ఏ ముఖ్యమంత్రి వచ్చినా ఏ ప్రాంత ముఖ్యమంత్రి వచ్చినా, తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చేయకపోవడం వల్ల వారు ఎంతో దీనంగా ఉంటున్నారు. ఎంతో బాధగా ఉంటున్నారు. ఇవ్వాళ వేర్పాటు వాదానికి రెచ్చగొట్టే పరిస్థితి వస్తున్నది. దీనికికారకులు ఎవరు? ప్రత్యేకమైన తెలంగాణా నినాదానికి బాధ్యులెవరు? అభివృద్ధిపట్ల అశ్రద్ధ చూపడంవల్లనే ఇది కొనసాగుతోందని అర్థం అవుతోంది. మన రాష్ట్రంలో ప్రవహించే కృష్ణానదితో సహా దాదాపు 40 జీవ నదులు అన్ని కలుపుకుంటే 3076 టి.ఎం.సిలనీరు వాడుకునే పరిస్థితి ఉంది. అయితే ఈనాడు 120 నుంచి 200 లక్షల ఎకరాలు భూమి సాగు చేయడానికి ఈ నీరు సరిపోతాయి అయితే కృష్ణా, గోదావరి నదీ పరీవాహక ప్రవాహం వల్లనే న్యాయంగా వెనుకబడిన ప్రాంతాలకు రావలసిన నీరు 1700 టి.ఎం.సిలు అవసరం ఉంది. కాని వెనుకబడిన ప్రాంతాలను ప్రాతిపదికగా తీసుకున్నా కూడా ఇక్కడున్న ప్రాంతానికి కనీసం 1400 టి.ఎం.సిల నీరు అందజేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాని ఈరోజు మీద్వారా తెలియజేస్తున్నాను. ఈ కేటాయింపులలో 1400 టి.ఎం.సిల నుంచి 1170 టి.ఎం.సీలకు నీళ్లు తగ్గించడం జరిగింది అంటే ఇక్కడ కూడా అన్యాయం జరుగుతోంది. 1170 టిఎం.సిలు ఖర్చుపెట్టుకోవలసిన పరిస్థితికి దిగజారిపోయింది.

నాగార్జున సాగర్ క్రింద తెలంగాణాకు రావలసిన నీరు వచ్చి సాగుబడి కావాలి ఆ సాగుబడి కోసం ఈ రోజుకూ నల్గొండ ప్రాంతంలో చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఎదురు చూస్తున్నారు. నాగార్జునసాగర్ క్రింద ఉన్న రైతుకు లాభం చేకూర్చలేకపోయారు రెండు లక్షల ఎకరాలకు తగ్గించి ఆంధ్రప్రాంతంలో ఉన్న 3 లక్షల ఎకరాలకు పెంచడం ద్వారా అన్యాయం జరిగింది. ఇవ్వాళ నాగార్జున సాగర్ క్రింద ఉన్న పాలాలు ఇక్కడ తెలంగాణా ప్రాంతంలో ఉన్న రెండు లక్షల ఎకరాల భూమి సాగుచేయకుండా తగ్గించి ఆంధ్రప్రదేశ్‌లో 3 లక్షల ఎకరాలకు సాగుబడి చేయడానికి వారు సహాయపడుతూ వచ్చారు శ్రీరాంగసార్ ప్రాజెక్టు ద్వారా 20 లక్షల ఎకరాలకు నీరు అందజేయవలసి ఉండగా ఇప్పటికి 3 లక్షల ఎకరాలకు మాత్రం నీరు అందించే దశలకు, దుస్థితికి దిగజారిపోవడం క్షమించారానివిషయం. 20 లక్షల ఎకరాలు ఎక్కడ? 3లక్షల ఎకారాలు ఎక్కడ? ఇవ్వాళ మూడు లక్షల ఎకరాలకు నీరు అందించుకుంటూ ఇబ్బందికి గురవుతున్నాము. 1970 నుంచి పూర్తిగా అందించి ఉంటే తెలంగాణా ప్రాంతాలను సశ్యశ్యామలం చేయగలిగి ఉండేదని చెబుతూ వచ్చాము. ఇప్పుడు 1997లో ఉన్నాము. దాదాపు 27 సంవత్సరాయింది. మనం తెలంగాణా ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేయలేకపోతున్నాము. అదే రకంగా శ్రీశలైం కుడి గట్టు కాలువ క్రింద ఉన్న ప్రాజెక్టు నిర్మాణం చకచకా జరుగుతుంటే ఎడమ గట్టు కాలువ క్రింద అనుమతి ఉన్నా ప్రాజెక్టు నిర్మాణం

ఇంతవరకు పూర్తి కాలేదు. వ్యత్యాసం చూపడం లేదా? శ్రీశైలం కుడి గట్టు కాలువకు జరుగుతున్న పనులు కాని, డబ్బు కేటాయించడంలో కాని చూపించిన ప్రేమ ఈనాడు ఎడమ గట్టు కాలువకు ఎందుకు చూపించడం లేదు? డబ్బు ఎందుకు కేటాయించడం లేదు? ఆ పనులకు అనుమతి ఇచ్చినా కూడా ప్రారంభించికపోవడం వల్ల తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది. ఈ రకంగా జరిగితే రెండు వేల సంవత్సరానికి ఇంకా కొంత కాలం జరిగినా కూడా ఒక్క నీటి బొట్టు కూడా మిగలని పరిస్థితి అవకాశం కూడా వారు కల్పించారు ప్రమాదం, అన్యాయం, అక్రమం జరుగుతోందనే భావన తెలంగాణా ప్రజలకు కులుగతోంది అదే రకంగా నిజాంసాగర్ లో ఇసుక పెరిగిపోవడం వల్ల కాలువలను ఆధునీకరించకపోవడం వల్ల ఆ ప్రాజెక్టు క్రింద ఉన్న భూమి సాగు విస్తీర్ణం లక్ష ఎకరాలకు తగ్గిపోయింది. నిజాంసాగర్ ఇసుక పెరిగిపోవడం వల్ల కాలువకలకు మరమత్తు చేయకపోవడం వల్ల లక్ష ఎక్కార్లలో పంట కోల్పోవడం జరుగుతోంది. అన్న వ్యత్యాసం చెప్పదలచుకున్నాను కోస్తా ఆంధ్ర ప్రాంతంలో డెల్టా ప్రాంతంలో ఉన్న రు 1000 కొట్లు డబ్బుతో అక్కడున్న కాలువలు ఆధునీకరించడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ప్రపంచ బ్యాంకు ఆ రకంగా సహాయ పడుతూ తెలంగాణా ప్రాంతాలకు సహాయకపడకపోవడం చాలా శోచనీయం. అయితే నిజాంసాగర్ ఆధునీకరణకు కేవలం రు. 30 కోట్లు అవసరం అవుతుంది. రు. 1000 కోట్లు ఖర్చు పెట్టగిలిగె ఈ ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో ఉన్న నిజాంసాగర్ ప్రాంతంలో ఉన్న కాలువలకు ఖర్చు పెట్టకపోవడం రు 30 కోట్లు కూడా ఖర్చు పెట్టకపోవడం వల్ల ఏ రకంగా కాలయాపన చేస్తున్నారో మనం చూశాము క్రామ పీడిత మహబూబ్‌నగర్ జిల్లాలో ఉపయోగపడే జూరాల ప్రాజెక్టు యొక్క నీటి సామర్థ్యం దాదాపు సగానికి తగ్గించి జూరాల ప్రాజెక్టును మెము శాంక్షన్ చేశామని, పనిని ప్రారంభించామని గొప్పగా చెప్పకుంటున్నారు కాని ఈ యొక్క జూరాల ప్రాజెక్టు కుంటు పడడానికి ఈ ప్రభుత్వాలే కారణం గోదావరి నదిపైన తెలంగాణా ప్రాంతానికి ఉపయోపగడే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణం గురించి ఇంతవరకూ ఏ చర్య తీసుకోలేదు తెలంగాణా ప్రాంతంలో ఉన్న గోదావరి నీరు వాడుకుంటాము అంటే ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో ఏ ప్రభుత్వం ముందుకు రాకపోవడం చాలా శోచనీయం అదే రకంగా కోస్తా ఆంధ్ర ప్రాంతంలో ఇదివరకేఉన్న భూములకు భవిష్యత్తులో ఎలాంటి అవాంతరాలు రాకుండా కృష్ణానదిపైన చేపట్టవలసిన పులిచింతల ప్రాజెక్టు వల్ల తెలంగాణా ప్రాంతంలో ఇదివరకు సేద్యంలో ఉన్న 1.30 మ॥ 70వేల ఎకారలకు ముప్పు వచ్చింది కోస్తా ప్రాంత ప్రజల సేద్యం చేసుకోవడానికి మాత్రం 70 వలే ఎకారల భూమిని ఇవాళ ముంపుకు గురి కావలసినది తెలంగాణా ప్రజలే ఏరకంగా త్యాగం చేయాలి? ఏ రకంగా అన్యయం జరుగుతున్నదనేది దీని ద్వారా అర్థం చేసుకోవచ్చు. రాజోలిబండ డైవర్షన్ క్రింద మహబూబ్‌నగర్‌కు అందవలసిన నీటిని చాలా వరకు సుంకేశల ఆనకట్ట మీదుగా కర్నూల్ జిల్లా రైతులకు అందిస్తున్నారు అయితే ఇవాళ కర్నూల్ జిల్లా వాళ్లను మేము ఏ మాత్రం అపార్థం చేసుకోవడం లేదు ఈ నాటికి కరువుకాటకాలకు గురి అవుతున్న రాయలసీమ అభివృద్ధి పరచే బాధ్యత ప్రభుత్వం పైన వున్నది అదే రకంగా ఆకలి చావులకు గురి అవుతన్న మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి పరచాలి. కానీ ఏ రకంగా కూడా ప్రభుత్వం ముందుకు రాకపోవడం చాలా శోచనీయం ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే గాక దేశంలోనే నీటి పారుదల వసతులలో అగ్రగామిగా వుండవలసిని తెలంగాణా ప్రాంతం ఒక

ఎడారిగా మారిపోయే పరిస్థితి ఏర్పడ్డది. తెలంగాణా ప్రాంతం అంతా ఎడారిగా మారిపోయే పరిస్థితి రాకుండా ఈ పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ పనులను కొనసాగించాలి కోరుతున్నాము. అదే రకంగా వ్యవసాయం రంగంలో ఏ రకంగా అధ్వాన్న స్థితి కొనసాగుతున్నదో చూస్తున్నాం. 1955-56 సంవత్సరం నుంచీ రాష్ట్రంలో సాగుబడి అవుతున్న విస్తీర్ణ భూమి 1,12,90,190 హెక్టార్లు వుండే కోస్తా ప్రాంతంలో 35,24,924 హెక్టార్లు, రాయలసీమలో 30,48,785. హెక్టార్లు, తెలంగాణా ప్రాంతంలో 46,56,180 హెక్టార్ల భూమి సాగుబడిలో వున్నది కానీ 1992-93వ సంవత్సరం వచ్చేసరికి ఏ రకంగా దిగిపోయిందనేదది అర్థం చేసుకొవలసి అవసరం వున్నది. అయితే రాష్ట్ర మొత్తంలో 1.04,66,327 హెక్టార్ల భూమి సాగవుతున్నది కోస్తా ఆంధ్రలో 38,67,306 హెక్టార్ల భూమి సాగుబడి అవుతున్నది. అదే రకంగా రాయలసమీలో 27,05,404 హెక్టార్లు, తెలంగాణా ప్రాంతంలో 38,93,617 హెక్టార్లు సాగుబడి అవుతున్నది. ఈ రకంగా సేద్యం అయిన భూమి కోస్తా ప్రాంతంలో, 2,82,382 హెక్టార్లు పెరిగితే మరి తెలంగాణా ప్రాంతంలో 7,53,571 హెక్టార్ల భూమి సాగుబడిలోకి దిగజారిపోయింది. ఈ రకంగా వ్యవసాయ రంగం సాగుబడిలోకి దిగడానికికారకులు ఈ ప్రభుత్వాలు కాదా? పారిశ్రామిక రంగంలో మన రాజధాని నగరం వున్నప్పటికి కూడా తెలంగాణా ప్రాంతంలో వున్న పేదరికాన్ని చూసుకొని, ఇక్కడ చుట్టు ప్రక్క వున్న జిల్లాల్లొ మహబూబ్‌నగర్‌లో కానీ, మెదక్ జిల్లాలొ కానీ, రంగారెడ్డి జిల్లాలో కానీ, ఈనాడు అక్కడున్న భూములను పారిశ్రామికంగా అభివృద్ధి పరచడం కొరకు కాలుష్యాన్ని తీసుకువచ్చి తాగేనీరు ఒక చుక్క కూడా అందియ్యలేకుండా వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. అక్కడ కాలుష్యం పెరుగుతున్నప్పటికి కూడా ఎవ్వరు పట్టించుకోవడంలేదు. కానీ తెలంగాణాలో కాలుష్యంతొ పర్యావరణం దెబ్బతిన్న దానికి పరోక్షంగా ఉద్యోగాలు దొరుకుతున్నాయా అంటే అదీలెదు. ప్రీజోన్ అని చెప్పి లేకపోతే పారిశ్రామిక ఇండస్ట్రీ అని చెప్పి, అందరం ఒకే జాతి వాళ్లం అని ఏప్రాంతం వారినో తెచ్చుకొంటూ 90 శాతం బయట వాళ్లే వుంటున్నారు. 10 శాతం కూడా ఇక్కడి వాళ్లకు ఉద్యోగాలు దొరకడంలేదు. అరుసూత్రాల పధకంకు దెబ్బతీస్తున్నారు ఇక్కడున్న ముల్కీని దెబ్బతీశారు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పుకొంటున్నప్పటికి కూడా ఇక్కడున్న నిరుద్యోగ సమస్యను మనం తీర్చలేకపోతున్నాము అందులో ఆదిలాబాద్ జిల్లాలో వున్న సరోసిల్క్ ఫ్యాక్టరీని మూసివేశారు అదేరకంగా వరంగల్లులొ వున్న అజాంజాహి మిల్లును మూసివేయడమే గాకుండా దానికి వున్న వేల కోట్ల విలువగల భూమిని కొనుక్కోడానిక ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగా తెలంగాణాలో వున్న ఇండస్ట్రీలను కూడా దెబ్బతీస్తున్నారు. ఈనాడు వాళ్లను కాపాడలేకపోతున్నాము ఆల్విన్, ఆజాంజాహిమిల్స్ ఉద్యోగులకు కూడా స్వస్తి చెప్పారు. ఆ నాడు ముఖ్యమంత్రిగా వున్న జనార్ధనరెడ్డి గారు ఆల్విన్, ఆజాంజాహిమిల్లులలో వున్న ఉద్యోగస్తులను ఎవ్వరిని కూడా తీసివేయమన్నారు. కాని వాళ్లు ఈరోజు రోడ్డుపాలయ్యారు. వాళ్లకు పునరావాసం కల్పించలేక పోతున్నారు. ఇవాళ ఆ ఫ్యాక్టరీలను అమ్ముకొవడం జరిగింది.సింగరేణి కాలరీ విషయం చూసినప్పుడు అక్కడ బొగ్గు తయారవుతున్నప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రాయల్టీ రు 59 కొట్లలొ ఇక్కడ తెలంగాణా ప్రాంతంలో ఖర్చు పెట్టవలసిన అవసరం వున్నది. కాని అవి కూడా ఖర్చు పెట్టలొకపోతున్నారు అదే రకంగా విద్యా

రంగంలో చూసినట్లయితే ఇక్కడ కూడా చాలా అన్యాయం జరుగుతున్నది రాష్ట్రమొత్తం మీద అక్షరాస్యత 44.09 శాతం వున్నది కోస్తా ఆంధ్ర ప్రాంతంలో 46.22 శాతం, రాయలసీమలో 44 96 శాతం తెలంగాణా ప్రాంతంలో 37 శాతం అయితే, రాజధాని నగరానికి వచ్చేసరికి 71 52 శాతం వున్నది. రాష్ట్రంలో ఈ విధంగా పర్సంటేజ్ వుండడం వలన తెలంగాణా ఏ రకంగా విద్యలో వెనుకబడిపోతున్నది అర్థం చేసుకోవలసి వస్తున్నది. అయితే రాష్ట్రంలో ప్రాంతీయ పరిధిలుగల విశ్వవిద్యాలయాలు ఆరు వున్నాయి ఆ ఆరు విశ్వవిద్యాలయాల్లో రెండు కోస్తా ఆంధ్రలో, రెండు రాయలసీమలో, ఒకటి తెలంగాణాలో, ఒకటి రాజధాని నగరంలో వున్నవి. అయితే ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌగోళికంగా తెలంగాణా ప్రాంత ప్రజలకు అవసరం వున్నప్పటికి కూడా ఆరు సూత్రాల పధకం వచ్చిన తరువాత అన్యాయం జరిగిపాయి. అక్కడున్న వాళ్లందరు కూడా ఇక్కడ ప్రీజోన్ కావడం వలన ఉస్మానియా యూనివర్సిటీ కూడా వాళ్లకు దక్కకుండా పోయింది. అంటే అక్కడ కూడా అన్యాయమే జరిగింది ఇవి గాక రాష్ట్ర వ్యాప్తి పరిధిలో గల ఆరు విశ్వవిద్యాలయాల్లో ఒక్కటి కూడా తెలంగాణాలో లెకోవడం చాలా శోచనీయము మరి వైద్య విశ్వవిద్యాలయాల్లో మహిళా విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ సాంకేతిక సార్వత్రిక విశ్వవిద్యాలయాలు, తెలుగ విద్యాలయం, ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలకె పరిమితం అయిపోయాయి సాంకేతిక విశ్వవిద్యాలయాలు కూడా తొలుత వరంగల్‌లో పెట్టి తరువాత హైద్రాబాద్‌కు మార్చుకోవడం జరిగింది అదే విదంగా సార్వత్రిక విశ్వవిద్యాలయాలు మెడికల్ యూనివర్సిటీ అయినప్పటికి కూడా అగ్రికల్చర్ యూనివర్సిటీ అయినప్పటికి కూడా తెలంగాణా ప్రాంతంలో ఒక్కటి కూడా లేకపోవడం చాలా శోచనీయం ద్రావిడ యూనివర్సిటీని రాయలసీమలోని కుప్పం దగ్గర ప్రారంభిస్తామని చెబుతున్నారు అక్కడ మాత్రం యూనివర్సిటీ కావాలి తెలంగాణాకు మాత్రం ఒక యూనివర్సిటీ కూడా రాకపోడం చాలా అన్యాయం రాష్ట్రం మొత్తంలో 20 విశ్వవిద్యాలయాలు వున్నాయి ఈ 20 విశ్వవిద్యాలయాల్లో కోస్తా ఆంధ్రలో మూడు, రాయలసీమలో ఏడు, తెలంగాణాలో ఒకటి, రాజధానిలో తొమ్మిది మాత్రమే వున్నాయి. అయితే ఇంజనీరింగ్ కళాశాలలు అదే రకంగా కొన్ని టెక్నికల్ విశ్వవిద్యాలయాలు విషయంలో కూడా చాలా అన్యాయం జరుగుతున్నది కోస్తా, ఆంధ్రా,రాయలసీమలలో మాత్రం, మరియు రాజధాని నగరంలో మూడు మాత్రమే వున్నాయి. ప్రయివేట్ రంగంలో 17 కళాశాలలు వున్నాయి. ఒకటి మాత్రం తెలంగాణా ప్రాంతంలో వున్నది అంటే ప్రయివేటైజంలో వున్న కళాశాలల విషయంలో కూడా ఏ రకంగా అన్యాయం జరుగుతున్నదో మనం చూడాలి పర్మిషన్స్ ఇచ్చే వాటికన్నిటికి కూడా ఏదో మేము ఈ జిల్లాకు ఇస్తున్నాం ఆ జిల్లాకు ఇస్తున్నాం అని చెప్పడం వరకు సరిపోయింది కానీ ఇక్కడ తెలంగాణాకు అన్యాయం జరుగుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను అయితే ప్రభుత్వ యాజమాన్యంలో వున్న కళాశాలల్లో కోస్తా ఆంధ్రలో నాలుగు, రాయలసీమలో రెండు, తెలంగాణాకు ఒకటి, రాజధాని ఒకటి ఈ ప్రభుత్వ పరంగా వున్న మెడికల్ కాలేజీల విషయంలో ఏ రకంగా ఈ ప్రాంతానికి అన్యాయం జరిగిందో చూస్తున్నాం. అదే రకంగా మూడు నర్సింగ్ కళాశాలలు వుంటే అందులో ఒకటి కూడా తెలంగాణా ప్రాంతానికి లేదు అంటే ఇవాళ నర్సింగ్ కాలేజీకి కూడా తాహతు కోల్పోయింది.

తెలంగాణా అని చెబుతున్నాను. విద్యుత్ ఉత్పత్తి విషయంలో కూడా అదే రకంగా వున్నది.

1.40 | రాష్ట్రమొత్తం మీద ఆనాడు విద్యుత్ ఉప్పత్తి 213 మోగావాట్లు వున్నది ఆనాడు ధర్మల్
మ॥ | పవర్ హైదరాబాదు. రామగుండంలకు పరిమితమై వున్నది ఈనాడు క్రొత్త విద్యుత్ పవర్ స్టేషన్స్ ఏవయితే వస్తున్నాయో, అవి ఎక్కువగా ఆంధ్రప్రాంతానికే పరిమితమై వస్తున్నాయి. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో వెయ్యి మోగావాట్ల ధర్మల్ పవర్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా గత పది సంవత్సరాలుగా కోరుతున్నాము. రంగారెడ్డి జిల్లాలో 500 మోగావాట్ల ధర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి, శంఖుస్థాపన చేయకపోడం, బ్యాంకులు ద్వారా, వరల్డ్ బ్యాంక్ ద్వారా డబ్బు కేటాయించకపోడం చూస్తూ వుంటే ఎట్లా విచక్షణ చూపుతున్నారనేది అర్థం అవుతుంది. విద్యుత్ రంగంలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతోంది. విజయవాడ, విశాఖపట్నం, ముద్దనూరు, నెల్లూరు, విజ్వేశ్వరం, జేగురుపాడు, వీటికే ప్రాధాన్యత యివ్వడం జరుగుతోంది. తెలంగాణా ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం జరుగుతోంది ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో 4,200 మోగావాట్ల విద్యుచ్ఛక్తి ఉప్పత్తి అవుతోంది. తెలంగాణా ప్రాంతంలో 350 మెగావాట్లు కూడా దాటని పరిస్థితి వుంది ఈ రకంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో కూడా, తెలంగాణాకు 40 శాతం భూభాగం, 40 శాతం జనాభావున్నప్పటికి అన్యాయం జరుగుతోంది అధ్యక్షా, కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- త్వరగా ముగించండి ఇప్పటికి 20 నిమిషాలు మాట్లాడారు కదా.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :- అధ్యక్షా, దయచేసి సూచనలు వినండి. ఈ రాష్ట్రంలో వున్న వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచడానిక అదనపు బడ్జెటును కేటాయించాలి అలా కేటాయిస్తేనే ఆ ప్రాంతాలు అభివృద్ధి అవుతాయనే విశ్వాసం ప్రజలకు కలుగుతుంది. ప్రైవేటుపరంగా రిజర్వేషన్లను అమలు చేయాలి ప్రభుత్వపరంగా తప్ప ప్రైవేటు పరంగా రిజర్వేషన్లను అమలుచేయకపోవడం వల్ల తెలంగాణా వాసులకు అన్యాయం జరుగుతోంది. ఆ రకంగా అన్యాయం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. మన స్వదేశీ ఉత్పత్తులను గ్రామీణ ప్రాంతాలకు తీసుకుపోవాలే తప్ప విదేశీ సంస్థలమీద ఆధారపడి బహుళ జాతి సంస్థలకు అనుమతి ఇవ్వకూడదు. మనం వేదరికంలో వున్నాము బహుళ జాతి సంస్థల అవకాశం కల్పించవద్దని మరొకసారి చెబుతవ్నాను. వాతావరణ కాలుష్య నివారణకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలి. రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో ఫ్లాస్యూటికల్ కంపెనీస్ అత్యధికంగా వచ్చాయి. ఈ యొక్క ఫార్మస్యూటికల్ కంపెనీస్ విదేశాలలో మూడపడితే, ఈ జిల్లాలేనా తయారు చేయడానికి సిద్ధపడింది? ఇటువంటి ఫార్మస్యూటికల్ కంపెనీస్‌కు యికముందు అనుమతి యివ్వకుండా వుండాలని కోరుతున్నాను. ప్రభుత్వ బంజరు భూములు, దేవాలయభూములు, మిగులు భూములు, వీటన్నింటినీ యిక్కడున్న పేద ప్రజానీకానికి, హరిజనులకు, దళితులకు, వెనుకబడిన తరగతులకు పంపిణీ చేసి పట్టాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. జాతీయ బ్యాంకుల ద్వారా వ్యవసాయ రంగానికి రుణం మంజూరులో ఎక్కువగా చేయూతనివ్వాలి. సొసైటీలు, నాబార్డ్ మొదలగు సంస్థలనుండి వచ్చే డబ్బు రైతులకు అందకుండా మధ్యదళారులు కాజేస్తున్నారు సామాన్యరైతులు అప్పులకు వడ్డీలు

కట్టలేక రుణగ్రస్థులవుతున్నారు అందువల్ల ఆయా సంస్థల నుండి రైతులకు రుణాలు ఇదే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను తెలంగాణా. రాయలసీమ ప్రాంతాలకు కేటాయించబడిన నదీ జలాలను పూర్తిగా వాడుకోవడానికి గానురెండు వేల సంవత్సరం లోపల పనులు చేపట్టాలి. ఏ ప్రాంతలు వెనుకబడి వున్నాయో. ఏ ప్రాంతాలలోపెండింగ్ ప్రాజెక్టులు వున్నాయో, వాటిని త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. కనీస వేతన చట్టాని అమలు పరచవలసిందిగా కోరుతున్నాము. ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు యిస్తున్న మాదిరిగానే రైతులకు కూడా రాయితీలు యివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను. పంజాబులో రైతులకు ఉచితంగా కరెంటు యిస్తున్నారు. అక్కడ నీట్ తీరువా కూడా లేదు. కానీ ఈనాడు ఉదయం ముఖ్యమంత్రిగారు చెప్పారు, రైతులు పేదరికంతో వున్నా తప్పకుండా కరెంట్ ఛార్జెస్ వసూలు చేస్తాము అని. ఇదెక్కడి న్యాయం? అనాడు నందమూరి తారక రామారావుగారు చెప్పారు. దానికి విరుద్ధంగా ఈనాడు చంద్రబాబునాయుడుగారు కరెంట్ ఛార్జెస్, నీటితీరువా పెంచడం జరిగింది. రైతులను ఆదుకోవాలని కొరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూసెలవు తీసుకుంటున్నాను.

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల) .- అధ్యక్షా, ఈనాడు శాసనసభ్యుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల చర్చకు అనుమతించినందుకు వారికి ముందుగా నా ధన్యవాదాలు తెలుపుతున్నాను వెనుకబడిన తనాన్ని రాజకీయాలకు అతీతంగా, విబేధాలకు అతీతంగా చర్చించి. ప్రభుత్వానికి నిర్మాణత్మకమైన సూచనలు చేయాలని యన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ విశ్వసిస్తున్నది. తమ అనుమతితో ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయాలని అనుకుంటున్నాను.

ఒక్కమాటలోచెప్పాలంటే అనేక సంవత్సరాలుగా స్వాతంత్ర్యపోరాటం చేస్తున్న దేశాలు, పోరాడుతున్న జాతులు, ఆర్థికాభివృద్ధి కోసం పోరాడుతున్న ప్రాంతాలను చూసినట్లయితే, దాని వెనుక ఆయా దేశాలను పరిపాలిస్తున్న పాలకుల యొక్క విధానాలవల్ల. జాతీయ ప్రయోజనాలను కాపాడలేని ఆర్థిక విధానాల వల్ల ఈ వెనుకబడిన తనం వచ్చిందనేది గమనించవలసి వున్నది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన ఆర్థిక. విధానాలవల్ల, ఏదేశం కొసం, ఏ స్వాతంత్ర్య లక్ష్యాల కోసం దేశ ప్రజలు పోరాటం సాగించారో. ఆ దేశ ప్రజల సాంఘిక. ఆర్థిక, సామాజిక, భౌగోళిక అవసరాలకు అనుగుణంగా ఆర్థిక విధానం లేకపోవడం వల్ల ఈదేశంలో వెనుకబడినతనం, పేదరికం, దారిద్ర్యం, కరువు విలయతాండం చేస్తున్నాయని చెప్పడంలోసందేహం లేదు. జాతి వ్యతిరేక ఆర్థిక విధానాల వల్ల ప్రపంచబ్యాంక్, ఐయంయఫ్ రుణాలు యివన్ని. మన దేశ ప్రయోజనాలను కాపాడడంకొసం. ప్రవేశపెడుతున్న ఆర్థిక ప్రణాళికలు, బడ్జెట్ అండ్ నాన్‌ప్లాన్ బడ్జెట్స్, సెంట్రల్ ప్లాన్స్, యివన్నీ దేశాన్ని పరిపాలించిన ప్రభుత్వాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా విదేశీసామ్రాజ్య వాదుల అధీనంలో వున్న బ్యాంకులు పెత్తందారీతనంలోకి తీసుకురావడంవల్ల, స్వదేశీ ఆర్థిక సమగ్రాభివృదికి దొహదం చేసుకోలేకపోతున్నామని అభిప్రాయపడవలసిన అవసరం వస్తోంది. నేను ఆ వివరాల జొలికిపోను

అనేక సందర్భాలలో ఈ సభలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది తెలంగాణా వెనుకబడిన ప్రాంతం అని చెప్పడం సమజంసం. ముఖ్యంగా కోస్తా ప్రాంతంలోని శ్రీకాకుళంజిల్లా, విజయనగరం జిల్లా, ప్రకాశంజిల్లా, రాయలసీమప్రాంతంలో అనంతపురం, కడప, కర్నూల్, తెలంగాణాలో రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలు. ఈ జిల్లాలలో కనీసం ప్రాధమిక సదుపాయాలు అందించలేని స్థితికి కారణం ఎవరనేది యిక్కడ చర్చనీయాంశం కాదు. అన్ని ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నుకొని శాసన సభ్యులను ఈ సభకు పంపించారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల పురోగతికి ప్రభుత్వాన్ని పరిపాలించేవారు బాధ్యత తీసుకోవాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. 1956లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ తరువాత అనేక సందర్భాలలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమం నడిపారు. రాయలసీమ పోరాట సమితి, జై ఆంధ్ర ఉద్యమాలు వచ్చాయి. ఆ ఉద్యమాలు వెనుక కారణం ఏమిటి? పేదరికం ఆ ఉద్యమాలను నడిపించడానికి దోహదపడిందని అనుకుంటున్నాను. ఇప్పుడున్న ప్రభుత్వం సభ్యుల ఆలోచనా విధానాన్ని నిర్ధాక్షిణ్యంగా స్వీకరించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం పాటుపడితే బాగుటుందని అనుకుంటున్నాను. ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను గౌరవసభ్యులు చాలా మంది మాట్లాడుతూ అనేక అంకెలు, లెక్కలు చెప్పారు. ఈనాడు వున్న పరిస్థితులలో, ముఖ్యంగా ఏ ప్రాంతం అయినా అభివృద్ధి చెందాలంటే ఆ ప్రాంతంలో వున్న జల వనరులను సమర్థవంతంగా శాస్త్రీయంగా వాడుకోవలసిన అవసరంవుంది. తెలంగాణాలో యిచ్చంపల్లి ప్రాజెక్టు, శ్రీశైలం ఎడం గట్టుకాల్వ వున్నాయి. శ్రీశైలం ఎడమగట్టు కాల్వ విషయంలో 1966 నుండి కేంద్ర ప్రబుత్వానికి రాష్ట్ర భుత్వం ఉత్తరాలు వ్రాస్తూనే వుంది ఒక ఉదాహరణ చెబుతాను. 1994 జనవరిలో కేంద్ర జల వనరుల డిపార్ట్‌మెంట్, శ్రీశైలం ఎడమగట్టు కాల్వ పూర్తి స్థాయిలో అనుమతి పొందాలంటే అక్కడ అడవి ప్రాంతం వుంది కనుక ఆ ప్రాంతంలో రెండు కొంగలు, రెండు గ్రద్దలు, రెండుచెట్లు రెండు అడవి నక్కలు వున్నందున అనుమతి

1.50 యివ్వడం లేదు అంటూ అటువంటి ఉత్తరాలు వ్రాసే పరిస్థితి వుంది. ఈ విధంగా
ము॥ సాంకేతికపరమైన కారణాలు చూపిస్తూ, మానవాళి మనుగడను దెబ్బతీసే అధికార యంత్రాంగాన్ని అధిగమించడానికి మన ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి ఈ విధంగా అనేక పెండింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలుపకుండా సాంకేతికపరమే కారణాలు చెప్పడం, అటవీ శాఖకు, రెవెన్యూశాఖకు మధ్య సమన్వయం లోపించడంవల్ల జలవనరుల సంఘం అనేక సందర్భాల్లో, సాంకేతికపరమైన సాకులు చూపించి ప్రాజెక్టులు ఆమోదించడం లేదు ఈ రోజున కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ఏర్పడటానికి ప్రముఖ పాత్ర వహించిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అటువైపు ఆలోచించాలి. రాష్ట్రానికి రావలసిన పెండింగ్ ప్రాజెక్టులను, అటు తెలంగాణాలో అయితేనేమి, ఇటు రాయలసీమలో అయితేనేమి, సాధించడానికి ముఖ్యమంత్రిగారు చొరవ చూపవలసిందిగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా, 1996 ఏప్రిల్ 14వ తేదీన కేంద్ర జల వనరుల సంఘం అయిదు పెండింగ్ ప్రాజెక్టులకు ఆమోదముద్రవేస్తూ ఒక లేఖ వ్రాయడం జరిగింది. భీమా ఎత్తిపోతల పధకం పులిచింతల ప్రాజెక్టు, కృష్ణాడెల్టా ఆధునీకరణ, ఎస్.ఆర్ ఎస్ పి. ఫ్లడ్‌ఫ్లో కెనాల్, ఎస్.ఆర్.ఎస్.పి. రెండవ దశ నిర్మాణాలకు ఆమోదం తెలపడం జరిగింది. మేడమ్ స్పీకర్‌గారూ, అనేక సందర్భాల్లో జలవనరుల సంఘం నుండి ఆమోదం లభించలేదన్న

సాకు చూపించి బడ్జెట్‌లో వనరులు కేటాయించకపోవడం ఒక సందర్భం అయితే, మరి ఈరోజు ఆమోదించిన 5 ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఎందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక వనరుల నుండి డబ్బుల్ని కేటాయించకపోవడానికి కారణం ఏమిటో ప్రభుత్వం వివరిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 1996-97 సంవత్సరంలో ఈ ప్రాజెక్టుల నిర్మాణం కోసమని 37 కోట్ల రూపాలయల్ని బడ్జెట్‌లో కేటాయిస్తే, దానిని చివరకు 27 కొట్ల రూ.లకు కుదించి, తరువాత కేవలం 19 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుచేయడం జరిగింది. అదే విధంగా 1997-98 సంవత్సరానికి గాను 26 కోట్ల రూపాయల్ని మాత్రమే అశోకగజపతిరాజుగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఈ ప్రాజక్టులు మొత్తం పూర్తి చేయడానికి రమారమి 89 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి ఉండగా, కేవలం 26 కోట్ల రూపాయలు మాత్రమే 1997-98 సంవత్సరపు ప్లాన్ అలోకేషన్‌లో చూపించడం జరిగింది. దీనిని శాస్త్రీయబద్ధమైన పద్ధతిలో ఇంజనీర్లు అంచనాలు తయారుచేశారు. ఈ 5 ప్రాజెక్టుల వల్ల రాయలసీమలో సుమారు 12 లక్షల ఎకరాలకు, తెలంగానాలో రమారమి 20 లక్షల ఎకరాలకు, నీటి సదుపాయం కలిగే అవకాశం ఉంది. అదేవిధంగా కొస్తా జిల్లాలొ ప్రకాశం బేరేజ్ కానివ్వండి. కృష్ణాడెల్టా ఆధునీకీకరణ క్రింద కానివ్వండి రమారమి 2 లక్షల ఎకరాల చెరకు నీటి సదుపాయం కలిగే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను కాబట్టి ఈ ప్రాజక్టెలను సత్వరమే పూర్తి చేయడానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి.

మీకు ఉదాహరణలు చెబుతాను. తెలంగాణా జిల్లాల్లో అతి తీవ్రమైన దుర్భిక్షంతో ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాలోని భీమా ఎత్తిపోతల పధకానికి సుమారు 9 కోట్ల రూ.ల అంచనాలు తయారుచేసి ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ పంపిస్తే, కేవలం 10 లక్షల రూ.లను 1996-97 కేటాయించడం జరిగింది. మేడమ్ స్పీకర్, ఆలోచించుకోవాలి. కేటాయించిన 10 లక్షల రూపాయల్లో కేవలం 6 లక్షల రూ.లను మాత్రమే ఖర్చుచేయడటం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులను, వెనుకబడిన తనాన్ని దృష్టిలో ఉంచుకొని వనరులు కేటాయించపోయినట్లయితే ఎన్ని సంవత్సరాల్లో ఈ వెనుకబడినతనాన్ని తొలగిస్తారు? ఎన్ని సంవత్సరాల వరకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాలి? వరంగల్, నల్గొండ, ఆదిలాబాద్ ఖమ్మం జిల్లాలోని సుమారు 5 లక్షల ఎకరలకు నీటిని అందించే ఎస్.ఆర్.ఎస్.పి. 2వ దశ ప్రాజెక్టు కోసం 25 కోట్ల రూ లలో అంచనాలు చేసి ఇస్తే, కేవలం 19కోట్ల రూపాయలుచూపించి, ఖర్చు పెట్టింది కేవలం ఏడున్నర కోట్ల రూపాయలు మాత్రమే. అదే విధంగా ఎస్.ఆర్.ఎస్.పి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ప్రాజెక్టు నిర్మాణం కొరకు 1995 సంవత్సరపు రేట్లు ప్రకారం 1400 కోట్ల రూపాయలుగా అంచానా వేస్తే 1996-97 సంవత్సరంలో ఆ ప్రాజెక్టు కొరకు కేవలం 6 కోట్లు రూపాయలు మాత్రమే ప్లాన్ అలొకేషన్ లో శాంక్షన్ ఇచ్చి, 3 కోట్ల 22 లక్షల రూపాయల్ని మాత్రమే ఖర్చు పెట్టారు అట్లాగే, పులిచింతల ప్రాజెక్టు కొరకు 1996-97 లో 55కోట్లు రూపాయలు కేటాయించి, దానిని తిరిగి 4 కోట్లు రూపాయలకు కుదించి, 3 కోట్లు 40 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల రమారమి 30 లక్షల ఎకరాల వరకు నీటి సదుపాయం కల్గించడానికి అవకాశం ఉంది ఈ విధంగా తక్కువ

కేటాయింపులు కేటాయిస్తే ప్రజలకు మనం ఏమి జవాబు చెప్పకోవలసి వస్తుంది ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం ఇంత అశ్రద్ధగా ఉన్నట్లయితే, ఎన్ని సంవత్సరాలకు ఈ ప్రాజెక్టులను మనం పూర్తి చేసుకోగలమో ప్రభుత్వం సమాధానం చెప్పవలసి వుంది. కృష్ణా, డెల్టా ఆధునీకరణకు కొరకు 1996-97 సంవత్సరానికి ఒక కోటిరూపాయలు కేటయిస్తే దానిని 20 లక్షల రూ.లకు కుదించి, కేవలం 16 లక్షల రూ.లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ విధంగా కోట్లాది రూపాయలుకేటాయించి పూర్తి చేసుకోవలసిన ప్రాజెక్టులకు కేవలం లక్షల్లో వనరులు కేటాయిస్తే ఈ విధంగా ఈ రాష్ట్రం యొక్క వెనుకబాటుతనాన్ని ఎన్ని సంవత్సరాలల్లో నిర్మూలిస్తారు? మొన్ననే ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కొరకు, సమైక్యత కొరకు, రాజకీయాలకు, సిద్ధాంతాలకు అతీతంగా వనరుల సమీకరణ కొరకు సమావేశం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చొరవ చూపడం మంచిదే. ఆ సమావేశంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, తెలంగాణా, కోస్తా, రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయడానికి రమారమి 1000కోట్లు రు లు వరకు ఖర్చు పెట్టడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు కాని ఫైనాన్స్ మినిస్టర్‌గారు మాత్రం ప్లాన్ అలొకేషన్‌లో అటు కేంద్రం ఆమోదం తెలిపిన 5 ప్రాజెక్టులకుగాని, ఇటు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులకు గాని 360 కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించారు. ఫిబ్రవరి 15వ తేదీన భారీ నిటిపారుదల శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు ఒక ప్రకటన చేశారు ఈ రోజు ఇరిగేషన్ ప్రాజెక్టులకు చెందిన ఆస్తులన్నింటిని అమ్మివేసి, 1000 కోట్ల రూపాయల్ని సమకూర్చు కొంటామని చెప్పడం జరిగింది. వనరులు లేనప్పుడు . రాబడి లేనప్పుడు, ధైర్యంగా పాలిటికల్ వీల్ పవర్‌తో అటువంటి నిర్ణయం తీసుకోవడం మంచిదే కాని ఆ ప్రకటన యొక్క నిర్దిష్టమైన రూపం ఏమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా..... నేను ఎక్కువ సమయం తీసుకోను. ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కరీంనగర్, వరంగల్ , ఖమ్మం, నల్గొండ, మెదక్ తదితర జిల్లాల్లో ఉన్న పేదరికాన్ని నిర్మూలించేందుకు తెలంగాణా ప్రాంతానికి అత్యంత ప్రధానమైన ఇచ్చంపల్లి ప్రాజెక్టు అనుమతి కొరకు కేంద్రంలో ఉన్న ప్రభుత్వానిక విజ్ఞప్తి చేసి ఆమోదింప చేసే విధంగా ముఖ్యమంత్రిగారు చొరవ చూసిస్తే బాగుంటుంది. మన అందరికీ తెలుసు. వనరుల్ని చూసినట్లయితే, రాజకీయాలు ఆవల పెట్టి, చూసినట్లయితే ప్రణాళిక కేటాయింపులు కానివ్వండి. నాన్-ప్లాన్ కానివ్వండి రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ కానివ్వండి, వచ్చే ఆదాయాన్ని చూసినట్లయితే మనం ఈ ప్రాజెక్టులను కొన్ని వందల సంవత్సరాలైనా పూర్తి చేయలేం. వెనుకబాటుతనాన్ని నిర్మూలించలేమని ఈ సందర్భంగా మీకు మనవి చేసుకుంటున్నాను ఇచ్చంపల్లి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని, కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించిచేయాలి. తెలంగాణా ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధికోసం యిది చేయాలి. రాయలసీమకు గాలేరు, హంద్రీనీవా ప్రాజెక్టులను, తెలంగాణాకు ఇచ్చంపల్లి ప్రాజెక్టును, కోస్తాకు కృష్ణా ప్రాజెక్టును ఈ 3 ప్రాంతాల వారికి జాతీయ ప్రాజెక్టులుగా చేయడానికి, పూర్తి స్థాయిలో త్రీ ఫేసెస్‌లో న్యాయం చేయడానికి , ప్లాను ఎలొకేషనుచేసి, జాతీయ ప్రాజెక్టులుగా తీసుకునేలా ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేయాలి మా ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ తరపున కోరుతున్నాం. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించడం కోసం సభలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను విశ్వాసం లోకి తీసుకుని, ప్రజల వెనుకబడిన తనాన్ని.

2.00 ప.మ.

ఆర్థిక యిబ్బందులను, సమస్యలతో జీవనస్మరణ సమస్యలుగా జీవిస్తున్న 3 ప్రాంతాల ప్రజల హక్కుల కోసం 3 ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా ప్రకటించడం కోసం చొరవ చూపిస్తే బాగుంటుందని సూచన చేస్తున్నాం. ఈ ప్రాజెక్టుల కొసం ప్రభుత్వం చేపట్టిన చర్యల వివరాలను స్పష్టం చేయాలని మనవి చేస్తున్నాను.

రాష్ట్రప్రభుత్వం తన రాబడుల వివరాలను చెప్పాలని కొరుతున్నాను మనకున్న ఖనిజ సంపదను, జల వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. పత్రికలలో వచ్చింది, ఎర్రచందనం ఎక్స్‌పోర్టు చేయడానికి ఆమోదం సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చిందని. రాష్ట్రంలోని ఎర్రచందనం, బొగ్గు, నీరు, సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటే మరో 400లేక 500 కోట్లు ఆదాయం వస్తుందని నిపుణులు చెబుతున్నారు ఎర్రచందనానికి జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయ స్థాయిలోను టెండరు పిలవాల్సి వుండగా కేవలం రంగారెడ్డి జిల్లా ఎడిషన్‌లోనూ, మహబూబ్‌నగర్‌జిల్లా ఎడిషనులోనూ తెలుగు పత్రికలలో ఎడ్వర్‌టైజుమెంట్లు యిస్తే ఎట్లా వస్తాయి? గ్లోబల్ టెండర్సు పిలవడం కొసం. సాంకేతిక పరిజ్ఞానం వున్న అంతర్జాతీయ సంస్థలు పాల్గొనడం కోసం ఒక జిల్లా ఎడిషనులో ప్రభుత్వం ప్రకటన యిస్తే, ప్రభుత్వ లక్ష్య ఏ విదంగా నెరవేరుతుంది? ఆంధ్రరాష్ట్రంలో ముడిసరుకులను సహజవనరులను శాస్త్రబద్ధంగా వెలికి రాబట్టడం కొసం అంతర్జాతీయ విదానాన్ని ప్రభుత్వం మరొకసారి సృష్టం చేయాలని కోరుతున్నాను. ఇక విద్యారంగాన్ని చూసినట్లయితే , మన నిరక్షరాస్యత 44శాతం వుంటే, తెలంగాణాలో అది 69 శాతం వుంది కోస్తాతో తెలంగాణాను పొల్చిచూస్తే తెలంగాణాలో విద్యాసంస్థలు తక్కువ సంఖ్యలో వున్నాయి కళాశాలల, పాఠశాలలు రాయలసీమ. కోస్తాలతొ పోలిస్తే తక్కువ వున్నాయి వీటిని సమన్వయం చేయాల్సిన బాద్యత ప్రభుత్వంపైన వుంది పరిపాలన పరంగా చూస్తే, కోస్తాలో 1500 జనాభాకు ఒక పోలీసును నియమిస్తే, రాయలసీమలో 1200మందికి ఒక కానిస్టేబుల్ వుంటే, తెలంగాణాలో 900మందికి ఒక కానిస్టేబుల్ వున్నాడు ఆంధ్రలో 11వేలమందికి ఒక బ్యాంకు వుంటే, రాయలసీమలొ 13.600 మందికి ఒక బ్యాంకకు వుంటే, తెలంగాణాలో 12,120 మందికి ఒక బ్యాంకు వుంది అదే విధంగా కోస్తాలో 10.400 మందికి ఒక డాక్టరు వుంటే, రాయలసీమలో 8.440 మందికి ఒక డాక్టరు, తెలంగాణాలో 16,750 మందికి ఒక డాక్టరూ వున్నారు. హైదరాబాదుతో కలుపుకుని, ఈ విధంగా రవాణా, విద్య, వైద్య వంటి అనేక రంగాలలొ వివిధ రీజియన్సుతొ పోలిస్తే తెలంగాణా అన్ని రంగాలలో వెనుకబడి వుంది పరిశ్రమలు కాలుష్యం మింగుతున్నాం ఎన్ టి ఆర్ తెలుగదేశం పార్టీ సమైక్య విధానాన్ని విశ్వశిస్తుంది. అన్ని ప్రాంతాలకూ సమగ్ర విధానాన్ని రూపొందించాలని ఆర్థిక, సామాజిక రంగాలలో వెనుకబడిన ప్రాంతాలవారికి రాష్ట్రప్రభుత్వం సముచితంగా కేటాయింపులుచేసి న్యాయం చేయాలని మా పార్టీ తరపున కొరుతున్నాం

శ్రీ ఆర్. దామోదరరెడ్డి :- స్పీకర్ మేడమ్ మీకు, సభాపతిగారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. గత బడ్జెటు సమావేశాల నుంచి యీనాటి వరకూ తెలంగాణా వెనుకబడిన ప్రాంతాల గురించి చర్చించాలని ఎన్నోసార్లు బాధపడుతూ కోరితే, ఎజెండాలొ వచ్చినా, చర్చకు మాత్రం రాకుండా పోతోంది. కనీసం ఈరోజైనా చర్చకు అనుమతించారు నాకన్న ముందు చాలా మంది గౌరవసభ్యులు తెలంగాణా ప్రాంత వెనుకబడినతన్నాని గురించి కొన్ని విషయాలు

చెప్పారు. అధ్యక్షా, ఆరోజు తెలంగాణా ఫార్మేషను నుంచి ఈరోజు వరకూ కూడా తెలంగాణాకు చాలా అన్యాయం జరుగుతూ వస్తోంది. పెద్దమనుషుల ఒప్పందం జరిగిన మరుసటిరోజే నీలం సంజీవరెడ్డి గారు ప్రమాణస్వీకారం చేసిన మరుసటిరోజే ఆ ఒప్పందానికి తిలోదకాలిచ్చారు. ఆంధ్రప్రాంతం నుంచి ముఖ్యమంత్రి వస్తే, తెలంగాణా నుంచి ఉపముఖ్యమంత్రి కావాలన్న దానికి నీలం సంజీవరెడ్డిగారు ఉపముఖ్యమంత్రిని నియమించాల్సివుంది. అయితే ఇది 6వ వేలు వంటిదని, అనవసరమని వారు ప్రకటించారు. కాని బెజవాడ గోపాలరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు వీరు ఉపముఖ్యమంత్రిగా వున్నారు. ఆరోజు నుంచి ఈ రోజు వరకూ తెలంగాణాకు అన్యాయం జరుగుతోంది. మా గ్రూపు నాయకుడు పురుషోత్తమరావుగారు యిక్కడ శాసనసభలో వున్న ఫ్లోర్ లీడర్సు అందరూ కూడా తెలంగాణా ప్రాంతం వారే. నేను 1985 నుంచి శాసనసభలో వుంటున్నాను. అప్పటినుంచి ఫ్లోర్ లీడర్సు అంతా తెలంగాణా వారే. పురుషోత్తమరావుగారు తెలంగాణా యిష్యూస్ తీసుకుంటున్నారని ముఖ్యమంత్రిగారు మా గౌరవసభ్యులను, మిత్రులను పక్కకు తోసి వేసి వెనుకకు పంపించడం జరిగింది. ఇంతకంటే

2.10 మ॥ అన్యాయం ఏముంటుంది? దాని తరువాత డి.కె భరతసింహారెడ్డిగారు. నేను, పురుషోత్తమ రావుగారు, కిష్టారెడ్డిగారు నలుగురం కలసి ఒక గ్రూప్‌గా తెలంగాణా డెమొక్రటిక్ పీపుల్స్ ఫ్రంట్ గా ఫార్మేషన్ అయ్యాము. మా నాయకుడు పురుషోత్తమ రావు అని మీకు గత సమావేశంలో ఇస్తే ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తెలంగాణా అంటే అంత భయం ఎందుకు? తెలంగాణా పేరు వింటేనే అంత భయపడుతూ, తిరిగి తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు గత చరిత్ర చూస్తే మనకు కొన్ని విషయాలు అర్థం అవుతాయి.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పార్మేషన్ పూర్వం ఫజల్ అలీ కమీషన్ అందుకు వ్యతిరేకంగా రిపోర్టు కూడా పెడితే, పెద్దమనుష్యులందరూ కలిసి మెప్పించి జెంటిల్‌మెన్ ఎగ్రిమెంట్ ప్రకారం మీ హక్కులురక్షస్తాము అంటే తెలంగాణా ప్రాంతవాసులు ఒప్పుకున్నారు. తప్ప, తెలంగాణా వాసులు ఏనాడూ, ఆంధ్రప్రదేశ్ కావాలని కోరలేదు. తెలంగాణా రాష్ట్రంగా అవతరించివలసింది ఆంధ్రప్రదేశ్‌గా అవతరించింది ఆరోజు నుండి ఈరొజు వరకూ అన్యాయం జరుగుతూనే వచ్చింది తప్ప ఏనాడూ న్యాయం జరగలేదు.

25 నవంబరు, 1955న ఆంధ్రశాసనసభలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాల రెడ్డి ఒక తీర్మానం చేస్తూ, తెలంగాణాకు ఉద్యోగం,విద్య, ఆర్థిక, విషయాలలో ఆంధ్రప్రాంతం కంటే ఎక్కువ ఇవ్వాల్సిన అవసరం ఉందని మేము గుర్తిస్తున్నాము. అని అన్నారు. తరువాత ఫిబ్రవరి 1,1956న సమైక్య ఆంధ్రరాష్ట్రం ఏర్పడక ముందు తీసుకున్న అన్ని నిర్ణయాలు అమలుచేస్తామని పునరుద్ఘాటిస్తూ, అన్ని రంగాలలో తెలంగాణాను అభివృద్ధి చేస్తామని డా. నీలంసంజీవరెడ్డిగారు రెండవసారి తీర్మానం చేశారు ఇదే శాసనసభలో రెండుసార్లు తీర్మానం చేయడం జరిగింది. ఆ తరువత ఫిబ్రవరి 20,1956న 14 పాయింట్స్ ఫార్ములాకు సంబంధించి జెంటిల్‌మెన్ ఎగ్రిమెంట్ జరిగింది. ఇందులో చాలా ముఖ్యమయిన నిర్ణయాలు తీసుకున్నారు ఆంధ్రప్రాంతం ఆంధ్రప్రదేశ్‌గా పార్మేషన్ అయిన తరువాత తెలంగాణా ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కాబట్టి దానిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తారనే ఆలోచనతో కొన్ని హక్కులు కల్పించారు. అందులో చాలా విషయాలు చెప్పారు. కానీ ప్రస్తుతం తమరు మాకు టైమ్ లిమిట్ చేశారు

మీరు ఈ విషయాలు మనవి చేసే ముందు మేము ఆంధ్రరాష్ట్రానికి గానీ, ప్రాంతానికి గానీ వ్యతిరేకిని కాను. ఏ పార్టీకీ వ్యతిరేకిని కాదు. ఇందులో కాంగ్రెస్‌పార్టీవారు చేశారనో, తెలుగుదేశం పార్టీవారు చేశారనో నేను వేరే విధంగా పోవడం లేదు. ఏ పార్టీవారు చేసినా నష్టపోయింది తెలంగాణా వాసులు తప్ప ఆంధ్రవాసులు కాదని, కాంగ్రెస్‌వారు తెలుగుదేశం వారు కూడా కాదని మనవి చేస్తున్నాను పెద్దమనుషుల ఒప్పందం ఒకసారి చూస్తే, నిర్వహణ ఖర్చు 40.60 నిష్పత్తి ప్రకారం ఖర్చు చేయాల్సిన అవసరం ఉంది తెలంగాణా నిధులు తెలంగాణాకు వాడాలి. విద్యాకోర్సులలో, ప్రవేశకోర్సులలో తెలంగాణా ప్రాంతీయులకు తెలంగాణలో హక్కు ఉండాలి సర్వసు ఉద్యోగాల నియామకంలో, ప్రమోషన్స్‌లో తెలంగాణాకు రిజర్వేషన్ పాటించాలనీ, ఉర్దూ వాడకం ఉండాలనీ, నిష్పత్తి ప్రకారం ఉద్యోగ నియామకాలలో నివాస అర్హత పాటించడం, ప్రాంతీయ పరమయిన అధికారాలు, వ్యవసాయం, నీటిపారుదల అభివృద్ధికి ప్రత్యేక అధికారాలు, జనాభా నిష్పత్తిప్రకారం రాజకీయ పదవులు, ఆంధ్రవారు ముఖ్యమంత్రిగా వుంటే, తెలంగాణావారు ఉపముఖ్యమంత్రిగా వుండాలనీ, తెలంగాణా వారు ముఖ్యమంత్రిగా వుంటే ఆంధ్రవారు ఉప ముఖ్యమంత్రిగా ఉండాలనీ, ప్రణాళికా పర్యవేక్షణ హక్కు అన్ని విషయాలలో ఈ నిష్పత్తి పాటించబడాలని అన్నారు తెలంగాణా ప్రాంతానికి డిప్యూటీ ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అనుకొన్నా ఏనాడూ పాటించలేదు తెలంగాణా పొరచట్టం క్రింద ఆర్టికల్ 371 ప్రకారం తెలంగాణా ప్రజలకు అభయం ఇవ్వబడింది 1958లో తెలంగాణా అభివృద్ధి కమిటీ ఏర్పడినప్పుడు రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీచేశారు కానీ ఎన్నడూ రాజ్యాంగపరంగా, రాష్ట్రపతి ఉత్తరువుల ప్రకారమయినా హక్కులుకల్పించారా? తెలంగాణాను అభివృద్ధి చేయాలనే ఆలోచన చేశారా? వెనుకబడ్డ తనాన్ని తీసివేయాలని ఆనాడు నిర్ణయించినా అది ఎన్నడూ జరగలేదు తెలంగాణా వారికి జరుగుతున్న అన్యాయాలు తొలగించడానికి న్యాయం చేకూర్చడానికి తీసుకొన్న కార్యక్రమ వివరాలు తెలియజేస్తే శ్వేతపత్రం శ్రీ డి సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సమర్పించారు న్యాయంచేయడానికి శ్వేతపత్రాన్ని ప్రకటించారు గానీ ఏనాడూ కూడా తెలంగాణా వాళ్లకు న్యాయం జరగలేదు వారిని ఆదుకోలేదు 1967-72ల మధ్య ఇటు తెలంగాణా ఉద్యమంగానీ, ఇటు ఆంధ్ర ఉద్యమం గానీ రెండువైపులా వచ్చింది. ఆంధ్ర ఉద్యమం ఎందుకు చేపట్టారంటే, ముల్కీ నిబంధనను తీసివేయడంతో దానిపై ఆంధ్రప్రాంతంవారు హైకోర్టుకు వెళితే ఇక్కడ హైకోర్టు దానిని కొట్టి వేస్తే మరల సుప్రీంకోర్టు ముల్కీ నిబంధన ఉండాలని చెప్పడంతో ఆంధ్రవాసులు దానిని ఆంధ్రవుద్యమంగా తెచ్చి నీరుకార్చారు. పెద్దమనుషులజెంటిల్‌మెన్ ఒప్పందం నీరుకార్చడమే కాకుండా తెలంగాణా హక్కులను కూడా నీరుకార్చారు. అందుకె అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇదిరాగాంధీ సిక్స్ పాయింట్స్ ఫార్మూలాను 11 ఏప్రిల్ 1969న ఎయిట్ పాయింట్స్ ఫార్మూలాగా మార్పు చేసి, 1973 రీజినల్ యానిమేటెన్ నస్పెనన్ చెశారు 1969-73లో ఏమి చేశారు? సిక్స్ పాయింట్స్ ఫార్మూలా అమలుచేస్తున్నారా? లేదు. మొన్ననే ముఖ్యమంత్రిగారు, వెనుకబడిన తెలంగాణా గురించి మాట్లాడితే అది వేర్పాటువాదమని వెలెత్తి చూపడమే కాకుండా అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఏమీ లేదు. తెలంగాణాకు నక్సలైట్లు సమస్య వచ్చింది కాబట్టే అభివృద్ధి చేయలేకపోయామని చెబుతున్నారు తప్ప ఏమి చేస్తున్నారు? తెలంగాణా వెనుకబడిన

ప్రాంతం కాబట్టి సత్వర అభివృద్ధి కావలసి ఉంది. సిక్స్ పాయింట్స్ ఫార్ములాకు సంబంధించి ఒక ఉదాహరణ చెబుతాను. తెలంగాణా ప్రాంతంలో నక్సలైట్ కార్యక్రమాలు వున్నందున అభివృద్ధి కార్యక్రమం ఆగిపోయిందని అనడం ఎంతవరకు సమర్థనీయమో ఆలోచించాలి. తెలంగాణా ప్రాంతాన్ని దోపిడీకి గురిచేసి, అభివృద్ధి విస్మరించడం వలన నక్సలైట్ల సమస్య తీవ్రరూపం దాల్చింది. వాస్తవానికి నక్సలైట్ల సమస్య తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చేయకపోవడానికి ఒక సాకుగా చెప్పారు. తప్ప ఏమీ లేదు. ఎక్కడయితే పొరబాటు జరుగుతుందో దానిని సరిదిద్దాలి. జరిగినవి పొరబాట్లా? నేరాలా? వాటిని సరిదిద్దడం సాధ్యమేనా? ఏ విధంగా సరిదిద్దుతారు? ఇంకొక సంఘన తమదృష్టికి తెస్తున్నాను పది రోజుల క్రితం తెలంగాణా ప్రాంతంలో 125 లెక్చరర్ పోస్టులు ఖాళీగా వుంటే మన కాలేజియేట్ కమీషన్ వాటిని రాయలసీమ వారితో నింపడం జరిగింది మరి ఈ రోజువరకు తెలంగాణా వారికి ఏ విధంగా అన్యాయం జరుగుతుందో ఆలోచించాలని కోరుతున్నాను. మాకు న్యాయం చేయాలనీ, ఏదయితే అన్యాయం జరిగిందో సరిదిద్దాలనీ అడుగుతున్నాము. అదేకాదు. నాకన్నా ముందు జీవన్‌రెడ్డిగారు చెప్పారు. చాలా స్పష్టంగా ఏమన్నారంటే ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్న 6కోట్లు 65 లక్షల 8వేల 8 మందిలో ఆంధ్రకు చెందినవారు 2 కోట్లు 87 లక్షల 33వేల 797 అంటే రాష్ట్ర జనాభాలో 43 శాతం రాయలసీమలో చూస్తూ 1 కోటి 16 లక్షల 85 వేల 725 అంటే 18 శాతం తెలంగాణాలో 2 కోట్ల 60 లక్షల 89 వలే 74మంద అంటే 34 శాతం ఇక ఇక్కడి విద్యాసంస్థలు ఏ విధంగా పనిచేస్తున్నదీ ఆలోచన చేయాలని కోరుతున్నాను తెలంగాణా ప్రాంతానికి ఏ

2.20 మ॥ విధంగా అన్యాయం జరిగిందో చూడాలని కోరుతున్నాను డిగ్రీ కాలేజీల విషయం చూసినట్లయితే, ఎయిడెడ్ కాని, గవర్నమెంట్ కళాశాలలు కాని మొత్తం రాష్ట్రంలో 354 వుంటే, ఆంధ్రలో 167, రాయలసీమలో 77, తెలంగాణాలో 74 మాత్రమే వున్నాయి. యింత నిర్లక్ష్యం ఎందుకని అడుగుతున్నాను. మేము ఏమి తప్పు చేశామని అడుగుతున్నాను. మాకు ఆంధ్ర రాష్ట్రంలో సెకండ్ సిటిజన్స్‌గా బ్రతకవలసిన అవసరం ఏమొచ్చిందని అడుగుతున్నాను. జూనియర్ కళాశాలల విషయం చూసినట్లుయితే ఈ రాష్ట్రంలో 627 జూనియర్ కళాశాలలుంటే ఆంధ్ర ప్రాంతంలో 266 ఎయిడెడ్, గవర్నమెంటు కళాశాలలున్నాయి. రాయలసీమలో 138, తెలంగాణాలో 176 మాత్రమే వున్నాయి ఎందుకని అడుగుతున్నాను. డిగ్రీ కళాశాలల్లో తెలంగాణా ప్రాంత పిల్లలు చదవుకోకూడదా అని అడుగుతున్నాను. ఒక్క రాయలసీమ, ఆంధ్రప్రాంత పిల్లలే చదువుకోవాల అని అడుగుతున్నాను అంతేకాదు, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకూ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ఎక్స్‌పెండిచర్ చూసినట్లయితే ఆంధ్రలో రు 17,40,00,644 వుంది. అంటే 62.68 శాతం వుంది. రాయలసీమలోని ఎయిడెడ్ కళాశాలల ఎక్స్‌పెండచర్ . రు. 7,73,48,435 అంటే 27.85శాతం వుంది. తెలంగాణా ప్రాంతంలో రు. 2,63,86,600 అంటే 9.5 శాతం వుంది. ఎక్కడ 62 శాతం. ఎక్కడ 9శాతం - ఒక్కసారి ఆలోచించమని అడుగుతున్నాను. ఎయిడెడ్ డిగ్రీ కళాశాలల ఎక్స్‌పెండెచర్ చూసినట్లయితే, ఆంధ్ర ప్రాంతం వారికి రు. 38. 52 కోట్లు వుంటే, రాయలసీమ వారిక రు. 8.64 కోట్లు వుంది. అంటే అక్కడ 72 శాతం వుంటే, ఇక్కడ 16 శాతం వుంది. తెలంగాణా వారికి రు. 5.76 కోట్లు అంటే 10 శాతం వుంది ఆంధ్రా, రాయలసీమ, రెండూ కలిపితే 82 శాతం వుంది

గవర్నమెంటు డిగ్రీ కాలేజీలకు ఎయిడ్ ఇస్తున్నది. తెలంగాణా వారికి 10శాతం మాత్రమే ఇస్తున్నది ఇంత నీచమైన బ్రతుకు తెలంగాణా వారు అనుభవిస్తున్నారు. మేము ఒట్టి మాటలుచెప్పడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు మేము తీసి చెబుతున్నాము. మీరు ఎంత విడగొట్టాలన్నా అది విడిపోదు. మీరు తప్పుడు లెక్కలు ఇచ్చారు. అయినా మాకు వున్న సమాచారంతో మేము చెబుతున్నాము. "దగా పడ్డ తెలంగాణా" నిజంగా దగా పడ్డ తెలంగాణాయే.

దగా పడ్డ తెలంగాణా కాబట్టే మా మిత్రులు ఈనాడు వెలుగులోకి తీసుకొస్తున్నారు. ఈ తెలంగాణా ప్రాంతానికి ఎంత అన్యాయం జరిగిందో వెలుగులోకి తీసుకువస్తున్నారు. తెలంగాణా స్వేచ్ఛ అని ఒక పత్రిక వచ్చింది. దీంట్లో సమాచారం వుంది. తెలంగాణాలో ఏమి జరుగతోంది. అనే సమచారం వుంది. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేసినందుకు ఈ లెక్కలు తీస్తున్నారు మా సోదరులు. ప్రభుత్వంలో వున్న లెక్కలను తీసి, మీ ముందుకు తీసుకువస్తున్నాను మీరు ఏమి న్యాయం చేయబోతున్నారో చెప్పండి. మీరు ఇచ్చిన నివేదికలో ఎంత అన్యాయం జరిగిందో చూపడం లేదు. మేము చూపెడుతున్నాము మాకుఈ విధంగా అన్యాయం జరిగింది. మీరు న్యాయం చెయ్యండని చెబుతూన్నము. మీరు న్యాయం చేస్తారనే విశ్వాసం వుంది. లేకపోతే తెలంగాణా ప్రజల విశ్వాసం మీరు కోల్పోతారు. 1956 నుండి ఇప్పటి వరకూ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలకు చేసిన ఎక్స్‌పించడర్ చూస్తే ఆంధ్రలో రు. 847. 77 కోట్లు. రాయలసీమలో రు. 181.44 కోట్లు , తెలంగాణా ప్రాంతంలో రు. 120.00 కోట్లు మాత్రమే. అంటే దాదాపు రు. 1.000.00 కోట్లు ఆంధ్రప్రాంతానికి ఇస్తే, 1956 నుంచి ఈనాటివరకూ తెలంగాణా ప్రాంతానికి రు. 120.00 కోట్లు మాత్రమే ఇచ్చారు. 43 శతం. మీరున్న తెలంగాణా ప్రాంతం వారిక ఇంత అన్యాయమా అని అడుగుతున్నాము. మెడికల్ అండ్ హెల్త్ విషయం చూసినట్లయితే , ఆంధ్ర ప్రాంతంలో వైద్యుల సంఖ్య, బెడ్స్ సంఖ్య చూసినట్లయితే, ఈనాడు తెలంగాణా ప్రాంతంలో వున్న వారందరికీ రోమాలు నిక్కబొడిసే పరిస్థితి వుంది. ఆంధ్రలో 12,440 బెడ్స్ వున్నాయి. రాయలసీమలో 5,299బెడ్స్ వున్నాయి. తెలంగాణాలో 8,205 బెడ్స్ మాత్రమే వున్నాయి. ఆంధ్ర. రాయలసీమలలో 17,600 బెడ్స్ వుంటే, 8,000 మాత్రమే ఇక్కడ వున్నాయి. నగం కూడా లేవు. ఇది ఎంత అన్యాయం? తెలంగాణా ప్రాంతంలో రొగాలు రావడం లేదు అని అడుగుతన్నాను ఇక్కడ పేదవారు లేరా, హరిజనులు, గిరిజనులు లెరా అని అడుగుతున్నాను హరిజనులు, గిరిజనులు విషయానికి వస్తే తెలంగాణా ప్రాంతానికి లెక్కలు చూసినట్లయితే, రాష్ట్రంలో వున్న ఎస్.సి.లలో 63 శాతం మంది ఇక్కడే వున్నారు. ఎస్.టి.లలో 53శాతం మంది ఇక్కడ వున్నారు హరిజనులు మా దగ్గర ఎక్కువ మంది వున్నారు ట్రబుల్స్ మా దగ్గర ఎక్కవ మంది వున్నారు హరిజనులకు కాని, ట్రైబుల్స్‌కు కాని మీరు చేసిన కార్యక్రమం ఒక్కటి చెప్పమని అడుగుతున్నాను. మాకు చేసిన అన్యాయం మీ ముందుచుతున్నాము మాకు న్యాయం చేయమని కోరుతున్నాను. చాలా సంతోషకరమైన విషయం. ముఖ్యమంత్రిగారు వచ్చారు. వారు స్పందించి వచ్చారు. తప్పకుండా చర్య తీసుకుంటారని నేను ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. మెడికల్ అండ్ హెల్త్ విషయంలో పడకల గురించి చెప్పాను. మాకు ఇక్కడ మనుషులకే కాదు పశువులకు కూడా అన్యాయం జరుగుతున్నది ఒకసారి వెటర్నరీ విషయంలో ఆలోచిస్తే, ఆంధ్రలో 1,11,25,551 పశువులు వుంటే, రాయలసీమలో 66.02.103 పశువులు వుంటే. తెలంగాణాలో

1,51,59 791 పశువులు వున్నాయి. ఇక్కడ ఎన్ని ఆసుపత్రులున్నాయో ఒకసారి ఆలోచించండి. ఆంధ్రలో 120, రాయలసీమలో 50, తెలంగాణాలో 90 మాత్రమే వున్నాయి. తెలంగాణా పశువులు ఏమి అన్యాయం చేశామని అడుగుతున్నాను.

(నవ్వులు)

ఛైయిర్ పర్సన్ :- మీరు త్వరగా ముగించండి.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- మేడమ్, మాకు ఇక్కడ కూడా అన్యాయం చేస్తే ఎట్లా? మీరు మా గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తే, 3 కోట్ల తెలంగాణా ప్రజలుగొంతునొక్కినట్లు అవుతుంది. మా గొంతు నొక్కే ప్రయత్నం చేయకండి మేము ముందే స్పీకరుగారి అనుమతిని కోరాము. మేము 40 మంది పంటే. 40 గంటలు మాట్లాడమని అదే ఛెయిర్ నుండి వారు పర్మిషన్ ఇచ్చారు. ఇరిగేషన్ విషయం ఆలోచించినపుడు తెలంగాణా వారికి పంచబడిన హక్కులు గోదావరిలో 709.08 టి.ఎం.సిలు. ఇది ఎవరో ఇచ్చినవి కాదు. గోదావరి, కృష్ణా, ట్రిబ్యునల్స్ వారు ఇచ్చిన మా హక్కులు. కృష్ణా వాటర్స్‌లో 266 83 టి.ఎం.సి.లు సర్‌ప్లస్ వాటర్ 165 టి.ఎం.సిల.లు. చిన్న నదులకు 7.09 టి.ఎం.సిలు, అంటే తెలంగాణా వారికి 1153.55 టి.ఎం.సిల నీటికి హక్కువుంది. ఈ రోజు వరకూ కృష్ణా , గోదావరి, మిగిలిన నదులు ఏమి పారుతున్నాయో ఒకసారి ఆలోచిద్దాము.

2.30 మ॥ నీటి ఉపయోగం గురించి చెబుతాను రాయలసీమ 355 టి.యం.సి నీటిని, తెలంగాణా ప్రాంతం 725 టి.యం.సిని మత్రమే వినియోగించుకుంటున్నారు. తెలంగాణా ప్రాంతానికి 44 శాతం ఇవ్వవలసి ఉంటే ఈనాడు 26 శాతం ఇస్తున్నారు రాయలసీమకు 18 శాతం ఇవ్వవలసి వుంటే 12శాతం మాత్రమే ఇస్తున్నారు కాని ఆంధ్రప్రాంతంలో 32 శాతం హక్కు ఉంటే 60 శాతం ఈ రోజు వారు వినియోగిస్తున్నారు ఎక్స్‌పెండిచర్ చూసినట్లయితే, నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఈ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో చూసినట్లయితే రు. 19.693.5 కోట్లు ఆంధ్రప్రాంతానికి, రాయలసీమకు రు 2.206 కోట్లు, తెలంగాణాకు రు. 4,005 కోట్లు, ఖర్చు చేశారు. మాకు రావలసినది 44 28 శాతం అయితే 15శాతం మాత్రమే ఈరోజు ప్రాజెక్టులకు సంబంధించి ఖర్చు పెట్టారు. రాయలసీమకి 23.6 శాతం రావలసి ఉంటే వార్కి చాలా తక్కువ అంటే 8.53 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. ఆంధ్ర ప్రాంతం వారికి 32.4 శాతం ఖర్చు పెట్టవలసి ఉంటే 76 శాతం ఖర్చు పెట్టారు. వెనకబడిన ప్రాంతాలైన రాయలసీమ, తెలంగాణా, ఉత్తరాంధ్రకి ఖర్చుపెట్టాలని అడుగుతూన్నను. వివక్షత ఎందుకని అడుగుతున్నాను. కాలువలు మరమత్తుకి సబంధించి ప్రతిసంవత్సరం ఎంత ఖర్చు పెడుతున్నామో చూసినట్లయితే, రాయలసీమలో రు. 38.97 కోట్లు, తెలంగానాలో రు 75 లక్షలు మాత్రమే. మాకు రావలసిన కోటాలో 15 శాతం మాత్రమే ఈరోజు ఇస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంలో వారకి 32 శాతం ఇవ్వాలని 76 శాతం ఇస్తున్నారు ఇది ఎంత అన్యాయయమో ఆలోచించాలి. ఈరోజు ఈ తెలంగాణా ప్రాంతంలో బావుల విషయం చూసినట్లయితే, అక్కడంతా మెట్ట ప్రాంతం. ఇక్కడ రైతులు బడుగు, హరిజన, గిరిజన, సన్న చిన్న కారు రైతులు. వారు తమ పెట్టుబడితో బావులు త్రవ్వుకుని ఏ విధంగా చేసుకుంటున్నారో ఆలోచించాలి. ఆంధ్ర ప్రాంతంలో 3,72.277 బావులకుగాను రు. 744,45 కోట్లయితే, రాయలసీమలో

3,38,559 బావులకు రు. 677.7 కోట్లు అయ్యింది. తెలంగాణాలో 7.00.451 బావులకు రు. 1,490 కోట్లు అయ్యింది. ఇక్కడ మాత్రం బీదవారు ఖర్చు పెట్టుకున్నారు. ఇందులో ప్రభుత్వం ఒక్క నయాపైసా ఇవ్వలేదు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది కష్టపడి సంపాదించుకున్న డబ్బుతో చేసుకున్నారు. ఎలక్ట్రిఫికేషన్ మోటార్స్ విషయంలో చూసినట్లయితే, ఆంధ్రప్రాంతంలో రు. 553.4 కోట్లు ఖర్చు పెడితే, రాయలసీమలో రు. 570 కోట్లు. తెలంగాణాలో 1,692, 64 కోట్లు ఖర్చు పెట్టారు. ఇక్కడ ప్రభుత్వ సొమ్ము ఏమీ ఇవ్వలేదు. దాదాపు రు. 3,000 కోట్లు బీదవారిదే. ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. గోదావరి, కృష్ణా జలాలను ప్రభుత్వం సరిగ్గా వినియోగించుకోలేదు. మాకు పోచంపాడు ప్రాజెక్ట్ వస్తే తెలంగాణాలో 7 జిల్లాలో సస్యశ్యామలం అవుతాయిని కలలు కన్నాము. ఈ ప్రాజెక్ట్ కట్టినప్పుడు 19.95లక్షల ఎకరాల్లో ఆ నీరు పారుతుందని అంచనా వేసారు. 1 లక్షా 25 కిలోవాట్స్ పవర్ జనరేషన్ అవుతుందని అంచనా వేశారు. అయితే దానిని కుదించారు. ఆ ప్రాజెక్ట్ నిజంగా కట్టినట్లయితే అదిలాబాద్, నిజమాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఈ జిల్లాలు సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉండేది. 1957లో ప్రాజెక్ట్ రివైజ్ చేశారు దాని తరువాత సైట్ షిఫ్ట్ చేశారు. కిష్టాపురం నుంచి పోచంపాడుకి షిఫ్ట్ చేశారు. అక్కడా మాకు అన్యాయం జరిగింది. కొన్ని లక్షల ఎకరాలు ఈనాడు సాగులోకి రాలేదు. ఈ ప్రాజెక్ట్‌కి 1958లో మళ్ళీ రివైజ్ చేశారు తరువాత 1963 జూలైలో దానిని తీసుకున్నారు దాదాపు 33 సంవ్సరాల తరువాత ఈ ప్రాజెక్ట్‌ని ప్రారంభించిన తరువాత ఎక్స్‌పెండిచర్ చూస్తే, అంటే మార్చి 96వరకు రు. 978 35 కోట్లు. ఇతర ప్రాజెక్టులతో అంటే తెలుగు గంగతో పోల్చి చూసినట్లయితే 13 సంవత్సరాల్లో 1,075 కోట్లు ఖర్చు పెట్టారు. అంటే 33 సం॥రలకు రు. 978 కోట్లు పోచంపాడుకు ఖర్చు అయితే. 13 సంవత్సరాలకు తెలుగు గంగకు 1 కోటి 75 లక్షలని చెబుతున్నాను. ఇది ఎంత అన్యాయమో ఆలోచించాలి

(అంతరాయం)

నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు ఏమి చేసావని సోదరులు అడుగుతున్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు, మంత్రుల సమావేశంలో మాట్లాడినది చెప్పవలసిన అవసరం లేదు. ఆ రోజు నాతో పని చేసిన సహచర మంత్రులను అడిగితెలుసుకోమనండి. ప్రమాణస్వీకారం చేసాము. బయట పెట్టకూడదు. ఒక ప్రత్యేకమైన సమావేశంలో తెలంగాణా గురించి మాట్లాడానా లేదా తెలుసుకోమనండి. తెలుగుదేశం పార్టీనా, కాంగ్రెస్ పార్టీనా అని కాదు. మాకు జరుగుతున్న అన్యాయం చెబుతూన్నము తప్ప నేను మంత్రిగా ఉన్నప్పుడు ఏమి చేసాను అనేది నాకు తెలుసు. వీరికేమి తెలుసు.

(అంతరాయం)

ప్రపంచబ్యాంక్ ఈ 7వ ప్లాన్‌లో పోచంపాడు ప్రాజెక్ట్ రు. 300 కేటయిస్తే రు. 200 కోట్లు ఖర్చు పెట్టారు. అయితే తెలుగుగంగకి రు. 115 కోట్లు మాత్రమే కేటాయిస్తే ఇక్కడనుండి ఇడైవర్ట్ చేసి అక్కడ రు. 100 కోట్లు ఖర్చు పెట్టారు ఇది ఏమి న్యాయమని అడుగుతున్నాను

2.40 ఇది న్యాయమా? అని అడుగుతున్నాను. 7వ ప్లాన్‌లో వరల్డ్ బ్యాంకు పోచంపాడు
మ॥ ప్రాజెక్టుకి ఇచ్చి వంద కోట్ల రూపాయలను డైవర్ట్ చేశారు. ఇది అన్యాయం కాదా? న్యాయం కోసం మేము చేసే పోరాటము తప్పా? అని అడుగుతున్నాను. రాయలసీమ నుంచి

వచ్చిన ముఖ్యమంత్రులు రాయలసీమ యొక్క బాగోగులే చూశారు. కే సి కెనాల్ ఆధునీకరణ క్రింద 7వందల కోట్లు ఎంతో తెచ్చుకొన్నారే తప్పప తెలంగాణాకు ఏమైనా చేశారా? అని అడుగుతున్నాను. నేను కాంగ్రెస్ బొమ్మ పెట్టుకొని గెలవలేదు. తెలుగుదేశం బొమ్మపైన గెలలేదు. నేను చేసి అభివృద్ధి కార్యక్రమాలను గమనించేనన్ను గెలిపించారు. నా తెలంగాణా ప్రజలకు న్యాయం చేయడానికి ధైర్యంగా మీ ముందు ఉన్నానే తప్ప ఒకరికి డబ్బా కొట్టాల్సిన అవసరం నాకు లేదని తెలియజేస్తున్నాను

ఛెయిర్ పర్సన్ :- మీరు 45.నిలకు పైగా మాట్లాడారు కూర్చోండి ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాల్సి వుంది.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- ముఖ్యమంత్రి గార్కి శ్రీ రాంసాగర్ రెండవదశ గురించి, పోచంపాడు ప్రాజెక్టు గురించి బాగా తెలుసు. మార్చ్ 6వ తేది, 1996న నా నియోజక వర్గంలో పౌండేషన్ స్టోన్ వేయడానికి వచ్చారు. నేను ఆనాడు పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఈ స్టంట్ అన్నాను. మా పార్టమెంట్ సభ్యుడు కామ్రెడ్ బి.ఎన్. రెడ్డిగారు కూడా ఉన్నారు. అనంతరం ఆయన పౌండేషన్ స్టోన్ వేశారు. నిధులు కెటాయించకుండా పౌండేషన్ స్టోన్ వేస్తే ఎలా అని ప్రశ్నించగా ఆయన శ్రమదానం చేసి చేయమన్నారు తెలంగాణా ప్రాంతములో మూడు పూటల రెక్కాడితే గాని రెండుపూటల డొక్క అడదు. మా ప్రాంతములో శ్రమదానం చేసి 950 కోట్ల రూపాయల ప్రాజక్టుని ఏ విధంగా నిర్మించగల్గుతామో ఆలోచించమన్నాను బి.ఎన్.రెడ్డిగారు అనేక మార్లు ముఖ్యమంత్రి గార్కి లేఖలు వ్రాయడం జరిగింది దానిపైన కూడా స్పందించలేదు. నిధులు కేటాయించారా? అంటే లేదు ఆరు మార్చి 1997కి పూర్తి అవుతుందన్నారు ఒక్క పైసా కూడాఖర్చు చేయలేదు. ముఖ్యమంత్రి గారు పౌండేషన్ వేసిన చుట్టూ అక్కడ ఉన్న రైతుకి ల్యాండ్ అక్విజేషన్ పైసలు కూడా ఇవ్వలేదు, అతను ఆ పౌండేషన్ చుట్టూ ఉన్న భూమిని దున్నుకొని పైరు వేసుకొన్నారు. ఈ పునాది రాళ్లు వేయడం ఎందుకు? పునాది రాయి వేసిన ఈ ప్రభుత్వానికి నిర్మించాల్సిన బాధ్యత లేదా? ముఖ్య మంత్రి వేసిన పునాది రాయికి విలువ ఇదేనా. దయచేసి ఈ బడ్జటులో పోచంపాడు ప్రాజక్టు రెండవ దశకి ఒక బైం బౌన్డ్ ప్రోగ్రాం పెట్టుకొని కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను 33 సంవత్సరాల ప్రాజెక్టు ఇప్పటి వరకు అయినది. ఇంకెన్ని సంవ్సరాలౌతుంది అని అడుగుతున్నాను. మన తరం వారు చూస్తారా? 25 కోట్లు రూపాయలు కేటాయించి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టకపోతే ప్రజలు ఏ విధంగా క్షమిస్తారు వచ్చే తరం వారు ఏ విధంగా బాగు పడతారు 1964 వ సంవత్సరంలో ప్రపంచ ఆరోగ్య సంస్థవారు ఒక రిపోర్ట్ ఇచ్చారు రెండు వేల సంవత్సరం నాటికి జనగాం సిద్ధిపేట, రామన్నపేట, సూర్యాపేట. తురగతుర్తి ప్రాంతాలలో నీటి సౌకర్యం కల్పించకపోతే అక్కడ ఉన్న భూములన్నీ ఎడారులుగా మారుతాయి అన్నారు. 33 సంవత్సరాల నుంచి ఏ ప్రభుత్వము, ఏ ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టులను పట్టించుకోలేదు నిర్లక్ష్యం చేయడానికి కారణమేమని అడుగుతున్నాను ఇది అన్యాయం కాదా? మాకు న్యాయం చేయడం కోసం ఒక బైం బౌన్డ్ ప్రోగ్రాం పెట్టుకోవాలని కోరుతున్నాను. నాగార్జునసాగర్ విషయం నాకంటె పెద్దలు రాఘవరెడ్డి గార్కి ఎక్కువగా తెలును. ఆ రోజుల్లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు, నందికొండ ప్రాజెక్టు కావాలని అడిగాము. అ ది అయినట్లయితే మా తెలంగాణా ప్రాంతం ఎగువ భాగం సస్యశ్యామలమైయ్యేది దీనిని కుదించారు.

ఛెయిర్ పర్సన్ :- మీరు కూర్చోండి

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి - అధ్యక్షా, మాకు త్రాగునీరు కావాలి. సాగునీరు కావాలి. మా నల్గొండ జిల్లాలో మన రాఘవరెడ్డిగార్నే ఉదాహరణగా తీసుకొంటే ఆయన నడవలేకపోతున్నారంటే కారణం నీటిలో ఫ్లోరిన్ కంటెట్స్ ఎక్కువగా ఉండడమే. మా ఎగువ ప్రాంతానికి నీరు కావాలంటే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కావాలి ఇది వస్తేనే నల్గొండ జిల్లాలో ఫ్లోరిన్ నీరు పోయి మంచినీరు వస్తుంది. కాబట్టి వెంటనే మీరు చర్యలు తీసుకోవాలి. నాగార్జున సాగర్ విషయంలో నందికొండ ప్రాజక్టుగా 1954 లో మొదలు పెట్టడం జరిగింది కాని ఆరోజుల్లో ఏమైందంటే పూర్వపు హైదరాబాద్ స్టేట్‌లో 6 57 లక్షల ఎకరాలు నీరు పారి ఉండేది ఆంధ్రా ప్రాంతము వారికి 2.5 లక్షల ఎకరాలు, నాగార్జున సాగర్ క్రింద పదిలక్షల ఎకరాలు ఉండేది. మా తెలంగాణా ప్రాంతములో 3 లక్షల 19 వేల 645 ఎకరాలకు మాత్రమే నీరు పారుతోంది. కానీ ఆంధ్రా ప్రాంతములో 6 లక్షల 80 వేల 355 ఎకరాలకు నీరు పారుతోంది ఎంత అన్యాయమో ఒకసారి మీరు ఆలోచించాలి 1985 లో ఈ లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ద్వారా మూడు లక్షల ఎకరాలకు నీరు పారాలని ఆల్‌పార్టీ రిజల్యూషన్ ఒకటి ఉంది కానీ ఈరోజు అదిలేదు. 1981 లో ఈ ప్రాజక్టులోబాటు ఎస్.ఆర్.బి ఎల్ తెలుగు గంగ ప్రారంభించడం జరిగింది. ఎస్.ఆర్.బి.ఎల్.కి ఎంతఖర్చు చేశారో ఒకసారి ఆలోచించండి గత సంవత్సరం మార్చి వరకు 76 05 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది ఎస్ ఆర్.బి.ఎ.కి 539 60 కోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరిగింది తెలుగుగంగకు వెయ్యి 75 కొట్ల రూపాయలు ఖర్చుచేశారు. అంటే దాదాపు 17 వందల కొట్ల రూపాయలు ఖర్చుపెడితే తెలంగాణా వారికి కేవలం 76 కొట్ల రూపాయలు మాత్రమే ఎస్ ఎర్ బి సి కి ఖర్చుపెట్టారు మా ప్రాజక్టులను కాలువలు త్రవ్వుతారు కానీ, తూములు పెట్టరు పాచంపాడు ప్రాజెక్టు చూస్తే కాలువ ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి దానిని పాడిగించేందుకు చిత్తశుద్ది లేదు. కాలువ పాడిగస్తే మూడు లక్షల ఎకరాలకు నీరు పారుతుంది ప్రాజెక్టులో కాలువలు ఉన్నాయి కానీ తూములు పెట్టలేదు. అంత అన్యాయం, వివక్ష చూపుతున్నారు నిజాం సాగర్ ప్రాజక్టులో కొన్ని పూడికలు ఉన్నాయి. వాటి విషయమై చర్యలు తీసుకొనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు మా ప్రాజక్టుల విషయంలో ఈ విధంగా ఉంటే ప్రకాశం బ్యారేజీకి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పులిచింతల కట్టబోతున్నారు. మా నల్గొండ ప్రాంతములో కృష్ణానది ఒడ్డున ఉన్న 70 వేల ఎకరాల పొలాలు మునిగిపోతున్నాయి. ఆరోజు ఉన్న ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు గారు దీని విషయమై పొన్డేషన్ వేయడానికి వస్తే మేము అబిటేట్ చేయడం జరిగింది ఆ ప్రాంతములో కట్టవద్దని చెప్పాము. మా భూములు మునిగిపోతాయని చెప్పాము అప్పుడు పోలీస్ బలగంతో వచ్చి పొన్డేషన్ స్టోన్ వేశారు. అయిదు సంవత్సరాలు ఆ రాయికి పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చారే తప్ప ఏమీ చేయలేదు. మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చి చేయబోతున్నామని అంటున్నారు మా తెలంగాణా ప్రాంతములో ప్రాజక్టులు కట్టనీయకపోతే, ఇవి పూర్తి కాకముండే దానిని మొదలు పెడితె మేము దానిని ప్రతిఘటిస్తాము. దీనిని కట్టనీయమని తెలియచేస్తున్నాను జూరాల ప్రాజక్టు విషయం ఆలోచించినప్పుడు ఈరోజు కృష్ణా వాటర్ ట్రైబ్యునల్ ఎంత అలాట్ చేసింది ఈ రోజు ఎందుకు చేయలేదని అడుగుతున్నాను 1986 కంప్లీట్ చేయాల్సిన ప్రాజక్టు ఇంతవరకు చేయలేదు ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని అడుగుతున్నాను భీమా ప్రాజక్టు.

(అంతరాయం)

2.50 ప్ర॥మ॥ రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ 85 వేల ఎకరాలు అనుకొంటే ఈ రోజు 50 వేల ఎకరాలే పారుతుంది. ఇచ్చంపల్లి ప్రాజక్టు వస్తే 30 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని అనుకొన్నాము కాని ఆ ప్రాజెక్టు పోయింది. మాహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 9 లిప్ట ఇరిగేషన్ స్కీమ్ ఉంటే 1989-90, 1990-91 ఇరిగేషన్ డిమాండులో 4 చూపెట్టినారు. ఈరోజు రెండు మాత్రమే తీసుకొంటున్నారు. నెట్టంపాడు, కల్వకుర్తి , ఇన్‌వెస్టుగేషన్ స్టేజీలో ఉన్నాయి. ఏమి అంటే పవర్ షార్టేజి అంటున్నారు మా ప్రాంతంలో లిప్ట ఇరిగేషన్ ప్రాజెక్టులు కావాలంటే పవర్ షార్టేజ్ ఉంటుందా ? వెలుగొండ ప్రాజెక్టుకు అమోగావాట్లు విద్యుత్ కావాలి . అక్కడ మాత్రం పవర్ షార్టేజి లేదా అని అడుగుతున్నాను. ఉన్నప్రాజెక్టులకు కట్టుకోవలసిన ప్రాజెక్టులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదే కనీసం కనికరం కూడా చూపించడం లేదే ? మోడరనైజేషన్ ఆఫ్ కెనాల్సు అని డ్రైనేజ్ సిస్టం బాగు చేసుకోవాలని ప్రపంచ బ్యాంకు నుంచి 700 కొట్లు రూపాయలు తీసుకొచ్చి బాగు చేసుకొన్నారే, మేము ఏమీ అడగలేదే కె.సి.కెనాల్ ఆధునికీకరణ గురించి వెయ్యి కొట్ల రూపాయలు తెచ్చుకొన్నారు మేము అడ్డు పడ్డామా ? డా. మర్రి చెన్నారెడ్డి గారు ప్రపంచ బ్యాంకు నుంచి నిధులు తీసుకొచ్చారు. ఆ ఘనత కూడా తెలంగాణా నాయకులకు దక్కింది. సహృదయంతో పెద్ద మనస్సుతో ఈ కార్యక్రమం చేపట్టారు తెలంగాణా వాసులకు ఎన్నడూ సంకుచిత భావంలేదు తెలంగాణా నాయకులకు ఎన్నడూ సంకుచిత భావం లేదు. పెద్ద భావం ఉందని చెబుతున్నాను మాకు చిన్ని చూపు భావం ఉన్నట్లయితే డా. చెన్నారెడ్డి గారు నిదులు తీసుకొచ్చేవారే కాదు. రాయలసీమ ముఖ్యమంత్రి కె.సి.కెనాల్ ఆధునీకీకరణ చేశారు. రాయలసీమకే ముఖ్యమంత్రా తెలంగాణా ప్రాంతానికి ముఖ్యమంత్రి కాదా అని నేను అడుగుతున్నాను. శ్రీ పి.వి. నరసింహారావు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు శ్రీరామ్‌సాగర్ ఫ్లడ్‌ప్లో కెనాల్‌కు పునాది రాయి వేశారు. నామ మాత్రపు నిధులుకెటాయిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయం ఏమైనది అని నేను అడుగుతున్నాను. మా ప్రాంతంలో ఆన్ గోయింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయం ఏమైనది అని నేనుఅడుగుతున్నాను. మా ప్రాంతంలో ఆన్ గోయింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. 37 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఉన్నాయి ఒకసారి చదువుతాను. ఖమ్మం జిల్లాలో మెండికుంట ప్రాజెక్టు, కృష్ణపురం చెరుకుపల్లి, దిగువ సీలేరు ఇరిగేషన్ స్కీమ్సు నెల్‌కోట్ట మున్నేరువాగు, కొలికట్టా, మారేడు ఆనకట్ట పాలెంవాగు, కాటేరునాడీ రిజర్వాయర్ కిన్నెర సాని డ్యామ్ , మర్రేరు రిజర్వాయర్ సాకలేరు రిజర్వాయరు, అదిలాబాదు జిల్లాలో సుద్దవాగు, పెద్దవాగు అర్ధ పెద్దవాగు చలమలవాగు, చిక్కిలివాగు, పెదవాగుకాలువ, మందమర్రి ప్రాజెక్టు, పెదవాగు బరకాగూడెం బజర్ హట్‌నూర్ సిరికొండ ప్రాజెక్టు పాలవాగు ప్రాజెక్టు, ఎర్రవాగు ప్రాజెక్టు, గొల్లవాగు ప్రాజెక్టు రెల్లవాగు ప్రాజెక్టు, అలుగువాగు, కాయిపేరు వాగు ప్రాజెక్టు, గంధం చెక్కల వాగు. పెదవాగు బొసిపల్లి, పెదవాగు అరిగి, కుంతల ఇరిగేషన్ ప్రాజక్టు, నిజామాబాదు జిల్లాలో కప్పల వాగు మంజీరానది పాయి ఆనకట్టకుమ్మలనేల. నల్లవాగు ప్రాజెక్టు రిజర్వాయర్. లెండీ ప్రాజెక్టు కరీంనగర్ జిల్లాలో ఎల్లం పల్లిలో లెవెల్ బ్యారేజి పెద్దపల్లి. కాకతీయ కెనాల్ లిప్ట ఇరిగేషన్ స్కీమ్సు ఉన్నాయి. దాదాపు 5.91.176

ఎకరాలు సాగు అవుతుంది. తెలంగాణా ప్రాంతంలో నీరు, వనరులు, బొగ్గు, అడవి, ఇనుపరాయి,లైమ్‌స్టోన్, ఇవి అన్నీ ఉన్నాయి. మాకు ఏమి తక్కువ ? పాలక పక్షం చిన్న చూపు తప్ప మాకు ఏమీ తక్కువ లేదు. టైము బౌండు ప్రోగ్రాము పెట్టి 3,5,10. సంవత్సరాలు పెట్టుకొని ప్రాజెక్టులు పూర్తి చేసి మాకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. నేషనల్ హైవేలో 7.9 మహబూబ్‌నగర్ నల్గొండ, రంగారెడ్డి, మెదక్ ఎక్కడ చూసినా పరిశ్రమలే పరిశ్రమలు. పారిశ్రామిక వేత్తలు వందల రూపాయలలో భూములు కొని ఈ రోజు లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. మా ప్రాంతంలో ముడిసరుకు లేదు. మౌలిక సౌకర్యాలు లేవు. కేంద్ర సబ్సిడీ కొరకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కొరకు పరిశ్రమలు పెట్టుకొన్నారు. నిరుద్యోగులైన యువకులకు ఉద్యోగాలు ఇవ్వండీ అంటే ఇవ్వడం లేదు. విజయవాడ రహదారిలో చౌటుప్పల్ ప్రాంతంలో కెమికల్ ఫ్యాక్టరీస్ ఉన్నాయి 30 కిలో మీటర్ల రేడియస్‌లో భరించరానటువంటి విషవాయులు ఉన్నాయి. జగ్గయ్యపేట ప్రాంతంలో వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం. దుమ్ము దూళితో ఉన్నది. అరుహలైన వారికి ఉద్యోగాలు ఇవ్వమని అడగడం తప్పా అండీ, న్యాయం చేయమని అడుగుతున్నాము. తెలంగాణా వారికి జోనల్ సిస్టంలో ఎందుకు అన్యాయం జరుగుతోంది ? ప్రమోషన్స్‌లో అన్యాయం జరిగితే మేము సుప్రీం కోర్టుకు పాయి తీసుకోవాలని ఉన్నది? ఇదివరలో ప్రత్యేకంగా 1969, 1973 లో ఉద్యమాలు వచ్చాయి తెలంగాణా ఉద్యమంలో 374 మంది విద్యార్థులు, యువకుల చనిపాయి బారత దేశంలోనే పెరుగాంచిన ఉద్యమం అయినా కూడా సమైక్య రాష్ట్రంలో ఉండాలన్న ఆలోచనతోటే మేము ఉన్నాము అదే విధంగా కొనసాగితే ఎవరు అడ్డుపడ్డా అడ్డు వచ్చినా కూడా ప్రత్యేక రాష్ట్రాన్ని సాదించుకొని తీరుతాము. సాధించుకొనేందుకు అన్నల సహకారం కూడా తీసుకొని సాధిస్తామని సగర్వంగా మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

నా ఇష్టం నాకు అవకాశం ఇచ్చారు మా ప్రాంతం కొరకు పోరాడదామని అన్నలను పిలిపిస్తున్నాము తప్ప ఏమీ లేదు. న్యాయం కొరకు పోరాడుతున్నాము. అన్నల సహకారం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము మేము ప్రత్యేకా రాష్ట్రాన్ని తీసుకొంటాము తెలగాణా ప్రత్యేక రాష్ట్రం కావాలని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాము ఆగష్టు 15 లేదీ. 1996 ప్రధాన మంత్రిగారు రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తామని చెప్పారు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను జై తెలంగాణా

(అంతరాయం)

3.00

మ. **శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :** - అధ్యక్షా, నిన్న సుదేష్ రెడ్డి గారు మాట్లాడినప్పుడు చాలా మంచి కథ ఒకటి చెప్పారు. చాలా సంతోషం అనిపించింది వాస్తవం చెప్పాడని అనిపించింది. ఆ మామిడి చెట్టు, ముసలావిడ కథ చాలా కరెక్ట్‌గా చెప్పాడు ఐ ఎప్రిషియేట్ హిమ్. ఎందుకంటే చిరాయువుగా వుంటుంది కాంగ్రెస్ పార్టీ మనకు తెలుసు చిరాయువు ఎవరో, 'పాపి చిరాయువు' ఈ దేశంలో ఎన్నో పాపాలుచేసే అజ్ఞానాన్ని. పేదరికాన్ని

అవిద్యను, అధిక జనాభాను, అవినీతిని పెంచి పోషించారు ఇంతకు మించిన పాపాలు ఏ రాజకీయ పార్టీ చేయలేదు. ఇన్ని పాపాలు చేసిన పార్టీనే చిరాయువుగా తప్పకుండా ఉంటుందనే నేను అనుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, గవర్నమెంట్ చీఫ్ విప్‌గారు శాసనసభలో హుందాతనంగా వెళ్లవలసిన వ్యక్తి, యువకుడు, మొదటిసారిగా శాసనసభకు రావడం జరిగింది. ఏది మాట్లాడినా సమంజసంగా సబ్జక్ట్ తెలుసుకొని మాట్లాడేవారు. ఇంకా హుందాతనంగా మెలగాలని అనుకొంటున్నాను ఆయనమాటలకు భయపడి గుమ్మడి కాయ దొంగ ఎవరంటే చేతులు తడుముకోవలసిన పరిస్థితి మాకు లేదు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న చరిత్రకు చాలా చిన్నవాడు ఆయనను చూసి మాకు రియాక్ట్ అవ్వవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- దామోదర రెడ్డి గారు మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రత్యేక తెలంగాణా సాధిస్తామని అంటున్నారు. ఇది ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉన్న చట్టసభ. ప్రజాస్వామ్యం మీద నమ్మకంతో దయచేసి 'అందరి సహకారంతో మేము ఉద్యమం సాధిస్తాము' అన్న మాటలు విత్‌డ్రా చేసుకుంటే బాగుటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- నేను అవసరమైతే ఇక్కడ కూర్చున్న అన్నలందరి సహకారం తీసుకుంటామని చెప్పాను. నాకు చాలామంది అన్నలు ఉన్నారు అధ్యక్షా.

శ్రీ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి :- ప్రత్యేకించి నేను పెద్దలు బాపిరాజు గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నెను సబ్జక్ట్ డివియేట్ కాలేదు అధ్యక్షా పాపుల సమస్య పరిష్కారం అయ్యేవరకు ఈ చిరాయువులు ఉంటారని నా నమ్మకం వెనుకబడిన ప్రాంతాల గురించి మాట్లాడినవారు నాకంటే చాలా అనుభవంతొ చెప్పారు వెనుక బడిన ప్రాంతాల విషయంలో గతాన్ని ఆలోచించుకుని వర్తమానాన్ని గురించి చర్చించుకుని భవిష్యత్ ప్రణాళికలు వేసుకోవాలి. గతాన్ని చూస్తే బాధ కలగవచ్చు, ఈ ప్రాంతం వెనుకబడిపోవటానికి కారణం, చాలామంది వర్షపాతం అని , ప్రకృతి వైపరీత్యమని అంటున్నారు. నా నమ్మకం ఏమంటే చాలాకాలంగా పాలించిన పాలకులే దీనికి కారణం. ఈ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తి దేశానికి ప్రధాని అయితే హైదరాబాద్ నగరంలో తెలుగుబిడ్డకు స్వాగతం అని పోస్టర్లు వేసి ప్రధానిని కీర్తిస్తే ఆయన 5 సంవత్సరములు అధికారంలో ఉండి ఈ ప్రాంతంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారు ? ఎన్ని ఎకరాలకు నీరు ఇప్పించారు ? ఎన్ని కాలువలు వచ్చినవి? భారీ ఎత్తున ఊరేగింపులు, సన్మానాలు ప్రసంగాలు వాగ్దానాలు జరిగాయి. తప్ప ప్రజానీకం కు ఒరగపెట్టింది ఏమీలేదు. ఒరగ పెట్టకపోగా అదే రాజకీయ పార్టీ ఈరోజు మాట్లాడటం చాలా శోచనీయం ఈ తెలంగాణా ప్రాంతం అదేవిధంగా అనంతపురం మరియు విజయనగరంలు చాలా వెనుకబడిన ప్రాంతాలనటం నిర్వివాదాంశం. వెనుకబడిన తనానికి కారణం ఉంది. స్వాతంత్ర్యం తరువాత చిన్న చిన్న ఇంటరప్షన్ తప్పించితే దరిదాపు 50 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని పరిపాలించింది, దీనికి వారే బాధ్యత వహించ వలసి ఉంటుంది.

ఈ శాసనసభలో ఆగస్ట్ 26 1988వ తేదీన ఒక చర్చ జరిగింది. ఆనాటి చర్చలో ముఖ్యమంత్రిగా రామారావుగారు ఉన్నప్పుడు 29 మంది ఉపన్యాసం చెప్పారు. అదేవిధంగా మరొకసారి సెప్టెంబర్ 8, 1992 నాడు మరొక చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న వ్యక్తులు చేసిన ప్రసంగం చూసినట్లయితే చాలా ఆశ్చర్యం కలుగుతుంది. ప్రత్యేకించి 1988లో చర్చ జరిగినపుడు డి.కె సమరసింహారెడ్డి చర్చలో ప్రారంభోత్సవం చేశారు. ఆయన ప్రసంగం ఆయన ఇప్పుడు మరచిపోయి ఉంటాడు. ప్రసంగంలో చాలా అంశాలు చెప్పారు. విద్య, వైద్యం ఇరిగేషన్ ఎన్ని బెడ్స్ ఉన్నాయి ఎన్ని రోడ్లు ఉన్నాయి. ఎన్ని రాళ్ళు ఉన్నాయి. ఎన్ని చెట్లు ఉన్నాయి అని పరిశీలించి పరిశోధించి చెప్పారు. 5 సంవత్సరములు ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తనే ముఖ్యమంత్రినన్న రీతిలో ప్రతి ముఖ్యమంత్రి పాయ్యి ఇంట్లో నుండి బయటకు రాజకీయాలు నడిపిన వ్యక్తిగా పేరొందిన వ్యక్తి 5 సంవత్సరములు నిదుర పోయి తన స్వంత జిల్లాకు ఏమీ చేసుకోలేని రీతిలో ఉన్నందువల్ల మహబూబ్‌నగర్ వాసులు దీనంగా కన్నీళ్ళతో యువనాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అయినా మా ప్రాంతానికి నీళ్ళు వస్తాయా మాకన్నీరు తుడుస్తారా అని ఎదురు చూస్తున్నారు. అది వ్యక్తి తన నియోజక వర్గంలో గెలుపుకోసం ఇప్పటినుండే పాదయాత్ర చేస్తున్నారు. ఆనాడు శాసనసభలో దాదాపు రెండు గంటల పాటు చేసిన ప్రసంగం ఏమి ఆశించి చేశారు ? ప్రజానీకంకు ఏమి చేశారు? సోషల్ కల్చరల్, ఎకనమిక్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితేగాని వారికి న్యాయం జరగదు అని ప్రసంగం ప్రారంభించి చివరికి వచ్చే నరికి రామారావుగారిని నిందించటం లేదు. తెలుగు దేశం పార్టీని నిందించడం లేదని, చాలా ఏళ్ళపాటు, సుదీర్ఘ కాలంపాటు ఒక క్రమ పద్ధతిలో తెలంగాణా ప్రాంతమునకు అన్యాయం జరిగిందని ఇదే వేదికపైన మాట్లాడిన వ్యక్తి 1989 తరువాత అధికారాన్ని సంపాదించుకొని ముఖ్యమంత్రి బయటకు పోయినా, సిక్ అయినా డీఫాక్టో చీఫ్ మినిస్టర్‌గా నడిపిన వ్యక్తి తెలంగాణ ప్రాంతానికి మహబూబ్ నగర్, పాలమూరు వాసులకు ఏమి చేశారని ఆలోచిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోలేనప్పుడు మాత్రం ప్రజలు గుర్తుకొస్తారు. అధికారం కోల్పోతే మాత్రమే ప్రజల సమస్యలు ప్రజల కన్నీళ్ళు గుర్తుకొస్తాయి. అని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకు అడ్డు దార్లు తొక్కడంలో మిమ్మల్ని మించిని వారు ప్రపంచంలో ఎవరూ లేరని మీకు గుర్తు చేస్తున్నాను.

3.10 మా॥ ప్రత్యేకించి పత్రికలు వారి ప్రవర్తన మీద నాయకుల పనితీరు మీద రాస్తున్నారు? తెలంగాణా ఇప్పుడు కొంత మందికి కోటి పదవులు స్వప్న సీమ చాలా రెలివెంట్‌గా ఉంది. మీ పనితీరును గాని మీ ఆలోచనా విధానానికి గాని మీ నడవడికి గాని తెలంగాణా పేరు చెప్పుకొని రాజకీయాలలో పైకి వచ్చిన యం.ఎల్. ఏలు, యం.పిలు మంత్రులు. ముఖ్యమంత్రులు అయిన వారందరు తాము పదవిలో ఉన్నకాలంలోపదవి విప్పకుండా ఈవేళ అధికారం లేకపోయే నరికి తెలంగాణా గురించి మాట్లాడుతున్నారన్న విషయాన్ని అర్థం చేసుకోలేనంత అమాయకులు కాదు తెలంగాణా ప్రజలు, తెలంగాణాకు అన్యాయం జరిగిందని అంటున్న కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలో ఉండగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏ పనులు చేశారో, ఏ పనులు చేయడంలో విఫలమయ్యారో వాటికి ఎవరు అడ్డు పడ్డారో

తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది. ఏమాత్రం జంకు లేకుండా తెలంగాణా పేరుని వాడుకుని, పని తీరగానే నట్టేట ముంచి వెళ్లడం మళ్ళీ అవసరం రాగానే తెలంగాణా రాగాన్ని ఆలపించడం రాజకీయనాయకుల నైజం అని చెప్పడానికి ఇది అద్దం పడుతుంది

(అంతరాయం)

చైర్ పర్సన్ :- చంద్ర శేఖర్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు ప్లీజ్ ప్లీజ్ కోదండరెడ్డిగారూ, ఎలాగూ మీరు మాట్లాడుతారు కదా.

శ్రీ యం. కోదండరెడ్డి :- అధ్యక్షా,చంద్రశేఖరరెడ్డి గారు రాజకీయాల్లో భవిష్యత్తు ఉన్నవారు, వారంటే నాకు చాల గౌరవం, ఇష్టం కూడా, నేను మనవి చేస్తున్నాను రాజకీయాల జోలికి పోకుండా ఈ ప్రాంత అభివృద్ధికి సలహాలు ఇవ్వమనండి కాని రాజకీయం అటు ప్రక్క నుండి చేస్తే మేము కూడా చేయవలసి వస్తుంది. కాబట్టి దయచేసి ఏదైనా సజెషన్సు ఇవ్వండి

చైర్ పర్సన్ :- చంద్రశేఖర్‌రెడ్డి గారు...

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, మీ అనుమతితో నేను ముందు మనవి చేశాను ఈ రోజు వర్తమానం, రేపు భవిష్యత్తు మనకు సరిగా నడవాలంటే మనకు గతం కూడా తెలియాలి. ప్రజల సెంటిమెంట్‌ను వాడుకొని. మేము కూడా విద్యార్థి దశలో నష్టపోయాం తెలంగాణా ఉద్యమం అంటే అమాయకండా బయిటకొచ్చాం. ఒక సంవత్సరం వెలువైన విద్యాసంవత్సరం పాడయ్యింది, దీనికి వారు బాధ్యత వహిస్తారా ? అవసరమయినప్పుడల్లా ఉద్యమాలు , వేదికలు, పోరంలు, పెట్టడం మీకు మాత్రమే చేతనయింది ప్రజలను మోసం చేయడంలో మీకు రికార్డు స్థాపించారని ఇప్పటికీ విశ్వసిస్తున్నాం

(అంతరాయం)

రాజకీయ ప్రసంగం అంటున్నారు. మనం చేసేదే రాజకీయం. రాజకీయనాయలుగా బాధ్యత గల శాసనసభ్యులుగా ఇక్కడికి వచ్చి గతాన్ని చెప్పకుండా వర్తమానం ఆలోచించకుండా భవిష్యత్తు గురించి ప్రణాళికలు వేయకుండా న్యాయం చేయలేము. ఒకసారి గతాన్ని ఆలోచించు కోవాలి. భవిష్యత్తును ఒకసారి జరిగిన తప్పులు పునరావృత్తం కాకుండా విశ్లేషించి విమర్శించుకోవాలి. అవసరమైతే త్యాగాలకు సిద్ధం కావాలి. మొట్ట మొదటిసారిగా నేను శాసనసభలో కోరడం జరిగింది. అభివృద్ధి చెందిన ప్రాంతాల వాళ్ళు త్యాగాలకు సిద్ధంకావలసిన సమయం ఆసన్నమయింది. ఒక మర్రి చెన్నారెడ్డిగారు, ఒక ప్రభాకర రెడ్డిగారు, ఒక సమరసింహారెడ్డి గారు, ఒక మదన్ మెహన్ రెడ్డిగారు ఒక జగన్నాధ రావుగారు, ఒక మల్లికార్జున్ రావుగారు ఒక పురుషోత్తమ రావుగారు, వీళ్ళంతా ఎవరు ? ఏదో ఒక వేదికమీద తెలంగాణా సెంటిమెంట్‌ను రేకెత్తించినవారు కాదా? కాటికి కాళ్లు చాపుకున్న కాంగ్రెస్ నాయకులకు పదవి గుర్తుకు వచ్చినప్పడంతా తెలంగాణా నినాదాన్ని, తెలంగాణా వాణిని వాడుకొని, పదవులు రాదాలనే వాటన్నంటినీ హోల్ సేల్‌గా కాంగ్రెసు పార్టీలో కలుపుకు పోయారు. తెలంగాణా ప్రజా సమితి సంపూర్ణ తెలంగాణా ప్రజా సమితి అదేవిధంగా తెలంగాణ ఫ్రంట్ ఇలా రకరకాలుగా సెంటిమెంట్‌ను క్యాష్ చేసుకున్నారు తప్ప ఏమి సాధించారు ? పదవులు రాగానే బట్టలు కూడా

మాట్లాడుతూ చెప్పారు. రాజోలిబండ డైవర్షన్ స్కీము క్రింద మహబూబ్‌నగర్ జిల్లాలో ఇప్పటి వరకు పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరు రావడం లేదు. కల్వకుర్తి ఎత్తిపోత పథకానికి డబ్బు కేటాయించబడలేదు. దాన్ని ఇంకా ప్రారంభించిన పాపాన పోలేదు భీమా ప్రాజెక్టు విషయంలో నూటికి ముప్పది శాతం మంది వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలలో జీవిస్తున్నప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని ఆశాజనకంగా వుంటారనేది అసత్యం తప్ప ఏమాత్రం నిజం లేదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా తెలంగాణా జిల్లాలలో ఇరిగేషన్ ప్రాజెక్టులు విషయంలో ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ. గతంలో కానివ్వండి ఇప్పుడు కానివ్వండి అభివృద్ధి జరగలేదనేది అందరం గమనించి అంగీకరించవలసిందిగా మనవి చేస్తున్నాను ఒకరిపై ఒకరు రాజకీయ వ్యాఖ్యలు చేసుకోవడం తప్ప ఈ ప్రాంతానికి జరిగిందేమీ లెదు. ఈనాడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించి రు 350 కోట్లు ఖర్చు చేయవలసి ఉన్నదని అంటున్నారు సెకండ్ స్టేజ్‌కి సంబంధించి రెండు మూడు సార్లు శంఖుస్థాపన చేశారు తప్పఆచరణలో జరగలేదు ఈనాడు గౌరవ సలహాదారు శ్రీ రామకృష్ణయ్య గోదావరీ జలాలపైన ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయడం ద్వారా అన్ని తెలంగాణా జిల్లాలలో సాగునీటి సౌకర్యం కల్పించడమే కాకుండా రాయలసీమకు గోదావరీ జలాల నుండి 40 టి.యం.సి నీరు ఇవ్వవచ్చునని చెబుతున్నారు. హైదరాబాదు చుట్టుపక్కలఉన్న పారిశ్రామిక వాడలకు దీని ద్వారా 15 టి.యం సి. నీరు ఇవ్వవచ్చునని కూడా వారు చెబుతున్నారు ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలని మనవి చేస్తున్నాను యస్.యల్.బి.సి కి సంబంధించి నల్గొండ జిల్లా ఎం.ఎల్.ఏ.లు చెబుతున్నారు ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు అసెంబ్లీ వద్దకు వస్తూ ఉన్నారు. వల్గొండ జిల్లాలో ఎన్నో సంవత్సరాలుగా దీని గురించి పోరాటం చేస్తూనే ఉన్నారు ఈ ప్రభుత్వం దానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా తెలంగాణాతోబాటు రాయలసీమ జిల్లాలో ఏవయితే ప్రాజెక్టులను ప్రారంభించారో, వాటిని గురించి ఇక్కడ చర్చించడానికి ఉపయోగపడతాయే తప్ప, అవి వాస్తవంగా ఆచరణలో నిలవలేదు. తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా వెయ్యి కోట్ల రూపాయల డబ్బు ఖర్చు చేయవలసి ఉంది. ఆనాడు యన్.టి.రామారావు గారు వుండగా చెప్పారు మద్రాసుకు త్రాగునీరు అందించే సమయంలో రాయలసీమకు సాగునీరు ఇస్తాము. అని మద్రాసుకు త్రాగునీరు ఇవ్వడం జరిగింది వెలుగోడు రిజర్వాయరు దగ్గర మాత్రం 20 వేల ఎకరాలకు సాగు నీరు అందించారు బ్రహ్మంగారి మఠం రిజర్వాయరు క్రింద నీరు ఇవ్వలేదు. నీరు ఇవ్వాలంటే ఇంకా రూ॥ 100 కొట్లు ఖర్చు చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. బడ్జెట్ కేటాయింపులో తెలుగు గంగకు రూ॥ 26 కోట్లు కేటాయించడము జరిగింది బ్రహ్మంగారి మఠం రిజర్వాయరు దగ్గర పన్నులు రు 100 కొట్లు వెచ్చించి పూర్తి చేయవసిందిగా కోరుతున్నాను. రాయలసీమ ప్రజలను శాటిస్‌ఫై చేయండి. కాని ప్రభుత్వం ఏమాత్రం ఆలోచించడం లేదు. ఈనాడు రాయలసీమ ప్రజలు మనలను అపార్థం చేసుకునే అవకాశం ఉంది. తెలుగుగంగ క్రింద ఏనీరయితే ఇస్తామని చెప్పారో, ఆ నీటిని కేటాయించండి. కడప కర్నూలు జిల్లాల ప్రజలు చాలా అసంతృప్తితో వున్నారనే విషయం మనవి చేస్తున్నాను. ఈనాడు రాయలసీమ జిల్లాలలోని అత్యంత కరువు పీడిత

ప్రాంతాలకు హంద్రి - నీవా ప్రాజెక్టును 1989 కి పూర్వం యన్.టి రామారావు గారు ప్రకటించారు.

(మిస్టర్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నేను మనవి చేస్తున్నాను పత్రికల్లో బడ్జెట్ పుస్తకాల్లోతప్ప ఆచరణలో మాత్రం దీనికి ఏమీ ఖర్చు చేయడం లేదు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత ఉరవ కొండలో శంఖుస్థాపన రాయి వేసినప్పుడు రు. 40 కోట్లు ప్రకటించారు. గత బడ్జెటులో రు 25 కోట్లు ఖర్చు చేసినా ఒక్క చొట కూడా కాల్వ పనులు చేపట్టలేదు. ఈసారి బడ్జెటులో రు 20 కొట్లు మాత్రమే కేటాయించారు. రు. 2000 కోట్లు ఖర్చుచేయవలసిన ప్రాజెక్టు ఇది. ఎటా రు॥ 20 కోట్లు ఖర్చు చేస్తే అందులో ఎస్కలెషన్ 10 శాతము వుంటుంది అని మనము అనుకున్నా 1000 సంవత్సరాలు అయినా ప్రాజెక్టు పూర్తి కాదు. ప్రభుత్వానికి మనవి చేసేది ఏమంటే 2 వేల సంవత్సరం తరువాత బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్‌పైన సమీక్ష చేయబొతున్నారు. ఈవిధంగా రు 20 కోట్లు కేటాయిస్తూ, ఖర్చు చేయక పోతే మూడు వేల సంవత్సరం నాటికి కూడా ఈ ప్రాజెక్టును పూర్తి చేయలేము. రాయలసీమలోని అత్యంత కరువు పీడితప్రాంతాలలోని ఆరు లక్షల ఎకరాలకు నీరు అందించే హంద్రి - నీవా ప్రాజెక్టు విషయంలో రామారావుగారు నుండి ఉంటే ఏమి చేసేవారో గాని, మీరు తగు జాగ్రత్త వహించి డబ్బు ఎక్కడో ఒక చోట తీసుకొని రండి. ఏదో ఒకరకంగా తప్పకుండా ఖర్చుచేసి ప్రాజెక్టును పూర్తి చేయండి. గాలేరు - నగరి విషయంలో, పార్లమెంట్ ఎలక్షన్స్‌కు ముందు చంద్రబాబునాయుడు గారు గండికోట ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసారు. గత బడ్జెటులో రు. 25 కొట్లు కేటాయించి ఏమాత్రం ఖర్చు చేయకుండా ఈసారికూడా రు. 25 కోట్లు కేటాయించారు. ఈ రు॥ 25 కోట్ల కేటాయింపు, దీనికి ఏమాత్రం సరిపోదు ఇది రు.150 కొట్ల ప్రాజెక్టు. రాయలసీమలోని రైతులు ఎంతో అసంతృప్తికి గురియగుచున్నారు. ప్రపంచ బ్యాంకు లేదా జపాన్ గవర్నమెంట్ వారు ఏదయితే సాయం చేయడానికి ముందుకు వచ్చారో దాన్ని కూడా ఈ ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకోవడం లేదని మనవి చేస్తున్నాను. అధ్యక్ష, తమకు కూడా తెలుసు. శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ ఎస్టిమేషన్ 1979లో రు 179 కోట్లు. ఈనాడు రు. 542 కొట్లకు పెరిగింది ఈసారి బడ్జెటులో రు. 46 కోట్లు కేటాయించారు. ఇంకా వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసి ఉంటుందని చెబుతున్నారు. ఈ రకంగా మనం కాలం పొడిగించుకుంటూ పోతే ఎప్పటికి ప్రాజెక్టులను కంప్లీట్ చేయలేము. కే.సి. కెనాల్‌కు సంబంధించి దామోదర్ రెడ్డి గారు చెప్పారు కె.సి. కెనాల్‌కొరకు జపాన్ రు. 550 కోట్లు ఇవ్వడానికి ముందుకు వచ్చినప్పుడు దాన్ని టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ప్రభుత్వం కంప్లీట్ చేయాలి. కె సి. కెనాల్ 130 సంవత్సరాల చరిత్ర గలది. కె.సి, కెనాల్ ఆయకట్టు రైతులు ఎంతో ఆందొళనతొ ఉన్నారు. అనంతపురం జిల్లాకు సంబంధించి, ముఖ్యంగా ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండి ఏమాత్రం జరగలేదు. ఈ గవర్నమెంటే కాదు, ప్రతి గవర్నమెంట్ చెబుతోందే తప్పమాకు మాత్రం ఒక్క చుక్కనీరు. ఒక్క ఎకరానికి అదనంగా నీరు ఇవ్వబడలేదు. పెన్నా అహొబిలం రిజర్వాయరుకు రు. 150 కొట్లు ఖర్చు చేశారు. కాల్వలు త్రవ్వారు రు 12 కోట్లు ఖర్చు చేస్తే గేట్స్ పెట్టవచ్చు దానికి ముఖ్యమంత్రి అంగీకరించారు. అయితే దానికి ఫీల్డ్ చానల్ త్రవ్వడానికి రైతులు కూడా

ముందుకు వచ్చినా. నీరు కేటాయించలేదు. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రు 150 కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్కుకు నీరు కేటాయించి ఉండవలసింది. కేటాయించలేదు. అధ్యక్షా. తమకు కూడా తెలుసు. మన దేశానికి బంగ్లాదేశ్‌తో గంగా వాటర్ డిస్‌ప్యూట్ వస్తే జ్యోతిబసు గారు, దేవగౌడ గారు చొరవ తీసుకొని బంగ్లాదేశ్‌తో నదీ జలాల పంపకం విషయంలో పరిష్కారం చేయడం జరిగింది. మన రాష్ట్రములో రెండు జిల్లా మధ్య. లేదా కర్నాటక రాష్ట్రముతో మాట్లాడి చేయడం కష్టం కాదు. తమ ద్వారా మనవి చేసేది ఏమంటే అనంతపురం జిల్లాలో 50 వేల ఎకరాలకు సాగునీటి పారుదల సౌకర్య కల్పించే ధర్మవరం కాలువకు నీరు ఈ సంవత్సరం అయినా కేటాయించాలని మనవి చెస్తున్నాను.

4.30 సా॥ అదేవిధంగా ఇరిగేషన్‌తో పాటు ఇండస్ట్రీస్‌కు సంబంధించి కూడా సమగ్రంగా సర్వే చేయాలి. బడ్జెట్ ప్రసంగంలో పారిశ్రామిక సదుపాయాల కల్పనకు గాను చాడపల్లి కృష్ణపట్నం, విశాఖపట్నం, తిరుపతి, కాకినాడల్లో పారిశ్రామిక సదుపాయాల ప్రాజెక్టుల్ని ఏర్పాటు చేస్తామన్నారు. అంటే ఈ బడింటిలో ఆంధ్ర ప్రాంతంలో 4, రాయలసీమలో 1 ఏర్పాటు చేస్తామన్నారు తప్ప తెలంగాణాలో ఏర్పాటు చేయడం లేదు ఈ విషయంలో తెలంగాణా వారిని సంతృప్తి పరచవలసిన అవసరం ఉంది. కాబట్టి తెలంగాణాలో కూడా ఒక పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేసి అభివృద్ధి జరిగెట్లు చూడాలని కొరుతున్నాను ఇక బడ్జెట్‌లో ఇచ్చిన ఫిగర్స్‌కు సంబంధించి పనికట్టుకొని అనేక విషయాలలో అవాస్తవాలను చెప్పారని మనవి చేస్తున్నాను 1990-91 ప్రాంతంలో 3 లక్షల 87 వేల మంది వర్కర్స్ వుంటే ఈరోజున 9 లక్షల మంది వర్కర్స్ వున్నారని చెప్పారు. మీ ఫిగర్స్ ప్రకారం కొన్ని పరిశ్రమలు పెరిగిన మాట నిజమే. మీరు రిజిస్టర్డ్ చూసి ఈ సంఖ్యను వ్రాసి ఉండవచ్చు కాని అదే సమయంలో అసలు అన్ని ఫ్యాక్టరీలు క్లోజ్ అయ్యాయి ఎంత మంది నిరుద్యోగులుగా మారి ఇంట్లో ఉంటున్నారు. ఎంత మంది వీధుల్లో తిరుగుతున్నారో ఆ సంఖ్య చెప్పరా ? వారి సంఖ్య చెప్పితే సక్రమంగా ఆలోచించేందుకు అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇక వరంగల్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో చాలా అసంతృప్తి ఉంది దాని గురించి ఎప్పటి నుంచో చెపుతున్నారు తప్ప అక్కడ ఆ ఫ్యాక్టరీ రాలేదు అజంజాహి మిల్‌ను లాకౌట్ చేశారు. అందువల్ల వీటి విషయం జాగ్రత్తగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను దానికి తోడుగా ఎడ్యుకేషన్ విషయంలో కూడా ముఖ్యంగా ప్రొఫెషనల్ కాలేజిలకు సంబంధించిన విషయంలో తెలంగాణాలో చాలా అసంతృప్తి ఉంది. ఉవేళ రాయలసీమలోని తిరుపతి మరియు కర్నూలులో మెడికల్ కాలేజీలు ఉన్నాయి అలాగే సర్కారు ప్రాంతంలో అనేకచోట్ల మెడికల్ కాలేజీలు ఉన్నాయి. కాని దురదృష్టవశాత్తు తెలంగానాలో ఒక్క వరంగల్‌లో మినహాయిస్తే ఇంకెక్కడా మెడికల్ కాలేజీలు లేవు ఇక అనంతపురంలో ఒక మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసేందుకు ఎసెన్షియాలిటీ సర్టిఫికేట్‌ను కూడా ఇష్యూ చెయడం జరిగింద. అందువల్ల అనంతపురంతోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాలలో కూడా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం సమంజసంగా ఉంటుంది. అందువల్ల ఈ రెండు జిల్లాలలో కూడా మెడికల్ కాలేజీలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను. ఆవిధంగా చెసినట్లయితె తెలంగాణా ప్రజానీకం అపార్థం చేసుకోకుండా ఉండే అవకాశం ఏర్పడుతుంది అదేవిధంగా

గవర్నమెంట్ జూనియర్ కాలేజీల ఏర్పాటుకు అభివృద్ధి చెందిన ప్రాంతాలలోని ప్రజానీకం మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ క్రింద డబ్బు కట్టగలుగుతున్నారు. కాని వెనుకబడిన ప్రాంతాలలోని ప్రజలు లక్షలాది రూపాయల మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్‌ను కట్టలేని పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ఇకపోతే మీకు తెలుసు, ఈరోజున తెలంగాణా ప్రాంతంలో తీవ్రవాదం వుంటే మరొవైపు రాయలసీమలోని ముఠా నాయకుల వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతోంది. అందువల్ల వారిని కంట్రోల్ చేయాలి. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రభుత్వం ఉపేక్ష వహించినంతకాలం వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావని మనవి చేస్తున్నాను. రాయలసీమ పరిస్థితి చూస్తే కొత్తగా ఇండస్ట్రీస్‌ను నెలకొల్పడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఇదివరకు ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు చేసిన వారు ఎక్స్‌పాన్షన్ చేయడం లేదు. కడప జిల్లాలోని ఎర్రకుంట్ల మొదలైన ప్రాంతాలలో సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి కాని వాటిని ఎక్స్‌పాన్షన్ చేయడానికి ఫ్యాక్టరీలవారు ముందుకు రావడంలేదు. ముఠా నాయకులు నైవేటు సైన్యాలను వెంటవేసుకొని వారిని బెదిరిస్తున్నారు. తాడిపత్రిలో ఎల్.అండ్.టి. కంపెనీ వారు సెకండ్ స్టేజ్‌కు రావడానికి సిద్ధంగా లేరు.

(అంతరాయం)

నేను దివాకర్ రెడ్డిగారి గురించి చెప్పడంలేదు. వెనుకొండ. రామగిరి దగ్గర విండ్ మిల్స్‌ను ఏర్పాటుచేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా ఒకవిషయం మాత్రం వాస్తవం రాయలసీమ ప్రాంతంలో బందిపోట్ల మాదిరిగా టెండర్స్‌ను కొడుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉండేదనేది కాకుండా ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి ముఠా నాయకులు తమ రాజ్యాన్ని కొనసాగిస్తున్నారు. బందిపోట్లు రాత్రిపూట కొడతారేమో కాని వీరు మాత్రం పట్టపగలే పోలీసు అధికారుల ముందు. ఇంజనీర్స్ ముందు ఐ.ఎ.ఎస్ అధికారుల ముందు కూడా టెండర్స్‌ను కొల్లగొట్టి కోట్లాది రూపాయల మేర ప్రభుత్వం ఆదాయానికి గండి కొడుతున్నారు. కర్నూలులో రోడ్స్‌కు సంబంధించిన టెండర్స్ విషయంలో మద్దిలేరు. వెదవల్లి మొదలైన చోట్ల టెండర్స్ జరిగితే జరిగింది అదే. ఇప్పుడే కాదు గత 10,15 సంవత్సరాలుగా వారు స్వంత సైన్యాలను ఏర్పాటు చేసుకొని టెండర్స్‌ను కొల్లగొడుతూ కొత్తవారెవరినీ రానివ్వడం లేదు అలాగే పరిశ్రమల ఏర్పాటుకు ఎవరూ ముందుక రాకుండా అడ్డు పడుతున్నారు. ఈవిధంగా ఆప్రాంతంలో అభివృద్ధికి ఆంటకం కలుగుతుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఈనాడు తెలంగాణా ప్రాంతంలోని పరిస్థితి చూస్తే ఎం.ఎల్.ఏలువారి నియోజకవర్గాలలో పర్యటన చేయలేని పరిస్థితులు ఉన్నాయి. అనేక గ్రామాలకు రాత్రిపూట ఆర్.టి.సి. బస్సులు పోవడం లేదు. గ్రామాలకు బస్సులు కూడా పోలేని పరిస్థితులలో అక్కడికి పోయి నువ్వు ఫాక్టరీ కట్టుకో, ఇల్లు కట్టుకో కుటుంబంతో అక్కడ కాపురం ఉండమంటే డబ్బున్నవాడెవడూ అక్కడికి వెళ్ళి పరిశ్రమలు పెట్టరు. అందువల్ల రాయలసీమ, తెలంగాణ జిల్లాలో ఎవరైతే శాంతిభద్రతలకు ఆంటకం కల్పిస్తున్నారు, అభివృద్ధికి ఆటంకం కల్పిస్తున్నారో

అలాంటి వారిని అదుపు చేయవలసిన బాధ్యత, శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవి చేస్తున్నాను. పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చేవారికి అనేక రకాలుగా సహాయం చేయాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా రైల్వే టెండర్స్ విషయానికి వస్తే దాదాపు 30 కోట్ల రూపాయల పనులకుసంబంధించిన టెండర్స్‌ను కర్నాటక రాష్ట్రానికి తరలించడం జరుగుతోందని చెపుతున్నారు. దానికి కూడా ఇంకెవరో కారకులు కాదు. సెంట్రల్ గవర్నమెంట్ కోట్లాది రూపాయల పనులకు సంబంధించి టెండర్స్‌ను పిలిస్తే వీరు వెళ్ళి టెండర్స్ వేసే వారిని రెండు, మూడు సార్లు అడ్డుకుంటే టెండర్స్‌ను బండ్ చేసుకొని ఇతర రాష్ట్రాలకు పోయే పరిస్థితి వచ్చింది. ఈ విషయంలో ప్రభుత్వం కేవలం మాటలు చెపితే సరిపోదు.ఎం.ఎల్.ఏ లము ఏవేవో మాటలు చెప్పవచ్చు కాని ప్రభుత్వం మాత్రం ఎక్కడికక్కడ పరిస్థితులను అదుపు చేస్తేనే ప్రభుత్వానికి పేరు ఉంటుంది. తీవ్రమైన ఈ సమస్య పరిష్కారము అవుతుంది తప్ప కేవలం మాటలతో మాత్రం ఈ సమస్య పరిష్కారం కాదని మనవి చేస్తున్నాను. ఇకపోతే అన్ని ప్రాంతాలలోనూ సమతుల్యమైన అభివృద్ధి ఉంటేనే ప్రాంతీయ తత్వాలను నిర్మూలించగలుగుతాం తప్పితే కేవలం డిప్యూటీ చీఫ్ మినిష్టర్ పదవిని తెలంగాణా ప్రాంతానికి చెందినవారికి ఇవ్వడం వల్ల అభివృద్ధి జరుగుతుందని చెపితే నమ్మేటంత అమాయకులెవ్వరూ లేరు. ఇలాంటివి ఎవరూ నమ్మరు. ఎందుకంటే దేశంలోనే అత్యేన్నతమైన ప్రధానమంత్రి పదవిలో తెలంగాణాకు చెందిన శ్రీపి.వి. నరసింహారావు గారు ఉన్నప్పుడే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యంకాలెదు. అలాంటప్పుడు డిప్యూటీ చీఫ్ మినిష్టరు ఉన్నంత మాత్రాన ఏంజరుగుతుంది. డిప్యూటీ చీఫ్ మినిష్టరు పదవి ప్రధాని మంత్రి కంటే పెద్ద పోస్టు కాదు. ఇకపోతే అభివృద్ధి సాధించలేదని ఏ ఒక్క పార్టీపైనో అభాండాలు వేయడం సమంజసం కాదు. అందరికీ కూడా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం చిత్త శుద్ధితో ఆలోచించవలసిన అవసరం ఉంది. అందుకు ప్రభుత్వం తగిన కార్యక్రమాలను చేపట్టాలని మనవి చేస్తున్నాను ఇకపోతే బడ్జెట్‌లో మీరు ఏవేవో లెక్కలు చూపిస్తున్నారు. కాని మేము పోయిన తరువాత మీ పద్ధతిలో మీరు వ్యవహరిస్తే మాత్రం సరైంది కాదు. ఇది ఎందుకు చెపుతున్నానంటే నేను కొత్తగా ఎం.ఎల్.ఏ గా ఎన్నుకోబడి శాసన సభకు వచ్చిన తరువాత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఇరిగేషన్ రంగానికి 1260 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అంత డబ్బు కేటాయించినందుకు అన్ని పక్షాల వారు, కాంగ్రెస్‌వారు కూడా హర్షించారు. కాని ఆ తరువాత దానిని 750 కోట్ల రూపాయలకు కుదించి 500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ రంకగా చేయడం వల్ల వెనుకబడిన ప్రాంతాల ప్రజలు అపార్థం చేసుకొంటారు. మీరు చేసేది కూడా ఏమీ వుండదని మనవి చేస్తున్నాను. ఇకపోతే వనరుల విషయాన్నికూడా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. వనరులను ఏ విధంగా సమీకరించుకోవాలనే విషయాన్ని ఆలోచించి అన్నిప్రాంతాల అభివృద్ధికి మనందరం సమైక్యంగా, రాజకీయాలకు తావులేని విధంగా రాజకీయాలకు అతీతంగా ఆలోచించి ఏకాభిప్రాయంతో ముందుకు పోతే తప్పకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోగలుగుతామని భావిస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. వెంకటేశ్వరావు :- అధ్యక్షా, నేను ఎక్కువ వివరాలలోకి పోను, కొన్ని ఉదాహరణలుచెప్పి ముగిస్తాను దయచేసి నన్నుమధ్యలో ఇంటరప్ట్ చేయవద్దు. చాలా క్లుప్తంగా మాట్లాడతాను చెప్పబోయే మందు చర్చ ఏ రూపంలో జరగాలనే దాంట్లో - తెలంగాణా ఆంధ్ర, రాయలసీమ - రీజియన్ల వారీగా జరగాలనప్పుడు అది సరైనది కాదని అందరం ఒప్పుకున్నాము. లెక్కలు ముందు ఇవ్వాలన్నాం, దాని మీద ఆధారపడి ఏమి చెబుతారో చెప్పమన్నాము. దానికి విరుద్ధంగా ఈ రోజే లెక్కలు ఇచ్చి, అవి కూడా అనేక తప్పులతో కూడిన లెక్కలు ఇచ్చి, కనీసం మాట్లాడడానికైనా అవకాశం ఇవ్వమంటే ప్రభుత్వం మొండిగా మేము చెప్పిందే వేదమన్నట్లు వ్యవహరించినందుకు ముందు దానికి అసమ్మతిని తెలియ చేస్తున్నాను. ప్రాంతాయ అసమానతలకు వారు అధికారంలో ఉన్నారు. లేక వీరు అధికారంలో ఉన్నారనే ప్రశ్న కాదు. చారిత్రక కారణాలు తెలుసుకోగల్గితే వాటిని నిర్మూలించడానికి సరైన అవగాహతో ప్రయాణించటానికి వీలుంటుంది బ్రిటీష్ ప్రభుత్వం ఒకరాష్ట్రానికి ఒక రాష్ట్రానికి మధ్య విభజించి పాలించు అనే సూత్రంతో ఈస్ట్ ఇండియా కంపెనీని స్థాపించి . దానికి అనుగుణంగా భారతదేశంలో ఉన్నటువంటి వివిధ జాతులు, మతాలు, భాషలను ఆధారం చేసుకుని వివిధ భాషలు మాట్లాడే వారందరూ ఒక్క భాగంగా ఉన్నచో వారందరూ కలసి ఒక బలమైన రాష్ట్రంగా ఏర్పడి వారి మీద తిరుగుబాటు చేస్తారని ప్రతి చోటా దేశ వ్యాప్తంగా మూడు ముక్కలు చేశారు. జాతీయోద్యమానికి నాయకత్వం వహించిన భారతీయ జాతీయ కాంగ్రెస్ కీర్తి శేషులు పండింట్ జవహర్‌లాల్ నెహ్రూ ఉన్నప్పుడు అనేక వంస్కరణలు. తీర్మానాలు తీసుకురావడం జరిగింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు, భూసంస్కరణల అవశ్యకత, వీటన్నింటి గురించి కూడా తీర్మానాలు చేసి హామీలు ఇచ్చారు. ఆహీలు అమలు జరగలేదు. కొంతమంది సభ్యులు మాట్లాడుతూ చరిత్రను వక్రీకరించారు.

4.40 సాం మన రాష్ట్రంలో ఆనాడు పాడుకున్నాం, 'ముక్కోటి బలగమోయ్ ఒక్కటై మనముంటే అని'. కాని ఆ ముక్కోటి బలగం ఏమయింది ? స్వాతంత్ర్యం వచ్చేక అది 7 కోట్లకు పెరిగింది. మన ప్రాంతం కొంత తమిళనాడు రాష్ట్రంలోకి పోయింది. దత్తమండలం, రాయలసీమలో కొంత భాగం తమిళనాడులో కలిసి పోయింది తెలంగాణా జిల్లాలో కొన్ని ప్రాంతాలు మహారాష్ట్రలో కలిశాయి. కర్నాటకలో కొన్ని కలిశాయి. ఆ తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాల వత్తిడి పెరిగింది. పెరిగిన సందర్భంలో ఆనాడు ఫజులాలి కమీషను వేశారు. ఆయన పరిశీలించి దేశం అంతటా భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయడం అంత్యంత అవశ్యకమని చెప్పాడు. విభేధించారని చెప్పాడు ఇంకా కొందరు పండితులు చెప్పారు నేను వారిని వెక్కిరించడం కాదు. పుచ్చలపల్లి సుందరయ్య గారు ఆంధ్ర తెలంగాణా రాష్ట్రమని చెప్పారన్నారు. అది ఏ నింఘంటువులో ఉందో నాకర్థం కాదు. ఏ చరిత్రలో వుందో అర్థం లేదు.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- సుందరయ్య గారు బలహీనపరిచారు. బెజవాడ గోపాలరెడ్డి గారు ప్రతిపాదించారు. కావాలంటే రికార్డులు చూపిస్తాను.

శ్రీ వి. వెంకటేశ్వరరావు :- చూపించండి చూద్దాం, మీరాగండి, మీకు సహనం ఉండాలి. ఈవేళ కర్నాటక , మహారాష్ట్రలలో పోయిన జిల్లాలు గాని, తెలంగాణాలో వున్న

జిల్లాలు కూడా ఫ్యూడల్ వ్యవస్థకు మూలమైన నిజాం సంస్థానంలో వున్నవి. ఈవేళ తెలంగాణా, రాయలసీమ కొన్ని గ్రామాలలో ఫ్యూడల్, అర్ధఫ్యూడల్ వ్యవస్థ పాతుకుని పోయింది. రాష్ట్రాన్ని అభివృద్ధి కాకుండా చేయడానికి చూశారు. ఆంధ్ర కాని, ఉత్తరాంధ్ర కాని బ్రిటిషు వాళ్ళ అండర్‌లో వున్నాయి కాబట్టి స్కూలు వగైరాలు కొన్ని ఏర్పాటు చేసిన మాట నిజమే. తెలంగాణాలో చదువుకోడానికి పారశాలలకు పర్మిషను కావాలి. అన్నిటికంటే ఆ గ్రామాలలో వున్నభూసాములు, ముత్యాలములు, పోలేరమ్మలు, అంకాలమ్మలు అవకాశాలు యిచ్చేవారు కాదు. అర్ధఫ్యూడల్ వ్యవస్థ ఈవేళ కూడా అక్కడ అమలు జరగుతోంది. గ్రామాలలో ఒక్కొక్కరు రెండు లేక మూడు సీలింగ్సు పెట్టుకుని ప్రభుత్వానికి స్వాధీనం చేయకుండా కొల్లగొడుతున్నారు. కారణం ఆనాడు ఉన్న ఫ్యూడల్ వ్యవస్థను బాగు చేయడానికి చర్యలు తీసుకోని ఫలితమే తెలంగాణాలో ఈ పరిస్థితి. ఈ వెనుకబడిన తనం రాయలసీమలో కూడా వచ్చింది. ఈ చారిత్రాత్మక కారణాలను విస్మరించి భౌతికంగా పరిశీలిస్తే కాదు. అసలు మూలం ఆలోచించాలి.

ఇందాకా రామకృష్ణ చెప్పాడు పదవులు సమస్య కాదని తెలంగాణా ఉద్యమం అనేది కొంతమంది రాజకీయ నాయకులు నిరుద్యోగులుగా ఏర్పడినపుడు వచ్చింది. నేను కాంగ్రెసు వారిని అనడంలేదు. నూటికి 70 మంది కావాలనే వారున్నారు. అందులో రాజకీయ నిరుద్యోగులు ఎవరైతే వున్నారో వారికి ఉద్యోగాలు కావలసి వచ్చినప్పుడల్లా ఇలాంటివి రేపి. ఉద్యోగం వచ్చేక ఉద్యమాలను గాలికి ఎగురవేసిన చరిత్రలు చాలా ఉన్నాయి. ఇదివాస్తవం. కాదనలేని సత్యం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని ప్రాతిపదికగా తీసుకుని ఏ గవర్నమెంటు అయినా పని చేయాలి. చేయకపోవడం తప్పు నేను అడుగుతున్నాను. మన తొలిరాష్ట్రానికి బూర్గుల రామకృష్ణారావు గారు కొంతకాలం ముఖ్యమంత్రిగా ఉన్నారు. తెలంగాణా నుంచి వారు, పి.వి.నరసింహారావు గారు జలగం వెంగళరావు గారు, చెన్నారెడ్డి గారు (రెండుసార్లు) అంజయ్యగారు మొత్తం 6 సార్లు ముఖ్యమంత్రులుగా ఉన్నారు. వీరుతెలంగాణా నుంచి వచ్చారు ముఠా తగాదాలు, తన్నుకోవడాలు తప్ప వీరు వెనుకండిన ప్రాంతాన్ని ఏరకంగా అభివృద్ధి చేయాలనేది కనీసం ఒక్క క్షణమయినా ఆలోచిస్తే తట్టేది. అదేవిధంగా రాయలసీమ నుంచి నీలం సంజీవరెడ్డి గారు దామోదరం సంజీవయ్య గారు కోట్ల విజయభాస్కర రెడ్డి గారు (2 సార్లు) ముఖ్యమంత్రులుగా వచ్చారు.

ఒక గౌరవ సభ్యుడు :- ఇపుడు చంద్రబాబు నాయుడు గారు కూడా రాయలసీమనుంచే వచ్చారు

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- ఆయన సంగతి తర్వాత చెబుతాను. ఈ నలుగురు ముఖ్యమంత్రులూ రాయలసీమను రాళ్ళసీమగా ఉంచారే తప్ప ఏమి అభివృద్ధి చేశారు? వీరికి ఎవరు అడ్డుపడ్డారని ప్రశ్నిస్తున్నాను. పదవులు ముఖ్యంకాదు. విల్ పవర్ ఉండాలి. చేయాలనే కాంక్ష ఉండాలి. ఎవరిని పడగొట్టడం ఎట్లా అనికాదు. 40 సంవత్సరాల చరిత్రలో గుండెల మీద చెయ్య వేసుకుని చెప్పమనండి వారిని ఏమి చేశారో. అంతేకాదు, ఆంధ్ర ప్రాంతం నుంచి బెజవాడ గోపాలరెడ్డి గారు, నేదురుమిల్లి జనార్ధన్ రెడ్డిగారు, భవనం వెంకట్రాం

గారు ముగ్గురు ముఖ్యమంత్రులు వచ్చారు. ఏమి అభివృద్ధి చేశారు ? ఎవరర్థం వచ్చారు ఏరికి? అభివృద్ధి గురించి వస్తే ఎన్ టి. రామారావు గారు, చంద్రబాబు నాయుడు గారు వచ్చి పదేళ్ళు కూడా కాలేదు. వారిచరిత్ర కూడా చెబుతాను వినండి.

ముఖ్యమంత్రులుగా ఎవరున్నారూ? ఉపముఖ్యమంత్రులుగా ఎవరున్నారు అనే దానిలో రాష్ట్రాభివృద్ధి జరగదు. పదవుల కోసం వస్తోంది. నేదురుమల్లి జనార్దన రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ చర్య జరిగింది. సుదీర్ఘమైన చర్చ. నేను ముందు మట్లాడబోతే ఆంధ్రుడన్నారు. నేను పక్కా తెలంగాణా. ఖమ్మం జిల్లా మాది. నేనక్కడే పుట్టాను. మా నాయన పుట్టింది అక్కడే. నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారు ఆనాడు నాయకులు. నేనప్పుడే చెప్పాను ఈసారి జనార్థన్‌రెడ్డి గారి నిరుద్యోగం పరిష్కారం అవుతుంది. మన తెంగాణా వెనక్కి పోతుందన్నాను నేను ఖచ్చితంగా కోట్ల విజయభాస్కరరెడ్డి గారు వచ్చే సరికి మినిష్టరు అయ్యారు. ఇది పక్కకు పోయింది. అట్లా ఈ పరిస్థితిని ఉపయోగించుకోవడం సరైంది కాదు

వెనుకబడిన ప్రాంతం గురించి నువ్వు ఏమి చేస్తావని ఎన్.టి.రామారావు గారిని. చంద్రబాబునాయుడు గారిని అడిగాము. వెనుకబడిన ప్రాంతం నుంచి మనవిచేస్తున్నాను. తెలంగాణాలో ప్రాజెక్టులు లేవు. ఇరిగేషను పాటెన్షియాలిటి ఎక్కువ కల్పించారని అంటున్నారు. గౌరవ సభ్యులు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. కాటన్‌దొర కట్టిన కృష్ణా బ్యారేజి గోదావరి బ్యారేజి మినహా ఆంధ్రప్రాంతంలో ఎన్ని కొత్తగాకట్టేరు చెప్పండి మినిష్టరుగారు వెంగళరాయసాగరు, విశాఖ, శ్రీకాకుళం అంటూ ఏవో చెప్పారు. శ్రీకాకుళం గాని, విశాఖ గాని ఉత్తరాంధ్ర గానీ. రాయలసీమ గాని మనకంటే అధ్వాన్నంగా ఉన్నాయి లెక్కలు చూపిస్తాను. శ్రీరాంసాగరు ప్రాజెక్టు పూర్తి కాలేదు. దీనికి పాపాల పాలకవర్గం బాధ్యత వహించాలి. 40 ఏళ్ళ అధికారంలో ఉన్నారు. నాగార్జున సాగరు ప్రాజెక్టు గురించి ఆనాడు పుట్టనివాళ్ళు తాము పోరాడేమని చెబుతున్నారు. మందిదే, సంతోషం, కాని పోరాడింది కమ్యూనిస్టులు.విశాలాంధ్ర కోసం పోరాడింది కమ్యూనిష్టులు. భాషాప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పాటు చేయాలని జాతీయ కాంగ్రెసు తీర్మానాన్ని అడ్డు పెట్టుకున్నారు. 1946లో "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" అనే పుస్తకాన్ని వ్రాసి ఈ ఆంధ్ర దేశంలో ఉన్ననదీ జలాలు ఖనిజ సంపద, వనరులను ఉపయోగించుకుంటే బలమైన రాష్ట్రంగా అభివృద్ధి చేసుకోవచ్చునని వ్రాశారు. కావాలంటే మీరు దయచేసి చదవండి. కావాలంటే సభ్యులందరికీ సప్లయ్ చేస్తాము అది ఆయన కన్న కల ఆఖరుకు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడానికి కూడా అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ చేయవలసి వచ్చింది. ఆనాడు రాజధాని ఎక్కడ పెట్టాలన్నారు? నడిబొడ్డున పెడతామన్నారు. మేమైతే వ్యతిరేకమే. కానీ ఆనాడు రాజకీయాలూ వచ్చాయి .కందనవోలులో పెట్టాలన్నారు. కందనవోలు అంటేనేటి కర్నూలు. కాబట్టి ఎప్పటికప్పుడు ఏ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ వెనుకబడిన ప్రాంతాల అబివృద్ధికి తోడ్పడాలే గాని ఆనాడు వచ్చినటువంటి వ్యూడల్ దోపిడీతో అభివృద్ధి సాధించడం సాధ్యం కాదు. దానికి కారణం ఆనాడున్నటువంటి వ్యూడల్ దోపిడీ వ్యవస్థ. మన మండి విడిపోయిన మహారాష్ట్ర ఆనాడు ఎట్లా ఉందో ఈనాడు అంతకంటే అధ్వాన్నంగా ఉంది. కర్నాటకలో ఆనాడు పలు జిల్లాలు ఎట్లా ఉన్నాయో

ఈనాడు అంతకంటే అధ్వాన్నంగా ఉన్నాయి కాబట్టి ఈ ఏర్పడినటువంటి ప్రభుత్వములు 40 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, పది సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వం గానీ "గుడ్డికన్నా మెల్ల నయం" అన్నట్లుగా మాత్రమే ప్రవర్తించాయి. ఏదయినా ప్రాజెక్టుకు రూపకల్పన చేసి స్వరూపం ఇచ్చింది ఏదయినా వుంటే అది రామారావు గారి ప్రభుత్వం ఆ తరువాత చంద్రబాబు గారి ప్రభుత్వం. అంటే వారంతా బాగా చేశారని నేను అనడం లేదు. మేము మొన్న చెప్పిన నాడే ఈ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి మీరు ఏమి చేస్తారో చెప్పండని అడిగాము. అధ్యక్షా, నేను ఎక్కువ విరాల లోకి పోను అందువల్ల మనం ఇప్పటికైనా ఆలోచించి ఈ వెనుకబడిన జిల్లాలను ఎట్లా బాగుచేద్దామనేది ఆలోచించాలి అక్కడ ఆంధ్రలో కల్టివబుల్ ల్యాండ్ అంతా ఎక్కువ పెరిగినట్లు ఇక్కడ పెరుగునట్లు కాదు నిష్పత్తులను చూస్తే ఏరకంగా పెరుగుతుందో మీరు ఇచ్చిన లెక్కలే చెబుతున్నాయి

అక్షరాస్యత విషయం తీసుకుందాం. ముఖ్యంగా 1995- 96 నాటికి , ఈనాటికి లెక్క వేసుకుంటే తెలంగాణా జిల్లాల వారి ఆంధ్రప్రాంతంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు రాయలసీమలోని కర్నూలు జిల్లాతో సహా అక్షరాస్యత తక్కువగా వుంది. ఇది వాస్తవము. ఒక్క హైదరాబాదులో మాత్రమే 71.52 శాతము అక్షరాస్యత ఉంది. వరంగల్ లో 40.50 శాతం నల్గొండో 38 శాతం, ఖమ్మంలో 37 17 శాతము, మెదక్ 34 18 శాతము, అదిలాబాద్ 32.96 శాతము, నిజామాబాద్ 32 41 శాతం, మహబూబ్‌నగర్ జిల్లాలో అన్నింటికంటే తక్కువగా 29.56 శాతం. ఆంధ్రలో వెస్ట్ గోదావరి 53.38 శాతం కృష్ణా 53 16 శాతం ఈస్ట్ గోదావరి 48.7 శాతము నెల్లూరు 47.74 శాతం గుంటూరు 46.3 శాతం ప్రకాశం .జిల్లా 40.30 శాతంగా మాత్రమే ఉంది. ఈ వ్యత్యాసాలు పూడ్చడానికి పాలకవర్గానికి ఎవరు అడ్డం వచ్చారు ? పెద్ద వ్యత్యాసాలు ఏమీ కనబడడం లేదు. ముఖ్యంగా రాయలసీమలో చూస్తే చిత్తూరులో ఉంది. కడపలో ఉంది గానీ కర్నూలుతో సహా అన్ని జిల్లాలలో 39.5 శాతం మాత్రమే. అక్షరాస్యతకు సంబంధించి నేను లేటెస్ట్ పొజిషన్ చెబుతున్నాను. పబ్లిక్ రంగము అంటే ప్రభుత్వ రంగ సంస్థలుదానితోబాటు ప్రభుత్వ రంగ సహకారంతో నడిచే సంస్థలు స్టేట్ గవర్నమెంట్ అండ్ ఎలైడ్ సెక్టార్ వీటి గురించి లెక్కులు వేసుకుంటే మనం ఎలా ఉన్నామో తెలుస్తుంది. తెలంగాణా జిల్లాలో చెప్పాలంటే ముఖ్యంగా ఒక్క హైదరాబాదులో మాత్రమే స్టేట్ గవర్నమెంట్ అండ్ ఎలైడ్ సెక్టర్స్‌లో 57, 4079 మంది ఉద్యోగులు ఉన్నారు. పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌లో 23.851 యూనివర్సిటీలలో 3,879 టోటల్ 85,159. ఇది 1985 సంవత్సరం లెక్క 1994-95 సంవత్సరానికి వస్తేఒక్క హైదరాబాదులోనే మొత్తం ఉద్యోగులు 99826 మంది ఉన్నారు. మిగతా అన్ని జిల్లాలు ఈ క్రమంలో ఉన్నాయి. మీరిచ్చిన లెక్కల ప్రకారమే చెబుతున్నా ఇరిగేషన్ అండ్ పొటెన్షియాలిటీ కూడా అదే పరిస్థితిలో ఉంది. ఈ ప్రభుత్వం వారు స్కీములు చేశారు, చాలవు. దీని అభివృద్ధికి అవసరమైనటువంటి విద్యారంగంలో, ఇతర రంగాలలో పరిశ్రమలు అభివృద్ధి అయినాయంటే హైదరాబాదులో అయినాయి ఉత్తరాంధ్రలో అయినాయి, మిగతా చోట్ల ఎక్కడా కాలేదు. ఉత్తర ఆంధ్రలో విశాఖ ఉంది కాబట్టి. అక్కడ సముద్రం ఉంది కాబట్ట అక్కడ అభివృద్ధి జరిగింది అక్కడ తప్ప ఇంకెక్కడా తెలంగాణా జిల్లాలలో

గానీ, రాయలసీమలో గాని అభివృద్ధి జరగలేదు. మీరు కొత్తదంటూ పెట్టింది లేదు. పాతవి పోతున్నాయి. అందువల్ల సీరియస్‌గా ఆలోచించి ఈ దార్ఢ్య పురోభివృద్ధికి మనం తోడ్పడాలి. ఇక్కడ ఉన్నటువంటి ఖనిజసంపద ఇక్కడ ఉన్నటువంటి అటవీ సంపద, ఇక్కడ నీటి సంపద మొదలైన వనరులన్నింటినీ అందరం కలిసి సమీకరించుకొని, ఏవయితే వెనుకబడిన జిల్లాలు ఉన్నాయో వాటికి ప్రాధాన్యం ఇచ్చి బాగు చేసుకోవడం ద్వారా మన సమస్యలు పరిష్కారం అవుతాయి. ఒక్కొక్క రంగంలో కల్టివబుల్ ల్యాండ్ ఎంత, చెరువులక్రింద ఎంత బ్యాంక్ క్రింద ఎంత అన్నది నేను లెక్కలు విడిగా తీసారు ఇప్పుడు చెప్పగలను, కానీ టైమ్ లేదు. మాట్లాడే ఓపిక కూడా నాకు లేదు. అందుకని కొన్ని చారిత్రక వాస్తవాలను కప్పిపుచి ఈ అభివృద్ధికి అంధ్రులే కారణం, రాయలసీమ వారు కారణం, తెలంగాణా వారు కారణం అని ఆలోచిస్తే మార్గం దొరకదు. వెనుకడిన ప్రాంతాలు వెనుకబడటానికి కారణం చారిత్రక కారణాల, బ్రిటిష్ వారి ప్రాపకం విభజించి పాలించు అనే సూత్రం ఈ జాతిని ముక్కలు చెక్కలుగా చేసింది. దానికి వ్యతిరేకంగా పోట్లాడి జాతిని సమైక్యం చేయాలి. సమైక్యంగా పోట్లాడి, కేంద్రంతో పోట్లాడి వనరులు సమీకరించుకొని రాష్ట్రాన్ని బాగు చేయాలి. అందుకనే రామారావు గారి ప్రభుత్వానికి గానీ ఇప్పుడు చంద్రబాబుగారి ప్రభుత్వానికి గానీ ఆనాడు, ఒకచర్చ జరిగిన నాడు చెప్పాము. వెనుకబడిన ప్రాంతాలను బాగు చేసుకోవడానికి మీరు కొన్ని స్కీమ్సు రూపొందించారు. సంతోషమే, దానికి ప్రాధాన్యం ఇవ్వండని చెప్పాము. ఇప్పటికైనా తెలుగుదేశానికి చెబుతున్నాము. కాంగ్రెస్‌తో సహా అన్ని పార్టీల వారికి చెబుతున్నాము. రాజకీయ నిరుద్యోగులు ఎప్పటికప్పుడు తమ ఉద్యోగాల పరిష్కారం కోసం, రీజనల్ సెంటిమెంట్స్ రెచ్చగొడితే ఆ ఊబిలో పడి ఇంతవరకూ ప్రత్యేక ఆంధ్ర, ప్రత్యేక తెలంగాణా అని రాష్ట్రం వందల కోట్ల రూపాయలు నష్టపోయింది కొంతమంది కాంగ్రెస్ వారి గురించి నేను అనటం లేదు. నేటికీ 75, 80 శాతం మంది కాంగ్రెస్ విధానాలను అంటిపెట్టుకొని వున్నారు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కావాలని వారు కొరుకుంటున్నారని నేను అనుకుంటున్నాను కాబట్టి దానికి ఎలాంటి ప్రాంతీయ సెంటిమెంట్స్ రాకుండా ఈ వెనుకబడిన ప్రాంతాల వారీగా అభివృద్ధికి పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తూ మీరు నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, ఈరోజు ఈ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి చర్చ చేసుకోవడం చాలా సంతోషకరమయిన విషయం. ఇది ఎంతో కీలకమయింది ఈరోజు సమాజంలో వేర్పాటువాదాన్ని తెస్తున్నారు. ప్రత్యేకంగా తెలంగాణా కావాలని కోరుతున్నారు. ఈ సమస్యను ఎలా తీర్చాలని మన నాయకులు దీని కొరకు ఈరోజు కేటాయించి చర్చించడం జరగింది. నాకంటే ముందు చాలా మంది శాసనసభ్యులు ప్రజలయొక్క వాణిని వారు చెబుతున్న మాటలను సభకు తెలియచేశారు. మనం మాట్లాడేటప్పుడు కొన్ని విషయాలు మాట్లాడక తప్పదు. గతంలో 1956 లో సమైక్య ఆంధ్ర ఏర్పడినప్పుడు ఆరోజు కొన్ని వర్గాల ప్రజలు కోరారు. ఏమిటంటే సామాజికంగా, ఆర్థికంగా విద్యాపరంగా వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చెందని ప్రాంతంలో కలుపుతున్నారు. భవిష్యత్తులో వెనుకబడిన ప్రాంతానికి అన్యాయం జరగకుండా ఉంటుందా అనే వాదన వచ్చినప్పుడు ఆనాడు అధికారంలో

వున్నపాలకులు, తప్పకుండా వెనుకబడిన ప్రాంతాన్ని కాపాడి, వారి హక్కులను కాపాడుతాము అనేమాట చెప్పారు. ఆరోజు అందరినీ ఒకచోట కలిపి, ఒకేభాష మాట్లాడుతారు కాబట్టి అందరూ కలసిమెలసి ఉండాలని చెప్పడం జరిగింది దానికి ఈ ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి 41 సంవత్సరాలు దాటిన తరువాత ఎంతవరకూ న్యాయం చేశారని ఆత్మ పరిశీలన చేసుకోవాలని మనవి చేస్తున్నాము. 41 సంవత్సరాలో దాదాపు 30 సంవత్సరాలు ఒకటే పార్టీ అధికారంలో ఉంది. ఎంతోమంది ముఖ్యమంత్రులు అధికారంలోకి వచ్చినపుడు ,ఎంతో మంది నాయకులు మంత్రులు మారినపుడు, ఎన్నో కార్పొరేషన్లు కమిటీలు వేసుకున్నపుడు ఈ ప్రాంతానికి ఏమి చేశారని ఆలొచిస్తే, తమ సొంత లాభం కోసం చూసుకున్నారే తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి ఎటువంటి ఆలొచనా చేయలేదు. గట్టిగా మాట్లాడితే తమ పదవి పోతుందన్న భావన కావచ్చు లేకపోతే నేను చల్లగా ఉంటే చాలు నాకేం పోయిందిలే అన్న భావన కావచ్చు. ఏది ఏమైనా కాని, అనుకున్నంత మేరకు అభివృద్ధి సాధించలేక పోవడం జరిగింది.

5.00 సా॥

ఈరోజు కొన్ని విషయాలు తీసుకుంటే. రాష్ట్రంలో ఉన్న కల్టివబుల్ ల్యాండ్ లెక్కలోకి తీసుకుంటే ఆంధ్ర ప్రదేశ్ ఉండే మొత్తం వైశాల్యంలో తెలంగాణాకు ఎంత వైశాల్యముంది. ఆంధ్ర ప్రాంతంలో ఎంత ఉంది, రాయలసీమలో ఎంతుంది అనే విషయాలను మనం ఆలోచించాలి. ఈ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతంలో దాదాపు 64 లక్షల ఎకరాల కల్టివబుల్ ల్యాండ్ వుంటే ఎంతమనం కల్టివేట్ చేసుకుంటున్నాము 46 లక్షల కల్టివబుల్ ల్యాండ్ కోస్తాలో ఉంటే ఎంత కల్టివేట్ చేసుకుంటున్నారు సరియైన నీరు పడలేదని అన్నారు తెలంగాణాలో పెద్ద పెద్ద నదులు ప్రవహిస్తున్నా , అవి సముద్రంలో కలసి పోతున్నాయి పల్లంలో వుండే ప్రాంతాల వారికి సహజంగా లాభం జరగాలి వారికి లాభం జరుగుతూనే ఉంది. ఆనాటి పాలకులు తెలంగాణా ప్రాంతంలో డ్యామ్‌లు కట్టేటపుడు కాని, పెద్ద పెద్ద ప్రాజెక్టులు కడుతున్నపుడు కాని, ఇక్కడ డ్యామ్‌లు కడుతున్నాము.ఇక్కడ ఉండే వారి పొలాలనుముంచుతున్నాము, గ్రామస్తులకు ఇబ్బంది కలిగిస్తున్నాము ఈ గ్రామాలకు ఏమైనా ప్రయోజనం చేకూర్చే విధంగా ఆలోచించి ఉంటే బాగుండేది.

నాగార్జున సాగర్ డ్యామ్ తీసుకుంటే. నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలు మిలిగిపోయాయి. కాని మహబూబ్ నగర్ జిల్లాకు ఎంతవరకూ న్యాయం జరిగిందని చూసుకుంటే, ఫలితం శూన్యం ఏదో కొద్దిపాట లాభం జరిగి ఉండవచ్చు కాని మెజారిటీ లాభం క్రింది వారికే జరిగింది కాని పొలాలు మిలిగిపోయిన వారికి మాత్రం జరగలేదు శ్రీశైలం ప్రాజెక్టు తీసుకుంటే - మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్రంలో అన్నిటికంటె బాగా వెనుకబడ్డ జిల్లా అటువంటి మహబూబ్‌నగర్ జిల్లాలో 56 గ్రామాలు మిలిగిపోయాయి 30.000 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు ఒక్క ఎకరానికి కూడా ఒక్క నీటిబొట్టు రాలేదు. ఆనాడు పరిపాలకులు దానిని డిజైన్ చేసినపుడు ఈ శ్రీశైలం డ్యామ్ క్రింద ఇంతమంది నిరాశ్రయులవు తున్నారు కదా, ఇంతమందిని ముంచుతున్నాము కదా. దీనిద్వారా వారికి లాభం చేకూరుద్దాము అని ఆలోచన చేసి ఉంటే బాగుండేది తెలుగు గంగ ప్రాజక్టు కట్టుకున్నపుడు తెలుగు గంగ కెనాల్‌తో పాటు శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ పెట్టారు. దానితో

పాటు ఎస్కేప్ ఛానల్ క్రొత్తగా త్రవ్వుతున్నారు. ఇది వరకు ఉండే కె.సి. కెనాల్ ద్వారా కల్టివేట్ అవుతున్న ల్యాండ్‌ను ఇంకా దానిని స్ట్రెంగ్తెన్ చేయడం కోసం, ఆయకట్టును జాగ్రత్త చేసుకోవడం కోసం మాత్రమే దానిని కట్టుకోవడం జరిగింది

కాని ఇదే పరిపాలకులు ఆర్.డి.ఎస్. కెనాల్ ఆనాడు రాష్ట్రం ఏర్పడనపుడు నైజాం కాలంలో తుంగభద్ర డ్యామ్ నుంచి 85,000 ఎకరాలకు నీరు పారవలసిన పరిస్థితి ఉంటే 25,000 ఎకరాలకు కూడా నీరు పారడం లేదనే ఆలోచన చేయలేదు. దీనికి ఆలోచన చేయాలి. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు కె.సి కెనాల్‌పైన సుంకేసుల కెనాల్ పాతది తీసివేసి క్రొత్తది కడదామని అనుకున్నపుడు తిరిగి మహబూబ్‌నగర్ జిల్లా రాజోలి వద్ద గ్రామస్తుల పాలాలు మిలిగిపోయాయి. మహబూబ్‌నర్ జిల్లా వారికి ఏమైనా ప్రయోజనకరంగా చేద్దామనే ఆలోచనచేశారా అంటే ఏమీ చేయలేదు.

విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే, మహబూబ్‌నగర్ జిల్లాలో లేక లేక జూరాల ప్రాజక్టుకు శంకుస్థాపన చేశారు. ఆ ప్రాజెక్టు శంకుస్థాపన వేసినప్పటినుండి సంవత్సరానికి కోటి రూపాయలు ఇస్తూ వచ్చారు. 1983లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు ఈ ప్రాజెక్టు వెనుకబడ్డ ప్రాంతంలో ఉంది. ప్రాజెక్టుకు కోటి రూపాయలు ఇస్తే లాభం లేదని రు. 20.00 కోట్లు ఇవ్వడం జరిగింది. తద్వారా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం ఎక్కువ నిధులను ఇచ్చి, సాధ్యమైనంత త్వరలో పూర్తి చేద్దామని అనుకున్నారు. మేము కూడా సంతోషించాము. మాకు ఆ డ్యామ్ కంప్లీట్ అయ్యేవరకూ డిజైన్ అర్థం కాలేదు. మొన్న కంప్లీట్ అయింది. ముఖ్యమంత్రిగారు ఇనాగ్యురేట్ చేయడం కోసం వస్తే తెలిసింది. అంతకంటె విచిత్రమైన ప్లాన్ ఏ మేధావి ప్లాన్ చేయలేడు. అటువంటి ప్లాన్ ప్రపంచంలో ఎక్కడా కనపడదు. ఒక సామాన్యమైన మనిషి. చెవిలో బీడీ పెట్టుకొని తిరిగే రైతు తన పాలంలో కుంట తీసుకుంటే, తూము క్రింద పంటుంది అలుగు పైకి ఉంటుంది మొదట ఆ నీరు ఆకుంటలోని చేరితే, అంటే రిజర్వాయర్‌లోకి నీరు చేరితే, తూము ద్వారా కాలువలకు నీరు చేరితే తూము ద్వారా కాలువలకు నీరు చేరి పంటలు పండడానికి అవకాశం ఉంటుంది. కాని విచిత్రమైన పరిస్థితి జూరాల ప్రాజెక్టులో తూము పైకి ఉంది. అలుగు క్రిందకు ఉంది.

డ్యామ్‌లోకి నీరు వచ్చిన వెంటనే కాలువలోకి పోకుండా క్రిందనదిలోకి పారుతూ ఉంటుంది. నీరు కాలువలోకి రావాలంటే, 2 మీటర్ల హైట్‌లో గేట్లు మూసుకోవాలసిన అవసరం ఉంది. ఇంత బ్రహ్మాండమైన తెలివిగల ఇంజనీర్లు మన రాష్ట్రంలో వున్నారంటే, వారికి నోబుల్ బహుమతి ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇదెలా ఉందంటే ఒక చేత్తో అన్నం పెట్టి ఇంకొక చేత్తో తన్ని లాక్కున్నట్టుగా ఉంది. జూరాల ప్రాజక్టు కట్టిమా తెలంగాణా జిల్లాల వారిని మోసం చేయడం జరిగింది. దీనికి బాధ్యులెవ్వరు? ఆనాడు కాంగ్రెసు ప్రభుత్వం వారు ప్లాన్ తయారు చేసినపుడు డిజైన్ వేసినపుడు ఆలోచించలేదు. ఎందుకని అడుగున్నాను. ప్లాన్ వచ్చేసింది. కట్టుకుందాము: రాయి వేసేద్దాము, అనుకున్నారే తప్ప దీనివల్ల జిల్లా వాసులకు ఏమి లాభమని ఆలోచించలేదు. సురేష్ రెడ్డి గారు చెప్పినట్లుగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటిమచి భీమా ప్రాజెక్టు పుట్టింది. ఆనాడు నైజాం పరిపాలన నుంచి భీమా

ప్రాజెక్టును చేద్దామనుకుంటే, ఈనాడు భీమా ప్రాజెక్టుకు సి డబ్ల్యు సి నుంచి క్లియరెన్సు వచ్చింది. అయినప్పటికీ ఆనాడు బడ్జెట్‌లో రు. 20.00 లక్షలు మాత్రమే కేటాయించడం జరిగింది. దీంతో ఎలా కంప్లీట్ చేయగలం ? భీమా ప్రాజెక్టు ద్వారా వెనుకబడ్డ ప్రాంతమైన మా మహబూబ్ నగర్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు నీరు లభిస్తుంది, పంటలు పండుతాయి అనుకుంటే ఈ రు. 20.00 లక్షలతో డ్యామ్ అసలు మొదలు పెడతామా, కనీసం ఫౌండేషన్‌కు అయినా సరిపోతుంది అనే అనుమానం వస్తుంది. కనీసం రు. 20.00 కోట్లు అయిన కేటాయించవలసిన అవసరం ఉంది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపుడు తెలంగాణాలో పనిచేసిన ఉద్యోగస్తుల యొక్క సర్వీసులను క్రమబద్ధీకరిస్తామని వారికి అన్యాయం చేయమని చెప్పడం జరిగింది. ఇరిగేషను డిపార్టుమెంటులో దాదాపు 700 మంది ఇంజనీర్లను ఆనాడో మోసం చేసి, ఎవరో ఇతర డిపార్టు మెంట్లునుండి వచ్చిన జూనియర్లకు ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఆ 700 మంది ఆనాటి నుండి కొట్లాడుతూ వారు రిటైర్ అయిపోయారు. కొందరు చనిపోయారు. రిటైరై బ్రతికి వున్న వారికి పెన్షన్‌లో అయినా సరియైన న్యాయం జరగకుండా వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ అసెంబ్లీలో 20 మంది తెలంగాణా ఎం ఎల్ ఎలు సంతకం చేసి ముఖ్యమంత్రిగారికి 4 నెలల క్రితం మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఎంతో అన్యాయం జరిగింది. చనిపోయిన వారి కుటుంబాల వారిని ఆదుకోవలని చెబితే, దానిపై ఇంతవరకు స్పందించలేదు ఆమెమోరాండమ్‌ను బయటకు తీసి, ఆ కుటుంబాల వారికి ఆదుకోవాలని మనవి చేస్తున్నాము.

అధికారులు ఎలా రిపోర్టు తయారు చేశారో తెలియదు కాని, ఆ రిపోర్టు ప్రకారం అన్నిటికన్నా బాగా నష్టపోయిన జిల్లాలు కృష్ణా, తూర్పుగోదావరి. వెస్ట్ గోదావరి జిల్లాలు . 1956 లో కృష్ణా జిల్లాల్లో ఆనాడు కెనాల్స్ ద్వారా కల్టివేట్ అవుతున్న ల్యాండ్ 2,51, 592 హెక్టార్లు కాని ఈనాడు 1994 వచ్చేనరికి 2,41,000 లకు అది వచ్చింది. 10,000 హెక్టార్ల పాలం ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కృష్ణా జిల్లా రైతులు నష్టపోయారు, ఎందుకు చేశారో, కాంగ్రెసు పాలకులు చెప్పాలి. బాపిరాజుగారి జిల్లా అయిన పశ్చిమ గోదావరి చూసినట్లయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు 2,45, 087 హెక్టార్ల పాలం కెనాల్స్ ద్వారా కల్టివేట్ అయ్యేది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత అంటే 40 సంవత్సరాలకు చూసుకుంటే అంటే 1,94,000 ఎకరాలకు వచ్చింది. 50,000 హెక్టార్ల పాల్లాన్ని ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత పశ్చిమ గోదావరి ప్రజలు నష్ట పోయారు. తూర్పు గోదావరి జిల్లా చూసినట్లయితే పేజి నెం. 12 ని రెవిన్యూ మంత్రిగారు చూడవలసిందిగా తమద్వారా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందు 1,99. 159 హెక్టార్ల పాలం సాగులో ఉంటే 40 సంత్సరాల తర్వాత 1,83,000 హెక్టార్లకు ఇప్పుడుంది. దాదాపు, 17,000 హెక్టార్ల పాలం ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కోల్పోవడం జరిగింది. ఈ విధంగా తూర్పు, పశ్చిమ గోదావరి. కృష్ణావాసులు నష్టపోతున్నారని మనవి చేస్తున్నాను. ఈ మూడు జిల్లాలను తప్పకుండా అభివృద్ధి చేయాలి. ఈమూడు జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించి సహాయం చేయాలని కోరుతున్నాము.

5.10 సా॥

ఎలక్ట్రిసిటీ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన రికార్డ్ చూసినట్లయితే చాలా బాధగా ఉంది. తూర్పుగోదావరిలో 12,544 పంపెసెట్లు ఉన్నాయి. అయితే 696.52 మిల్లీ కీలో వాట్స్ కరెంటు ఇచ్చారు. మహబూబ్‌నగర్‌లో 1.01, 743 పంపుసెట్లు ఉంటే 983

కిలోవాట్స్ కరెంటు ఇచ్చారు మహబూబ్‌నగర్ జిల్లాకన్నా సగానికి సగం ఉన్న జిల్లాకు ఎక్కువ కరంటు సప్లయి చేయడం, ఎక్కువ ఏరియా ఉన్న జిల్లాకు తక్కువ కరెంటు సప్లయి చేయడం జరుగుతోంది. మహబూబ్‌నగర్‌లో బావుల మీద ఆధారపడి కల్టివేట్ చేస్తున్నాము ఇటువంటి వారికి సహాయం చేయవలసిన బాధ్యత ఉంది దీనికి ప్రత్యేకంగా సహాయం చేయాలని కోరుతున్నాను

మా జిల్లాలో మనుచింతలపల్లి ప్రాజెక్ట్ గురించి చాలాసార్లు చెప్పడం జరిగింది. ఆ ప్రాజెక్ట్‌ని తప్పకుండా పరిగణనలోకి తీసుకోవాలి. రాష్ట్రంలో తుపాను ఉత్తరాంధ్ర, దక్షిణాంధ్రలో కూడా వచ్చింది మా మహబూబ్‌నగర్ జిల్లాలో 37 మండలాలకు తీవ్ర కరువు ఉందని జిల్లా కలెక్టర్ సమాచారం పంపించారు. ఎక్కడ వర్షాలు పడినా ఎన్నడూ ఒక చుక్క వర్షం పడని జిల్లా 10 సంవత్సరాలుగా కరువుతో ఉన్న ఈ జిల్లాని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ, ప్రభుత్వం మీద ఆ బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను వెనుకబడిన ప్రాంతాలను ఆర్థిక, సామాజిక విద్యాపరంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను ఈనాడు బయట బజారులో విపరీతమయిన ధరలు ఉన్నాయి. మన రాష్ట్రం కలిసికట్టుగా ఉండాలంటే మనమంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే అది సాధ్య పడుతుంది విడిపోతే నష్టపోయేది మనమే అని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ యం. కాశిరెడ్డి (కనిగిరి) :- అధ్యక్షా, ఈరోజు వెనకబడిన ప్రాంతాల మీద మనము చర్చిస్తున్నాము చాలా సంతోషం ముఖ్యంగ ప్రపంచ చరిత్ర చూసినట్లయితే నదులు వెలసిన చోట్ల నాగరికత, అక్కడే జీవనశైలి ఉంది. మనకు దాదాపు 1000 కి..మీ కోస్తా తీరం ఉంది అందువల్ల అక్కడ మొట్టమొదట అభివృద్ధి జరగడం మనం చూస్తున్నాము. ఎక్కడయితే నదులు పూడిపోతున్నాయో. మెరక ప్రాంతాల్లో ఆ విధంగా జరగడం వల్ల మంచినీరు లేక పంటలు పండించుకోలేని పరిస్థితులు మన చరిత్ర చెబుతోంది ఎంతోమంది మహానుబావులు ఆత్మబలిదానంతో ఈ స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి 41 సంవత్సరాలు అయినా ఈరోజు చాలా గ్రామాల్లో కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదు అటువంటి దురదృష్ట పరిస్థితిలో ఉన్నాము అభివృద్ధి పరంగా ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూసినట్లయితే ఏ ప్రాంతమూ, ఏ రీజిన్ పూర్తిగా అభివృద్ధి చెందిందని చెప్పడానికి వీలు లేదు ఫ్యూడల్ సిస్టం నుండి మనమే పాలించుకునే స్థితికి వచ్చినప్పటికి లెక్కలు చూసినట్లయితే అంచానలు మించినట్లు తెలుస్తోంది ప్రొడక్షన్ ఆఫ్ రైస్ చూస్తే 1956-57లో కోస్తాలో 23.38 లక్షల టన్నులు పండేది. 1994-95 లో 60. 68 లక్షల టన్నులకు పెరిగింది రాయలసీమకి 4 25 లక్షల టన్నుల నుండి 5.38 లక్షల టన్నులకు పెరిగింది తెలంగాణాలో 6 44 లక్షల టన్నుల నుండి 26.71 లక్షల టన్నులకు పెరిగింది

వెటర్నరీ ఇన్స్‌టిట్యూట్స్ 1956-57 కోస్తా ఆంధ్రలో 110 ఉంటే, 1994-95 కి 1,729 ఏర్పడ్డాయి. రాయలసీమలో 1956-57లో 69 ఉంటే, 1994-95 కి 909 ఏర్పడ్డాయి తెలంగాణా 1956-57లో 106 ఉంటే 1994-95కి 1872 అయినాయి రీజన్స్ వారీగా చూసినా ఏ ఒక్కటి పూర్తిగా డెవలప్ అయిన పరిస్థితి కనబడడం లేదు. కాని ప్రతి జిల్లా వారీగా చూస్తే మెట్ట ప్రాంతంలో కనీసం త్రాగడానికి నీరులేక పండడానికి పంటలు లేని పరిస్థితులలో కనీసం ప్రయాణించడానికి వసతులు లేవు. రోడ్లు లేవు. వాటన్నింటిని ప్రభుత్వం దృష్టిలో

పెట్టుకోవాలి. కేవలం ఒక ప్రాంతానికి అన్యాయం జరిగిందని ప్రత్యేకంగా తెలంగాణా అభివృద్ధిని సాధిస్తామని చెప్పడం పరిపాటు గతంలో మనం చూసాము. తెలంగాణా కోసం పోరాటం చేసి, ఆరోజు బ్రహ్మానందరెడ్డి గార్ని ముఖ్యమంత్రి పదవి నుండి దించడానికి ఆందోళన చేసారు. ఆ తరువాత జయేంద్ర ఉద్యమమని లేవనెత్తి అప్పటి ముఖ్యమంత్రి అయిన పి.వి. నరసింహారావుని దించడానికి చేశారు. కేవలం ముఖ్యమంత్రులను దించడానికి మాత్రమే ఈ ఉద్యమాలు ఉపయోగ పడ్డాయి. కాని ఏ మాత్రం ఆ ప్రాంత నాయకులు ఆ ప్రాంతానికి ఒరిగపెట్టేది ఏమీ లేదు. అప్పుడు ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారిని దించడానికి ఈ జంట నగరాల్లో మతకలహాల పేరుతో ఎన్నో ప్రాణాలు బలిగొనబడ్డాయి. అటువంటి ధోరని ప్రజలలో రేకిత్తంచకుండా ఈ గౌరవసభ ద్వారా హుందాగా చర్చించుకోవాలి. ఏ జిల్లాను చూసినా మండల వారీగా చూసినా అభివృద్ధి జరగలేదు. మనకున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ద్వారా, సేటలైట్ ద్వారా ఏ ప్రాంతంలో ఏవిధంగా అంటే ఏరంగంలో వెనకబడి ఉందో చూసి డెవలప్ చేస్తే బాగుంటుంది. ముఖ్యంగా వెలిగొండకి శ్రీశైలం డ్యాం నుండి డైరెక్ట్‌గా టాప్ చేసిఈస్ట్ నలమలసాగర్‌గా మారిస్తే,కడపలో బద్వేల్ నెల్లూరులో ఉదయగిరి, ప్రకాశం కనిగిరి, కంభం గిద్దలూరు, మార్కాపూర్, కందుకూరు ఈ ప్రాంతాలలో లక్షలాది ఎకరాల బీడును సస్యశ్యామలము చేసే అవకాశము ఉంటుంది. బచావత్ అవర్డు ప్రకారం 800 టి.యం.సి. వాటర్ ఈ రోజు సక్రమంగా ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నాము. కోస్తా కమిటీ 1952 లో ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం ఎడారి ప్రాంతాలుగా మారిపోతున్న వాటికి సాగర్‌జలాలు అందించాలంటే కొన్ని ప్రాంతాలకే అందింది. కరువు కాటకాలతో నిత్యం అల్లాడే. ప్రాంతాలను ప్రక్కకు నెట్టడం జరిగింది.నాగార్జున సాగర్ సెకండ్ ఫేప్ సరయిన కాలంలో చేయనందువల్ల కొన్ని ప్రాంతాలు శాశ్వతంగా సమాధి అయినాయని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. ఇక పశ్చిమ కనుమలకు పోతే ఋతుపవనాలు రావు. కోస్తా తీరంలో సముద్ర తుఫాను వచ్చినపుడు వర్షం రాదు. నేను చెప్పిన ప్రాంతాలకు ఐడెంటిపై చేయాలి. కనిగిరి, ఉదయగిరి, అక్కడ నుండి దాదాపు భారతదేశం అంతా మైగ్రేట్ అయినారు ఉన్నారు. ఎక్కడ చూసినా రిక్షా తొక్కడం గాని, సోడా అమ్ముకోవడం గాని, ఇటుక బట్టీలు పెట్టుకున్నవారుగాని, లాడ్జీలలో పని చేసేవారు గాని అంటే ఈమెట్ట ప్రాంతాలకు చెందిన వారు మహబూబ్‌నగర్ అటువంటి బ్యాక్‌వర్డ్ ఏరియా నుండి వెళ్ళినవారు ఈ పనులు చేస్తున్నారు ఇటువంటి దుర్భర జీవితాలను గడిపే వారిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మనవి చేస్తున్నాను.

5.20 సా॥ ఎందుకంటే వారి జీవితానికి ఒక ఉదాహరణ నేను ఇస్తాను. మనం వ్యవసాయ భాషలో త్రవ్వుతూ ఉంటే, 30, 40 అడుగులు త్రవ్వుతుంటే కొన్ని కప్పలు బయటికి వస్తాయి. అప్పుడు మనకు ఆశ్చర్యం వేస్తుంది. ఇన్నడుగుల లోపల ఆ కప్పలు ఎలా బ్రతుకుతున్నాయి. అన్నది విచిత్రమైన విషయం ఇటువంటి జీవితాన్నే కరువు ప్రాంతాలలో ఉన్న ప్రజలు జీవిస్తున్నారు. ఇది ఒక తార్కాణంగా సభకి తెలియచేస్తున్నాను. వ్యవసాయ బావులపై ఆధారపడిన ఈ ప్రాంతానికి మోటార్ పంపు సెట్లు కేటాయించి కనెక్షన్స్ ఇవ్వాలి అని కోరుతున్నాను. ఈ రోజు ఎన్నో పరిక్రమలు ఇల్లీగల్‌గా కరంటు తీసుకొంటున్నాయి. వ్యవసాయ పంపు సెట్లపై ఆధారపడిన మెట్ట రైతాంగాన్ని ఆదుకోవానికి ఈ ఇల్లీగల్ కరెంటు తీసుకొంటున్న వాటిని క్రమబద్ధీకరించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. వెనుకబడిన

ప్రాంతాలలో పశు సంపదపై ఆధారపడిన వారు చాలా మంది ఉన్నారు. కాబట్టి అక్కడ పశువైద్య శాలలు నెలకొల్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను 1904 లో కనిగిరి పై రిజర్వాయరు చేయడానికి బ్రిటిష్ వారు ముందుకు వచ్చి కొంత బ్రైన్చ్ కటింగ్ చేసి ప్రారంభించారు ఆనాడు కోస్టల్ వారికి తెచివి తేటలు ఎక్కువ. నెల్లూను జిల్లాబుచ్చిరెడ్డి పాలెం వారు బ్రిటీష్ వారిని మేనేజ్ చేసి బుచ్చిరెడ్డి పాలెం వద్ద కనిగిరి రిజర్వాయర్ కట్టారు మా ప్రాంతం అభివృద్ధి కాలేదని మేము అంటే మీకేమి కనిగిర రిజర్వాయర్ ఉందని పుష్కళంగా లక్షలాది ఎకరాకలు నీరు పారే అవకాశం ఉందని అంటున్నారు.కానీ మా కనిగిరి ర్విజర్వాయర్ లేదు. పాలేరు దగ్గర బ్రైన్చ్ కటింగ్‌కి రెండు కోట్ల రూపాయల పని ఉంది. ఇప్పటికైనా ఆ స్కీమ్ మంజూరు చేయండంటే కావడం లేదు. ఏ ప్రపంచం బ్యాంకు నిధులు వచ్చినా కావడం లేదు. ఆకలితో ఉన్న వాడిని ఆదుకోడానికి అక్కడ ఉన్న ప్రజలకు సహాయం చేయాలి. ఇక్కడి ప్రజలు మైగ్రేట్ అవుతున్నారు హైదరాబాదు విశాఖపట్టణంలలోనే జనాబా పెరుగుతోంది మిగతా ఏ ప్రాంతంలోనూ పెరగడం లేదు. ఎందుకంటే ఉన్న వసతులు అక్కడే ఎక్కువగా పెరుగుతున్నాయి. 1981 సెన్సెస్ ప్రకారం చూస్తే అక్కడ జనాభా పెరగడం లేదు. బిడ్డల్ని పుట్టిస్తున్నారు కానీ అక్కడి ప్రజలు మైగ్రేట్ అవుతున్నారు అందుకే అక్కడ డెవలప్‌మెంట్ లేదు. వీటిని పరిగణలోకి తీసుకొని డెవలప్ చేయాలని కోరుతున్నాను వరల్డ్ బ్యాంకు నిధులో లేక వేరే నిధులో తెచ్చుకుని రెండు వేల సంవత్సరం నాటికి వీటిని కంప్లీట్ చేయాలి. లేకపోతే కర్నాటక మాదిరిగా రైతుల మాదిరిగా రైతు ఉద్యమాలు తీసుకు వచ్చి ఇరిగేషన్ బాండ్స్ తీసుకువచ్చైనా ప్రాజెక్కులు చేపట్టండి లేకపోతే భావితరం ప్రజలు మనలను క్షమించరని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.కె. చరితసింహారెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల గురించి, అభివృద్ధి గురించి ఈ చర్చలో పాల్గొనేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, రీ ఆర్గనైజేషన్ ఆఫ్ స్టేట్స్ అయిన తరువాత 1956వ సంవత్సరం తరువాత ఎన్నో బాధలు పడ్డాము. ఎన్నో కష్టాలు అనుభవించాము. రాష్ట్రంలో ఎన్నో ఉధ్యమాలు వచ్చాయి. ఈ రాష్ట్రం సమైక్యంగా, సమైక్య ఆంధ్ర రాష్ట్రంగా ఉండిపోయింది. ఈ 40 సంవత్సరాలు మంచికి, చెడుకు ఒక కుటుంబంగా, అన్నదమ్ముల లాగా లేక భార్యాభర్తల లాగానో మన మందరం మెలిగాము. కానీ ఈ రోజు కొందరు తెలంగాణా అనడం. కొందరు మళ్ళీ ఆంధ్రా అనడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను. గతంలో తమ తమ స్వార్థ రాజకీయాల కోసమో, రాజకీయ కుర్చీల కోసమో కొందరు నాయకులు తెలంగాణా అన్నారు. కుర్చీలతో లబ్ధి పొందారు. వారి ప్రభుత్వములో వారే పోరాడుకొని కుర్చీలు పొందగా నోరు మూసుకోవడం జరిగింది. నేడు కుర్చీల ఆశతో ఎవరూ లేరు. ప్రతి ఒక్కరికీ వెనుకబడిన ప్రాంతాలని అభివృద్ధి పర్చాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఈ రోజు అందరం కలిసి ఆలోచించాల్సి ఉంది. ఈ 40 ఏళ్ల చరిత్రలో ఈ రోజు మనం విడిపోయి వేరే రాష్ట్రాలుగా ఏర్పడే కంటే మనసా వాచా, నిజాయితీగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారంటే రాష్ట్రానికి పిత్రు సమానులు అనుకొందాము. ఒక కుటుంబములో ఇద్దరు అన్నతమ్ములు ఉంటే తమ్ముడు ఏదైనా వస్తువు కోసం మారాం చేస్తే

ఆ ఇంటి పెద్ద అన్నకు నచ్చచెప్పి ఆ వస్తువుని తమ్మునికి ఇచ్చి వేస్తారు ఆ విధంగానే అభివృద్ధి చెందిన ప్రాంతాల ప్రజలు వెనుకబడిన ప్రాంతాల వారి గురించి ఆలోచిస్తే బాగుంటుంది. ఒక చిన్న ఉపోద్ఘాతము చెపుతాను

اندھیرے میں جو بیٹھے ہیں مگر پھر بھی ہرے ہو روشنی والو۔

తెలంగాణా ప్రాంతము వెనుకబడిన ప్రాంతాలనే మబ్బులో ఉన్నాయి. దీనికి వెలుగు ప్రసాదించాల్సిన బాధ్యత అభివృద్ధి చెందిన ప్రాంతాలపై ఉన్నది. ఈ అభివృద్ధికి వారు తీసుకునే సహాయాన్ని కొద్ది రోజుల తీసుకోక ఓపిక పడితే ఈ రాష్ట్రాన్ని వెనుకబడిన ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయడానికి అస్కారం ఉంది ఒక చిన్న ఉదాహరణ చెపుతాను ఈరోజు ప్రభుత్వం సర్వీసులలో సెక్రటేరియట్‌ని ఉదాహరణంగా తీసుకొంటే అందులో అభివృద్ధి ,చెందిన ప్రాంతాల వారు 85 శాతం ఉన్నారు వెనుకబడిన ప్రాంతాల వారు 15 శాతం మాత్రమే ఉన్నారు.

(అంతరాయం)

వెనుకబడిన ప్రాంతాల గురించే మాట్లాడుతున్నాను తెలంగాణా. ఆంధ్రా అని మాట్లాడడం లేదు. నాల్గవం తరగతి ఉద్యోగుల విషయానికి వస్తే 62 శాతం వెనుకబడిన ప్రాంతా వారు ఉంటే 38 శాతం అభివృద్ధి చెందిన ప్రాంతాల వారు ఉన్నారు. ప్రయివేట్ సెక్టర్ విషయం ఆలోచిస్తే 75 శాతం అభివృద్ధి చెందిన ప్రాంతాల వారు ఉద్యోగాలు పొందుతూ ఉంటే వెనుకబడిన ప్రాంతముల వారు కేవలం 25 శాతం ఉద్యోగాలు పొందుతున్నారు ఈ పరిస్థితులలో ఏ రకమైన న్యాయం చేకూర్చ బోతున్నాము. అభివృద్ధి చెందిన ప్రాంతము వారు డబ్బు పెడుతున్నారు. ఎంప్లాయిమెంట్ ఆలోచించి ఉద్యోగాలు ఇవ్వండి చట్టప్రకారం ఏరకమైన చర్యలు తీసుకోవాలనెది ఆలోచించి చట్ట రూపంగా చర్యలు కల్పిస్తే వెనుకబడిన ప్రాంతా యువతీ యువకులకు న్యాయం చేసిన వారం అవుతాము ఈ రోజు నక్సలైట్ వ్యవస్థ రాష్ట్రంలో ప్రబలి ఉంది ఈనక్సలైట్స్ వ్యవస్థ శ్రీకాకుళం నుంచి పుట్టుకు వచ్చి పెనిట్రేటై తెలంగాణాలో అతి పెద్ద రాక్షసి రూపంగా పెరుగుతోంది శ్రీకాకుళంలో ఉండకుండా ఇక్కడకు ఎందుకు వచ్చిందంటే కొందరిలో అనుమానాలు ఉన్నాయి అభివృద్ధి చెందిన వారి కౌటిల్యం అని అంటున్నారు.

(అంతరాయం)

ఎడ్యుకేషనల్ ప్యారామీటర్స్ ఆలోచిస్తే మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేకించి మహిళా విద్య గురించి ఆలోచిస్తే 0.8 పర్సెంట్ ఉంది. అభివృద్ధి చెందిన ప్రాంతం విద్యా పర్సెంటేజి వెనుకబడిన ప్రాంతం విద్యా పర్సెంటేజ్ క్యాలుక్‌లేట్ చేస్తే పాలకులు

ఎంత వరకు న్యాయం చేశారో తెలుస్తుంది. ఈ విషయమై అన్ని పార్టీలు ఆలోచించాల్సిన బాధ్యత అవసరం ఉంది.

5.30 సా॥ డ్యామ్ ద్వారా ఒక ఎకరానికి నీరు ఇవ్వాలంటే 50 వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. 50 వేల రూపాయలు ఖర్చు పెట్టే మనం రైతు దగ్గర నుంచి 250/- రూపాయలు వసూలు చేస్తున్నాము. వెనుకబడిన ప్రాంతంలో కరెంటు ద్వారా ఒక ఎకరానికి నీరు పారించాలంటే వెయ్యి రూపాయలు అవుతుంది దీనికి ఈక్వేషన్ కరక్టుగా ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. సైంటిఫిక్‌గా ఈక్వేషన్ చేసి డ్యామ్ ద్వారా నీరు ఇచ్చే వారికి కరెంటుద్వారా బావులద్వారా లబ్ధి పొందే వారికి రేషనలైజేషన్ ఈక్వేజేషన్ చేస్తే బాగుంటుంది. ఆరోజు రాష్ట్రం అభివృద్ధి బాగుపడుతుంది. ఈరోజు రాష్ట్రంలో Power comes from backward areas. Because coal is power. Power అనేది బొగ్గునుండే. ఈ కష్టార్జితం వెనుకబడిన ప్రాంతాల నుంచి బొగ్గు వస్తే విద్యుత్ అభివృద్ధి చేసి అభివృద్ధి చెందిన ప్రాంతాల వారి అభివృద్ధి గురించే ఆలొచిస్తారు. వెనుకబడిన ప్రాంతాల గురించి కూడా ఆలొచించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. అదే విధంగా బొగ్గు ఎక్కడ నుంచి వస్తుందో ఆ ప్రాంతాల వారికే ఎక్కువ పవర్ ఇచ్చి వారికి ఎక్కువ సబ్సిడీ ఇస్తే వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్.డి.ఎస్.కు 18 టి.ఎం.సి వాటరు ఎలాట్ అయినది. ఇప్పటి వరకు 25 సంవత్సరాలు అయినది 8 టి.ఎం.సి. ల నీరు కంటే ఎక్కువ రావడం లేదు. దాని గురించి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నవాడు అడగలేదు. ఈ రొజు ప్రయత్నం చేస్తున్నారు. 90 వేల ఎకరాలకు బదులు 30 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నది. ఆల్‌మట్టి గురించి ఎక్కువ ఆలొచించడం సమంజసనీమమా ? ఆల్ మట్టి గురించి ఆలోచించాలని ఆర్ డి.ఎస్ గురించి ఆలొచించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. గద్వాల్, అలంపూర్ జహీరాబాదు, నారాయణఖేడ్ ,తాండూరు కొడంగల్ ఈ 6 తాలూకాలు గతంలో గుల్బర్గా, రాయచూర్, బీదర్, కర్నాటక, ప్రాంతాలకు చెందినవి. విశాలాంధ్ర ఏర్పడినప్పుడు వెనుకబడ్డ ప్రాంతాల కోసం అని చెప్పి గద్వాల్, అలంపూర్ తాలూకాలకు 17 8 టి.ఎం.సి. ఇస్తే మొత్తం మహబూబ్ నగర్ జిల్లాకు పంచడం జరిగింది. జూరాల ప్రాజెక్టు కట్టినందుకు 40 వేల ఎకరాలు ముంపుకు గురి అయితే గద్వాల్ తాలూకాలో లబ్ధి పొందినది 2వేల ఎకరాలు మాత్రమే. ఆ రకంగా బాధలు కల్గినప్పుడు మేము కర్నాటకకు ఎందుకు పోకూడదని ఆప్రాంతాలలో ఒక అనుమానం వస్తుంది. ఈ అసమానతలు తొలగాలంటే వెనుకబడిన ప్రాంతాల గురించి బాగా ఆలోచించి ఎంప్లాయిమెంటు సర్వేసెస్ అన్నీరేషనలైజ్ చేస్తే బాగుంటుందని చెప్ప మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తూ సెలవు తీసుకొంటున్నాము.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి :- అధ్యక్షా, రాయలసీమలో ప్రతి నిత్యం కరువు కాటకాలకు గురి అవుతున్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి బాగాతెలుసు విజయనగర సామ్రాజ్య కాలంలో రత్నాల రాసులు పోసి అమ్మే రాయలసీమ మాది. అటువంటి రాయలసీమ ఈ రోజు రాళ్ళ సీమ, కరువు సీమగా మారిపోయింది. రాయలసీమ లొ సంవత్సరం సంవత్సరానికి మంచినీటి సమస్య చాలా దిగజారిపోతొంది ఇప్పుడు సుమారు 550 అడుగుల లోతు బోర్లు వేస్తేనే మంచినీరు దొరికే అవకాశం ఉంది. కొంతకాలం జరిగితే

రాయలసీమలో మంచినీరు తగ్గిపోయే పరిస్థితి ఉంది చాలా ప్రాంతాలలో నీరు లేక ఎన్నో కిలోమీటర్లు దూరం వెళ్ళి పంపింగ్ స్కీమ్స్ ద్వారా నీరు తెచ్చుకొనే పరిస్థితి ఉన్నది మా ప్రాంతాల్లో గ్రామ గ్రామానికి మంచినీరు అందుబాటులో లేని పరిస్థితి ఉన్నది. 130 సంవత్సరాల చరిత్ర కల్గిన కె.సి కెనాల్ ఈరోజు అభివృద్ధికి నోచుకోక చాలా దీనావస్థలో ఉంది ఈ మధ్య కాలంలో జపాన్ ప్రభుత్వంలో ఒప్పందం కుదిరిందని తెలిసింది రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించనందున కె.సి. కెనాల్ అప్పటి వరకు ఆలస్యం అవుతుందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను మా ప్రాంతంలో ఈ సంవత్సరం వరదలకు గుర్తై సామిల క్రింద ముంపు గ్రామాలకు చెల్లించవలసిన కాంపన్‌సెషన్ చెల్లించలేదు సమారు 150 మంది చనిపోయారు హంద్రీ, నీవా, గాలేరు నగరి, గండకోట, తెలుగుగంగ, చిత్రావతి, పులివెందుల రిజర్వాయర్, అలగనూరు రిజర్వాయరు, గొరుకల్లు రిజర్వాయర్, అవుకు రిజర్వాయర్ వీటి అన్నింటికి పునాది రాళ్ళువేయడం జరిగింది బడ్జెట్‌లో నామ మాత్రంగ నిధులు కేటాయించడం జరిగింది. బడ్జెట్‌లో ప్రతి ప్రాజెక్కుకు నిధులు కేటాయిస్తున్నట్లు చూపుతున్నారు. వాస్తవంగా ఏమాత్రం ఖర్చుకాని పరిస్థితిలు ఉన్నాయి. నిధులు కేటాయించామని అక్కడ పనులు జరగని కారణంగా నిదులు ఖర్చు కాలేదని చెప్పే దానికి తప్ప అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదు రామకృష్ణగారు మాట్లాడుతూ రాయలసీమలో ముఠా తగాదాలు ఉన్నాయని చెప్పారు నాలుగు నెలలు వర్షాకాలంలోనే మాకు పనులు ఉంటాయి ఆ తరువాత మాకు పనులు ఉండవు మరి ముఠాతగాదాలు ఉండకుండా ఏమి చేస్తాయి చెట్ల క్రింద గోడల క్రింద కూర్చొని వాళ్లను గురించి వీళ్ళను గురించి మాట్లాడుకుంటే తగాదాలు రావడం కొట్లాడుకోవడం జరుగుతుంది రామకృష్ణగారు చెప్పింది నగ్న సత్యం సాగునీరులేని కారణంగా పనులు తక్కువగా ఉంటున్నయి సాగునీరు ప్రొవైడ్ చేయండి పొట్లాటలు అన్నీ తగ్గిపోతాయి అని మీ ద్వారా తెలియ చేస్తున్నాను. ప్రజలకు సమృద్ధిగా పనులు కల్పించడానికి మా రాయలసీమలో మూడు పంటలకు సాగునీరు ఇచ్చినట్లయితే కొట్లాటలు తగ్గిపోతాయి. అందరు కూడా పాలం పనుల్లో నిమగ్నమైపోయి వారు కూడా ఆదాయానికి అలవాటు పడిపోయి ఫ్యాక్షన్సుకు

5.40 సా॥ స్వస్తి చెప్పే అవకాశం ఉందని మీ దృష్టిక తీసుకొన్నాను పనులు లేకపోవడం వలన ఇటువంటి ఏవో సమస్యలు వస్తుంటాయి కావున ప్రభుత్వం ఇటువంటి సమస్యలకు తావు కల్పించకుండా ప్రజలకు పనుల కల్పించాలని కోరుతున్నాను. పవర్ విషయానికి వస్తే ముఖ్యమంత్రిగారు రోజుకు 9 గంటలు ఇస్తామని చెప్పారు కావలసినంత పవర్ సక్రమంగా సరఫరా చేయనందున, రైతులు రాత్రివెళ పొలాలలో కాకుండా ఇండ్లవద్దే ఉండే పరిస్థితి ఉంది. దీని వలన కుటుంబ నియంత్రణ జరగకుండా ఉండే ప్రమాదం ఒకటి ఉన్నది. పవర్ జనరేషన్ విషయమై రాయలసీమలో కొన్ని థర్మల్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నీటి సౌకర్యం విషయం తీసుకుంటే రైతులు సుమారు 600ల లోతువరకు బోర్లు వేసినప్పటికీ వీరందని పరిస్థితి ఉంది. ఒక్క మోటార్ వాడితే నీరు రావటం లేదు, రెండు సబ్‌మెర్సిబుల్ పంపులతో నీరు తీసుకోవలసిన పరిస్థితి ఇక్కడ ఏర్పడి ఉంది. రైతుల పంట పండించుకోవాలంటే ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు.పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు ఫౌండేషన్ 1994 లో వేసినప్పటికీ పనులు జములుకు నోచుకోని కారణంగా

ఎలాంటి పురోభివృద్ధి సాధించలేదు. ఒక డివిజన్ ఆఫీస్‌లో ఒకే ఒక్క ఎ.ఇ. తప్ప డి ఇ. కూడ లేరు. డిపర్ట్‌మెంట్‌లో ఎవరికో ఒకరికి ప్రమోషన్ ఇచ్చి ఈ పోస్టులను భర్తీ చేయవచ్చు,. నిధులు నామమాత్రంగా విడుదలచేసి. అవి కూడా సరిగా ఖర్చు చేయక వెనక్కి పంపే పరిస్థితి నెలకొని ఉంది. ఇటువంటి పరిస్థితులలో ఇచ్చిన నిధులు సరిగా ఖర్చు పెట్టలేదంటే ఎట్లా ఖర్చు పెడాతారు ? ఇంజనీర్లను నియమించండి. రాయలసీమలో కడప, కర్నూలుకై ఉద్దేశింపబడి అలగనూరు బ్యాలెన్సింగ్ రిసర్వాయర్ చాలా కాలం నుండి ప్రభుత్వం పనుల కోసం నామమాత్రమైన నిధులను విడుదల చేయడం వలన పూర్తికాకుండా ఉంది. ఒక్క అదను పంట తీసుకునే పరిస్థితి కూడా లేదు కె.సి. కెనాల్ క్రింద ఉన్న మూడు. నాలుగు వందల పంట ఎండిపోయేనది. దీనికి కారణం నీరు లేకపోవుటే. వైద్య విషయానికి వస్తే, మా ప్రాంతంలో పి. హెచ్.సి.లు లేని ప్రాంతాలు, డాక్టర్లు లేని హాస్పిటల్స్ చాలా ఉన్నాయి. మండల కేంద్రాలలో తప్ప పి.హెచ్. సి.లు రూరల్ ప్రాంతంలో లేవు. సంబంధిత సిబ్బంది కూడా లేక రాయలసీమ ప్రాంతం చాలా వెనుకపడి పోయింది. విద్యా విషయంలో తీసుకుంటే, మండల హెడ్ క్వార్టర్స్‌లో తప్ప ఎక్కడా స్కూల్స్ లేవు. అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ లేవు. విద్యారంగంలో కూడా వెనుకబడి ఉన్నాము చాలా సమస్యలు ఉన్నాయి. ఎంతో వెనుకబడిన ప్రాంతము. ఇండస్ట్రీస్‌కు సంబంధించిన విషయంలో మైనింగ్, గనులు ఇంకా ఎన్నో రకాల పరిస్థితులు రాయలసీమలో సమర్థవంతంగా ఉన్నప్పటికీ రాయలసీమలో ఇండస్ట్రీస్ ఏమాత్రం అభివృద్ధి చెందలేదు. అభివృద్ధికి కావలసిన అన్ని పనులు ఉన్నప్పటికి అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితులు ఉన్నాయనే చెప్పాలి. చాలా గ్రామాలలో ఉన్న నిరక్షరాస్యత వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రకాలుగా వెనుకపడిపోయిన ప్రాంతమైన రాయలసీమకు నిధులు ఎక్కువ మంజూరు చేసి ఈ ప్రాంతం అభివృద్ధికి పాటుపడాలి. తెలంగాణ అభివృద్ధికొరకై చాలా మంది ప్రసంగించారు. తెలంగాణావలె రాయలసీమ కూడా వెనుకబడిన ప్రాంతంగా గుర్తించడం జరిగింది. వీటి అభివృద్ధి కొరకు సలహాలు సూచనలు ఇస్తున్నాము. వీటిని పరిగణనలోకి తీసుకోవాలి. మన రాష్ట్రంలో అరకొర నిధులు ఉన్న పరిస్థితి ఉంది. ఎక్కడ నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తారని కొందరు అనుమానం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో కెటాయింపులు పెంచడం ద్వారా అభివృద్ధి చేస్తారా ప్రపంచ బ్యాంక్ నుండి నిధులు తెస్తారా, ఎడిషనల్‌గా నిధులు ఏవిధంగా తెస్తారనేది స్పెసిఫిక్‌గా చెప్పాలని ప్రభుత్వంను కోరుతున్నారు.

శ్రీ పీ. నాగేశ్వరరావు : - మన రాష్ట్రం ఏర్పడం 41 వసంవత్సరములు అయిన తరువాత రీజనల్ ఇమ్‌బ్యాలెన్సస్ ఉన్నాయని చర్చించుకోవలసిన పరిస్థితి వచ్చింది. అధ్యక్ష, 9వ శాసనసభలో కూడా చర్చచేశాము. సెప్టెంబరు 16. 1992 నాడు చర్చ చేశాము మరల ఇప్పుడు చర్చ చేస్తున్నాము. చర్చలు వృధా అయితే ఫలితాలు వేరుగా ఉంటాయి ఈ చర్చల వల్ల వెనుకబడిన ప్రాంతాల యొక్క సమగ్రాభివృద్ధికి పరిష్కార మార్గాలు కనుగొంటే ఈ రాష్ట్రానికి మంచిది. మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటా మన్నారు. ఎక్కడైతే అభివృద్ధి జరగాలో ఆ అభివృద్ధిని తప్పకుండా పాటించే విధంగా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. ఈ రాష్ట్రం 1953 లో పొట్టి శ్రీరాములు త్యాగం ద్వారా

మద్రాస్ నుండి విడిపోయి ఆంధ్ర రాష్ట్రంగా ఉద్భవించింది. మరల 1956 ఫజల్ ఆలి కమీషన్ ద్వారా సమగ్ర తెలుగు భాష మాట్లాడే వారు ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడిన నాడు కొన్ని ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందాలు సరిగా అమలు జరగక పోవడం వల్ల కూడా అసంతృప్తి వస్తుంది ఉద్యోగాలు దొరకకే ఉద్యమాలు చేస్తున్నామని చెప్పుకుంటాము. ప్రజలలో ఉన్నటువంటి అసంతృప్తి మనము పరిష్కరించక పోతే కొత్తగా ఇబ్బందులు వచ్చిపడతాయి. నేను తిరిగిన ప్రాంతాలలో వచ్చిన అనుభవాల మేరకు ఈ విషయమై ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే మంచిదని అభిప్రాయపడుతున్నాను. ఈ రాష్ట్రం ఏర్పడిన నాడు ఒక పెద్ద మనుష్యుల ఒప్పందం జరిగింది. ఆ రోజు బెజవాడ గోపాలరెడ్డి గారు, నీలం సంజీవరెడ్డిగారు బూర్గుల రామకృష్ణారావుగారు, చెన్నారెడ్డి గారు మొదలగువారు ఢిల్లీలో కూర్చుని పెద్దమనుష్యుల ఒప్పందం చేసుకున్నారు. దీని మేరకు .....the expenditure pertaining to the administration of State will be borne proportionately by the two regions and the balacne of income from the Teleangana should be reserved for expenditure on the development of Telangana Area. ఇది ఒప్పందంలో ఒక భాగం. ఇక్కడ మిగులు ఏమైనా ఉంటే అడ్మినిస్ట్రేషన్ ఖర్చులు ఇవన్నీ కూడా ప్రపోర్షనేట్‌గా భరించి తరువాత ఈ ఏరియా డెవలప్‌మెంట్ కోసం ప్రయత్నం చేయాలని 41 సంవత్సరాల క్రితం పెద్దమనుషుల ఒప్పందంలో భాగం. అట్లాడే ఎడ్యుకేషన్ గురించి. The exisitng educational facilities in Telengana should be secured to the students of Telangana and further improved.

5.50 సా॥

నిజాలు చాలామంది చెప్పారు. నేను డీటెయిల్స్‌కు పోను. నేను టైంను కూడా దుర్వినియోగం చేయను. రిక్రూట్‌మెంట్స్ గురించి చెప్పారు. వాటిని అమలు జరపడం కోసం రీజినల్ కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేశారు. ఎక్కువ చెప్పి విసిగించడం న్యాయం కాదు. ఇప్పుడు తెలంగాణాతో పాటు సమగ్ర ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి డిస్కస్ చేస్తున్నాము. ఇంకా వెనుకబడిన ప్రాంతాలున్నాయి. వాటిని వివక్షతకు గురిచేయవలసిన అవసరం లేదు. ఈ శాసనసభలో ఈ అంశం ఒక్కటే చర్చిస్తే అన్యాయం చేసినవారమవుతాము. కాబట్టి ఆ అంశం కూడా చర్చించ్దాం. There is cultural backwardness in some parts of the State యాక్సెప్ట్ చేయాలి మనం. అంతా సమమైన సాంస్కృతిక అభివృద్ధి జరగలేదు. కారణాలు ఏవైనా కానివ్వండి. చారిత్రాత్మక కారణాలు కావచ్చు. నేను కాదనడం లేదు.

అట్లాగే ఎకనామిక్ బ్యాక్ వర్డ్‌నెస్ కూడా ఉంది. కొన్ని ప్రాంతాలు ముందు అభివృద్ధి అయ్యాయి.కొన్ని ప్రాంతాలు వెనక అభివృద్ధి అయ్యాయి. ఎడ్యుకేషన్ బ్యాక్‌వర్డ్‌నెస్ కూడా ఉంది. ఈ నిజాలను అంగీకరించిన తరువాత ఎక్కడైనా కానివ్వండి. తెలంగాణాలో కూడా బాగున్న ప్రాంతాలున్నాయి. ఐనో ఇట్. కొన్ని ప్రాంతాల్లో వెనుకబడిన పరిస్థితి కనిపిస్తున్నది. అట్లాగే రాయలసీమలో కూడా వెనుకబడిన ప్రాంతాలున్నాయి. ప్రకాశం జిల్లా ఉంది. నేను అక్కడికి వెళ్లినపుడు వెలిగొండ ప్రాజెక్ట్ కావాలని ఆందోళన చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ బ్యాక్‌వర్డ్‌నెస్ ఉన్నా ఎకనామిక్ , కల్చరల్, సోషల్, ఎడ్యుకేషనల్ , వరే పొలిటికల్ అనేది మనం ఏమీ చేసేది కాదు వాటిని పారదోలడానికి చర్యలు తీసుకోవాలి. నేను దీనికి కాంక్రీట్

ప్రపోజల్స్ పెట్టదలచుకున్నాను. అయితే ముఖ్యమంత్రిగారు కొన్ని కఠోర నిర్ణయాలు తీసుకున్న తరువాత చాటియొక్క ఫలితాలు వీటి మీద కూడా ఉండాలి. జన్మభూమి కార్యక్రమం చేపట్టిన తరువాత ఎవరు ఎక్కడ 50 శాతం పెడితే అక్కడ పెట్టెస్తానన్నారు. ఇది మాత్రం నేను అంగీకరించడానికి సిద్ధంగా లేను ఎందుకంటే 50 శాతం కూడా పెట్టలేని ప్రాంతాలున్నాయి. They are economically, socially, culturally and educationally backward. ఎందుకని ? ఈ వెనుకబడ్డ ప్రాంతాలకు, ఇప్పటికే కొంత అభివృద్ధి చెందిన ప్రాంతాలను ఒకే గాటన కట్టే చర్యలను జన్మభూమిలో చేసినా కూడా నష్టాలు జరుగుతాయి. దయచేసి పరిశీలన చేయమని నేను కోరుతున్నాను. అధ్యక్షా, ఈ వెనుకబడ్డ ప్రాంతాలు రాయలసీమలో, లేకపోతే తెలంగాణాలో అట్లాగే ప్రకాశం జిల్లాలో, లేకపోతే నార్త్ కోస్టల్ ఉన్నటువంటి ఒకటి రెండు ప్రాంతాలలో ఉంటే.... ప్రధానంగా ఈ రోజు తెలివితేటలొచ్చాయి. ఒకనాడు గట్టిగా అడిగే శక్తి లేదు చాలామందికి. కొంతమందికే తెలివి తేటలుండేవి కొంత కాలం క్రితం. ఇప్పుడు చూస్తున్నారు. ప్రకటన అభివృద్ధి జరుగుతుందని - ఇప్పుడు నీళ్ళ గురించి చర్చ ఎందుకు వస్తోంది. బచావత్ అవార్డును రాసుకున్నాము కర్ణాటక మనము. చాల లోతుగా చర్చించాము. ఇప్పుడు ఇంకా లోతుకు వెళ్లి చర్చిస్తున్నాము. అట్లాగే బ్యాక్‌వర్డ్ ఏరియాస్ తెలంగాణాలో కానివ్వండి,రాయలసీమలో కానివ్వండి, కోస్టల్ కానివ్వండి. వాళ్ళు కూడా తెలివిగా మా వాటా మాకు కావాలంటున్నారు వాస్తవమే. ఇవ్వాలని నా అభిప్రాయం. దాని కోసం ఖర్చు పెట్టాలి. ప్రయారిటీ ఇవ్వాలి. ఇవ్వకపోతే అన్యాయం సరి చేయబడదు.

అట్లాగే ఇండస్ట్రీస్ కొన్ని ప్రాంతాలలో ఇండస్ట్రీస్ ఉన్నాయి. అక్కడున్నటువంటి భౌగోళిక, నైసర్గిక స్వరూపాల వల్ల బాగా అభివృద్ధి చెందుతున్నాయి. కొన్ని ప్రాంతాలలో లేవు. ఇపుడు వరంగల్‌లోని చూపాలపల్లిలో బొగ్గు దొరుకుతుంది. యన్.టి.పి.సి.లు ఏర్పాటు చేయవచ్చు లేకపోతే మనం పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయవచ్చు. కాని ఏర్పాటు చేయడం లేదు. ఇంకెక్కడకో బొగ్గు రవాణా అవుతోంది. ఎక్కడో ఫ్యాక్టరీలు పెడుతున్నారు. లేకపోతే ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. ఇక్కడున్నటువంటి వారికి కడుపు మంటగా ఉంటుంది. ఇది సర్వ సాధారణమైన విషయం. వరంగల్‌కు వచ్చిన కోచ్ ఫ్యాక్టరీ పోయింది గతకాలంలో, బాధ ఉంది. అక్కడ బ్యాక్‌వర్డ్‌నెస్ ఉంది. దాని పరిష్కారానికి ఇండస్ట్రీస్ పెట్టే ఆలోచన చేయాలి.

వారు ఏదో లెక్కలు ఇచ్చారు. చాలా తప్పుడుగా ఉన్నాయి. వైజాగ్‌లో పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయీస్ అంటే స్టేట్ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయీస్ అంటున్నారు. అక్కడి ఉక్కుఫ్యాక్టరీ లో 26 వేల మంది ఉన్నారు. తొమ్మిది వేలని రాశారు. ఇతర జింక్, పోర్ట్, షిప్‌యార్డ్ ఇవన్నీ కూడా ఉన్నాయి కదండీ.

ఈ లెక్కలు వాకుఅర్థం కావడం లేదు. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ఉంది. పొటెన్షియల్ ఉంది. మిత్రులు చాలా మంది చెప్పారు. ఎక్కడ ఎన్ని కాలేజీలు న్నాయి, డిగ్రీ కాలేజీలు ఏమిటి, ఉమెన్స్ కాలేజలేమిటి ; ప్రొఫెషనల్ కాలేజీలేమిటి. ఇంబాలెన్సెస్ కారణం. పదే పదే ఉద్యమాలంటే ఎవరు నమ్ము తారు కాని ఇస్యూ ఉంటే నమ్ముతారు . వాటి పరిష్కారం కోసం ఆలోచన చేయాలి.

అట్లాగే రోడ్లు, కొన్ని ప్రాంతాలకు రోడ్లు లేవు. పోవాలంటే కష్టం, కొన్ని ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. అట్లాగే హెల్త్ కేర్. కొన్ని ప్రాంతాల్లో బాగా హాస్పిటల్స్ ఉన్నాయి. కార్పొరేట్ ఆసుపత్రులున్నాయి. కొన్ని ప్రాంతాలు అసలు మందుకే నోచుకోనివి ఉన్నాయి. 30, 40 మైళ్ళు డోలి కట్టుకుని వెళ్ళే పరిస్థితి ఉంది. వెనుకబడిన ప్రాంతాలలో శాంతిభద్రతల సమస్య కూడా చెబుతున్నారు. వరదరాజులు రెడ్డిగారు. ఒక కోణంలో చెప్పారు. దామోదర్ రెడ్డిగారు ఇంకోకోణంలో చెప్పారు. అభివృద్ధి జరగాలంటే శాంతిభద్రతల పరిస్థితి కుదుటపడాలి. For that the Government should tak the responsibility. ఈ అసెంబ్లీ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలి. అరమరికలు లేకుండా చర్చించే పరిస్థితి రావాలి. ఎవరికో భయపడితే రాష్ట్రం అభివృద్ధి చెందే అవకాశం లేదు.

అట్లాగే ఎలక్ట్రిసిటీ లేకుండా ఏ రివల్యూషన్ రాదు. ఇప్పుడు ఎలక్ట్రిసిటీ, మనం ఉదయం కూడా చర్చించాము. వ్యవసాయానికి నిరాటంకంగా 13 గంటలు కావాలి అని నోరు అరిగేదాకా ఆందోళన చేశాము. ఇప్పుడు తొమ్మిది గంటలు కూడా నిరాటంకంగా ఇవ్వడం లేదు. అది కూడా రెండు వాయిదాలని చెబుతున్నారు. పగలు ఆరు గంటలు, రాత్రి ఆరు గంటలు. వ్యవసాయాభివృద్ధి జరగాలన్నా, పారిశ్రామికాభివృద్ధి జరగాలన్నా ఈ ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి. అధ్యక్షా కాంక్రీట్‌గా రెండు మూడు విషయాల్లో ప్రపోజల్స్ మీ ముందు పెడుతున్నాను. తెలంగాణాకు పోచంపాడు ఫేజ్ -2, ఎక్స్‌టెండెడ్ స్టేజి - 1 కాలేదు. వరంగల్‌కు నీరు రావడానికి చాల ఇబ్బందిగా ఉంది. వరంగల్ క్రిందికి దిగాలి ఖమ్మం జిల్లా, Sir, I want to go on record ఈ పోచంపాడులో మళ్ళీ ఒక స్టేజి వచ్చి ఖమ్మం జిల్లాలో నీరు వస్తుందనే భ్రమ నాకు లేదు. ఎన్ని లక్షల ఎకరాలకు నీరు రావాలి? తుమ్మల నాగేశ్వరరావుగారు నమ్ముతారని నేను అనుకోవడం లేదు. అధ్యక్షా, కరీంనగర్ జిల్లా నుండి వరంగల్ వరకు వచ్చే దానిలో ఐదు ఆరు లక్షల వరకు నీరు ఇవ్వాలంటే 3 లక్షలే ఇస్తామన్నారు. అన్ని టి.యం.సిలు ఇదంతా కాకుల లెక్కలో ఉంది. ఇప్పుడు శ్రీరాంసాగర్ అమలు జరిగే పరిస్థితి లేదు. అందుకు ఒరిజినల్ ఎస్టిమేట్స్ చేయాలన్నారు. దిగువ ప్రాంతాలకు నీరు వచ్చే పరిస్థితి లేదు.

6.00 సా॥ అధ్యక్షా, ఎస్.ఎల్.బి.సి గురించి చాలా సార్లు చర్చించుకున్నాం. ఎందుకు వస్తోంది. ఈ రీజినల్ ఫీలింగు ? నల్గొండ జిల్లాకు పోండి. పోయి మనం ఎస్.ఎల్.బి.సి గురించి చెప్పి ప్రశాంతంగా రాలేము. మొన్న జలసాధన సమితి వాళ్ళు ఆందోళన చేస్తున్నారు. వాట్ ఈజ్ ది రోల్ ప్లేయిడ్ బై ది గవర్నమెంట్ ? నేను ఎవరినీ నిందించడం లేదు. ఏ పార్టీ వాళ్ళు అయిన, ఏ ప్రభుత్వం అయిన ఎస్.ఎల్.బి.సి. గురించి గ్లోబల్ టెండర్స్‌ని కొంత కాలం, లిఫ్ట్ అని కొంత కాలం టన్నెల్ అని కొంతకాలం సంవత్సరాలు గడిచిపోయాయి వాళ్ళు ఆందోళన చేయవలసిన పరిస్థితి వస్తుంది. అందుకని ఆందోళనలు చేస్తే విచ్ఛిన్నకర ఉద్యమాలు అంటారు. యిప్పుడు అందరూ కలిసి ఉద్యమాలు చేయవలసిన పరిస్థితి వచ్చింది. ఎస్.ఎల్.బి.సి. త్వరగా పూర్తి చేయపోతే , తెలంగాణాలో నల్గొండలో ఆందోళన జరుగుతుంది. మహబూబ్‌నగర్‌లో ఉన్న జూరాల ప్రాజెక్టుకు ఇంకా ఇంకా డబ్బులు పెట్టడంలో వెనకబడి పోతే అనుమానాలు వస్తాయి, భీమా గురించి చర్చించక పోతే అనుమానాలు వస్తాయి. అధ్యక్షా, నేను చాలా వర్టినెంట్ పాయింట్స్ చెబుతున్నాను

ఇచ్చంపల్లి ప్రాజక్టు కట్టకుండా, వెనుకబడిన ప్రాజెక్టులను వదలివేయండి ఎందుకంటే శివరామకృష్ణయ్య గారు చాలా విషయాలు చెప్పారు. ఆ ప్రాజెక్టు ఏదో ఒరిజినల్ దానితో కడితే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లు అభ్యంతరం పెడతారని దాన్ని వదలివేయండి. సైన్స్ హాజ్ డెవలెప్డ్ డిఫరెంట్ స్టేజెస్ లో ఆనకట్టలు కడితే, లిప్ట్‌లు పెడితే. తెలంగాణా ప్రాంతంలో 30లక్షల ఎకరాలు సేద్యం అవుతుందని చెబుతున్నారు. ఇన్ని కిలోమీటర్లు తెలంగాణాలో నది పారుతుంటే ఎక్కడో పోలవరంలో ముందు కడరామని ఆలోచనవస్తే, కొన్ని యిబ్బందులు పడుతాము. పోలవరం గురించి కూడా చెప్పాలి. ఎందుకంటే అది కట్టకపోతే డైవర్షన్స్ రావు. రాయలసీమకు నీళ్ళు ఇవ్వలేము కృష్ణా బేసిన్‌కు నీళ్ళు ఇవ్వలేము. పోలవరం ముందు మాట్లాడి ఇచ్చంపల్లి, వదలిపెట్టారనుకోండి, తప్పకుండా తెలంగాణా ప్రాంతంలో ఏదో ఒక ఫీలింగు వస్తుంది. అందుకని ఇచ్చంపల్లికి కావలసిన నిధులను కేటాయిస్తూ పోలవరం గురించి ఆలోచించాలి. ఎస్.ఎల్.బి.సి గురించి ఆలోచించకపోతే, అది పూర్తి కాకపోతే ఒక చిన్న మాట మాట్లాడినా అది అపార్థానికి దారి తీసే పరిస్థితి ఉంది. నేను ఇక్కడ హార్డ్ రియాలిటీస్ చెబుతున్నాను అధ్యక్షా.

అలాగే రాయలసీమకు వెళదాం. హంద్రీ -నీవా గురించి చాలా రోజుల నుంచి చెబుతున్నాం మొన్న మంత్రిగారు ఒక ప్రశ్నకు ఆన్సర్ చేస్తూ చెప్పారు. గత సంవత్సరం బడ్జెట్‌లో 25 కోట్లు యు హావ్ ఎలాటెడ్. మీరు రిలీజ్ చేసింది కేవలం 7.5 కోట్లు. మీరు ఖర్చు చేసింది 1.75 కోట్లు ఏమి అర్థం వస్తుందడీ . హంద్రీ-నీవాకు ఇన్ని కోట్లు ఇచ్చామంటే. ఖర్చు చేయకుంటే ఎన్ని కోట్లు ఇస్తే ఏమి లాభం. అలాగే జీత భత్యాలకు సరిపోతున్నాయి. గతంలో 50 కోట్లు ఎస్. ఎల్. బి.సి. కు ఖర్చు పెట్టినటువంటి దశ కనిపిస్తోంది. ఇందాక వెంకటరెడ్డి గారు అంటున్నారు. శ్రీరాంగసాగర్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు ఇచ్చినటువంటి విధులకు మన మ్యాచింగ్ గ్రాంటు లేక ఆగిపోయాయి. మళ్ళీ రెవైవ్ చేసుకోవడం కోసం ఆలోచించాం. ఏమనుకుంటారు. తెలంగాణా ప్రజలు మన ప్రభుత్వాల గురించి. అందుకనే ఎపుడు ఎవరి వల్లయినా లోపం జరిగినా, ఆ లోపాలను సరిదిద్దు కోవడానికి ఈ చర్చలు చేస్తున్నాం. అలాగే ఫ్లడ్ ఫ్లో ఛానెల్. ఇందిరాగాంధీ గారు బ్రతికున్న రోజులలో జనగాం టూర్లో వచ్చారు. మన ముఖ్యమంత్రిగారు గండికోట ప్రాజెక్టుకు ఎన్నికలకు ముందు శంఖుస్థాపన చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు ఇటీజ్ గుడ్‌థింగ్. కొంచెం గతం కంటె మెరుగు. కమిట్‌మెంట్ ఉంది ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇచ్చారు. ఇతర శాంక్షన్లు కావాలి డబ్బు కావాలి ఒట్టిగా శంకు స్థాపన చేసి రాళ్ళు వేస్తే, రాళ్ళు అంజయ్యగారు పోలవరంకు వేయడం నేను చూశాను. ఎన్,టి. ఆర్.గారు వేశారు 10 ఏళ్ళ క్రితం, 15 ఏళ్ళ క్రితం అందుకని శంఖుస్థాపనతో బాటు డబ్బులు కేటాయించే గ్యారంటీ ఆ డబ్బును మొబలైజ్ చేయాలి. మీరు కరినమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని అంటున్నారు. నేను ప్రతిపాదన పెడుతున్నాను అధ్యక్షా, మీరు ఏదైతే డబ్బును హార్డ్ రియాలిటీస్ నుంచి సమీకరిస్తామంటున్నారో ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో సమీకరిస్తున్నామని చెబుతున్నారో. ఆ డబ్బును ఖర్చు పెట్టడానికి కూడా సరైన చిత్తశుద్ధి ఉండాలి. బయామ్ డిమాండింగ్ ఫ్రమ్ దిస్ హౌస్. ముఖ్యమంత్రిగారిని డిమాండు చేస్తున్నాను. ఈ ప్రభుత్వాన్ని డిమాండు

చేస్తున్నాను. మీరు వెయ్యి కోట్లు, 15 వందల కొట్లు బాండ్ల ద్వారా గాని ప్రపంచ బ్యాంకు ద్వారాగాని సంపాదిస్తామని చెబుతున్నారో సంపాదించిన దాంట్లో 500 వంద కోట్లు తెలంగాణాకు ఖర్చు పెట్టండి. 500 కోట్లు తెలంగాణా ప్రాజెక్టుకు ఖర్చు పెట్టండి. 500 వందల కోట్లు రాయలసీమకు ఖర్చు పెట్టండి ఒక వంద కోట్లు వెలిగొండ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టండి. ఒక వందో రెండు వందల కోట్లు వంశధారకు ఖర్చు పెట్టండి మిమ్ములను ఎవరూ ఏమీ అనరు. మూడు సంవత్సరాల వరకు పరిపాలిస్తాం. మేము ధైర్యంగా ముందుకు పోతామని మీరు అంటున్నారుగదా, మీకు ధైర్యం ఉంటే వనరులను సమీకరించండి మీకు ఏమయితే కరిన నిర్ణయాలు తీసుకోవాలి అని అనుకుంటున్నారో వాటిని ప్రజలకు చెప్పండి. నిజాలతో బయటకు రండి. ఈ అమలు కానటువంటి వాటిని గురించి ప్రజలకు చెప్పుకునే బదులు ఒట్టి పునాది రాళ్ళు వేసి ఆపుచేసే బదులు శాంక్షన్ ఇవ్వండి. రీజనల్ ఇంబ్రాలెన్సెస్ లేకండా. భవిష్యత్తులో ఫీలింగ్ లేకుండా కరినమైన నిర్ణయాలు తీసుకుంటామని చెబుతున్నారు. యంగ్ అండ్ ఎనర్జిటిక్ ముఖ్యమంత్రి గదా, పని చేసే ముఖ్యమంత్రి అని చెబుతున్నారు ఈ తెలంగాణా ఇంబాలెన్స్. రాయలసీమ ఇంబాలెన్స్ కోస్టల్ ఏరియాలలో మెట్ట ప్రాంతాల గురించి ఆలోచించాలి. సార్, ఇందాక కోడెల శివప్రసాదరావు గారు చెబుతున్నారు. 19 వేల ఎకరాలకే నీళ్ళు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని. యింకా 60. 70 లక్షలు ఖర్చు పెడితేగాని నీళ్ళు సరఫరా చేయడానికి వీలు లేదని చెప్పారు. అతి తక్కువ ఖర్చుతోనే ఎక్కువ సాగు చేయడానికి అవకాశం ఉంటుంది. దీనిని నిర్లక్ష్యం చేస్తే తప్పకుండా ఎక్కడో ఒకచోట ఉద్యమం వస్తుంది. కాబట్టి ఎక్కడా ఇటువంటి ఉద్యమాలు లేకుండా అన్ని ప్రాంతాలను సమదృష్టితో చూచి, దానికి కావలసిన ఆలోచన చేసి ఈ ముఖ్యమంత్రిగారు పరిష్కార మార్గాలను ఆలోచించాలి. లేకపోతే 9వ శాసనసభలో చర్చించినట్లయితే ఈ 10 శాసన సభలో కూడా చర్చించే పద్ధతి పెడితే భావితరాలన్నీ విశ్వసించవు. భావితరాల వారు చాలా ఇబ్బందులు పడేటటువంటి పరిస్థితి వస్తుంది. మన రాష్ట్రంలో ఉత్పన్నమయ్యే విచ్ఛిన్నకర ఉద్యమాలను అణచి వేస్తే బై ఫోర్స్ కాదు, మార్గాలను ఆలోచించాలి.

వెనుకబడిన ప్రాంతాలలో ట్రైబల్ ఏరియాస్ కూడా ఉన్నాయి. 9 జిల్లాలో ట్రైబల్ ఏరియాస్ ఉన్నాయి. అక్కడ రోడ్డు లేవు. స్కూళ్ళు లేవు. అవి అభివృద్ధి కావాలంటే ఏమి చేయాలి? ఉన్న స్కూళ్ళను ఎత్తేస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలను ఎత్తేస్తున్నారు ఈ విషయం దేముడుగారు చెప్పడం జరిగింది గ్రామాలలో ఎలక్ట్రిసిటీ లేదు. ఇవి కూడా ఆలోచన చేయమని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఎ. గఫూర్ :- ఈరోజు ఈ వెనుకబడిన ప్రాంతాలకు సంబధించినటువంట సమస్య మీద మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను సార్, చాలా దురదృష్టకరమైన విషయమేమిటంటే స్వాతంత్ర్యం విచ్చిన 50 సంవత్సరాల తర్వాత, ప్రత్యేకించి ఆంధ్రరాష్ట్రం ఏర్పడి 44 సంవత్సరాలైన, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన 41 సంవత్సరాల తరువాత కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంట ప్రాంతాల మధ్య ప్రజానీకంలో అపోహలు కలిగించేటటువంటి ఈరకమైన అసమానతలకు ఈ రాష్ట్రం గురికావడం చాలా దురదృష్టకరం. ఎవరు ఏ పార్టీ అధికారంలో ఉన్న మా పార్టీ తరపున నేను

చెప్పదలుచుకున్నదేమంటే, ఇది పాలక వర్గాల ఘోర వైఫల్యమని చెబుతున్నాను. ఎందుకంటే ఏ రాష్ట్రంలోనైనా ఉన్న ప్రాంతాలలో ఒకే రకమైన సహజ వనరులు కలిగి ఉండవు. కొన్ని ప్రాంతాలు కొన్ని వనరులను కలిగి ఉంటాయి. మరికొన్ని ప్రాంతాలలో ఎటువంటి వనరులు లేకపోవచ్చు. కాని రాష్ట్రాన్ని పరిపాలించినటువంటి పాలకవర్గాలు, ప్రభుత్వాలు అన్ని ప్రాంతాలలోని ప్రజల కోసం సమానమయిన న్యాయం కల్పించడం కోసం ప్రయత్నం జరగవలసి ఉంటుంది. కాని దురదృష్టం ఏమంటే రాష్ట్ర చరిత్రలో అటువంటి ప్రయత్నాలు జరగలేదని, చాలా తక్కువ జరిగాయని నేను మనవి చేస్తున్నాను.

6.10 సా॥ ప్రజలు ఎప్పుడైనా ఆందోళన చేస్తేనో, ఒక ప్రాంతంలో ఉద్యమం తలెత్తితేనో అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కార మార్గాన్ని ఆలోచించడం ఆచరణలో వచ్చేసరికి క్రమేపి దాని గురించి కూడా మరచిపోయి ప్రాంతీయ ఉద్యమానికి దారితీసే విధంగా మన పాలక వర్గాలు వ్యవహరిస్తున్నాయి. కాబట్టి ఆలాంటి దుస్థితి ఈ రాష్ట్రానికి వచ్చిందని మనవి చేస్తున్నాను. అయితే కొంతమంది ఏదో ఒక ప్రాంతానికి అన్యాయం జరిగిందనీ ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు మాత్రమే బాధపడుతున్నారనే పద్ధతిలో మాట్లాడుతూ ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం తమ రాజకీయ పదవుల కోసం, ప్రజల అసంతృప్తినీ, ఇబ్బందుల్నీ తమ స్వార్థానికి వాడుకునే స్వార్థపరుల కుచ్చితాన్ని ఈ రాష్ట్ర శాసన సభ ఎండగట్టాలి రాష్ట్ర ప్రజానీకం యావత్తూ వెనుకబడిన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకొనే చర్యల్లో, ప్రగతిలో భాగస్వాములయ్యేట్లుగా ఈ శాసనసభ తీర్మానం చేయాలి. ఆరకంగా ప్రభుత్వాన్నిగైడ్ చేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఆనాడు శ్రీబాగ్ ఒడంబడిక చేసుకొన్నామన్నారు. కాని ఈనాడు మా గతి ఏమైందని రాయలసీమ ప్రజలు అడుగుతున్నారు. ఇటు వచ్చేసరికి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు పెద్దమనుషుల ఒప్పందం చేసుకొన్నారు, కాని మాగతి ఎమైందని ఇక్కడి ప్రజానికం అడుగుతున్నారు. నిజంగా ఈనాడు తెలంగాణాలోని కొన్ని ప్రాంతాల దుస్థితి చూస్తే రహదారి సౌకర్యాలు లేవు. చాలా వెనుకబాటుతనంతో ఈ ప్రాంత ప్రజానీకం ఉన్నారు. అట్లాగే రాయలసీమలోని 4 జిల్లాలలో కొన్ని ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నాయి. కోస్తా ఆంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరంలోని కొన్ని ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నాయి. అదేవిధంగా ప్రకాశం జిల్లాలోనూ, నెల్లూరు జిల్లాలోనూ నిత్యం కరువుతో బాధపడుతున్న కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. కాబట్టి ఈ సమస్యను తెలంగాణా సమస్యగానో రాయలసీమ సమస్యగానో చూడకూడదు. మొత్తం రాష్ట్రంలో వెనుకబాటు తనానికి గురౌతున్న సోదరులకు చేయూతనిచ్చి వారి అభివృద్ధికి కృషి చేయడమే మా ధ్యేయం అన్న పద్ధతిలో ప్రభుత్వం ప్రకటించి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని కల్పించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు అందరూ ప్రభుత్వాన్ని తప్ప పడుతుంటే ఏ ఏ ప్రాంతంలో ఎంతెంత ఇరిగేషన్ పొటన్షియాలిటీ ఉందన్న అంశాలకు సంబంధించిన లెక్కలు ఇవ్వడం తప్పితే, ఏవో కంప్యూటర్‌లో ఉన్న లెక్కల్నీ ఇవ్వడం తప్పితే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ ప్రణాళిక ఏమిటో స్పెలొఔట్ చేయకుండా చర్చ పెట్టడం సరైంది కాదు. ఈనాడు మన రాష్ట్రంలో కావలసినన్ని జలాలు లభ్యంగా ఉన్నాయి. అందువల్ల జలాల లభ్యత అనేది

సమస్య కాదు. ఈ సందర్భంలో నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయం తేదలచుకొన్నాను. మా పార్టీ నాయకుడు కీర్తి శేషులు పుచ్చలపల్లి సుందరయ్యగారు ఆంధ్ర రాష్ట్రంలో సమగ్ర నీటి పథకం అన్న పేరుతో ఆనాడు రాష్ట్ర శాసనసభలో చర్చను ఏర్పాటు చేశారు. ఆనాడు చర్చ జరిగిన సందర్భంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అవసరమైన నిధులను సమకూర్చగలిగితే కరువు ప్రాంతాలన్నిటికీ నీరు ఇవ్వవచ్చునన్నారు. నీటి కొరత లేదన్నారు. ఏ ప్రాంతానికి ఎట్లా నిధులు కేటాయించాలన్నది ప్రభుత్వ బాధ్యత అన్నారు. అందువల్ల వెనుకబడిన ప్రాంతాలకు ఇప్పుడు కొత్తగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలోనే అన్యాయం జరిగిందని ఎవరైనా అంటే అది మూర్ఖత్వమే అని అనక తప్పదు వెనుకబడిన ప్రాంతాలకు రాష్ట్రం ఏర్పడినప్పటినుంచీ అన్యాయం జరుగుతోంది. కొంతమంది అధికారంలోకి రావడంకోసం ఆ ప్రాంతాలను ఉపయోగించుకొని తీరా అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం తమ స్వప్రయోజనం, కుటుంబ ప్రయోజనం తమ బంధుమిత్రుల ప్రయోజనం చూసుకోవడం జరిగిందే తప్ప వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాలను గురించి పట్టించుకోని విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తెస్తున్నాను. తెలంగాణా ప్రాంతం విషయానికి వస్తే అటు నల్లగొండ జిల్లాకు పోతే త్రాగడానికి నీరు లేదు. నీరు వుంటే మొత్తం ఫ్లోరైడ్‌తో నిండి ఉంది. ఫ్లోరైడ్ నీరు త్రాగడంవల్ల ప్రజలు కూర్చోలేని పరిస్థితి ఉంది, వారు ఒక విమానాన్ని చూడాలంటే మంచంపై పడుకొని చూడవలసిందే. నీటిలో అంతగా ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్న పరిస్థితి ఉంది. అలాగే ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ఫ్లోరైడ్ కంటెంట్ విపరీతంగా ఉంది. ఏమండీ, ప్రభుత్వం అలాంటి ప్రాంతాలలోని ప్రజలకు కనీసం త్రాగునీరు ఇవ్వలేదా? అవసరమైతే ప్రభుత్వం ఎన్నికోట్ల రూపాయలైనా ఖర్చు పెట్టి ప్రజలకు త్రాగునీరు అందించ వలసిన బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా సాగునీటి విషయానికి వస్తే వరల్డ్ బ్యాంక్‌నుంచి గాని, ఇంకో బ్యాంకునుంచి గానీ - ఏ బ్యాంకునించి అయినా సరే డబ్బు తెచ్చి 3 సంవత్సరాలలో మన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసుకోగలిగితే ఎవరైతే గతంలో తెలంగాణాకు అన్యాయం చేసి ఇప్పుడు తెలంగాణాకు అన్యాయం జరిగిందని గొంతు చించుకొని మాట్లాడుతున్నారో అలాంటి వారి నోళ్ళకు తాళం వేయడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి అందుకు ప్రభుత్వం ముందుకురావాలని కోరుతున్నాను

ఇకపోతే ఈనాడు కేవలం సాగు నీరు, త్రాగు నీరు మాత్రమే కాదు. పరిశ్రమలను కూడా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ఈనాడు రాయలసీమలో ఏ పరిశ్రమలూ రావడం లేదు. రాయలసీమ ప్రాంతంలో ఖనిజ వనరులు ఉన్నాయి. కాని వనరులు ఉన్నాయి. కాని వాటిని ఉపయోగించుకునే పరిస్థితి లేదు. రైలు సౌకర్యాలు లేవు. మాకు రైలు సౌకర్యాలు అభివృద్ధి కాలేదు. అక్కడ అంతో ఇంతో ఖనిజ సంపద ఉంటే వాటిమీద ఫ్యాక్షనిష్టుల పెత్తనం వచ్చి లా అండ్ ఆర్డర్ కాపాడబడడం లేదు. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. మీరు తుపాకీల లైసెన్సుని సస్పెండ్ చేసి వుండవచ్చు. అయినప్పటికి లా అండ్ ఆర్డర్ మీ చేతులలో లేదు. మీ పార్టీ చేతులలో, ఇంకో పార్టీ నాయకుల చేతుల్లో - ఈ రెండు పార్టీల నాయకుల చేతుల్లో మాత్రమే లా అండ్ ఆర్డర్ ఉంది తప్ప పోలీసుల చేతుల్లో మాత్రం లేదని మనవి చేస్తున్నాను. కాబట్టి ఇండస్ట్రీయలిస్ట్స్ రాయలసీమకు రావడానికి

భయపడుతున్నారు. ఎందుకంటే వాళ్లు ఇంతమందికి మామూళ్ళు ఇచ్చుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ మధ్యన ఎల్. అండ్.బి వారు తాడిపత్రి దగ్గర ఒక పెద్ద ప్లాంట్ పెడుతున్నారు రెండవ ప్లాంట్‌ను కూడా పెట్టాలనుకొన్నారు కాని వారు ఆ ప్రతిపాదన మానుకొన్నారని ఈమధ్యే విన్నాను. ఇంతమంది నాయకులను మేము పోషించలేము. దాని బదులు ఇంకో చోట పెట్టుకొంటామని ఇండస్ట్రియలిస్ట్స్ పోతున్నారు. ఇందాకా వరద రాజులు రెడ్డిగారు మాకేం పని లేదు కాబట్టి మేము కొట్లాడుకొంటున్నామన్నారు. మీరూ, మీరూ కొట్లాడుకోండి, తలలు నరుక్కోండి, మాకేమీ బాధలేదు. కాని మీరు ప్రజాధనాన్ని కొల్లగొట్టి అభివృద్ధిని ఆటంకపరిచే హక్కు మీకు ఎవరిచ్చారు? ఒకవైపు అక్కడ వర్షాలు లేక ప్రకృతే ప్రజల్ని శాపగ్రస్థుల్ని చేస్తుంటే మరోవైపు మీ స్వార్థపరత్వం వల్ల రాయలసీమను వెనుకబాటుతనానికి గురి చేసే హక్కు ఎవరిచ్చారని అడుగుతున్నాను. అందువల్ల నేను ప్రభుత్వాన్ని ఖచ్చితంగా 'డిమాండ్ చేసేది ఏమిటంటే మీరు ఐరన్ హాండ్‌తో పరిస్థితిని కంట్రోల్ చేయండి. అప్పుడు మాత్రమే అంతో ఇంతో డెవలప్‌మెంట్ ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సోదరుడు రామకృష్ణగారు ఇంతకుముందు చెప్పారు, ప్రజా ధనాన్ని కొల్లగొట్టడం గతంలో కాంగ్రెస్ పార్టీ కాలంలోనూ జరిగింది. మీ కాలంలోనూ జరుగుతోంది చెప్పడానికి నేను బాధపడుతున్నాను. ఈరోజున టెండర్స్‌ను వారే నిర్ణయిస్తున్నారు. నా బాధ ఏమిటంటే 50 లక్షలకు ఒక రోడ్డు పనిని ఇస్తే ఎక్సెస్ పర్సేంటీజితో మీవాళ్లు భాగాలు పంచుకోకపోతే ఆ 50 లక్షలతో మా ప్రాంతంలో అలాంటివి 4 రోడ్లు వేసుకోగలగుతాం. ఈరోజున రాజకీయ పదవుల్ని ప్రజా ధనాన్ని కొల్లగొట్టేందుకు లైసెన్సులుగా ఉపయోగించుకొంటున్నారు. మీరే కాదు రూలింగ్‌లో లేని వారు కూడా భాగాలు పంచుకొంటూ ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారు. భాగాల్ని పంచుకోవడంలో మాత్రం ప్యాక్షన్ లేదు. ప్రజాధనాన్ని కొల్లగొట్టడంలో వారి మధ్య తగాదా లేదు. ఏది ఏమైనా మీకు కమిట్‌మెంట్ ఉండాలనే కాని వెనుకబడిన ప్రాంతాలలో ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయవచ్చు. రాయలసీమ వంటి ప్రాంతాలలో ఎలాంటి పనులు లేకపోవడం కూడా ఫ్యాక్షనిస్టుల వైపు మొగ్గు చూపుతున్నారు. అందువల్ల ఫ్యాక్షనిజం పెరిగిపోయి ఫ్యానిస్టులు ప్రజాధనాన్ని కొల్లగొట్టకుండా వుండేందుకు అక్కడ వివిధ కార్యక్రమాలను చేపట్టడానికి ఎక్కువ డబ్బు కేటాయించి ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని మనవి చేస్తున్నాను. ఈవాడు హైదరాబాదు చుట్టూ ఇండస్ట్రీస్ డెవలప్ అవుతున్నాయి. మీరేమో మలేషియా వారిని అడుగుతున్నారు. వెదర్‌ల్యాండ్స్ వారిని అడుగుతున్నారు. ఎవరు వచ్చినా ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు చేయడానికి విశాఖపట్టణానికి తీసుకుపోయి చూపెడుతున్నారు. అందువల్ల అక్కడ డెవలప్ అవుతోంది. కాని రాయలసీమ ఏం కావాలి? కాంగ్రెస్‌వారే మాకు అన్యాయం చేశారని చెపుతున్నాం. రాయలసీమ నాయకులుగా చెప్పుకొనే కొంత మంది పదవులు ఊడిపోయిన నాడు మాత్రం ప్రాజెక్టుల గురించి మాట్లాడతారు. పదవులలో వున్నంత కాలం అసలు వాటి గురించి మర్చిపోయారు. ఆ విధంగా రాయలసీమకు అన్యాయం జరిగింది . కాని రామారావుగారు వచ్చిన తరువాత వరద నీరు - ఏదో ఒక నీరు వుండవచ్చు కానీ కొంతవరకు తెలుగు గంగ పని అయింది. ఎస్. ఆర్. బి.సికి సంబంధించి కొంత పని అయింది. కాని గాలేరు - నగరి ఏమైంది ? అది గాలిలో కలసి పోయిందా ? హంద్రీ నీవా

ఏమైంది? ఇంతవరకూ దాని అడ్రస్ లేదు. ఏమైనప్పటికీ కృష్ణా జలాలను తుంగభద్ర జలాలను సక్రమంగా వినియోగించుకో లేకపోతే రాయలసీమ ప్రాంత అభివృద్ధికి అవకాశమే లేదు. రాయలసీమ ప్రాజెక్టులుగాని, శ్రీశైలం రెండవ దశ, ఎస్ఎల్బిసి, వంశధార ప్రాజెక్టు, శ్రీకాకుళం, విజయనగరానికి వచ్చేది వాటి, గురించి రిక్వెస్టు చేస్తున్నాను ఇప్పుడు ఇరిగేషన్ బాండ్సు అంటున్నారు. కలక్టు చేయండి? అవసరం అనుకుంటే బారోచేయండి మాకు అభ్యంతరం లేదు. కరువు ప్రాంతాల్లో ప్రాజెక్టును పూర్తి చేయబోతున్నాము మా కాలంలో అవి ప్రకటించడం ద్వారా కరువు ప్రాంతాల్లో వున్న ప్రజలకు ఒక ఆత్మవిశ్వాసాన్ని కలుగచేస్తారని మనవి చేస్తున్నాను. సిక్సు పాయింటు ఫార్ములా ఇది ఒక ఫ్యాక్టు. మీరు ఎన్ని అంకెలు చెప్పినప్పటికి ప్రజల అపోహ ఏమిటంటే ఇది మా ప్రాంతంలో వయలెట్ చేయబడుతున్నదని ఉంది. సిక్సు పాయింటు ఫార్ములాను అనేక తర్జన భర్జనలు. ఆందోళనలు అయిన తరువాత దానిని అంగీకరించారు. రిజర్వేషన్ ఏమి అయినప్పటికీ కట్టుబడి ఉండాలి. సిక్సు పాయింటు ఫార్ములా వయలెట్ అవుతున్నదని కూడా ప్రచారం ఉన్నది. అనుమానిస్తున్నారు ఉద్యోగులు. దయచేసి ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను మీరు లెక్కలు బయటపెట్టండి ? అది వాస్తవం అయితే సరిచేద్దాం. మీ కాలంలో జరగక పోవచ్చు ఎవరి కాలంలో జరిగినా సరిచేద్దాం. సిక్సు పాయింటు ఫార్ములను ఇంప్లిమెంటు చేయండి? ఇంప్లిమెంటు చేయకపోతే మాత్రం ఈ జరిగిన వయలేషన్‌ను ఐడెంటిఫై చేసి సరిచేయకపోతె అసంతృప్తి పెరుగుతూనూ ఉంటుంది. వెనుకబడిన ప్రాంతలలో మాత్రం విశ్వాసంలోకి తీసుకుని రాలేము. కాబట్టి, ఎలక్టిఫికేషన్, ఎడ్యుకేషన్‌కు సంబంధించి ట్రైబల్ ఏరియాస్‌లొ చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతలలో ఉన్న ట్రైబల్స్‌ను ఆదుకోవాలి. మీరు డబ్బులు ఇవ్వకుంటె, ఇక్కడకూడా అనుమానం వస్తుంది. డ్రైనేజి గురించి గవర్నమెంటు 800 కోట్లు ఖర్చు చేస్తున్నారు అంటున్నారు - మంచిదే, అభ్యంతరం లేదు. కాని వెనుకబడిన ప్రాంతాల్లో దానికి సబంధించి ప్రత్యేక వనరులు తీసుకుని రాకుండా ఈ ప్రాబ్లమ్‌ను ఎవరు తప్పిస్తారు? మొత్తం రాష్ట్రంలో డెవలప్‌డ్ ఏరియాస్‌కే ఫండ్సు అన్ని పోతున్నాయని ఒక ప్రచారం వస్తున్నది. ఆ డెవలప్‌మెంటు ఏరియాలో మళ్ళీ అదనంగా ఫండ్సును పెట్టడం కంటె, ఆభారం వెనుకబడిన ప్రాంతాల వారి మీద వేయడం కంటె మిగతా అభివృద్ధి ప్రాంతాలలో భారం వేసి అయినా సరే చేసి వెనుకబడిన ప్రాంతాలను బ్యాలెన్సు చేయాలి. వాటి డెవలప్‌మెంటుకు కృషి చేయాలి అని ఈ సందర్భంగా మనవి చేస్తు సెలవు తీసుకుంటున్నాను.

6.20 సా॥

శ్రీ ఆర్. ప్రకాశ రెడ్డి (నర్సంపేట్) :- ప్రధమంగా వెనుకబడిన ప్రాంతాల సమస్యలను సమీక్ష చేసుకోవడానికి అవకాశం కల్పించినందుకు స్పీకరుగారికి ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. 1956లో ఆంధ్రరాష్ట్రం ఆవర్భవించింది. నైసర్గిక స్వరూపం, భాషల వ్యత్యాసం తో మూడు ప్రాంతాలుగా మనం పిలవడం జరుగుతున్నది. దాంట్లో తెలంగాణా విషయానికి వచ్చినప్పుడు కొందరు సభ్యులు తెలంగాణా పదం వాడకుండా వెనుకబడిన ప్రాంతంగా మాట్లాడాలని కోరడం జరిగింది. అయితే, ప్రత్యేక తెలంగానాకు మేము వ్యతిరేకులమే. దానికి విరుద్ధం అయినా కూడా తెలంగాణా ప్రాంతంగా పిలవడంలో ఎలాంటి

తప్పు లేదని సవినయంగా మనవి చేస్తున్నాను. 1956 తరువాత ఈ రోజుకు 42 సంవత్సరాలలో 30 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యం ఏలడం జరిగింది. దీంట్లో 10 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ పరిపాలించింది 30 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో తెలంగాణా ప్రాంతానికిక ఏవిధంగా అన్యాయం జరిగిందో మీ దృష్టికి తెస్తున్నాను. 1964 లో ఎన్ ఆర్ఎన్పికి టేకప్ చేసినప్పుడు 16 వేలు, 17 వేలు ఎకరానికి ఒక్కంటికి ఖర్చు అవుతుందని ప్రాజెక్టు రిపోర్టులో చెప్పారు. అలాగే శ్రీశైలం ప్రాజెక్టును తయారు చేసినప్పుడు 60 వేలు పైన ఎకరాలకు ఖర్చు వస్తుందన్న సందర్భంలో రెండింటిని కలిపి వరల్డ్ బ్యాంకుకు సమర్పించడం జరిగిందని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆ విధంగా 1964 లో ప్రారంభించిన ఎస్ ఆర్ ఎన్సి 33 సంవత్సరాలు అయిన ఆ కనీసం 50 పర్సెంటు కూడా ఈరోజు వరకు పూర్తి చేనయలేని ఘనత గతంలో ఉన్న ప్రభుత్వాలకు దక్కింది. అదికాకుండా మొత్తం తెలంగాణా ప్రాంతానికి 1100 టిఎంసిలు కేటాయిస్తే ఈరోజుకు 300 టిఎంసిలు వాటర్ను మాత్రమే వాడుకోవడం జరుగుతున్నది మనకు గోదావరి నదీజలాలు వాడుకలో చేసుకున్నప్పుడు 800 టిఎంసిలు పైన వాడుకోవలసి ఉంటే 120 టిఎంసిలు మాత్రమే వాడుకోవడం జరగుతున్నదని మీ దృష్టికి తెస్తున్నాను. ఇంకొక విషయం - 1989- 94 లో ఉన్న ప్రభుత్వం వరల్డ్ బాంకు నుంచి 299 కోట్ల లోన్ శాంక్షన్ చేస్తే దాంట్లో 207, కోట్లు మాత్రమే ఖర్చు చేసి 97 కోట్లు శ్రీశైలంకు మళ్లించడం జరిగింది. అంటే. మొదటి నుంచి కూడా శ్రీరామసాగర్ ప్రాజెక్టు పై సీతకన్ను తో చూస్తూ ఈ విధంగా ఈవిధంగా ఆ ప్రాంతాన్ని వెనుకబాటు తనానికి గురి చేశారు. అందుకు ఎవరు అయితే దోహదం చేశారో ఆ నాయకులు ప్రత్యేక తెలంగాణా అని, తెలంగాణా వెనుకబడిందని చెప్పి సభ ముందుకు రావడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ శాంక్షన్ అయితే దానిని పంజాబులో ప్రత్యేక ఖలిస్తాన్ ఉద్యమం నడుస్తున్నదని ఆ ఫ్యాక్టరీని పంజాబుకు మార్చారు. కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు పి.వి నర్సింహారావు హన్మకొండ ఎంపిగా ఉన్నపుడే మార్చడం జరిగింది. ఇంకొక విషయం - రీజినల్ ఐ హాస్పిటల్స్ను మూడింటిని రాష్ట్రంలో శాంక్షన్ చేశారు. కర్నూలు, విశాఖట్టణం, వరంగల్లులో ఈ మూడు హాస్పిటల్స్ యొక్క పరిస్థితి చూస్తే , విశాఖపట్టణం, కర్నూలు వాటికి రెండవ ఫేజ్ ఫండ్సు కూడా రిలీజ్ చేసి వరంగల్లో ఐ హాస్పిటల్కు నిర్లక్ష్యం చేయడం జరిగింది అదీ కాకుండా ఇండస్ట్రీస్ విషయం - ఏదో సామెత చెప్పినట్లు "అంగట్లో అన్నీ ఉన్నాయి గాని అల్లుని నోట్లో శని" అన్నట్లు తెలంగాణా ప్రాంతంలో నీటి వనరులు, సహజ వనరులు అక్కడ ఉన్న అవకాశాలను చూసినప్పుడు ఇండస్ట్రియల్ రంగంలో ఎంతో వెనుకబడి ఉన్నది. ఆరోగ్య విషయంలో కూడా ఎంతో వెనుకబడి ఉన్న ప్రాంతం. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న జిల్లాలలో ఫ్లోరోసిన్ ఉన్న ప్రాంతాలతో పోలిస్తే వరంగల్లు రెండవ స్థానంలో ఉంది. గతంలో ఏ ప్రభుత్వం పట్టించుకోని వ్యక్తులు ఈ ప్రభుత్వంలో శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మూడు ప్రాజెక్టులకు కూడా వరల్డ్ బాంకు ఏడ్ గురించి వారు శ్రద్ధ వహించి నియోజకవర్గంలో ప్రత్యేకంగా 16 వేల కోట్లు సెంట్రల్ గవర్నమెంటు ఏడ్తో డిజైవ్ చేయడం జరిగింది. మొదటి నుంచి ప్రత్యేక తెలంగాణా అని చెప్పి, రాజకీయలబ్ధి గురించి ప్రతి ఒక్కరు ఉపయోగించుకుంటున్నారు. తెలంగాణా ఉద్యమంలో 260 మంది విద్యార్థులను బలి తీసుకున్నారు. తెలంగాణా ఉద్యమం అయిన తరువాత ప్రత్యేకించి ఆ నాయకులు ఏ స్థానంలోకి పోయారు మీకు

తెలుసు. రాజకీయ మార్పుకు కూడా ఈ తెలంగాణా ప్రత్యే వేదికగా తసుకున్నారు ముఖ్యమంత్రినే మార్చాలన్నా హైదరాబాదులో మతకలహాలు సృష్టించి 400 మందికి పైగా వ్యక్తులను బలి తీసుకున్న ఘనత కూడా గత ప్రభుత్వానికే దక్కింది. ఈసారి అయినా నమ్మకం ఉన్నది. తెలంగాణా ఎంఎల్ఏస్‌కు నమ్మకం ఉన్నది. డేరింగ్ అండ్ డాషింగ్ నేచరు గల వ్యక్తి చంద్రబాబునాయుడు గారు తెలంగాణా ప్రాంతం అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తారనే నమ్మకం ఉన్నది. ఎందుకంటే మొన్నటికి మొన్న బొగ్గు గనులు ఎక్కువగా ఉండడం వల్ల ప్రైవేటుగా గాని, ప్రభుత్వ పరంగా గాని పవర్ ప్రాజెక్టును చేపట్టడానికి చర్యలు తీసుకున్నారని మీ దృష్టికి తెస్తున్నాను. రామగుండంలో 500 మె.వా తో ప్రైవేటు ప్రాజెక్టు ఒకటి చేపట్టడానికి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకున్నారు. రోడ్ల విషయంలో, ఎడ్యుకేషన్ విషయంలో కూడా భవిష్యత్తులో ముఖ్యమంత్రిగారు సరైన చర్యలు తీసుకుని ఇతరప్రాంతాలతో బాటు మాయొక్క ప్రాంతాలను నడుపుతూ సమానంగా అభివృద్ధి చేస్తారని ఆశిస్తూ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

6.30 సా॥ శ్రీ పి. రామసుబ్బారెడ్డి (జమ్మలమడుగు) :- అధ్యక్షా, ఈరోజున సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై జరుగుతున్న చర్చలో పాల్గొనడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. ఈరోజు చర్చలో చాలా మంది సీనియర్ సభ్యులు చాలా విషయాలు తెలియచేశారు. ప్రాంతీయ తత్వాలకు తావులేకుండా రాష్ట్రంలోని సామాజికంగా, ఆర్థికంగా వనుకబబడిన ప్రాంతలను అభివృద్ధి చేసుకోవాలన్నది ప్రతి ఒక్కరి ధ్యేయం. ఆలోచన కూడా. అందువల్ల చాలామంది గౌరవ సభ్యులు తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలలోని వెనుకబడిన ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో చెప్పారు. అలాగే రాయలసీమలోని సమస్యలగురించి గౌరవ సభ్యులు తెలియ చేశారు. ముఖ్యంగా గతంలో రతనాల సీమగా పేరొందిన రాయలసీమలో నేడు మంచినీటికి కూడా కరువై ఆ ప్రాంత వాసులు మంచినీటి కోసం ఎన్నో మైళ్ళు దూరం వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి కరువు ప్రాంతమైన రాయలసీమ అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉంది.ముఖ్య మంత్రులుగా అదేవిధంగా ఇతర ఉన్నత పదవులలో ఉండి గతంలో అధికారం చెలాయించిన నాయకులు చాలా మంది ఉన్నారు. వారు అధికారంలోకి రాకముందు ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికి వారు అధికారంలోకి రాగానే వెనుకబడిన ప్రాంతాల గురించి మరిచిపోయారు. మరి వారికి చిత్తశుద్ధి లేకపోవడమో లేక వారి ప్రయత్న లోపమో తెలియదు కాని తెలంగాణాలో అయితేనేమి, రాయలసీమలోనైతే నేమి అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. ఆ ప్రాంతాలనుంచి గతంలో అనేక మంది ముఖ్యమంత్రి పదవులలో ఉన్నారు. అనాడు ముఖ్యమంత్రులుగా ఉన్నవారు చేయలేని పనుల గురించి ఈరోజున సాధారణ శాసన సభ సభ్యులుగా ఉన్న వారు అడిగవలసి వస్తుంది. కాబట్టి దీని లోపం ఎక్కడ ఉందో మనం ఆలోచించ వలసిన అవసరం ఉంది. మన దగ్గర ఆర్థిక వనరులు లేకనా లేక మనకు చిత్తశుద్ధి లేకనా - అసలు ఎందుకు అభివృద్ధి చెందలేదన్న విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రాజెక్ట్స్ లేకపోవడం వల్ల అభివృద్ధి చెందలేకపోయామా, ఇండస్ట్రీస్ లేకపోవడం వల్ల అభివృద్ధి చెందలేకపోయామా రైల్వేలైన్స్, రోడ్ల వంటి సదుపాయాలు

లేక మనం అభివృద్ధి చెందలేక పోయామా అనేది ఆలోచించివలసిన అవసరం ఉంది. రాయలసీమ విషయానికి వస్తే కడప జిల్లాలో మైలవరం ప్రాజక్టు ఉంది అది 9 టిఎంసి ల స్టోరేజీ కెపాసిటీ కలిగి జమ్మల మడుగు నియోజకవర్గంలోని 70 వేల ఎకరాలకు సాగు నీటిని అందించాలన్న ఉద్దేశంతో నిర్మింపబడిన ప్రాజెక్టు కాని ఇప్పుడు 30, 35 వేల ఎకరాలకు మాత్రమే సాగునీటిని అందించడం జరుగుతోంది. ఇక్కడ పరిస్థితి చూస్తే ఇంకో 5 సంవత్సరాల వరకు నీరు సక్రమంగా లేక రైతులు పంటలు వేసుకోవాలా వద్దా అన్న సంశయంలో ఉన్నారు. ఇటీవల అధిక వర్షాల వల నీరు ఉన్నప్పటికి కాలువలు సక్రమంగా లేకపోవడంతో ఆ నీటిని ఉపయోగించుకోలేని పరిస్థితి ఉంది. కాలువలను బాగు చేసుకోవాలన్న ఉద్దేశంతో మొన్న జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అనేక వేల మంది రైతులు పాల్గొనడం జరిగింది ఇన్ని సంవత్సరాల తరువాత డామ్ నిండింది, మనం అనీటిని ఉపయోగించుకోని పంటలు పండించుకోవాలన్న ఉద్దేశంతో వేలాది మంది రైతులు ఒకరోజే కాదు, రెండవ రోజు కూడా కార్యక్రమంలో పాల్గొని కాలువలను బాగుచేసుకోవడం జరిగింది అవసరమైతే మళ్ళీ వచ్చి పనులు చేస్తామని చెప్పడం జరిగింది ఆరోజున ముఖ్యమంత్రిగారు కెనాల్ స్ట్రక్చర్స్‌కు, వాటర్ కంట్రోలింగ్ స్ట్రక్చర్‌కు కొంత డబ్బు ఇస్తామన్నారు రైతులు ముందుకు వచ్చారు కాబట్టి ప్రభుత్వం తప్పక సహాయం చేస్తుందన్నారు అదేవిధంగా మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. తెలుగు గంగ విషయానికి వస్తే గౌరవ నీయులు ఎన్. టి. రామారావుగారు ఉన్నప్పుడు దానిని ప్రారంభించారు కడప జిల్లాలో లక్షా 67 వేల ఎకరాలకు సాగునీరు అందించాలంటె, అదే విధంగా కర్నూలు జిల్లాలోని లక్ష ఎకరాలకు సాగునీటిని అందించడానికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయవలసిన అవసరం ఉంది అందుకు ఇంకో 700, 800 కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయవలసిన అవసరం ఉంది. అదేవిధంగా బ్రహ్మంగారి మరం రిజర్వాయరును పూర్తి చేయాలంటే 250 కోట్లు రూపాయల వరకు అవసరం ఉంటుందని అనుకొంటున్నాం. ఆ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయవలసిన అవసరం ఉంది. అదేవిధంగా గాలేరు - నగరి ప్రజల ప్రవంతి ప్రాజెక్టులో అంతర్భాగమైన గండికోట రిజర్వాయరుకు గౌరవ ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి అయితే కరువు ప్రాంతమైన రాయలసీమ చాలావరకు సస్యశ్యామలం అవుతుంది అయితే రాయలసీమ ప్రాంతం అభివృద్ధి కాకపోవడానికి మురా కక్షలు కూడా కొంతవరకు కారణమని గౌరవ సభ్యులు చెప్పిన విషయంతో నేను ఏకీభవిస్తున్నాను. చాలా మంది వ్యవసాయ కూలీలకు పనులు లేక అదేవిధంగా సకాలంలో వర్షాలు పడని కారణంగా పంటలు పండక రైతులు నష్టపోతున్న కారణంగా ముఠాలు పెరిగి పోతున్నాయి.మురాకక్షల వల్ల పారిశ్రామికంగా గానీ, ఇతర రంగాలలోగానీ అభివృద్ధికి కొంతవరకు ఆటంకం కలుగుతున్నది. ఆ విషయం వాస్తవమని నేను వారు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. అందువల్ల జిల్లాలో ఉన్నటువంటి గాలేరు నగరి, గండికోట రిజర్వాయరు, బ్రహ్మంగారి మరం రిజర్వాయరు, అలాగే కర్నూలు లోని రిజర్వాయర్సుకు 700 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. అలాంటి పరిస్థితులలో అక్కడి సర్కిల్ ఆఫీసును షిఫ్ట్ చేస్తున్నారని తెలిసింది. ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అక్కడ పనులను చేయించవలసిన పరిస్థితులలో సర్కిల్ ఆఫీసును అక్కడే ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక కర్నూలు- కడప కాలువ విషయానికి వస్తే

జమ్మలమడుగు నియోజక వర్గంలో రికార్డు ప్రకారం 9500 ఎకరాల ఆయకట్టు ఉంది కాని ఒక్క ఎకరానికి కూడా నీరు అందడం లేదు. అంటే కాలువల పరిస్థితి ఆవిధంగా ఉంది. కనీసం ఇప్పుడు జరగబోయే మోడ్రనైజేషన్‌లో కాలువల పనులును చేపట్టి రైతులకు నీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొవాలని కొరుతున్నాను 9500 ఎకరాకలు నీటిని ఉపయోగించుకోవలసి ఉండగా ఒక్క ఎకరానికి కూడా నీరు ఉపయోగించుకొనే పరిస్థితి లేదు. అందువల్ల ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని కొరుతున్నాను. అదేవిధంగా ఎస్ ఆర్.బి.సి ఉంది. మైలవరం విషయానికి వచ్చినప్పుడు తుంగభద్రనుంచి 9 టిఎంసీ ల నీరు రావలసి ఉంటే ఒక్క టిఎంసి నీరు కూడా రిలీజ్ కాలేదు అక్కడి రిజర్వాయరు కెపాసిటీ తగ్గిపోయింది. రిజర్వాయరుకు 2 5 టి ఎం.సీల నీరు విడుదల చేసినట్లయితే రిజర్వాయరులోకి వచ్చే నరికి కేవలం 1.5 టిఎంసీల నీరే ఉంటుంది చాలానీరు వేస్ట్ అయిపోతున్నది సమ్మర్‌లో రిజర్వాయరులో చాలా తక్కువ నీరు ఉంటున్నది అందువల్ల రైతులు ధైర్యంగా పంటలు వేసుకోలేని పరిస్థితిలో ఉంటున్నారు ఎస్ ఆర్ బి సి టెయిల్ ఎండ్‌ను కూడా దానిలో కలిపి వేయాలి ఆ పని చేస్తే కొంతవరకు ఉపయోగం ఉండవచ్చు అదేవిధంగా ఎస్ ఆర్.బి.సి క్రింద గండికోట రిజర్వాయరు కెపాసిటీని గాని రాయలసీమ జిల్లాలోని ఇతర రిజర్వాయర్ల కెపాసిటీ గానీ పెంచవలసిన అవసరం ఉంది ఎందుకంటే కరువు ప్రాంతమైన ఆప్రాంతంలో వరదలు వస్తే వందలాది టిఎంసీల నీరు వృధాగా పోతోంది కాబట్టి నీటిని ఎక్కువగా స్టోర్ చేసుకొనేందుకు వీలుగా రిజర్వాయర్ల కెపాసిటీని పెంచుకోవాలని, రాయలసీమ ప్రాంతంలో ఏ రిజర్వాయరును నిర్మించినా ఎక్కువ కెపాసీటి వుండేట్టు చూడాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ఇక ఇరిగేషన్ విషయానికి వస్తే రికార్డు ప్రకారం చూసినట్లయితే 75 శాతం పంటలను బావుల నీటినే ఉపయోగిస్తున్నారు వేల రూపాయలు ఖర్చు పెట్టి బోర్‌వెల్స్ వేసుకుంటే ఒక్కొక్క సారి విత్తనాలు వేసుకొన్న తరువాత బోర్‌వెల్స్‌తో నీళ్ళు లేక ఎండిపోతున్నాయి. రాయలసీమ ప్రాంతంలో బోర్‌వెల్స్ పైన ఆధారపడి పంటలు పండిస్తున్న పరిస్థితులలో కరెంట్ కొరత వల్ల రైతులు చాలా ఇబ్బందు పడుతున్నారు 9 గంటలు కరెంట్ ఇస్తున్నారు కాని రాత్రి సమయంలో కరెంట్‌ను సప్లయి చేయడం వల్ల తెల్లవార్లూ రైతులు పొలాలలోనే మేల్కొని ఉండవలసి వస్తోంది విద్యుచ్ఛక్తికి అంతరాయం కలిగితే వెంటనే తగిన చర్యలు తీసుకోనెందుకు వీలుగా రాత్రంతా మెలుకొని ఉండి రావడం వల్లమ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు చాలా మంది రైతులు బావుల మీదే ఆధార పడి ఉంటున్నారు కాబట్టి విద్యుచ్ఛక్తి సరఫరా సమయాన్ని మరొ రెండు గంటల పాటు పెంచాలని కోరుతున్నాను

ఇక పరిశ్రమల విషయానికి వస్తే రాయలసీమ జిల్లాలొ ఖనిజ సంపద ఉంది. లైమ్‌స్టోన్ దొరుకుతుంది. అస్బెస్టాస్ బెరైటీస్, మార్బల్స్ ఐరన్ ఓర్ వంటి అనేక ఖనిజాలు ఉన్నాయి. వాటికి సంబంధించి పెద్ద ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు చేసేందుకు అన్నీ వసతులు ఉన్నాయి కాని అక్కడ పరిశ్రమలు అభివృద్ధి చెందక పోవడం వల్ల నిరుద్యోగ సమస్య చాలా పెరిగిపోయింది. పరిశ్రమలను ఏర్పాటు చేసినట్లయితే నిరుద్యోగ సమస్యను తీర్చడానికి వీలుంటుంది కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను అదే విధంగా రూరల్ రోడ్స్ విషయానికి వస్తే మొన్న వచ్చిన వరదల వల్ల అంతంత మాత్రంగా

6.40 సా॥ ఉన్న మెటల్ రోడ్స్ కొట్టుకుపోవడం జరిగింది. రూరల్ రోడ్స్‌కి ఫండ్స్ ఇచ్చి తగు సౌకర్యాలు కలుగ చేయాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఫారెస్ట్ విషయానికి వస్తే వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ బోర్డ్ ద్వారా దీనిని అభవృద్ధి చేస్తే వర్షాలు పడే అవకాశం ఉంది. ఈవిధంగా డెవలప్ చేయాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ విషయంలో 132 కెవి సబ్‌స్టేషన్ గాని, 33/11 కెవి సబ్‌స్టేషన్ కాని చాలా ప్రాంతాలకు అవసరం ఉంది. అటువంటి ప్రాంతాలకు ఎక్కువ నిధులిచ్చి అవన్ని కూడా త్వరగా పూర్తి చేసి లోవోల్టేజి సమస్య లేకుండా రైతులకు బావుల ద్వారా వ్యవసాయం చేస్తున్నవారికి అంతరాయం లేకుండా చేయడానికి గాను తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కాబట్టి ఎక్కువ నిధులు కేటాయించి వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి తగు చర్యలే తీసుకోవాలని తమద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. చంద్రశేఖర రావు (కరీంనగర్) :- గవర్నర్‌గారి ప్రసంగంలో వరదల వల్ల 3 ప్రాంతాలు నష్టం వచ్చిందని చెప్పారు. ఆ మూడు ప్రాంతాల్లో రెండు ప్రాంతాలు వెనకబడ్డాయి కాబట్టి మాట్లాడుతున్నాను. మాతృభూమి కాన్సెప్ట్‌లో తెలంగాణా విషయం మాట్లాడదామని అనుకున్నాను తెలంగాణా ప్రాంతం హిస్టారిక్ అనలైజ్ చూస్తే ఫజల్ ఆలీ కమీషన్ రిపోర్ట్‌లో ఆంధ్ర, తెలంగాణా ఈ రెండు ప్రాంతాలు 7 సంవత్సరాలుగా వేరుగా ఉంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా చేయాలని రకమెండ్ చేశారు. 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత There were points of disagreement. ఢిల్లీలో హైదరాబాదు భవన్‌లో సమావేశంలో పెద్ద పెద్ద నాయకులు కూర్చుంటే There was a gentelmen's agreement. అయితే జెంటిల్‌మన్ అగ్రిమెంట్ గురించి నాగేశ్వరరావుగారు చెప్పారు. గవర్నర్ నిర్వహణలో తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు భాగస్వామ్యం ఉండాలి. Proporationate contnbution to the governance of the State ప్రభుత్వంలో ఉండే ఎంప్లాయిమెంట్‌లో కూడా ప్రపోర్షనేట్ రిప్రజెంటేషన్ ఉండాలని అందులో ప్రిన్సిపుల్ ఉంది. మౌలికంగా ఈరోజు సమస్యలు రెండు ప్రదేశాల్లో వస్తున్నాయి. డెవలప్‌మెంట్ ఏరియాలో ఏదయినా డిస్‌క్రిమినేషన్ ఉంటే, రెండవది సర్వీసెస్ మ్యాటర్స్ డిస్‌క్రిమినేషన్ ఉంటే సాధారణంగా ప్రభుత్వంలో ఉండే పార్టీ Justice is not only to be done, but it should also appeaer to have been done. అపియరెన్స్‌లో కొంచెం లోపం ఉంది. ఎవరి ప్రభుత్వం ఉన్నా తెలంగాణాలో, రాయలసీమలో ఉద్యమాల కోసం ఏదో సమితి అనేది పెడుతున్నారు. రాయలసీమలో రాయలసీమ విమోచన సమితి, రాయలసీమ పోరాట సమితి, తెలంగాణా ప్రజా సమితి ఈ విధంగా అనేక పేర్లతో సమితి నాయకత్వాన ఉద్యమం చేపట్టే ఉద్యమ కారకుడు ఏదయినా ఉద్యోగం లభించినట్లయితే ఆ ఉద్యోగాన్ని అనుభవిస్తారు కాని వారికి హోదా వచ్చిన తరువాత ఆ ఉద్యమాన్ని కొనసాగించడానికి ప్రయత్నించరు. తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రికి తెలియచేసేది ఏమిటంటే ఈరోజు బయట There are slogans; there are meetings and there are conferences తెలంగాణా ప్రజా సమితి అని, వేరే తెలంగాణా రాష్ట్రం కావాలని అంటారు. ఇందాక హౌజ్‌లో దామోదరరెడ్డిగారు స్లోగన్‌తో సహా జై తెలంగాణా అని కూర్చున్నారు. These are the slogans that are croping up. I request the Hon. Chief Minister to preept the possible Telangana Movement with quick and prompt action to redress some of the injustices done to this region. They are definitely

there. నేను ఆ వివరాల్లోకి పోకుండా అమూల్యమయిన హౌజ్ సమయాన్ని వృథా చేయను ముఖ్యమంత్రి గారికి వ్రాత పూర్వకంగా నాకు తెలిసినవి సమర్పించుకుంటాను. I have hundred percent confidence in my Chief Minister that he will redress some of the problems at least. అయితే ఒక ఆలోచనను పత్రికా ముఖంగా ముఖ్యమంత్రిగారు డినై చేశారు. Regional Development Committees are not a bad concept. వెనుకబడిన -తనం ఉంది. ఈ సభలో When everybody is speaking, forming a Committee to take care of development is nothing wrong. ఆ కమిటీలను ఫార్మ్ చేయడం గురించి ఆలోచిస్తే ప్రభుత్వం ఆలోచన మంచిదే. నా వ్యక్తి గత అభిప్రాయం వ్యక్తం చేస్తూ బలవంతంగా మిశ్రమం చేసి రాష్ట్రం ఏర్పరచుకొన్నాము కాబట్టి రీ ఆర్గనైజేషన్ కమీషన్ అభిప్రాయానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసుకున్నాము ఈ మిశ్రమంలో సమత్యులత మెయిన్‌టెయిన్ చేసే బాధ్యత ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా ప్రభుత్వం మీదే ఉంటుంది. అందుకోసం మాకు అన్యాయం జరగుతోంది. కాబట్టి సమతుల్యత మెయిన్ టైన్ చేసేలా ప్రభుత్వం ముఖ్యమ్తిరి, గౌరవ మంత్రి చర్యలు తీసుకొవాలని కొరుతున్నాను. ప్రాజెక్టుల విషయంలో కానివ్వండి, విద్యాపరంగా కానివ్వండి. అభివృద్ధి కార్యక్రమాల్లో ఉండే సమస్యలను నిర్ధిష్టంగా మేము వారి దృష్టికి తెస్తాము తెలంగాణా భూములు We have great lands that respond beautifully to inputs. కాని ఇన్‌పుట్స్ అన్నిటికన్నా మౌలికమయినవి. మా దగ్గర నీరు తక్కువగా ఉంది రాయలసీమలో ప్రాజెక్ట్స్ కట్టారు కాని నీరు లేదు. ఇది ఎలా ఉందంటే సముండర్ హై అవుర్‌బీ ప్యాసా అన్నట్లు ప్రాజెక్టు కట్టుకున్నా నీరు లేదు. That is the irony of Telangana. We have not been able to irrigate 30 per cent of the lands that arelocalised. శ్రీశైలం మృగతృష్ణ అయ్యింది. ఇంతవరకూ మెటీరియలైజ్ కాలేదు. ఈ సంవత్సరం రిపీటెడ్‌గా డిస్టర్బ్ చేయకుండా వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్న తెలంగాణా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడానికి సత్వర చర్యలు తీసుకోవాలి. Give us confidence that justice is being done. Give lot of publicity for the justice you have done.

శ్రీ సి. ముత్యంరెడ్డి (దొమ్మాట) :- అధ్యక్షా, నాకు ఇప్పుడు సమయం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను ఆఖరున మాట్లాడుతున్నాను కాబట్టి నా వెనకబడిన తనానికి ఇది నిరూపణ, నేను ఇంత ఆఖరున మాట్లాడుతున్నాను కాబట్టి అంత వెనకబడిన ప్రాంతానికి చెందిన వాడిని అని అనుకుంటున్నాను ఇంతకుముందు పెద్దలు చాలా విషయాలు చెప్పారు. ఇందులో భాగంగా ఈ రాజకీయాల్లో దాదాపు ప్రజలు ఛీ కొట్టినప్పుడు నాయకులు తెలంగాణా ఉద్యమం తీసుకువచ్చారు అభివృద్ధి చేయలన్నప్పుడు చేయకుండా ఇప్పుడు తెలంగాణా ఉద్యమం తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో ఏదో రాజకీయ లబ్ధి పొందాలని చూసుకోవడం మంచిది కాదు.

(అంతరాయం)

గల్లీ నుండి మొదలు కొని ఢిల్లీ వరకు వీరే 5 సంవత్సరాలు పరిపాలించారు ఈ రోజు ఆ 5 సంవత్సరాల్లో తెలంగాణాను ఏవిధంగానూ అభివృద్ధి చేయలేదని చెప్పడం జరుగుతోంది. వీరు చెప్పేది మేమూ చెబుతున్నాము. ఇంతవరకూ పెద్దలు మాట్లాడారు జీవన్ రెడ్డి. సురేష్ రెడ్డి. దామోదర్ రెడ్డి గార్లు మాట్లాడిన మాటలకు కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను.

(అంతరాయం)

సూచనలు తరువాత ఇస్తాను. వీరు చేసిన అభివృద్ధి వీరి పరిపాలనలో గల్లీ నుండి ఢిల్లీ వరకు వీరి 5 సంవత్సరాల పరిపాలనలో ఈ రాష్ట్రానికి ఏమి చేశారనేది అడుగుతున్నాను. ఈనాడు తెలంగాణా అభివృద్ధి కాలేదు

(అంతరాయం)

ఇది సిగ్గుచేటు అని చెబుతున్నాను. నైతిక విలువ లేదు.

(అంతరాయం)

ఇలా మాట్లాడుతూఉంటే మేము అసెంబ్లీకి రావాలా, రావద్దా, పొద్దున లేచినప్పటినుండి రోజూ వారికే.

(అంతరాయం)

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి :- సిగ్గుచేటు అని అనడం ఏమిటి?

శ్రీ సి. ముత్యం రెడ్డి :- వారు మాట్లాడితే మేము మాట్లాడవద్దా. గవర్నర్ ప్రసంగం గురించి వారే, బడ్జట్ డిస్‌కషన్ వారే. ఈరోజు వెనుకబడిన ప్రాంతాల గురించి వారే, ప్రతిరోజూ జిరో అవర్‌లో వారే మాట్లాడుతూ ఉంటే అసలు మేము అసెంబ్లీకి ఎందుకు రావాలి. మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి రాష్ట్రంలో అందరూ వారే మేదావులు. పండితులు అని అనుకుంటున్నారు. మేము ప్రజలచేత ఎన్నుకోబడలేదా? ఈ పండితులేనా? రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు. ఈ పండితులేనా రాష్ట్రాన్ని నడిపిపిస్తున్నది వీరే పండితులా ? మేము కాదా? ఎప్పటికీ స్పీకర్ అటే చూస్తూ ఉంటారు. మమ్ములను ఎందుకు చూడరు. మాకు మాట్లాడడానికి ఎందుకు టైమ్ ఇవ్వరు . రాష్ట్రాన్ని అభివృద్ధి చేయక కల్లబొల్లి కబుర్లు చెప్పి 5 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించారు. దక్షిణాది నుండి ప్రధానమంత్రిగా వచ్చింది వీరి పార్టీవారే కదా. 5 సంవత్సరాలు ఒక్కరోజూ తక్కువ లేకుండా పరిపాలిస్తే ఇలా ఉంది తెలుగుబిడ్డ తెలుగు రైతు బాగా చేస్తున్నారని జనార్ధన్‌రెడ్డి అన్నారు. మా అంత నాయకులు రాష్ట్రంలో దేశంలో ఎవరూ లేరని అన్నారు ఏమి చేశారు? ఒక్క ఇఎఎస్ పధకం తీసుకురాలేదు. ఈ రోజు దేవెగౌడ చేసుకుంటాడు అంటున్నారు.

(అంతరాయం)

సిగ్గుచేటు. దేవగౌడ అంటూ మాట్లాడడానికి నైతిక హక్కులేదు. దేవెగౌడ చేసినారని అంటే మైనారిటీ ప్రభుత్వం చేసుకున్నట్లు వీరు 5 సంవత్సరాలు పరిపాలిస్తూ ముగ్గురు ముఖ్యమంత్రులను మార్చారు. అప్పుడు ఏమి చేశారని మాట్లాడుతున్నారు. ఇంకొకరిని
6.50 సా॥ మాట్లాడనివ్వరు. టై అంత వేస్ట్ చేస్తున్నారు. "తమరు కూడా నన్ను కూర్చోమంటారు. ఎందుకు కూర్చోమంటారు సర్ అంత సమయం కాంగ్రెస్ వారికి ఎందుకు ఇస్తున్నారు? వాళ్లు అంత మేధావులా ? ఏమి చేశారు ఈ రాష్ట్రానికి? జనార్ధన్‌రెడ్డి గారికి మంత్రి పదవి రాకముందు కుండల ప్రదర్శన చేశారు. మంత్రి పదవి వచ్చిన తరువాత కనీసం ఒక్క సీసా నీరు కూడా ఇవ్వలేదు. ఏ మాత్రం అభివృద్ధి చేశావయ్యా? తెలంగాణాకు ఎన్. జనార్ధన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఈయినకు మంత్రి పదవి వచ్చి ఆ మాటే మరచిపోయారు. నేను

ఒక్కటే మాట్లాడుతున్నాను. 5 సంవత్సరాలు పరిపాలించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయక ఈ రోజు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి తెలంగాణా ఉద్యమం రాష్ట్రంలో స్టార్ట్ చేసి రాష్ట్ర ప్రజలను తప్పుత్రోవ పట్టించాలనే ఉద్దేశ్యంతో ఈరోజు మాట్లాడుతున్నారు. వాళ్లు ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేయలేనప్పుడు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు వచ్చిన తరవాత ఇ.ఎ.ఎస్ పధకం తీసుకురావడం జరిగింది. ఇ.ఎ.ఎస్ పధకం తీసుకురాకుండా. ఒక్క అభివృద్ధి చేయకుండా, ఒక్క ప్రాజెక్టుకూడా తేలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ రైట్ కెనాల్ కట్టలేదు. ఏమీ చేయకుండా 5 సంవత్సరాలు పబ్బం గడిపి ఇప్పుడు కధలు చెబుతున్నారు. సభలో ఉన్న సభ్యులందరికి అవకాశం కల్పించాలి. కాంగ్రెస్ వారికి తక్కువ టైమ్ ఇవ్వాలి. సభ్యుల సంఖ్యను బట్టి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. సభ్యుల సంఖ్య లేకుండా మాట్లాడితే మాత్రం నేను ఒప్పుకోను. అధ్యక్షా, నేను ఒక్కటే చెబుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. చాలా సంతోషం. నేను రాయలసీమ, తెలంగాణా అప్‌లాండ్ ఏరియాస్ అన్ని చూసాను. అభివృద్ధి కాలేదనే మాట వాస్తవం కాదు. కానీ నేను ఒక్కటే చెబుతున్నాను. ఇప్పటి వరకు మాట్లాడిన కొంతమంది మంత్రులు కాని. ఎం.ఎల్.ఎలు కాని అభివృద్ధి చెందిన దగ్గరే చెంధుతున్నదని, అభివృద్ధి చెందని చోట అలాగే ఉన్నదని చెప్పారు. అందుచేత ఈ రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల విషయంలో ఎ.బి.సిడి క్రింద విభజించి పెట్టాలి. 'సి'ని 'ఫ్లో'గా తీసుకురావాలి 'బ్లి'ని ఏలాగా తీసుకురావాలి. అలా అభివృద్ధి చేయాలి. డివిజన్ హెడ్ క్వార్టర్స్ ఉన్న చోటనే ఆఫీసులు. పోలీసు స్టేషన్లు అక్కడ వంద పడకల హాస్పటల్ అవుతున్నాయి కానీ మారుమూల ప్రాంతాలు అభివృద్ధి కావడంలేదు. డివిజన్ హెడ్ క్వార్టర్ ఉన్నప్పుడు అక్కడ ఆర్ అండ్ బి ఆఫీసు డివిజన్ ఉంటే సబ్ డివిజన్ ఇంకో దగ్గర వంద పడకల హాస్పటల్ ఉంటే ఇంకో దగ్గర 50 పడకల హాస్పటల్ ఇలా పెట్టాలి. అభివృద్ధి అనేది ఒక్కటే దగ్గర జరుగుతున్నది. ఏదయినా ఒకే ప్రాంతానికే ఇవ్వడం జరుగుతున్నది. తెలంగాణా అభివృద్ధి కాలేదని కాదు. అభివృద్ధి అయింది. ప్రాజెక్టులు ఉన్నాయి. ప్రాజెక్టులు ఉన్న చోటే ప్రాజెక్టులు పెడితే మైనర్ ఇరిగేషన్ లేదు. మూడు సంవత్సరాల క్రితం విజయభాస్కరెడ్డిగారు మైనర్ ఇరిగేషన్ ఇయర్ ప్రభుత్వంగా చేయడం జరిగింది. మైనర్ ఇరిగేషన్ ఇయర్ చేసి కృత్రిమ వర్షాలు కురిపిస్తాను అన్నారు. ఎన్ని మైనర్ ఇరిగేషన్స్ చేశారు? అప్‌ల్యాండ్ ఏరియా దక్కన్ పీఠభూమి ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్‌కు డబ్బు ఇవ్వలేదు. మైనర్ ఇరిగేషన్ చేయమని చెబుతున్నాము. ప్రాజెక్టులు కడతామంటె వద్దని మేము చెప్పలేదు. ప్రాజెక్టులు డెవలప్ కావాలి. 5 సంవత్సరాలు మైనర్ ఇరిగేషన్ ఇయర్ అని చెప్పి డబ్బు కేటాయించకుండా, కృత్రిమ వర్షాలని చెప్పి 5 సంవత్సరాలు పబ్బం గడుపుకొని ఈ రోజు అభివృద్ధి కాలేదని చెప్పడం ఒక్క సంవత్సరంలో ఆషామాషీ కాదు. మాయమంత్రం చేయడానికి డబ్బులు లేవు. ఈరాష్ట్రాన్ని దివాలా తీయించి ఏవిధంగా ఫండ్స్ లేకుండా చేసి ఈరోజు అభివృద్ధి కాలేదని చెప్పడం జరుగుతున్నది. ఇప్పటి వరకు నా జిల్లా గురించి చెప్పాలంటే మెదక్ జిల్లాలో ఒక్కటే ప్రాజెక్టు ఉంది. ఆ ప్రాజెక్టు నీటిని హైదరాబాదు వాళ్ళు తాగుతున్నారు. కానీ మెదక్ జిల్లా మాత్రం అభివృద్ధి కాలేదు. అనంతపురం, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల గురించి మాట్లాడారు. మరి మా జిల్లా గురించి మాట్లాడలేదు. మా జిల్లాకు అసలు త్రాగడానికి నీరు లేదు. వ్యవసాయానికి కూడా నీరు లేదు. ఒక్కటే ప్రాజెక్టు ఉన్నది. ఆ ప్రాజెక్టు నీరు హైదరాబాద్ ప్రజలంతా క్షేమంగా త్రాగడం జరుగుతున్నది. మైనర్ ఇరిగేషన్ గురించి మా జిల్లాకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు.

7 సంవత్సరాల నుంచి నేను శాసన సభ్యుడిగా ఉన్నాను నా నియోజక వర్గం హెడ్‌క్వార్టర్స్‌కు రోడ్డులేదు. నా నియోజక వర్గం నుంచి దౌలతాబాద్ మండలంకు 85 కిలో మీటర్ల దూరం ఉన్నది. ఆ్కడికి రోడ్డు లేదు గౌరవ ముఖ్యమంత్రిగారికి మా విన్నపం ఏమిటంటే వెనుకబడ్డ ప్రాంతాలకు ఇంపాక్టెన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషన్ చేయాలి డెవలప్‌మెంట్ విషయంలో హాస్పటల్స్ ఏర్పాటు చేయాలి ఇప్పటి వరకు మా నియోజక వర్గంలొజూనియర్ కాలేజీ, బిటిఐ డిగ్రీ కాలేజీలు లేవు. ఒక మండల్ బిల్డింగ్ లేదు ఇప్పటి వరకు ఏ అభివృద్ధి కార్యక్రమం లేదు. ఎ.బి.సి.డి వర్గీకరణ చేసి మొత్తం రాష్ట్రంలో వున్న వెనుకబడ్డ ప్రాంతాలు అన్నిటికి 'ఎ'కు సమానంగా 'బి' 'సి'ని చేసిన తరువాతనే అభివృద్ధి చేయాలని కోరుకొంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు :- అధ్యక్షా, బ్యాక్‌వర్డ్ ఏరియాల గురించి మాట్లాడే ముందు ఒక విషయం మనవి చేయదలచుకొన్నాను. ప్రభుత్వం ముఖ్యంగా తెలంగాణా ప్రాంత ప్రజల మనోభావాలు అర్థం చేసుకొని వారికి ఒక స్పష్టమైన హామీ ప్రభుత్వం తరపునుంచి దొరకుతుందనే విధంగా ఇన్ని రోజులు ఇబ్యాలెన్స్‌గా జరిగిన కార్యక్రమాల మీద, నిధులపైన ఒక శ్వేత పత్రం సబ్మిట్ చేసి ప్రజలకు న్యాయం, అన్యాయం తెలుపుతారని అనుకొన్నాము కానీ వారు ఇచ్చిన కాగితాలన్నీ కూడా ఎలాంటి ఉపయోగం లేకుండాపోయాయి ముఖ్యంగా దేశ విదేశాల నుంచి వచ్చిన డబ్బే అనుకోండి మన వనరులే అనుకోండి ఏ విదంగా ఖర్చు అయ్యాయి ఏ ప్రాంతానికి ఎంత ఖర్చు పెట్టాము ఇవన్నీ కూడా ప్రజలకు తెలియ చెప్పితే వారి, వారి ప్రాంతాలకు న్యాయం జరిగిందా లేదా అనేది తెలుసుకొడానికి అవకాశం ఉండేది కానీ అవన్నీ గాకుండా ఏదో కాకి లెక్కలు చెప్పినట్లు ప్రభుత్వం చెప్పడం జరిగింది దాని విషయంలో మేము యొదలే తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. విదేశాల నుంచి దాదాపు రు 15,000 కోట్లు ఈ ప్రాంతానికి వస్తే అవి ఎక్కడ ఖర్చు అయ్యాయనేది ఒక్కసారి చూసుకొన్నప్పుడు అందులో 90 శాతం కూడా అభివృద్ధి కాని ప్రాంతాలలో ఖర్చుపెట్టలేదు. 1956 సంవత్సరం నుంచి ఆంధ్రప్రదేశ్ అవతరణ అయిన తరువాత రూ 17,000 కోట్లు అప్పు తీసుకువస్తే అందులో తెలంగాణా ప్రాంతంలో ఎంత ఖర్చు పట్టెరనేది చెప్పలేకపోయారు. అదేవిధంగా ప్రపంచబ్యాంక్ నిధులు అనుకోండి కేంద్ర సహాయ నిధులు అనుకోండి ఏ బడ్జెట్‌లో కూడా విపులంగా చెప్పలేక పోతున్నారు కారణం ఏమిటంటే ప్రజలకు కరెక్ట్‌గా తెలిస్తే మనం చేసే అవకతవకలు బయటపడతాయి. ఏ ప్రభుత్వాలు అయినా పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, ఈ ప్రభుత్వం కూడా మభ్యపెడుతన్నారు. ఉదహరణ ఒకటి చెబుతాను. దేశ, విదేశాల నుంచి తెచ్చిన పెట్టుబడి అనుకోండి మనం తెచ్చుకున్న ఋణమే అనుకోండి, మన వనరులు అనుకోండి. భూమి విస్తీర్ణం ప్రకారంగా కానీ సాగునీటి కోసం కాని జనాభా నిష్పత్తి ప్రకారంగా ఖర్చు గాకుండా ఇతరత్రా కార్యక్రమాల గురించి ఖర్చు పెట్టడం జరుగుతున్నది. ముఖ్యంగా మెదక్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలు, మోస్ట్ బ్యాక్‌వర్డ్ ఏరియా అని, అదేవిధంగా తెలంగాణా ప్రాంతంలో 47 శాతం డ్రాట్‌ప్రోన్డ్ ఏరియాగా గత 10 లేక 12 సంవత్సరముల క్రితమే నిర్ణయం చేయడం జరిగింది. ప్రభుత్వం ఇవన్నీ పరిగణలోకి తీసుకోకుండా దుర్భిక్ష పీడిత ప్రాంతాల క్రింద రూ 1100 కోట్లు అంతర్జాతీయ నిధుల నుంచి తీసుకువచ్చి ఒక్క రూపాయి కూడా తెలంగాణా ప్రాంతాలకు ఖర్చు పెట్టలేదు

7.00 గం॥ అధ్యక్షా, ఒక్కరూపాయి కూడా తెలంగాణా ప్రాంతానికి ఖర్చు పెట్టడం లేదు ఈరోజు తెలుగు గంగ, వంశధార స్టేజ్ 2, తుంగభద్ర హైలెవెల్, పులివెందుల, శ్రీశైలం, కృష్ణా బ్యారేజి, వంశధార స్టేజ్ 1 ఏలేరు రిజర్వాయర్ పాలవరం ప్రాజక్టు సంకేసుల హంద్రీ నీవా గాలేరు నగరి ఆ విధంగా 24 భారీ నీటి పారుదల ప్రాజక్టు చేపట్టి రాయలసీమలో డ్రయినేజి ప్రోగ్రాం సెక్లోన్ రిలీఫ్ ప్రోగ్రాం మోడ్రనైజేషన్ మరియు ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ వాటర్‌మేనేజ్‌మెంట్ ఇన్ని కార్యక్రమాలకు నిధులు కేటాయించి ఖర్చుపెట్టి తెలంగాణా ప్రాంతమునకు ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టలేదు. వాటర్ షెడ్ ప్రోగ్రాంకి గాను 1990 నుంచి 97 వరకు వచ్చిన డబ్బుని అటు కేటాయించుకొంటూ. కెంద్ర ప్రభుత్వం 91 కోట్లు కేటాయిస్తే దాదాపు 44 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అందులో కూడా కాంట్రాక్టర్లను తదితర. ... విపులంగా చెప్పాలంటే రెండు గంటలకు పైగా పడుతుంది మేము మాట్లాడాలని అన్ని లెక్కలు సేకరించడం జరిగింది. ఇప్పుడు సమయం చాలా తక్కువగా ఉంది. మేము ఎంతో ఆదుర్దాగా ఉన్నాము. కానీ ప్రభుత్వం ఏదో చర్చ జరుగుతుందిలే ఏదో సమాధానం ఇవ్వాలి. అన్న ఉద్దేశ్యంతో ఉన్నారు. డాక్యుమెంట్స్ ఇచ్చారు. అది ఎట్లాగు ఉపయోగ పడడం లేదు. విద్యాపరంగా ఆర్థిక పరంగా అనేక కార్యక్రమాలలో మేము వెనుకబడి ఉన్నాము. 1972 లో భారతదేశంలో 70 జిల్లాలలో కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించారు. అందులో మహబూబ్ నగర్ ఒకటి. 25 సంవత్సరాల క్రితం నుంచి అది కరువు పీడిత ప్రాంతముగా ఉంది. తిరిగి 1992లో 25 కరువు జిల్లాలను ప్రకటించారు. అందులో కూడా మహబూబ్‌నగర్ ఉంది. ఇన్ని సంవత్సరాల నుంచి కురువుతో ఆ జిల్లా ఉన్నప్పటికి ఇంతవరకు చర్యలు తీసుకోలేదు అభివృద్ధి చేయలేదు. అక్కడ రవాణా సౌకర్యాలు సరిగా లేవు 50 కిల్లో మీటర్లకు పైగా ప్రజలు స్ట్రేలు నడుచుకుంటూ వెళుతున్నారు. మంచినీటి కోసం బిందెలు పట్టుకొని 4.5 కిలో మీటర్లు నడుచుకొంటూ వెళ్ళి నీరు తెచ్చుకొంటున్నారు. వంద శాతం ఎలక్ట్రిఫికేషన్ జరిగిందని గొప్పలు చెప్పుకుంటున్నారు. 10 శాతం 15 శాతం రెవిన్యూ గ్రామాలకు కూడా ఈ తెలంగాణా జిల్లాలో ఎలక్ట్రిఫికేషన్ కాలేదని తెలియచేస్తున్నాను. మా ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి. రహదార్లు, కమ్యునికేషన్స్ సరిగా లేవు. మీరు ఈ విధంగా తక్కువ మొత్తాలు ఖర్చు పెడుతూ ఉంటే మరో 50 సంవత్సరాలైనా రవాణా, విద్యుచ్ఛక్తి, తదితర కార్యక్రమాలు పూర్తి చేయలేరు తెలంగాణా అభివృద్ధికి మీరు అసలు ప్రణాళిక సిద్ధం చేశారా? రిమోట్ ఏరియా అభివృద్ధి చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేశారా? అని అడుగుతున్నాను. తెలంగాణా అభివృద్ధి విషయమై అనేకమంది మాట్లాడారు. ఎంతవరకూ ఓడిన వారు ఉద్యమాలు చేస్తున్నారని అంటున్నారు. మీ ప్రభుత్వమైనా ఆ ప్రభుత్వమైనా నక్సలైట్ల చేతులో పోలీసులు చనిపోతే ఒక ప్యాకేజీ డిక్లేర్ చేస్తారు. పోలీసుల చేతుల్లో నక్సలైట్లు చనిపోతే మరో ప్యాకేజీ డిక్లేర్ చేస్తారు. ఏదైనా ఉద్యమం వస్తే ఏదో కంటి తుడుపు చర్యగా మీరు ప్యాకేజీ డిక్లేర్ చేస్తున్నారె తప్ప దీర్ఘకాలిక ఆలోచనచేయడం లేదు. అభివృద్ధి కార్యక్రమాల కోసం మీరు డబ్బు ఎందుకు కేటాయించడం లేదు. కేటాయించిన కొద్ది మొత్తాలను ఎందుకు ఖర్చు చేయడం లేదని ప్రశ్నిస్తున్నాను. మీరువచ్చిన ఈ రెండు సంవత్సరాల నుండి రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ని తీసుకున్నారా? ప్రత్యేకమైన ప్యాకేజ ఏమైనా చేశారా? ఏదో జ.జె.ఆర్.పై తదితర స్కీమ్ క్రింద రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ గురించి రవాణా,విద్యుచ్ఛక్తి, లాంటి కార్యక్రమాలు తీసుకొన్నారా? ఏ కార్యక్రమాలు మీరు తీసుకోలేదు. కాబట్టే అసమానతలు

పెరుగుతున్నాయని తెలియచేస్తున్నాను. ఈ తెలంగాణా ప్రాంతములో ముడిసరుకులు. మినరల్స్ అనేకం ఉన్నాయి. ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీల ద్వారా పాల్యూషన్ మాకు వస్తుంది. సెస్ మరియు. ట్యాక్స్‌లు వేరే వైపు ఖర్చు చేయడం జరుగుతూంది పాల్యూషన్ అనుభవించడానికేనా మా పరిశ్రమలు. పరిశ్రమలతో వచ్చే ఆదాయం మా ప్రాంతములో ఖర్చు చేయరు. ఓ. ఎన్. జి.సి ఉంది. అలాగే పేపర్ మిల్స్ ఉన్నాయి వాటి ద్వారా వచ్చే ఆదాయంతో మా ప్రాంతంలో రోడ్లు వేశారా ? బ్రిడ్జస్ కట్టారా? మీ దగ్గర సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో ప్రాజక్టులు కడతారా? లేదా ? ఈ విదంగా ఇంబ్యాలెన్స్ చూసుకుంటే ప్రజలలో ఎంత అసంతృప్తి ఉందో అర్థమౌతుంది. ఏ పార్టీ రాష్ట్రంలో ఉన్నా నిధులు సక్రమంగా కేటాయించి ఖర్చు చేస్తే సపరేట్ తెలంగాణా ఉంటే ఏదో సాధిస్తామనే ఆలోచన ఎందుకు వస్తుందని అడుగుతున్నాను. ఏదైనా ఒక సంఘటన జరిగితేనే ప్రభుత్వం స్పందించి కార్యక్రమాలు చేస్తుందని లేకపోతే లేదని మా తెలంగాణా ప్రజలు అనుకుంటున్నారు. వాస్తవంగా ప్రభుత్వం ప్రజల స్థితిగతులను చూసి ఒక ప్యాకేజి తయారు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదన్న భావం ప్రజలలో ఉంది శాంతి భద్రతల విషయంలో, అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఏ విషయమైనా ఎక్కడ ఇన్‌సిడెంట్ జరుగుతుందో అక్కడే కార్యక్రమాలు తీసుకొంటున్నారని లేకపోతే లేదన్న భావం ఏర్పడింది.ఇప్పటికైనా ప్రాంతీయ అసమానతలు పోవాలంటే ఈ బ్యాక్‌వర్డ్ ఏరియాల గురించి ఒక ప్యాకేజి తయారుచేసుకోవాలి. అది వస్తేనే బాగుంటుంది.

(అంతరాయం)

మీరుకూర్చోమంటే కూర్చుంటాను. తెలంగాణా ప్రాంతానికి జరిగే అన్యాయాన్ని ముఖ్యమంత్రి గారు గమనించాలి. యువకులు ఎంతో మంది నిరాశ, నిస్పృహలకు లోనై ఉన్నారు. ఉద్యోగాల నిమిత్తమై కానీయండి ఇతరాత్రా కానీయండి వెళ్ళిపోతున్నారు. తెలంగాణా వలస ప్రాంతముగా మారింది. అడివి, పర్యావరణ విషయం ఉన్నా ఏవిధమైన కార్యక్రమాలు లేవు. గిరిజనులు,దళితులు బ్యాక్‌వర్డ్ ఏరియాలో ఉండి అసంతృప్తితో అగ్ని జ్వాలలతో నిప్ప కణికలపై నిల్చొని ఉన్నారు. అది ఎప్పుడు బ్రద్దలౌతుందో తెలియదు. తెలంగాణా ప్రజల యొక్క సెంటిమెంట్స్ అర్థము చేసుకొని ప్రజల భావాలు అర్థం చేసుకొని చేయాలి. లేకపోతే భవిష్యత్తులో దారుణమైన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. ఇప్పటికై స్పందించి రహదార్ల విషయంలోనూ రవాణా విద్యుక్తి నీటి పారుదల తదితర విషయాలలో ఒక ప్యాకేజిని ఏర్పాటు చేయాలి. ఎస్. ఆర్. ఎస్..పి మొదలు పెట్టి 30 సంవత్సరాలైనా పూర్తి చేయలేదు.ఇచ్చంపల్లి ఇంకా మొదలు పెట్టలేకపోతున్నాము. ఇరిగేషన్‌కి సంబంధించి చాలా విషయాలు శ్రీ దామోదర్ రెడ్డి గారు చెప్పారు. 15 సంవత్సరా లనుంచి ఎస్టిమేట్స్ వేశారు. అవన్నీ పెండింగ్ ఉన్నాయి అనేక కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. వనరులు, నీరు ఉంటే కూడా డబ్బు లేదని ఎన్నో అడ్డంకులు వెడుతున్నారు. ఈ ఇబ్బందులన్నీ మీరు దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో ఇంకో ఆరు నెలలో, ఏడాదో సమయం తీసుకొండి. వెనకబడ్డాము మేము. ఇప్పుడే ఏదో సపరేట్ తెలంగాణా చేస్తామని ఇంకా ఉద్యమాలు చేస్తామని నేను చెప్పడం లేదు. ఆనాడు చెప్పలేదు.ఈనాడు చెప్పడం లేదు.

7.10 రా॥ మాకు కూడా ఓపిక ఉంది. రెండు సంవత్సరాలు ఓపిక పట్టాం ఇంకా ఆరు నెలలు ఓపిక పట్టడానికి మాకేమి అభ్యంతరం లేదు. దయచేసి ఇప్పటికైనా, విచారణ

చేసి, బ్యాక్‌వర్డ్ ఏరియాలను గుర్తించండి. చెన్నారెడ్డి గారు ఉన్నప్పుడు రిమోట్ ఏరియాల డెవలప్‌మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 60.70 కోట్లు రూపాయలు తీసుకొని రావడం జరిగింది. దాని వల్ల రోడ్లు అయిన ఫార్మేషన్ అయ్యాయి కాబట్టి మీరు కూడా అయా బ్యాక్‌వర్డ్ ప్రాంతాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రిసిటీ . కమ్యూనికేషన్స్ ట్రాన్స్‌పోర్టు వంటి రంగాలకు ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్ తయారు చేయండి. ముఖ్యమంత్రిగారికి తెలుసు. ప్రజాస్వామ్యంలో ఇంకా ఏవో కార్యక్రమాలు చేయవచ్చు ప్రజల సమస్యల గురించి మేము ముఖ్యమంత్రిగారికి చెపితే సరే వారు చూస్తాం. చేస్తామంటున్నారు అయితే ఎంతకాలం వరకు? దానికి ఒక ఓపిక, హద్దు పద్దు ఉంటుంది ఎన్ని సంవత్సరాలు అయినా కార్యక్రమాలు జరగకుండా ఉంటే మాకు ఎంతో విసుగు వస్తున్నది. ప్రజలకు జవాబు చెప్పుకోవలసిన అవసరం తలెత్తుతున్నది. తెంగాణాలోని ప్రతి ఒక్కరూ అందరూ ప్రత్యేక తెలంగాణా గురించి అడుగుతుంటే మీరు ఏమి చెప్పడం లేదు అని నన్ను అడుగుతున్నారు. నేను వాళ్లతో చెబుతున్నాను ఓపిక పడదాం పరిస్థితులను అవగాహన చేసుకొవాలి అని చెపుతూ వస్తున్నాను. కాబట్టి ఇక మా ఓపిక నశించకుండా చూడండి. తెలంగాణాకు ఇక ఎట్టి అన్యాయం జరిగినా దానిని క్షమించడానికి వీల్లేదు. కాబట్టి ఇప్పటికయినా ముఖ్యమంత్రిగారు గమనించి రిమోట్ ఏరియాల అభివృద్ధి కోరకు ఒక స్పెషల్ ప్యాకేజీ తయారుచేయాలని దాని కొరకు మీరు వరల్డ్ బ్యాంక్ నుండి అయినా డబ్బులు తీసుకుని రండి, నాబార్డ్ నుండి అయినా, ఏ ప్రభుత్వం దగ్గర నుండి అయినా తీసుకొస్తే వచ్చి ఖర్చు పెట్టి, రెండు, మూడు సంవత్సరాల లోపల ఈ అసమానతలను తొలించడానికి కృషి చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి) :- అధ్యక్షా. ఇవేళ వెనుకబడ్డ ప్రాంతాల గురించి మాట్లాడే సందర్భాన నేను ఒకటే మనవి చేస్తున్నాను ఏ ప్రాంతం అయినా వెనుకబడ్డ ప్రాంతం అంటే, దానికి ఉన్నటువంటి సైసర్గిక స్వరూపాన్ని బట్టి. అక్కడ ఉండే సహజ వనరులను బట్టి ఆ ప్రాంతం భాగ్యవంత ప్రాంతమా లేక పేద ప్రాంతమా అని నిర్ణయించబడుతుంది. అది నిన్నటి వరకు ఉన్న కాన్సెప్ట్ ఈవేళ ఆ రకంగా లెదు . సైన్స్ అభివృద్ధి చెందింది. ఈ ప్రక్కన ఉన్న మా మిత్ర పక్షాల వారు ప్రతి దానికి కాంగ్రెస్ పార్టీని యాట్రిబ్యూట్ చేసి మాట్లాడతారు. అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 40 సంవత్సరాలైంది ఆనాడు ఉన్న పరిస్థితుల్లో అతి తక్కువ కాలంలో అతి తక్కువ ఖర్చుతో ఎక్కడయితే ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి అవకాశాలున్నాయో ఆ ప్రాంతాల్ని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసింది మరి ఈనాడు ఈ మిత్రులంతా ఆ రకంగా యాట్రిబ్యూట్ చేయడంలో నాకు అర్థం కావడం లేదు. శ్రీశైలం మీద నిలబడో నాగార్జున సాగర్ మీద నిలబడో కాంగ్రెస్ పార్టీ ఏమి చేసింది అని చెపితే దానికి సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా లేను ఆనాడు ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఈ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయాలని లాంగ్ ప్లాన్స్ కాకుండా తక్కువ పీరియడ్ లో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో కార్యక్రమాలు చేయడం జరిగింది అంతే తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, ఈవేళ ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే నాలుగు పాయింట్స్ పైన ఆధారపడి ఉంటుంది. అవి 1. ఇరిగేషన్ 2. రవాణ 3. విద్యుచ్ఛక్తి. 4. ఇండస్ట్రీస్ ఈవేళ

మాట్లాడిన వారిని చూస్తే రాయలసీమ వారుగాని, తెలంగాణా వారు కాని సర్కారు వారు కాని అందరూ కూడా చెపుతున్నారు మా ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం అంటే, మా ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతమని అంటున్నారు.

అధ్యక్షా, ప్రతి జిల్లాలో కూడా వెనుకబడ్డ ప్రాంతాలున్నాయి ఏ ఒక్క ప్రాంతం కూడా సంపూర్ణంగా భాగ్యవంతమైనదని చెప్పడానికి వీల్లేదని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందువల్ల నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఒక్కొక్క రెవిన్యూ బ్లాక్‌ను సర్వేచేసి ఎక్కడయితే పేదరికం ఉందో గుర్తించి, అది తెలంగాణా కానివ్వండి. రాయలసీమ కానివ్వండి. సర్కారు కానివ్వండి, ఆ ప్రాంతాల్ని గుర్తించి వాటికి ఒక ప్రత్యేకమన ఫండ్స్‌ను, ఒక స్టాట్యూయటరీ బాడీని ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణా ప్రాంతంలో ఉన్న వెనుకబడ్డ ప్రాంతాన్ని గుర్తించింది కాబట్టే, ఆనాడు చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 100 కోట్ల రూ.లను రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ కొరకు, అటవీ ప్రాంతాల అభివృద్ధి కొరకు రోడ్లు వంటి ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేయడం జరిగింది ఈవేళ కూడా ఆవిధంగా తీసుకోవలసిన అవసరం ఉంది అంతేకాదు అధ్యక్షా, ప్రభుత్వంలో ఉన్నటువంటి వారు ఓట్ల కోసం ప్రజలకు లేనిపోని ఆశలు కల్పిస్తున్నారు. ఈ ప్రభుత్వానికి తెలుసుకొన్ని కార్యక్రమాలు చేయలేమని, అయినా కూడా ఆ ఆశలు కల్పిస్తున్నారు. మొన్న చీప్ మినిష్టర్ శ్రీ చంద్రబాబు నాయుడుగారు కడప జిల్లాలో ఎం. పి. ఎలక్షన్స్ అప్పుడు గండికోట ప్రాజెక్టుకు 100 కోట్ల రూ లు ఇస్తామని చెప్పారు వారి ఇచ్చింది ఎంత? ఖర్చు పెట్టింది ఎంత? అట్లాగే అనంతపురం జిల్లాలో హంద్రీ - నీవా కాలువల కొరకు మాకు పిల్ల కాలువలు కూడ రాని పరిస్థితులున్నాయి. 20 కోట్ల రూ లు ఇచ్చామన్నారు. కాని అందులో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అట్లాగే ఈ సంవత్సరం బడ్జెట్‌లో 20.25 కోట్ల రూ.ల చూపించారు. ఈ రకంగా ప్రజల్ని ఆశలో పెట్టి ఏమీ చేయక పోతే ఒక విదమైన తిరుగుబాటు, ఒక రకమైన ఏహ్యభావం ప్రభుత్వం మీద ఏర్పడుతున్నది. ప్రభుత్వం చేయగల్గిన కార్యక్రమాల గురించి ప్రజలకు చెబితే, ప్రజలు కొంత వరకు అర్థం చేసుకొనే పరిస్థితి ఉంటుంది. అట్లాగే అధ్యక్షా, హెచ్, ఎల్ సి. క్రింద 40 టి ఎం.సిల నీరు రావలసి ఉన్నప్పటికీ, రాంగ్ క్యాలిక్యులేషన్స్ వల్ల 20, 24 టి.ఎం.సి ల వరకు నీరు కూడా రాని పరిస్థితి ఉంది. అట్లాగే రాయలసీమలోని భయ్యేరు బుగ్గ వంక, తెలుగు గంగ ప్రాజెక్టుల గురించి గతంలో ఉన్న ముఖ్యమంత్రి ఎన్..టి.రామారావుగారు కానివ్వండి, ఆ తరువత వచ్చిన ముఖ్యమంత్రి గాని స్పష్టంగా చెప్పారు. తెలుగు గంగ ద్వారా మద్రాసుకు నీళ్ళు ఇచ్చేటప్పుడు రాయలసీమకు సాగు నీరు ఇస్తామని. కాని మన ముఖ్యమంత్రిగారు రాజకీయ లబ్ధికోసం రాయలసీమ ప్రాంతాన్ని ప్రక్కన త్రోసిపెట్టి అక్కడ నీళ్ళు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రిని కూడా కంగ్రాట్స్ చేవలసిన అవసరం ఉంది. మూడు రొజుల క్రితం కర్నూలు జిల్లాలో టెండర్సు పిలిచినపుడు, అందరూ ఒక రింగ్‌గా ఏర్పడి 20, 30 పర్సెంట్ ఎక్సెస్ వేస్తే 10 శాతం కంటె ఎక్కువ వేసిన వాటి అన్నింటిని క్యాన్సిల్ చేయమని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పత్రికల్లో చూశాం. దానికి వారిని కంగ్రాట్స్ చేస్తున్నాను. అయితే అదే సమయంలో వారి యొక్క ద్వంద్వ విధానం గరించి కూడ చెప్పుకోవాలి. వెడమలేరు. ప్రాజెక్టు విషయంలో

టెండర్లు వేసే సందర్భంలో వారి పార్టీలో ఉన్న ఎం.ఎంల్ ఎ లే చెప్పారు 50 పర్సెంట్ వరకు ఎక్కువ వేశారని దీనిని మీరు చూడండి ఆనాడు మంత్రులు చెప్పారు అందరూ చెప్పినా చంద్రబాబునాయుడు గారు దానిని శాంక్షన్ చేయడం జరిగింది దానిని యాక్సప్ట్ చేయడం జరిగింది తనవాళ్ళు పరాయి వాళ్ళు అనే ద్వంద్వనీతా లేక ఇంకెమైన లొసుగు లున్నాయా? ఆత్మపరిశీలన చేసుకొవాలి ముఖ్యమంత్రిగారు దీనికి సమాధానం చెప్పాలని అడుగుతున్నాను క్రితం సంవత్సరం బడ్జెటులో ఈ విషయాన్ని నేను అసెంబ్లీలో ప్రస్తావన చేస్తే 10 శాతం కంటే ఎక్కువ ఉంటే కేన్సిల్ చేస్తామని చెప్పారు కాని చేయలేదు. ప్రజాధనాన్ని అధికారంలో ఉన్నవాళ్ళు దుర్వినియోగం చేస్తే. చిన్నవాళ్లలా ఏముంటుంది? ప్రజాధనానికి కస్టోడియన్స్‌గా ఉన్నారు కనుక అది దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మీ భుజస్కంధాల మీద ఉంది అన్ని ప్రాంతాలనూ సంమానంగా డెవలప్ చేయడానికి అవకాశం ఇస్తామని ముఖ్యమంత్రి గారు తెలియ చేస్తూ స్మమాధానం చెప్పేటప్పుడు చెప్పాలని కోరుతున్నాను

7.20 రా॥

శ్రీ వై. కృష్ణారెడ్డి :- అధ్యక్షా, తమరు దయతొ వెనకబడిన ప్రాంతాల కొసం జరుగుతున్న చర్చలో వాకు అవకాశం ఇచ్చినందుకు దన్యవాదాలు తెలుపుకొంటున్నాను కొంతమంది గౌరవ శాసన సభ్యులం చాలా రోజులుగా వెనుకబడిన తెలంగాణా గురించి చర్చ జరగాలని కోరు తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా అన్న మాట వాడకుండా వెనుకబడిన ప్రాంతాలు అని వాడినందుకు తెలంగాణా ప్రాంతప్రజలు మెచావులు. మేము, ఇద్యాధికులు చాలా బాదపడ్డాము. అధ్యక్షా, ఈరోజు మీరిచ్చిన ఈనోటు చూస్తే. రాఘవరెడ్డిగారు. దామోదరరెడ్డి గారు. పురుషోత్తమరావుగారు చెప్పినట్లు నిదులతొ బాటు ఖర్చుల వివరాలు కూడా ఇచ్చివుంటే చర్చ సఫలవంతంగా ఉండేది బాగా ఉండెది సరైన సమాచారం మీరు ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాను తెలంగాణా ప్రాంత ప్రజలకు తీవ్రమైన అసంతృప్తి వుంది ఇది వాస్తవం. ప్రభుత్వం దీనిని అంగీకరించి, రాబోయే రోజులతో వెనుకబడ్ ప్రాంతలతో బాటు రాయలసీమతొ బాటు యింకా వెనుకబడిన ప్రాంతాలను అన్ని రంగాలలో అబివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్దితొ పని చేయాల్సిన అవసరం ఉంది వారి చిత్తశుద్దిని నిరూపించుకోవాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం పైన ఉంది ఈనాడు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలని సభలూ, సమావేశాలూ జరుగుతున్న దానిని బట్టి చూస్తే ఈ రాష్ట్రంలో తెలంగాణా ప్రాంతానికి కేటాయిస్తున్న వివిధ నిధులను ఖర్చు చెయకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే భావన తెలంగాణా ప్రాంతంలొ ఉందని. ఆ అందోళన తప్పు దారి ఉద్దేశం లేదని మనవి చేస్తున్నాను. ఈ ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే రొజులలొ తెలంగాణాను అన్ని రంగాలలో అభవృద్ధి పరచాలని మనవి చేస్తున్నాను తెలంగాణా ప్రాంతం చాలా వెనుకబడి ఉంది. కరువు , కరెంటు కొత, గ్రామాలలొ ఉపాది లేకపోవడం. పంటలు లేక భార్యా బిడ్డలను పోషించలేక ఇతర ప్రాంతాలకు వలస పొవడం వంటివి జరుగుతున్నాయి అభివృద్ధి పరచడానికి ఈ ప్రాంతం విషయంలో చిత్తశుద్దితో పాటు పచాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ఈనాడు విద్య. విద్యుత్తు పరిశ్రమలు. ప్రాజెక్టులు ఉద్యోగాలు, ప్రమోషన్లు విషయాలలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతున్నదని మేధావులలో గాని విద్యాధికులలో గాని. రాజకీయ వాయకులలో గాని ఉన్నదన్నది వాస్తవం.

తెలంగాణా ప్రాంత గౌరవ మంత్రులు శాసనసభ్యులు కూడా ప్రత్యేకించి ఈ వెనకబడిన తనాన్ని అసరాగా తీసుకుని పని చేయాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు జరిగిన చర్చలో మహబూబు నగరుకు చెందిన ముగ్గురు శాసనసభ్యులు మాట్లాడటం జరిగింది. వెనుకబడిన జిల్లాలో ఇంకా వెనుకబడిన నాగర్‌కర్నూలు నియోజక వర్గం నుంచి నాకు మాట్లాడటానికి అవకాశం వచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ లేబరు జిల్లా. ఈ కరువు జిల్లా. ఈ ఆకలి జిల్లా. ఈవెనుకబడిన జిల్లాలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి, భాషా రాష్ట్రాలు ఏర్పాటు అయినప్పటి నుంచి, నిధుల విషయంలో గాని, అభివృద్ధి విషయంలో గాని అన్యాయం జరిగిందని చెప్పటం జరిగింది. జూరాల విషయంలో కూడా ఎంత అన్యాయం జరిగిందో లెక్కలు తెలియ చేయడం జరిగింది. కరెంటు విషయం చూస్తే వర్షాలు లేక కరువుతో రైతులు బాధపడుతున్నారు. 1995 డిసెంబరు 5వ తేదీన సర్వసభ్య సమావేశంలో పాలమూరు జిల్లాలో కరెంటు పరిస్థితిని మెరుగుపరచి గ్రామాలలో ఉపాధి కల్పించడానికి అవకాశాలు కల్పించాలని కొరడం జరిగింది. పత్రికలు చూస్తే తెలుస్తుంది. మంత్రులను ఘెరావ్ చేస్తున్నారు శాసనసభ్యులను ఘెరావ్ చేస్తున్నారు. కరెంటు ఓవర్‌లోడు, లోవోల్టేజీల వల్ల సరఫరాలో అంతరాయాల వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే 5 లేక 6 రోజులకు కూడా రిపేరు కావడం లేదు. ప్రభుత్వ దృష్టికి ఈ విషయం తేవడం జరిగింది. గౌరవ మంత్రిగారు మా ప్రాంతాన్ని సందర్శించినందుకు సభాముఖంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. తెలంగాణా కాని కోస్తాగాని, రాయలసీమ గాని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి తగు ప్రణాళికా కార్యక్రమం తీసుకుని నిధులు సకాలంలో విడుదల చేసి అభివృద్ధి పరచాలి. పాలమూరు జిల్లాలో నా నియోజక వర్గంలో మైనర్ యిరిగేషన్ కార్యక్రమాలు వాటర్‌షెడ్ కార్యక్రమాలు గురించి 4 సంవత్సరాలుగా వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ఆందోళన చేస్తూ ఉంటే ఈనాటివరకూ ఏ కార్యక్రమమూ చేయకపోతే మేము ఏమి చేయాలి? కల్వకుర్తిలో హరిజన, వెనుకబడిన కులాలు, తండాలు, లంబాడీలు, పట్టణ ప్రాంతాలకు వలస పోవడం జరిగింది. ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను అవిద్య, పేదరికం, దారిద్ర్యంతో బాధపడుతున్న పాలమూరు జిల్లాను ఆదుకోవాలని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

7.30 రా॥ శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, చాలా శ్రద్ధతో, ఆసక్తితో ఈ చర్చ జరగాలి. దీనికి ఒక పరిష్కారం కావాలనే అభిప్రాయంతో ప్రత్యేకంగా బి.ఎ.సి. ని పిలిచి చర్చకు సదవకాశం కల్పించినందుకు మా పార్టీ తరపున స్పీకర్‌గారికి, స్పీకర్ గారి స్థానంలో ఉన్న తమరికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. ప్రారంభ నుంచి సభ్యులు మాట్లాడేటప్పుడు ఆయా ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయా రాజకీయ పార్టీల అభిప్రాయాలు, వెనుకబడ్డ ప్రాంతాలయిన తెలంగాలవా,రాయలసీమ కోస్టల్ ఆంధ్రాలో కొన్ని వెనుకబడిన ప్రాంతలను అభివృద్ధి చేయడానికి గతంలో నిర్లక్ష్యం వల్లన ఏ కార్యక్రమాలు జరగలేదని వాటిని ఏవిధంగ ఆ కొనసాగించాలన్న విషయంలో చాలా సలహాలు ఇచ్చారు. కాని బాధాకరమైన విషయం ఏమిటంటే ఇందులో చర్చ చేసుకోవాలని, ఒక ఔట్‌కం రావాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ భావించింది. కానీ కొంత మంది గౌరవ శాసనసభ్యులు కాంగ్రెస్

పార్టీ రాజకీయం చేస్తుందన్నదే మాట కూడా చెప్పడం జరిగింది. అధ్యక్షా. నేను మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ శాసనసభా సంఘం తెలంగాణా వెనుకబడ్డ తనాన్ని కానీ, రాయలసీమ వెనుకబడ్డ విషయాన్ని కానీ, లేకపోతే కోస్టల్ ఆంధ్రాలో ఏదయినా వేరే సమస్య కానీ ఎప్పుడు కూడా రాజకీయం చేసుకోడానికి ప్రయత్నం చేయలేదు. ఇక ముందు, ముందు కూడా ప్రయత్నం చేయదనే మాట కూడా ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను. సోదరుడు గౌరవ శాసన సభ్యుడు చంద్రశేఖరరెడ్డి గారు మాట్లాడుతూ ఆవేశంగా కొన్ని విషయాలు మాట్లాడారు. నేను దానిని తప్పు పట్టడం లేదు. ఆయన పెరిగి పెద్దవారు కావాలి. ఇంకా రాజకీయంగా పైకి రావాలని నేను మనసారా కోరుకుంటున్నాను. 1992 వ సంవత్సరంలో పోయిన శాసనసభలో తమరు కూడా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలో ఉన్నారు. మాధవరెడ్డి గారు కూడా సభ్యుడిగా ఈ సభలో ఉన్నారు. ఆనాడు 1992 వ సంవత్సరం సెప్టెంబర్ 15, మరియు 16 తేదీలలో రెండు రోజులు ఇదే విధంగా ఇంతకంటే వేడిగా వాడిగా సుదీర్ఘ చర్చలు జరుపుకున్నాము. ఆనాడు జరుపుకొన్న చర్చలలో అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ ఉభయ కమ్యూనిస్ట్ పార్టీ, భారతీయ జనతా పార్టీ ఓంకార్ గారు ఎం.ఐ.ఎం. పార్టీ స్వతంత్ర పార్టీలకు సంబంధించిన వాళ్లందరకు కూడా ఒక వేదిక పైకి వచ్చి ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వానికి కూడా ఒక మెమొరాండాం ఇవ్వడానికి ప్రయత్నం చేసి మెమోరాండం సమర్పించిన సంగతి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను ప్రత్యేకంగా చంద్రశేఖరరెడ్డి గారికి గుర్తు చేస్తున్నాను. మరల తిరిగి ఈ శాసన సభలో ఎన్నిక అయినవాళ్ళు ఉన్నారు. అందులో ముఖ్యంగా పి.హెచ్. విద్యాసాగరరావు ఉన్నారు. ఎం. వెంకేటశ్వరరావుగారు తెలుగుదేశం పార్టీ పక్షాన వున్నారు. జీవన్‌రెడ్డి గారు పి.హెచ్. విఠల్ రెడ్డిగారు, అమానుల్లాఖన్‌గారు, డి.ఎస్.రెడ్యానాయక్‌గారు మాధవరెడ్డిగారు. చిన్నమల్లయ్యగారు, పురుషోత్తమరావుగారు, కె.ఆర్. సురేష్ రెడ్డిగారు, బద్దం బాల్‌రెడ్డిగారు. అదేవిధంగా ఇంద్రారెడ్డి గారు ఉన్నారని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.హెచ్. విద్యాసాగర రావు :- మా పేర్లుఎందుకుచెబుతున్నారో అర్థం కావడం లేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అప్పుడు రెండు రోజుల చర్చలలో ఈ గౌరవ సభ్యులందరు పాల్గొన్నారని చెబుతున్నాను. ఆనాడు జరిగిన చర్చలలో సి.పి.ఐ పక్షాన విరబోల్రెడ్డి గారు సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చి దాని తరువాత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య భావమే నష్టాలకు ప్రధాన కారణం అని భావిస్తున్నానని అందుకే రెండు, మూడు సూచనలు చేసి ముగించే దానికి ప్రయత్నం చేస్తాను. అని చట్టబద్ధమైన రీజనల్ కమిటీని ఏర్పాటు చేయాలని వైట్ పేపర్ ప్రకటించాలనే మాట స్పష్టంగా చెప్పడం జరిగింది. అప్పుడు మాధవరెడ్డిగారు కూడా ఉన్నారు. నేను ఈ రోజు ఏమీ అడగడం లేదు మాధవరెడ్డిగారు ఆనాడు ప్రధాన పాత్ర వహించారు . ఆనాడు చర్చల్లో పాల్గొన్నారు. ఇప్పుడు మంత్రి అయ్యారు. ఇప్పుడు వారు అధికారంలోకి వచ్చి రెండు లేదా మూడు సంవత్సరాలు అయ్యింది. అభివృద్ధి ఏమాత్రం జరగలేదు. రాజినామా చేయమని నేను అడగడం లేదు. నేను ఆవిధంగా అభాండం వేయడానికి తయారుగా లేను. ఏది ఏమయినా సమిష్టిగా అన్ని రాజకీయ పార్టీలు కూడా ఈ

సమస్య పరిష్కారానికి ఎక్కడయినా లోపాలు, లొసుగులు ఉంటే గతంలో ఏమయినా పొరపాటు జరగితే వాటిని సరిదిద్దుకొని ముందుకు పోవడానికి ప్రయత్నం చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ తలపోస్తున్నది. తప్పితే మరొకటి కాదని మనవి చేస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడిన తరువాత ఈసభలో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్. జనార్ధన్ రెడ్డిగారు సభకు శ్వాసన ఇస్తూ ఒక మాట అన్నారు. "I will appoint an Advisor to the Govrnment on Telangana Matters". అనకుంటూ నేను చెప్పిన ఆలోచనలు, కానీ రాబేయే ఆలోచనలు కానీ, వీటన్నిటికి రూపకల్పన ఇచ్చి ప్రభుత్వ నిర్ణయాలకు సలహా దారుగా ఒక వ్యక్తి ఉంటే ఎప్పటికప్పుడు అమమానాలు నివృత్తి చేయడమే కాకుండా ఎప్పటి కప్పుడు ప్రభుత్వాన్ని జాగృతి చేయడం అవసరమని భావిస్తున్నానని వారు చెప్పడం జరిగింది. నేను ఎందుకు చెబుతున్నానంటే ఇలాంటి సమస్య మీద ఏమయినా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ చాలా కాలంగా అధికారంలో ఉన్నది గదా అనే మాట అంటున్నారు. ఔను కాంగ్రెస్ పార్టీ చాలాకాలం అధికారంలో ఉన్నది . దాని తరువాత 1983 సంవత్సరంనుంచి 1989 వరకు తెలుగుదేశం అధికారంలో ఉన్నది. మరల 1994 వ సంవత్సరం నుంచి ఈరోజు వరకు అధికారాంలో ఉన్నది. ఎవ్వరు అధికారంలో ఉన్నా ఈ చరిత్ర ఈ రాష్ట్రంలో ఉన్న నిజాలు దాచి పెట్టడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నాది. తప్పిస్తే ఎప్పుడు తప్పు మాట్లాడలేదు.మేము రాజకీయం చేస్తున్నాం అన్న దానికి ఉదాహరణ చెబుతున్నాను. ఒకవేళ రాజకీయం చేయాలనే తలంపు, ఆలోచన మాకు ఉంటే ఆనాడు మేము పెద్ద మెజారిటీలో ఉన్నాము. ఎన్. జనార్ధన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. రెండు రోజులు చర్చలు జరిపినది ఏదో రాజకీయం చేసుకోవాలనే తలంపుతో కాదు. ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం తెలంగాణా, రాయలసీమ వెనుకబడ్డ ప్రాంతం అభివృద్ధి కావాలని ఆనాడు ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చాము. ఒత్తిడి తీసుకు రావడమే కాదు. ఆనాడు ఎంతో మంది పార్లమెంట్ మెంబర్లు, ఇంక్లూడింగ్ జైపాల్ రెడ్డి గారు మాతో పాటుగా వచ్చి ప్రధాన మంత్రి పి.వి. నరసింహారావుగారికి మెమొరాండం ఇచ్చిన సంగతి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దాని తరువాత మొన్ననే 1996 వ సంవత్సరం జూన్ 15వ తేదీ నాడు స్పీకర్ గారికి ఒక లెటర్ వ్రాసాను 1992 వ సంవత్సరంలో అనాటి ప్రభుత్వం వాగ్దానం చేసింది ఒక అడ్వయిజర్‌ను పెడుతున్నామన్నది. ఇరిగేషన్ ప్రాజక్టులు పూర్తి చేయడానికి ఎస్యూరెన్స్ కమిటీలో పెట్టి దాని గురించి చెప్పవలసిందనే మాట మనవి చేశాను. ప్రభుత్వాలు మారతాయి ఈ శాసనసభలో ఏ ప్రభుత్వం అయినా మారుతుంది. చంద్రబాబునాయుడు గారు కానీ ఎన్ టి.రామారావుగారు కాని. అంతకంటే ముందు వున్న ఎన్. జనార్ధన్ రెడ్డిగారు కానీ ఎవ్వరయినా ఈ శాసన సభలో వాగ్దానం చేసిన తరువాత ఇది అన్నిప్రాంతాలకు సంబంధించిన విషయానికి వచ్చినప్పుడు దానిని అమలు చేయడానికి తరువాత వచ్చిన ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలి. అందువల్లనే నేను ఈ మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే దానిలో ఇంకో మాట కూడా అన్నారు. ఆరు సూత్రాల పథకానికి ఎక్కడయినా అన్యాయం జరిగిందంటే ఇంపార్టల్‌గా దాని ఆకర్షణలో వుండడానికి ఆరు సూత్రాల పథకం అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాను అనే మాట ఆనాడు శాసన సభలో వారు వాగ్దానం చేయడం జరిగింది.

(బెల్)

మేము చాలా ప్రయత్నం చేసిన తరువాత వివరాలతో ఒక పట్టిక ఇచ్చారు. ముఖ్యంత్రిగారు సంతకంతో ఉదయం మాకు అందించడం జరిగింది. దీంట్లో తృప్తికరమైన అంకెలు లేవు. వాస్తవం ఒప్పుకోవాలి. నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇది విమర్శించడం కాదు. అందులో వాస్తవాలు లేవు, అవసరమైన సమాచారం లేదు. దీంట్లో మేము అడిగిందల్లా ఫైనాన్షియల్ కమిట్‌మెంట్స్ - ఇరిగేషన్ ప్రాజక్టులు, విద్య వైద్యం రోడ్లు - ఇవన్నీ డవలప్‌మెంటల్ యాస్పెక్ట్‌లో అడిగాము. దానికి తృప్తికరమైన సమాధానం లేదు అనే మాట కూడా కాంగ్రెసు పార్టీయే కాదు, అన్ని రాజకీయ పార్టీలు గట్టిగా మొరాయించిన తరువాత విధిలేక ఈ చర్చను కొనసాగించాలనే ఉద్దేశ్యతో ఎట్టకేలకు ప్రభుత్వం మాకు సరియైన సమాచారం అందించలేక పోయినా కూడా మేము చర్చలు మొదలు పెట్టాము.

(బెల్)

ప్రభుత్వానికి సమాచారం ఎందుకు రావడంలేదో తెలియడం లేదు. సెక్రటేరియట్ లో ఇంతమంది ఉన్నతాధికారులు సెటప్ ఉన్న తరువాత సమాచారం ఎందుకు రాలేదో నాకు అర్థం కావడంలేదు కాని నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఇక్కడ ఒక పుస్తకం ఉంది. "తెలంగాణా విషయంలో సంక్షిప్త వార్తలు" అని. తెలంగాణా విషయమే కాదు, ఆంధ్రమొత్తం, రాయలసీమ తెలంగాణా కోస్తా ప్రాంతాలకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. సవ్య ప్రింటర్స్ రాజభవన్ రోడ్ వారు ప్రింట్ చేసిన పుస్తకం. మీరు ఇంత పెద్ద ఎస్టాబ్లిష్‌మెంట్ ఉండి, సెక్రటేరియట్ ఉండి వివరాలు ఇవ్వలేకపోయారు. ఆ పుస్తకంలోని 2, 3 విషయాలను ప్రస్తావన చేస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు :- అది గవర్నమెంటు ఇవ్వలేదు కాని వారు ప్రింట్ చేశారు. కాని దానికి అసెంటిసిటీ ఉండాలి కదా.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- ఇన్నయ్య అనే ఆతను ప్రింట్‌చేశాడు. నేను స్టాటిస్టిక్స్ వరకూ చెబుతాను. జనాభా విషయానికి వస్తే, కోస్టల్ ఆంధ్రలో 2,87,33,309 మంది మొత్తం జనాభా ఉండగా అందులో ఎస్.సి. జనాబా 44,11,572 మంది ఎస్.టి. జనాభా 16.40.140 అదేవిధంగా రాయలసీమకు వస్తే మొత్తం జనాభా 1,16, 85, 725 మంది కాగా ఎస్.సి. జనాభా 19,07,373 మంది ఎస్.టి. జనాభా 3.20.014 మంది. తెలంగాణా ప్రాంతానికి వస్తే మొత్తం జనాభా 2,60,89,074 మంది కాగా ఎస్.సి.ల సంఖ్య 42. 73, 121 ఎస్. టి. జనాభా 22,39,327.

నేను ఎందుకు చెబుతున్నానంటే, ఇంత స్టాటిస్టిక్స్ ఒక ప్రైవేట్ వ్యక్తి దగ్గర ఉంటే ప్రభుత్వం దగ్గర సమాచారం ఎందుకు లేదో మాకు అర్థం కావడంలేదనే మాట నేను మనవి చేస్తున్నాను. ప్రొద్దున్న విద్యాసాగరరావుగారు చలా స్పష్టంగా చెప్పారు. రంగారెడ్డి జిల్లా, ప్రకాశం జిల్లా, శ్రీకాకుళం జిల్లాలను ఒదిలి పెట్టారు. ఒకపేజీలో 23 జిల్లాలకు బదులు 22 జిల్లాలే ఉన్నాయి.

(బెల్)

మొత్తం రాష్ట్రంలో భూ విస్తీర్ణం అదేవిధంగా కాలువల ద్వారా కాని. చెరువుల ద్వారా కాని సాగుబడి చేస్తున్న వివరాలు : కోస్టల్ ఆంధ్రలో మొత్తం సాగుబడి చేసే విస్తీర్ణం 92,52,615 ఎకరాలు. అందులో కాలువల ద్వారా 13.12, 795 ఎకరాలు, చెరువుల ద్వారా 4.47,319 ఎకరాలు సాగుబడి అవుతున్నది. రాయలసీమలో 67, 10,134 ఎకరాలు మొత్తం సాగుబడి చేసే భూమి కాగా అందులో కాలువల ద్వారా 1,47,055 ఎకరాలు చెరువుల ద్వారా 55,947 ఎకరాలు సాగుబడి అవుతున్నవి. తెలంగాణా ప్రాంతానికి వస్తే విస్తీర్ణం 1,14, 77.300 ఎకరాలు కాగా 2,66, 964 ఎకరాలు కాలువల ద్వారా సాగుబడి అవుతూ వుంటే. చెరువుల ద్వారా 2,26,193 ఎకరాలు సాగుబడి జరుగుతూ వున్నది.

ఎంత స్పష్టంగా చెప్పారు. అయినా ఈ ప్రభుత్వం దగ్గర లెక్కలు లేవు. నేను ఎందుకు ప్రయత్నం చేస్తున్నానంటే ఇన్ని రోజుల నుంచి ఈ శాసన సభలో చర్చించుకోవాలని పలు సందర్భాలలో వాయిదా తీర్మానాలు ఇచ్చినా - ప్రాద్దున్న రాఘవరెడ్డి గారు చాలా బాధ పడ్డారు. కనీసం ఇన్ని రోజుల జరిగిన తరువాత తెలుగులో కూడా కాపీలు ఇవ్వలేక పోయారు. శాసన సభలో వివరాలు పెడితే, చర్చ చేసుకుని దానికి ఒక పరిష్కారం మార్గం కనుగొనడానికి అవకాశం ఉంటుందనే మాట మాత్రం చెబుతున్నాను. పెద్దలు అందరూ మాట్లాడినదాంట్లో, తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి ప్రధానంగా చర్చకు వచ్చింది చాలా వివరాలను వారు చెప్పారు. నేను మళ్ళీ వివరాలోకి పోను. ఇందులో మల్టీ పర్పస్ ప్రాజక్టు కాస్ట్ రు.6,500.00 కోట్లుగా నిర్ధారణ చేశారు ఇరిగేషన్ కంపొసెంట్ కాస్ట్ రూ. 2.000 కోట్లుగా నిర్ధారణ చేశారు దీనిని పూర్తి చేస్తే కనుక తెలంగాణా జిల్లాలో 30.00000 ఎకరాలు సాగుబడి అవుతుందని, ఎవరో కాదు. కె.వి శ్రీనివాసరావు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి., ఫార్మర్ మెంబర్, సి.డబ్ల్యు.సి. చాలా వివరంగా ఈ ప్రాజక్టు గురించి వ్రాశారు.

300 టి,ఎం.సి.ల గోదావరి నీటిని వాడుకోవచ్చునని అన్నారు. వరంగల్లు. కరీంనగర్, మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలో 30 లక్షల ఎకరాల భూమి సాగుబడి చేసుకోడానికి అవకాశం ఉంటుందని వారు చెప్పడం జరిగింది అదే విధంగా 28-1-95 న 'కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఇచ్చంపల్లి ప్రాజక్ట్ ఎక్రాస్ గోదావరి అండ్ అదర్ ప్రాజక్ట్స్', అనే విషయంలో అనాడు మాధవరెడ్డి గారు, రిటైర్డ్ చీఫ్ జడ్జ్. వి. భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్, ఫ్రీడమ్ ఫైటర్, కాళోజీ నారాయణరావు - కె.వి. శ్రీనివాస రావు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ . మెంబర్ సెంట్రల్ వాటర్‌కమీషన్ - వీరందరూ కూడా ఇచ్చంపల్లి ప్రాజక్టుల విషయంలో, ఇంత ప్రాధాన్యత కలిగిన ప్రాజక్టు దీనిని పూర్తి చేయాలనే మాట వివరంగా ఇస్తే, దాని గురించి మీరు... ఇప్పటి వరకూ మీరు ఎందుకు చేయలేదని అడగవచ్చు. నేను చెబుతున్నాను. ఎవరు చేసినా, మేము అధికారంలో ఉన్నా, మీరు అధికారంలో ఉన్నా. కాలయాపన జరుగుతోంది

ఇది నేనెందుకు మనవి చేస్తున్నానంటే, తెలంగాణా ప్రాంతంలో ఈప్రాజక్టు కనుక పూర్తయితే, తెలంగాణా ప్రాంతమే కాకుండా కోస్టల్ ఆంధ్రలో కొన్ని ప్రాంతాలకు ఈ ఇరిగేషన్ అవకాశాలు వస్తాయని ఎక్స్‌పర్ట్స్ చెప్పిన మాటలు మనవి చేస్తున్నాను. దీనిని తమరికి

పంపిస్తున్నాను. ఇది ప్రభుత్వానికి అవసరం ఉంటే వాడుకోమని మనవి చేస్తున్నాను.

చాలా మంది పెద్దలు మాట్లాడారు. ముత్యం రెడ్డి గారు అన్నారు. మాకు మాట్లాడటానికి అవకాశం దొరకదని. అది వాస్తవం నిజం శాసనసభలో కొన్ని నియమ నిబంధనలున్నాయి. ప్రతిపక్షంలో ఉండే వారికి అవకాశం దొరుకుతుంది మేము కూడా అక్కడ ఉన్నపుడు సంవత్సరాల పాటు కూర్చున్నా మాట్లాడడానికి అవకాశం దొరికేది కాదు. మీ బాధ వాస్తవం. అయిన బాధే. కాని ముత్యం రెడ్డి గారు మమ్మల్ని విమర్శిస్తూ ఏమి చేశారు, కృష్ణా వాటర్ హైదరాబాదుకు తరలించడానికి ఎందుకు జాప్యం చేశారని అన్నారు. నేవంటున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, నేనంటున్నాను నేను చాలా బాధ్యతతో మనవి చేస్తున్నాను ముఖ్యమంత్రి గారు శాసన సభలో ఉన్నారు, సంతోషం. కృష్ణా వాటర్ హైదరాబాదు తీసుకురావడానికి చాలా కాలం నుంచి ప్రయత్నం జరుగుతోంది. దీంట్లో కాంగ్రెసు పార్టీ పెద్ద ఎత్తున నిధులను సమీకరించింది. అనాడు వరల్డ్ బ్యాంకు నుంచి డబ్బు సంపాదించడంలో కాంగ్రెసు పూర్తిగా బాధ్యత తీసుకుందని మనవి చేస్తున్నాను ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత, వారి మంత్రివర్గంలో ఉన్న మోహనరెడ్డిగారు చెప్పారు నేను మూడు సంవత్సరాల్లో నీళ్ళు హైదరాబాద్‌కు తీసుకొని రాకపోతే నా చెవి పట్టుకొమని నేను మనవి చేస్తా ఉన్నాను.

7.50 రా॥

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, నేను ఈ ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను అక్కడ నుండి హైదరాబాద్‌కు నీళ్లు వచ్చేటప్పుడు, నల్గొండ, రంగారెడ్డి, జిల్లాలను తాకుతూ హైదరాబాద్ వస్తాయి. మేము అన్నాం, ఫ్లోరోసిన్ ఉన్న ప్రాంతాల్ని కూడ కవర్ చేస్తూ, హైదరాబాదుకు తీసుకొని రమ్మని చెప్పాం. చివరికి ఏమైంది. మేము చెప్పిందే ముందుకువచ్చింది మీరు ప్రయివేట్ వాళ్ళకు అయినా ఇవ్వమని చెప్పాం నీళ్ల రేటు పెంచకుండా అమెరికా కంట్రాక్టర్సు పెట్టుకోండి సింగపూర్ నుండి పెట్టుకోండి అని చెప్పాం కాని ప్రాజెక్టు పూర్తి కావాలని అనాడుకాంగ్రెస్ పార్టీ చెప్పింది. కాని చివరకు ఏమి జరిగింది ? రెండు సంవత్సరాల మూడు నెలల జాప్యం వల్ల ఈరోజు ఆ ప్రాజెక్టు వ్యయం 700 కోట్ల రూ వరకు పెరిగింది. ఇంకా జాప్యం చేయవద్దని మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రాంతానికి వచ్చినపుడు ఎస్. ఆర్. ఎస్.పి గురించి మాట్లాడుకోకపోతే న్యాయం జరగదు. ఈ ప్రాజక్టు విషయానికి వస్తే. ఇంకా మొదటి దశలోనే ఉంది. రెండవ దశ కొరకు దానికి "దశ" కలగలేదు అని మనవి చేస్తా ఉన్నాను. ఈ మధ్యకాలంలో మేము అందరం కూడా నిజామాబాద్ వెళ్ళినపుడు కడెం ప్రాజెక్టుకు వెళ్ళాం ఆ ప్రాజెక్టును సందర్శించి కొన్ని విషయాలు తెలుసుకున్నాం.

మేము తెలుసుకున్న విషయాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడానికి మేము ముఖ్యమంత్రి దగ్గరకు డెలిగేషన్‌గా వెళ్లాం. వారు అన్నారు - తప్పకుండా దానిపైన చర్య

తీసుకొంటామని మేము వెళ్లిన ఒక రోజు ముందు ఇరిగేషన్ మంత్రిగారు సమావేశం ఏర్పాటు చేసి కొన్ని ఫండ్స్‌కూడా అలాట్ చేశారు వారికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. ఏది ఏమైనా ఆ ప్రాంత వాసులు సంతోషంగా ఉన్నారు నేను ఒకటే మనవి చేస్తా ఉన్నాను ఆ ప్రాజెక్టు బహుళార్థ సాధక ప్రాజెక్టు ..

(బెల్)

ఇవన్నీ చాలా ముఖ్యమైనవి. అధ్యక్షా, ఆనాడు మేము ముఖ్యమంత్రితో అన్నాం, ఏది ఏమైనా జిల్లాలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కొరకు ఎస్ ఆర్ ఎస్ పి. ప్రాజెక్టుల కొరకు మీరు వరల్డ్ బ్యాంక్ ఫండ్స్ నుండి పోయిన సారి ప్యాకేజ్‌లిచ్చారు. మరి ఆ డబ్బు అంతా కూడా ఏ అవసరానికి మళ్ళించారో నాకు అర్థంకాలేదు. ఎస్. ఆర్. ఎస్. పి. కి 180కోట్ల రూపాయలు ఇస్తే, దానిని మళ్లించారు. ఏది ఏమైనా మాట్లాడితే విమర్శిస్తున్నారు అని అంటారు. కాబట్టి మనం వాస్తవాలు మాట్లాడుకోవాలి. ఎస్. ఆర్.ఎస్.పి. ప్రాజెక్టును పూర్తి చేయలేదు. ముంపు ప్రాంతాల వారికి నష్టపరిహారం ఇవ్వలేదు. ఇందులో ఒక మాటను నేను స్పష్టంగా చెప్ప దలచుకున్నాను. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి కూడ కొన్ని వాస్తవాలు చెప్పడం జరుగుతూ ఉన్నది. ఇందాక నాగేశ్వరరావుగారు, బోడేపూడి గారు, విద్యాసాగరరావుగారుమాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు..

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- నేను మాట్లాడలేదు. బాలిరెడ్డిగారు మాట్లాడారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- విద్యాసాగరరావుగారు మాట్లాడినా బాలిరెడ్డిగారు మాట్లాడినా ఒక్కటే. 1955 లో బెజవాడ గోపాలిరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు శాసనసభలో పాస్ చేసిన తీర్మానం గురించి కె. ఆర్. సురేష్ రెడ్డి గారు ఇందాక చదివి వినిపించారు. ఇవన్నీ చారిత్రాత్మకమైన నిర్ణయాలు. ఇదే రాష్ట్ర శాసనసభలో జరిగిన నిజాల్ని మనం మరచిపోవద్దు. ఆ నాడు బెజవాడ గోపాల్ రెడ్డి గారు, ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రులు గాని దాని తరువాత వచ్చిన రీజనల్ కమిటీలు గాని రాజ్యాంగపరంగా చట్టపరంగా ఆనాడు తీసుకొన్నటువంటి నిర్ణయాలని దాచిపెడితే దాగేవి కావు. ఇవన్నీ లైబ్రరీలో చాలా భద్రంగా ఉన్నాయి. అందువల్ల నేను మనవి చేస్తున్నాను. ఆనాడు శాసనసభలో చేసిన తీర్మానాన్ని దృష్టిలో పెట్టుకొని లేకపోతే కేంద్రప్రభుత్వం ఇచ్చిన నమ్మకాల్ని విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని అదేవిధంగా సిక్స్ పాయింట్ ఫార్ములాను, జంబిల్‌మెన్ అగ్రిమెంట్‌ను గాని దృష్టిలో పెట్టుకుని మనం భావి తరాల వారికి అన్యాయం జరగకుండా ఈ శాసనసభ కూడా మరొక్కసారి ప్రయత్నం చేసి, అవసరమయితే అదే రకంగా ఈ శాసనసభలో కూడ తీర్మానం చేసి, ఆనాడు చేసిన తీర్మానాల్ని మేము వమ్ము చేయమనే మాట, ఆ తీర్మానాలకు కట్టుబడి ఉంటామనే మాట, విశ్వాసం కల్గించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందనే మాట మీకుమనవి చేస్తున్నాను.

చివరగా, ఆనాడు కూడా 14 డిమాండ్స్ పెట్టడం జరిగింది. 14 డిమాండ్స్ చదవకుండా కొన్ని ముఖ్యమైన సూచనల్ని చేస్తాను. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ

చాలా స్పష్టంగా చెపుతున్నది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంటూ వెనుకబడిన తనాన్ని దూరం చేసుకోవాలని, తెలంగాణా గాని రాయలసీమ గాని కోస్టల్ ఆంధ్ర కాని, ఏ ప్రాంతం అయినా కూడా అభివృద్ధి కాకపోతే, నిర్లక్ష్యం కాబడితే, భావితరం ఒప్పుకోదనే మాట మీకు మనవి చేస్తున్నాను. ఈ ముఖ్యమంత్రిగారు 10 పాయింట్స్ ప్రోగ్రామ్ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం ముందు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి కావలసిన నిధులు తీసుకుని యేయే ప్రాజక్టులు చేసుకోవాలో, ఏ రోడ్లు వేసుకోవాలో మా అవసరాల్ని బట్టి మేమే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఒక జిల్లాలో 50 మండలాలుంటే, ఆ 50 మండలాలోనూ ప్రతి గ్రామానికి అన్యాయం జరుగుతున్నదనే మాట ప్రతిచోట కూడ ఉంది కాబట్టి ఏప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు మనం సరిచేసుకుంటూ పోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మరి ప్రత్యేకంగా..

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అయిపోయింది సార్. మరి ప్రత్యేకంగా ఈ రాష్ట్రంలో ఈ దేశంలో ప్రత్యేకంగా తెలుగుదేశం ప్రాంతీయ పార్టీ వచ్చినపుడు అందరికీ ఆశలు కలిగాయి ప్రాంతీయ పార్టీ కాబట్టి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందరూ అనుకొన్నారు. ఆత్మాభిమానం తెలుగు అనే పేర్లతో ఒక రకంగా ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కల్గించింది. కాబట్టే మీకు గొప్ప మెజారిటీ ఇచ్చి రెండు సార్లు అధికారాన్ని అప్పచెప్పారు. అందువల్ల .

(బెల్)

ప్రతి జిల్లాలో ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో అభివృద్ధి చెందలేదన్న తృష్ణ పెరిగింది దానిని గమనించాలి. ఒకవేళ ఏ దిశలో ప్రయత్నం చేయకపోతే చాలా శక్తులు ప్రయత్నం చేయబోతున్నాయి. ...ప్రత్యేక తెలంగాణా కావాలంటున్నారు రకరకాలుగా ఆశలు పెట్టుకొని ఉన్నారు. కాబట్టి ఆ ఆశలన్నీ వమ్ము చేయడానికి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందని చెపుతూ రెండు సూచనలు మీ ద్వారా చెప్తాను

ఒకటి, తెలంగాణాలో ఉన్న మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి టైమ్-బౌండ్ ప్రోగ్రామ్ పెట్టాలి.

రెండు, రీజనల్ కమిటీలు మళ్ళీ పని చేయడానికి ప్రయత్నం చేయాలి గతంలో కూడా మిమల్ని అడిగినప్పుడు కూడా అప్పుడు ఒప్పుకోలేదు. ఆ రకంగా ఇష్టం లేకపోతే ఏదైన ఇబ్బందులు ఉన్నట్లయితే, చట్టపరంగా రాజ్యపరంగా ఇబ్బందులుంటే, ఈ మూడు ప్రాంతాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీల శాసనసభ్యులతో ఒక కమిటీని వేసి, ఒక అవుట్ సైడర్‌ను పెట్టి, ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల్ని అభివృద్ధి చేయడానికి మీరు ఒక చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

8.00 రా॥ ఈ మూడు ప్రాంతాలలో ఉన్న రాజకీయ పార్టీ శాసనసభ్యులతో ఒక కమిటి ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. మీరు కాన్‌స్టిట్యూషనల్‌గా దానికి చట్ట బద్ధత ఇచ్చి కమిటీ ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

సిక్స్ పాయింట్ ఫార్ములాను తూ.చా. తప్పకండా అమలు చేయాల్సిన బాధ్యత ఉంది. చాలా మంది కోర్టులకు వెళ్లి తున్నారు. ఇబ్బందులు పడుతున్నారు. 6 పాయింట్ ఫార్ములాను తప్పక అమలు చేయాలి.

విద్యా విషయంలో ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, హైస్కూళ్ళు, డిగ్రీ ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు. మీరు దామాషా ప్రకారం ఇక ముందు ఆదుర్దా లేకుండా విద్యా విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోండని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఈ అంశం పైన దాదాపు 9 గంటల సేపు సభ్యులు మాట్లాడడం జరిగింది. నా సమయాన్ని కూడా శ్రీ కోదండరెడ్డిగారే తీసుకున్నారు కాబట్టి చాలా బ్రీఫ్ గా చెపుతాను. ఎటువంటి దాపరికాలు లేకుండా నోట్స్ చాలా క్లియర్‌గా ఇచ్చాము. ప్రభుత్వానికి ఏ విషయంలోనూ దాపరికం లేదు. మొత్తం సమాచారం ఇక్కడ పెడతాము. ప్రతి విషయం గ్రామ స్థాయిలో ప్రజల వద్ద పెట్టాలని అనుకొంటున్నాము. సరైన సమాచారం ఒక పాలసీగా తీసుకొని అన్ని స్థాయిలలో సమాచారం ఇవ్వాలనే ముందుకు పోతున్నాము. ఇంతకు ముందు శ్రీ కోదండరెడ్డి గారు మాట్లాడుతూ రెండు. మూడు అంశాలు ఇక్కడ డిస్కస్ చేశామని చెప్పారు. అది వాస్తవం. తెలుగుదేశం పార్టీ, లెఫ్ట్ పార్టీలుమొదటి నుంచి బ్యాక్‌వర్డ్ ఏరియాల గురించి చర్చించాలని అంటూనే ఉన్నాము. మీరు మాత్రం అధికారం ఉన్నప్పుడు ఒక విధంగా అధికారంలో లేనప్పుడు ఒక విధంగా చెపుతున్నారు.

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు :- నో ప్రావోకేషన్స్....

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- నేను ప్రావోక్ చేయడం లేదు. కాంగ్రెస్ పార్టీ కూడా బ్యాక్ వర్డ్ ఏరియాల విషయమై కట్టుబడి ఉంది. అందరం కలిసి కట్టుగా పనిచేద్దాము. ఈ హౌజ్‌లో కొంత మంది సభ్యులు మాట్లాడారు. దీనికి నా విచారం వ్యక్తం చేస్తున్నాను. అయితే ఈ ప్రభుత్వం బ్యాలెన్స్‌డ్ డెవలప్‌మెంట్‌కి సమతుల్యంగా బ్యాక్‌వర్డ్ ఏరియాలను డెవలప్ చేస్తున్నది. ఏ ప్రాంతాన్నైనా అభివృద్ధి చేయాలనే ముందుకు పోతున్నాము. ఒక సిద్ధాంతపరంగా సోషల్ జస్టిస్‌గా చేయాలనుకొంటున్నాము. ఏవైతే బ్యాక్ వర్డ్ ఏరియాలు ఉన్నాయో, అన్నిటిని బ్యాలెన్సింగ్ చేసుకొంటూ ఇంతవరకు ఎక్కడైతే అన్యాయం జరిగిందో ఆ అన్యాయాన్ని రెక్టిఫై చేస్తూ ముందుకు పోతున్నామని తెలియ చేస్తున్నాను. ఒకప్పుడు వెల్ఫేర్ ప్రోగ్రాం లకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల డెవలప్‌మెంట్ దెబ్బతింది. అందుకనే ఇటీవల చాలా సందర్భాలలో నేను చెప్పాను. అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ కార్యక్రమాలను బ్యాలెన్స్ చేసుకుంటూ ఏవైతే బ్యాక్‌వర్డ్ ప్రాంతాలు ఉన్నాయో వాటికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశం తో ఈ ప్రభుత్వం ముందుకు పోతోందని తెలియచేస్తున్నాను. ఈ సందర్భంగా ఆలోచిస్తే కొన్ని ప్రాంతాలు కొన్నిసంవత్సరాలుగా నెగ్లెక్ట్ కాబడ్డాయి . దానికి కారణాలు ఆలోచించినప్పుడు కొన్ని చారిత్రాత్మక కారణాల వల్ల కొన్ని సాంఘిక కారణాల వల్ల

నెగ్లెక్ట్ కాబడ్డాయి. జియోగ్రాఫికల్ గా కొన్ని దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాలు రిసోర్సెస్ ఎక్కువగా లేకపోవడం వల్ల ఎకనమిక్‌గా డ్రైంథ లేకుండా కొన్నిప్రాంతాలు అభివృద్ధి కాలేదు. కొన్ని ప్రాంతాలు అడ్మినిస్ట్రేటివ్ కాన్‌సెన్‌ట్రేషన్ లేకపోవడం వల్ల అభివృద్ధి కాలేదు. కొన్ని ప్రాంతాలలో రాజకీయ కారణాల వల్ల అభివృద్ధి సరిగా చేసుకోలేకపోయాము ఈరోజు నేనెవర్ని బ్లేమ్ చేయడం లేదు. ఏ రాజకీయ పార్టీనో, ఏ వ్యక్తినో మీరు అభివృద్ధి చేయలేదు కాబట్టి అనే పరిస్థితి లేదు. మీరు ఒక మాట అంటేమేము వేరొకటి అంటే అసలు సమస్య డైవర్ట్ అయ్యే పరిస్థితి వస్తుంది. అందుకని మనమందరం పోస్ట్‌మార్టం చేయడం కాకుండా రాబోయే రోజుల్లో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేయాల? ఏ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో ఆలోచించాల్సినదిగా కోరుతున్నాను. ఆ సిద్ధాంతం ప్రకారం ఈ రాష్ట్రలో ఏ విధంగా అయితే తప్పులు .జరిగాయో, వాటిని సరిదిద్దుకుంటూ ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ చేసుకుంటూ బ్యాక్‌వర్డ్ ఏరియాలకు ప్రాధాన్యత ఎక్కువగా ఇచ్చి చేయాలని అనుకొంటున్నాము. చాలా మంది చాలా విషయాలు చెప్పారు. బ్యాక్‌వర్డ్ ఏరియాలను చూసినప్పుడు కొన్ని క్రైటేరియా లను చూసినప్పుడు బిలో ది పావర్టీ లైన్ క్రింద పాపులేషన్ చూసినప్పుడు 1987 నుంచి 1993 వరకు రూరల్ అండ్ అర్బన్ కలిపి 5 సంవత్సరాల ఫిగర్స్ తీసుకోవడం జరిగింది. అన్నిటికంటే అనంతపూర్‌లో 41.77 ఉ రోజు ఉంది. దాని తరువాత మహబూబ్‌నగర్ 41.61 ఉంది. శ్రీకాకుళం 41.04 ఉంది. దాని తరువాత వరంగల్ 39.64 ఉంది. దాని తరువాత విజయనగరం 34 99 శాతం ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- అంత పెద్ద డాక్యుమెంట్ మాకు ఇవ్వలేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- కొన్ని డాక్యుమెంట్స్ మీకు ఇచ్చాను. చాలా విషయాలు అందులో ఉన్నాయి. మీరు అనలైజ్ చేసి ఉంటే బాగుండేది. కాని మీరు చేయలేదని చెపుతున్నాను.

అధ్యక్ష్, ఎన్.సి. ఎస్.టి. జనాభా ఈ రోజు ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ , వెల్లూరులలో ఎక్కువగా ఉంది. లిటరసీ ప్రకారం చూసినప్పుడు చాలా తక్కువగా ఉండేవి మహబూబ్‌నగర్, మెదక్ , ఆదిలాబాద్, నిజామాబాద్, మరియు విజయనగరం.

ప్రయిమరీ స్కూల్స్ విషయంల చూస్తే బ్యాక్‌వర్డ్‌గా ఉన్న జిల్లాలు నిజామాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ నల్గొండ, మెదక్.

హైస్కూల్ విషయం ఆలోచిస్తే విశాఖపట్టణం, విజయ నగరం అనంతపూర్, శ్రీకాకుళం, అనంతపూర్,కర్నూలు, బ్యాక్‌వర్డ్‌గా ఉన్నాయి.

జూనియర్ కాలేజీల విషయం చూస్తే ఆదిలాబాద్, శ్రీకాకుళం, విజయనగరం, కర్నూలు, నిజామాబాద్ జిల్లాలు బ్యాక్‌వర్డ్‌గా ఉన్నాయి.

రూరల్ వాటర్ సప్లయి క్రింద నో సోర్స్ విలేజస్ తీసుకొంటే విశాఖపట్టణం.

విజయనగరం చిత్తూరు, కరీంనగర్, మహబూబ్‌నగర్ దీనికి కారణం ఎక్కువ హ్యాబిటేషన్స్ ఉండడం. ఆ విధంగా కొన్ని గ్రామాలకు నీరు ఇవ్వలేకపోవడం జరిగింది.

పంపు సెట్స్ ఎనర్జి విషయం చూస్తే విజయనగరం. అన్నిటికంటే ఎక్కువ బ్యాక్ వర్డ్‌గా ఉంది. శ్రీకాకుళం ఖమ్మం, ఆదిలాబాద్, రంగారెడ్డిలు ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీలో తక్కువగా ఉన్నాయి.

8.10 రా॥ రోడ్ల విషయంలో కర్నూలు, ఆదిలాబాద్ ఖమ్మం, ప్రకాశం, వరంగల్ వెనుకబడి ఉన్నాయి. The number of hospitals with lack of persons... విజయనగరం, ప్రకాశం, ఖమ్మం వరంగల్ ఉంది. డాక్టర్ల మొత్తం చూస్తే రంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాదు, నల్గొండ, ప్రకాశం ఈ విధంగా మనం చూసుకొన్నప్పుడు ఇంపార్టెంటు ఫ్యాక్టర్ మీటర్ను మనం చూసినప్పుడు కొన్ని జిల్లాలు బ్యాక్‌వర్డ్‌గా ఉన్నాయి. మహబూబ్ నగర్ అనంతపూర్, విజయనగరం ఇవి అన్నీ టాప్‌లో ఉన్నాయి. తరువాత మెదక్, ఆదిలాబాదు, నిజామాబాదు, కర్నూలు, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాలు వెనుకబడి ఉన్నాయని మీకు తెలియచేసుకుంటున్నాను. నేను ఇచ్చిన ఫిగర్సు అన్నీ ఉన్నాయి. విద్యాసాగరరావుగారు అవసరం వస్తే స్టడీ చేస్తారు. అవసరం కాకపోతే స్టడీ చేసే సమస్యే లేదు. మాట్లాడకుండా ఎవాయిడ్ చేస్తారు అది ఆయనకన్వీనియన్సు. కెనాల్సు విషయం. చూసినప్పుడు మెదక్, రంగారెడ్డి, వరంగల్ మహబూబ్‌నగర్, ఆదిలాబాదు, కడఎం, విజయనగరం ఇక్కడ కెనాల్సు ఇరిగేషన్‌లో చాలా లో ఉంది మెదక్, రంగారెడ్డి జిల్లాలో 768 హెక్టార్లు మాత్రమే ఇరిగేటు అవతుంది. ఎక్కడ చెక్ డ్యామ్స్ కట్టకుండా మొత్తం డ్రింకింగ్ వాటర్ హైద్రాబాదుకు తెప్పించుకుంటున్నామని మీకు తెలియ చేసుకుంటున్నాను.. దానిని డెవలప్‌మెంటుతో కాంపెన్‌జెట్ చేయవలసిన అవసరం ఉందని మీకు తెలియ చేసుకుంటున్నాను. మహబూబ్ నగర్ 6.202 హెక్టార్లు వరంగల్ 3,235 హెక్టార్లు ఆదిలాబాదు 17, 695 హెక్టార్లు, కడప 18,095 హెక్టార్లు విజయనగరం 33, 232 హెక్టార్లు ఉంది. వచ్చే ప్రాజెక్టు వస్తే అడిషనల్ ఆయకట్టు వస్తుంది. అందుకని తెలుగుదేశం ప్రభుత్వం ఈ బడ్జెటులో ఎస్ఆర్ఎస్పి క్రింది 108 కోట్లు పెట్టడం జరిగింది. ఎస్ఆర్ఎస్పి స్టేజి రెండు క్రింద 20 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.పాకాల మోడరైజేషన్‌కి 5 77 కోట్లు నాబార్డు ద్వారా పెట్టడం జరిగిందనిమీ ద్వారా తెలియచేసుకుంటున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టుకు బడ్జెటులో 18 కోట్ల రూపాయలు పెట్టాము. నాబార్డు క్రింద 26 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది మొత్తం ఇరిగేషన్ ప్రాజెక్టులు క్లియర్ చేయడానికి 100 కోట్లు రూపాయలు పెట్టాము. కొన్ని కొన్ని ప్రాజెక్టు 20,30 సంవత్సరాలు అయినా పూర్తి కాలేదని మాట్లాడుతున్నారు. ఒఇసిఎఫ్ క్రింద కెసి కెనాల్ మోడరనైజేషన్‌కు రాబోయే 3,4 సంవత్సరాలలో 500కోట్లు రూపాయలు ఖర్చు పెట్టాలని ఆలోచిస్తున్నామని మీకు తెలియ చేసుకుంటున్నాను. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు అయినా శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ 83 కోట్లు, తెలుగు గంగ ప్రాజెక్టుకు 100కోట్లు శ్రీశైలం లెఫ్ట బ్యాంకు కెనాల్‌కు 50 కోట్లు హంద్రీ నీవా, సుజల శ్రవంతికి 20 కోట్లు వెలుగోడు 10 కోట్లు గాలేరు నగరి ప్రాజెక్టుకు 25 కోట్లు రూపాయలు పెట్టడం జరిగింది. బడ్జెటులో మీకు చర్చలు జరుపుతారు సలహాలు ఇవ్వమని అంటున్నాము ఇంకా ఎక్కువ

డబ్బులు పెట్టాలని కొంతమంది చెప్పారు. రిసోర్సెస్ మెటిలైజ్ చేయండి ఇంకా ఎక్కువ పెట్టమని చాలామంది సలహా ఇచ్చారు. నేను అందరితోను ఏకీభవిస్తున్నాను. మనందరం కూడా డిటర్‌మినేషన్‌తో ముందుకు పోవలసిన అవసరం ఉంది. పురుషోత్తమరావుగారు మాట్లాడుతూ మా జిల్లాలో పనులు ఏమీ జరగడం లేదని చెప్పారు. వట్టిచాగు ప్రాజెక్టు 1977 లో స్టార్టు చేశారు. ఇటీవలనేనాబార్డు క్రింది 19.60 కోట్లు పెట్టాము. అదే మాదిరిగా గలిమల వాగు 1987లో స్టార్టు చేస్తే 26 కోట్లు ప్రాజెక్టు అయితే 13 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టారు. ఇప్పుడు 13.23 కోట్లు రూపాయలు పెట్టి పూర్తి చేస్తున్నాము. సాత్నాల ప్రాజక్టు 1976 లో స్టార్టు చేశారు. 25.27 కోట్లు రూపాయల ప్రాజెక్టు. ఇప్పుడు 10కోట్లు రూపాయలు ధగ్గర దగ్గర పెట్టి మొత్తం పూర్తి చేస్తున్నాము. ఈ మూడు ప్రాజక్టులకు టైము బౌండు ప్రోగ్రాము పెడుతున్నాము,. కొన్ని అయితే రేపు జూన్‌కి అయిపోతాయి. వచ్చే జూన్‌కి కొన్నికంప్లీట్ చేస్తున్నాము. నిజామాబాదు జిల్లాలో కొత్వానాల ప్రాజెక్టు 27 కోట్లు రూపాయలు. 1985 లో స్టార్టు అయింది. ఇప్పుడు 14 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి కంప్లీట్ చేస్తున్నాము. ఖమ్మం జిల్లాలో తాలివేరు 44 కోట్లు రూపాయల ప్రాజక్టు ఇపుడు 13 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పూర్తి చేస్తున్నాము. శ్రీకాకుళంలో వంశధార ప్రాజెక్టుకు 20 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. విజయనగరం జిల్లాలో వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెంగళరాయ సాగర్‌ని 1977లో స్టార్టు చేశారు. దీని ఖరీదు 48 కోట్లు రూపాయలు. ఇన్నినంవత్సరాలైన 24 కోట్లు రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. మా ప్రభుత్వం మారింది మీ ప్రభుత్వం వచ్చింది అందరం కలిసి 24 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. ఇప్పుడు 24 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి వచ్చే డిసెంబరులో కాని మార్చి / ఏప్రిల్‌లో కాని మొత్తం పూర్తి చేస్తున్నామని మీకు తెలియ చేసుకుంటున్నాను. అంధ్ర ప్రాజెక్టు 1983లో స్టార్టు అయినది. దీని ఖర్చు 54 కోట్ల రూపాయలు. ప్రభుత్వాలు మారినా 17 కోట్ల రూపాయలే ఖర్చు పెట్టారు. ఇప్పుడు 17కోట్లు రూపాయలు ఖర్చుపెడుతున్నాము. రాబోయేసంత్సర కాలంలోపూర్తి చేయబోతున్నామని మీకు తెలియ చేసుకొంటున్నాము. నేను కొన్ని గైడ్ లైన్సు క్రైటీరియా చెప్పాను. ఏ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టు ఉన్నాయో అవి అన్నీ కంప్లీట్ చేయిండి అక్కడ ప్రజానీకాన్ని పైకి తేవాలనే ఉద్దేశ్యంతో ఇవి అన్నీచేపడుతున్నామని నేను మీకు తెలియ చేసుకుంటున్నాను. అనంతపురం జిల్లాలో మద్దిలేరు ప్రాజెక్టు 1989లో స్టార్లు అయినది. దీని ఖరీదు 46 కోట్లు రూపాయలు ఇప్పటి వరకు పూర్తి కాలేదు. నాబార్డులో 23 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. మొదటిసారిగా టెండరు వేస్తె హైయస్టు టెండరు వస్తే క్యాన్సిల్ చేశాము.మళ్ళీ టెండర్సు పిలిచినప్పుడు 23శాతానికి పైనలైజ్ చేశాము. మూడు సార్లు పిలిచినా రావడం లేదు. నాబార్డులో డబ్బులు క్యాన్సిల్ అవుతాయని ఖర్చుపెట్టలేమనే ఉద్దేశంతో ఫైనలైజ్ చేశాము. దివాకరరెడ్డిగారు ఆ టైమ్‌లో మీరు కొటేషన్సు వేస్తే తప్పకుండా ప్రొటక్టివ్ ఇస్తాము, మీరు అక్కడ వేయాల్సింది. ఆల్టరేనేటివ్ లేకుంటేనే దానిని చేశామని నేను మీకు తెలియ చేసుకుంటున్నాను. బుగ్గవకం ప్రాజెక్టు 1985 లో స్టార్టు అయినది. దానిఖర్చు 35 కోట్లు రూపాయలు అయితే ఇప్పటికీ పూర్తి కాలేదు. ఇప్పుడు నాబార్డు క్రింద 17 కోట్ల రూపాయలు పెట్టి టైము బౌండు ప్రోగ్రాము ప్రకారం పూర్తి చేస్తున్నామని మీకు తెలియ

చేసుకొంటున్నాను. కర్నూలు జిల్లాలో వరదరాజుల స్వామి గుడి ఇప్పటికీ నాకు జ్ఞాపకం. ఒక పెద్ద ఆయన ఆ ప్రాజెక్టు పూర్తి అయితే తప్ప నాగడ్డం తీయనని ఎన్.టి ఆర్. గారి దగ్గర తిరగాడు. ఇప్పుడు మా దగ్గర తిరుగుతున్నాడు. 1985 లో అప్పుడు తెలుగుదేశం పార్టీ స్టార్టు చేసింది 10.5 కోట్ల రూపాయలు పెట్టి ఆ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తి చేస్తున్నాము. ఒక టైము బౌండు ప్రోగ్రామ్ పెట్టుకుని ప్రతి ఒకనెలామానిటర్ చేస్తూ ఆఫీసర్సును ఇన్ -ఛార్జ్‌గా పెట్టాము. క్లియర్‌కట్‌గా టార్గెటు పెట్టి పూర్తి చేయమన్నామని నేను మీకు తెలియ చేసుకుంటున్నాను. నేను ఇప్పుడు మాట్లాడుతుంటే కొంతమంది నిరుత్సాహపడుతూ ఇంతేనా పెట్టేది ఇంకా డబ్బుల్లేవా అని చాలా బాధపడే పరిస్థితిని చూశాను ఇది వాస్తవం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 10 సంవత్సరాలుగా చూస్తే ఏవిధంగా దిగజారిపోయిందో మీ అందరికి తెలుసునని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు మనం అంతా ఎక్సపెండిచర్ పెంచుకొన్నాము. రెవిన్యూ తగ్గిపోయింది. పెట్టే ఎక్స్‌పెండిచర్ అంతా ఆన్‌ప్రాడక్టు మీద ఖర్చు పెట్టుకొంటూ వచ్చాము. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ తగ్గిపోయింది. గడిచిన 10 సంవత్సరాలలో ఆదాయం కూడా తగ్గిపోయిందని నేను మీకు తెలియ చేసుకొంటున్నాను. ఈ రోజు అప్పులపైన వడ్డీ చూస్తే 1984-85 లో 153 కోట్లు ఉంటే 1996-97లో 2262 కోట్ల రూపాయలు అయినది.

8.20 రా॥ 1985- 86 లో మనం అప్పులు మీద కట్టిన ఇంట్రస్ట్ చూస్తే రూ. 153 కోట్లు. అది ఈవాడు 1996-97 లో రూ. 2,262 కోట్లు గా పెరిగింది. ఎన్నిసార్లు పెరిగిందో ఆలోచించండి. మన బడ్జెట్ అంతా కలిసి సుమారు రు. 3,500ల కోట్లుగా ఉంది. దీనిలో మనం పే చేస్తున్న వడ్డీచూస్తే రూ. 2,260 కోట్లు, అదేవిధంగా శాలరీస్, పెన్షన్స్ గాని 1984-85 లో చూస్తే రూ. 1,020 కోట్లు, 1996-97లో రూ 5.410 కోట్లు యూజర్ ఛార్జెస్ సొసైటీలో ఉంది. ఇవి పెరగలేదు. సబ్సిడీలు మాత్రం విపరీతంగా పెరిగిపోయాయి. డైరక్ట్ సబ్సిడీలు వచ్చి 1995-96 లో రూ. 1, 345 కోట్లు ఇన్‌డైరెక్ట్ సబ్సిడీలు రైస్ స్కీమ్ క్రింద కూడా ఎంతో ఖర్చుపెడుతున్నాము. రెండురూపాయల కిలో బియ్యం పై 1984-85 లో రూ. 137 కోట్లు ఖర్చు పెడితే 1995-96 కి 1,308 కోట్లు కర్చుపెట్టాము. చాలామంది ఆ రైస్‌కే ఇవ్వమంటున్నారు. రెండు రూపాయలు కిలో బియ్యం ప్రొహిబిషన్ పెట్టుకుంటే అభివృద్ధి గురించి మాట్లాడవలసనవి పనిలేదు. మనంఅసెంబ్లీకి రావలసిన పని లేదు. డబ్బులే లేవు కావబట్టి డిమాండ్స్ గురించి చర్చించవలసిన పని కూడా రాదు.

శ్రీ ఎమ్. కోదండరెడ్డి :- ఎలక్షన్స్‌కు ముందు ఈ విషయం గుర్తుకు రాలేదా ?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- ఎలక్షన్స్‌లో మేము చెప్పి ఉండవచ్చుగాని, ఇవి చెప్పకుండా పోయిన మీరు చేసిన పనులకు మీ కంటే ఎక్కువ సీట్లే గెల్చుకోగలము. 1985-86 లోఉన్నడెట్‌మొత్త ందు. 4,122 కోట్లు 1995- 96 లో రూ. 17. 372 కోట్లు పెరిగింది. ఇవి కాకుండా ఎ.పి.ఎస్.ఇ.బి 1995-96లో రూ. 1,125 కోట్లు డిఫిసిట్‌లో ఉంది. ఇప్పటికీ అప్పులు చూస్తే 2, 233 కోట్ల పే చెయ్యవలసి ఉంది. అగ్రికల్చరీకి పీరియడ్ అప్ టైమ్ డిమాండ్ పెరిగింది. 1985-86 లో 23.6 శాతం ఉంటే 1995-96 లో 50.87 శాతం కన్‌జరప్షన్ పెరిగింది. దీనిలోట్రాన్స్‌మిషన్ లాసెస్ కూడా ఉన్నాయి. దీనిని కూడ మనము లెక్క వేయలేకపోతున్నాము. రాబోయే రోజులలో మీటర్స్ పెడితే తప్ప వాస్తవ పరిస్థితులు

రావు. 5 ఏళ్ళలో ఇరిగేషన్‌పైన మనం ఖర్చుచేసినది కేవలం రూ. 250 కోట్లు మాత్రమే ఈరోజు శాంక్షన్ అయని ప్రాజెక్టులు మాత్రము రూ. 16.000 కోట్లు పెట్టాలి. ఇచ్చంపల్లి ప్రాజెక్టును తీసుకుంటే దీనివల్ల తెలంగాణాలోని చాలా జిల్లాలకు నీరు వచ్చే అవకాశం ఉంది.దానిని ప్రారంభించాలంటే చాలా డబ్బు ఖర్చు అవుతుంది. ఈ ప్రభుత్వం ఇచ్చంపల్లి ప్రాజెక్టును స్టార్ట్ చేయడం కోసం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలియ చేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు గురించి ఆలోచించినట్లయితే పెరిగిన వేల్యూ ప్రకారం అది రూ. 10.000 కోట్లు అవుతుంది. ఈ ప్రాజక్టులన్నీ చూస్తుంటే ఎన్నివేల కోట్లు అవుతాయో ఆలోచించండి ప్రాజెక్ట్‌పైన ఆదాయం చూస్తే మెయిన్‌టెనెన్స్ కూడా సరిపోవడం లేదు. ప్రతి సంవత్సరం రూ 60 కోట్లు వాటర్ ఛార్జ్ మీద వస్తుంది . అయితే నాన్-మెయిన్‌టెనెన్స్ గ్రాంట్‌కి రూ. 133 కోట్ల ఖర్చు పెడుతున్నాము. వచ్చే డబ్బులు - మెయిన్‌టెనెన్స్‌కు గాని. చిన్నచిన్నపనులు కోసంకాని సరిపోవడం లేదు. లిటరసీలో చూస్తే సౌత్ ఇండియాలోనే లోయస్ట్‌గా మనము ఉన్నాము. కేరళ ముందుగా, కర్ణాటక, తమిళనాడు, లోయెస్ట్‌గా మనము ఉన్నాము.రూ. 1900కోట్లుఎడ్యుకేషన్ మీద ఖర్చు పెడుతున్నాము. రూ. 1.610 కోట్లు గ్రాంట్ ఇన్‌ఎయిడ్ క్రింది ఇస్తున్నాము. పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్‌లో రూ. 3.260 కోట్లుఇన్‌వెస్ట్ చేశాము. ఇంత ఇన్‌వెస్ట్ చేస్తే నష్టాలు తప్ప లాభాలు రావడం లేదు. మెయిన్ టెనెన్స్ వచ్చే పరిస్థితి లేదు. అవన్నీ పిక్ అయిపోయాయి. ఆ ఉద్యోగులందరిని గవర్నమెంట్‌లోకి తీసుకోమని మీరే అడుగుతున్నారు. ఏవో కొన్ని తప్ప డైరీలు, స్పిన్నింగ్ మిల్స్‌మొదలైనవి లాసెస్‌లో నడుస్తున్నాయి. వెల్ఫేర్ ఎక్స్‌పెండిచర్ అయితే విపరీతంగా పెరిగింది. హౌజింగ్ మీద 435 శాతం పెరిగింది. రూ 390 కోట్ల మండి రూ. 2.269 కోట్లకు పెరిగింది. హౌసింగ్ మీద 435 శాతం పెరిగింది. ఒకప్పుడు చాలా తక్కువ ఉండేది రూ 227 కోట్లు ఈరోజు ఖర్చు పెడుతున్నాము. ఈ విదంగా ఆలోచిస్తే చాలా వరకు అన్నీ పెరగడం జరిగింది ఇన్‌కమ్ టాక్స్, కార్పొరేట్ టాక్స్, బేసిక్ ఎక్సైజ్ డ్యూటీ, కస్టమ్స్ డ్యూటీ వంటి ఆదాయం వచ్చే మార్గాలన్ని కేంద్రం వద్ద ఉన్నాయి. మనకుఉండేది సేల్స్ టాక్స్‌ఒక్కటే సేల్స్ టాక్స్. మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్, మైన్స్ సంబంధించిన 4 టాక్స్‌లే మేజర్‌గా ఆదాయం వచ్చే శాఖలు. సేల్స్ టాక్స్ మ్యాగ్జిమమ్ వెళ్లాము. ఇంతకంటే ఎక్కువపోతే ట్రేడ్‌డైవరన్ వచ్చే ప్రమాదముంది. అట్లా అయితే మన రాష్ట్రంలో కొనకుండా సి.ఎస్.టి. లు పెట్టుకొని ప్రక్క రాష్ట్రములలో కొంటారు. ఇండస్ట్రియలైజేషన్ విషయానికి వస్తే, కాంపిటీషన్ విపరీతంగా పెరిగిపోయింది. వేరే రాష్ట్రాలలో చూసినప్పుడు స్పెషల్ ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నారు. ఎబ్రాడ్ వెళ్ళిమీరు వచ్చి ఇండస్ట్రీస్ పెట్టమనికంపీట్ చేస్తున్నారు. టయోటా ఫ్యాక్టరీ వస్తుందంటే నేను కూడా ఢిల్లీ వెళ్ళి మా రాష్ట్రంలో పెట్టమని, అన్నివసతులు కల్పిస్తానని చెప్పాను. అయితే వస్తుందో రాదో తెలియదు. తమిళనాడుకు ఎగ్రికల్చర్ ఇన్‌కమ్ లేదు. ఇండస్ట్రియల్ ఇన్‌కమ్ మనకంటే ఎక్కువ వస్తుంది. కర్ణాటక మనలో 2/3 ఉంటుంది. వారు ప్లాన్ సైజ్ రూ. 4.250 కోట్లకు వెళ్లారు. ఇంత పెద్ద రాష్ట్రమై కూడా మనము అంత బడ్జెట్ పెట్టుకోలేక పోతున్నాము. టాక్స్ జి.డి.పి రేషియో చూస్తేపీరియడ్ ఆఫ్ టైమ్ డిమాండ్ తగ్గిపోయింది. 1985 - 86 లో 10.95 శాతం ఉంటే, 1995-96 నాటికి 8.81 శాతమునకు తగ్గింది. ఇదే కర్ణాటక 10.42 మండి

11.68 కి పెరిగింది. కర్ణాటకలో 8 8 శాతంనుండి 9 87 శాతానికి పెరిగింది రాజస్థాన్ 7.38 నుండి 9.10 కి పెరిగింది. మన రాష్ట్రంలో ఈ విధంగా టాక్సేషన్ పెరిగిపోవడం, ఆదాయం పెరిగిపోవటం, వెల్ఫేర్ ఎక్స్‌పెండిచర్ పెంచటం వలన ప్రాజెక్టులకు గాని సోషల్ సర్వీస్టెన్‌కు గాని , హెల్త్ మరియు ఎడ్యుకేషన్‌లకు గాని బడ్జెట్‌లో తగ్గించామని తెలియచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ గ్రోత్ రేటు 4.6 శాతం. ఆల్ ఇండియా లెవల్లో 5.2 శాతం. 6 ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్స్ అయిన హర్యానా, పంజాబ్. రాజస్థాన్, కర్ణాటక, మహారాష్ట్ర మొదలగు వాటిలో 6.8 శాతం దీనికి ఎవరిని నిందించను కాని మన రాష్ట్రం ఏవిధంగా వెనుకబడిపోతుందో అనటానికి ఈ ఫిగర్సే సాక్ష్యం అని మాత్రం చెప్పగలను

(అంతరాయం)

అందుకనే వెంకటరెడ్డిగారు చెప్పినట్లు మనము ఎంత మాట్లాడినా మన వద్ద డబ్బులు ఉంటే తప్ప ఏ పని చేయలేము. ఇది వాస్తవం వరల్డ్ బ్యాంక్ గురించి మాట్లాడుతున్నామన్నారు. చాలామంది వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్ గురించి ప్రస్తావించారు. నేను ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ ఇండియాకు వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు రావాలని అనుకొలేదు. కాని కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. ఎ.పి 3 ఎస్.ఆర్.బి.ఇసి. కి రూ. 1,806 కోట్లు ఎన్.ఆర్.ఎన్.పికి రూ.925 కోట్లు ఎస్. ఆర్.బి.సికి రూ. 881 కోట్లు రాయలసీమ మరియు తెలంగాణా మొత్తానికి కలిపి రూ. 1,806 కోట్లు స్టేట్ హైవేస్‌కి రూ 1,400ల కోట్లు పైక్లోన్ ప్రాజెక్ట్‌కి రూ 700 నుండి రూ. 8000 కోట్లు. రాష్ట్రంలో పావర్టీ ప్రాజెక్ట్ క్రింద రూ 665 కోట్లు కోదండరెడ్డి గారు అడిగిన కృష్ణా వాటర్ ప్రాజెక్టుకు రూ. 1,488కోట్లు అవసరం ఉంది. ఈ ప్రాజక్టులన్ని పెండింగ్‌లో ఉంటే కనీసం ఆంధ్ర రాష్ట్రానికి వారు వస్తే మొత్తం కూడా ఎక్స్‌పెయిన్ చేద్దామని తొందరగా క్లియర్ చేయమని అడుగుదామని అనుకుంటే వారు ఛరిస్సాకు పోవటం. కర్ణాటక. మహారాష్ట్రలు చూసుకుని ఢిల్లీకి వెళ్ళారు.నేను కూడా ఢిల్లీకి వెళ్లాను. నా కోసం కాదు. రాష్ట్రంకోసం వెళ్ళాను వాస్తవాలన్ని ప్రిపేర్ చేసుకుని వెళ్లాను డబ్బులిస్తే ప్రాజెక్టులన్నీ ఏవిధంగా కంప్లీట్ చేయగలుగుతారు. తిరిగి ఏవిధంగా డబ్బు పే చేయగలుగుతారుఅని అయన అడిగితే వాస్తవాలతో కూడా ఒక ప్రెజంటేషన్ ఇచ్చాను. మేము కూడా డెవలప్‌మెంట్‌ని పెంచుకుంటున్నామని వెల్ఫేర్ ఎక్స్‌పెండిచర్ తగ్గించుకుంటున్నామని.ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ కండిషన్ కూడా ఇంప్రూవ్ చేస్తున్నామని చెప్పాను. అది చెప్పిన తరువాతే సైక్లోన్ ప్రాజెక్టు కు వారు రూ 756 కోట్లు డబ్బు ఇస్తామన్నారు.

8.30 రాత్రి అది చెప్పిన తరువాతనే సైక్లోన్ ప్రాజెక్టుకు వచ్చారు. సుమారు 750 కోట్లు రూపాయలు ఇప్పుడు వచ్చే అవకాశముంది. అదేమాదిరిగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గాని, ఎ.పి.-3 గాని క్లియర్ చేసే అవకాశం వచ్చింది. హైవే ప్రాజెక్ట్ కూడా క్లియర్ చేస్తున్నారు ఆరోజు చాలామంది మాట్లాడినప్పుడు కొన్ని విషయాలు చెప్పారు. వరల్డ్ బ్యాంకు కండిషన్సు పెరుతుందన్నారు. ఒకసారి మనం ఆలోచిస్తే వరల్డ్ బ్యాంక్ కండిషన్స్ ఏమీ లేవు. మనం శ్వేత పత్రంలో ఏవిషయాలు చెప్పుకువ్నామో ఆ విషయాతే వరల్డ్ బ్యాంక్ చెప్పింది. మీరందరు కూడా ఓపెన్ మైండ్‌తో కూర్చుని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అనలైజ్ చేయగలిగితే మీకు కూడా

అవే ఐడియాలు వస్తాయి. రాజకీయాలు జొప్పింది మీరు ఏమి చేస్తారో మాకు తెలియదు. మీరేం చేసుకున్నా మాకు అనవసరం అంటే మాత్రం ఎవరూ ఏమీ చేయలేం ఇవి వాస్తవాలు. ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ ను ఎవరూ మార్చలేరు. మేము ఎనలైజ్ చేసినా. మీరు ఎనలైజ్ చెసినా. కామన్ మ్యాన్ ఎనలైజ్ చేసినా వరల్డ్ బ్యాంక్ ఎనలైజ్ చేసినా ఉన్న ఫగర్స్‌ను పెట్టుకొని చేస్తారు. అందుకే మీరు గాని కొన్ని స్ట్రక్చరల్ ఛేంజెస్ చేసుకోగలిగితే కొంత డబ్బు ఇస్తామన్నారు. ఎంప్లాయ్‌మెంటుకు గాని రోడ్ల అభివృద్ధికి గాని దేనికైనా ఖర్చుపెట్టుకోవచ్చన్నారు ఆయన చెప్పింది ఇప్పుడు నేను చెప్పాను. ప్రాజెక్టులకు గాకుండా ఇతరత్రా మూడు సంవత్సరాల్లో ఖర్చు పెట్టుకోగలిగితే ఎనిమిది వేల నుంచి తొమ్మిది వేల కోట్ల రూపాయలుఇస్తామని ముందుకు వచ్చారు. ఆ డబ్బు కూడా అడిగాను. మన కండిషన్స్ ప్రకారం ఇంతకుముందు వరల్డ్‌బ్యాంక్ కండిషన్స్ చూశాము. డబ్బు తెస్తున్నాం 100 శాతం 70 శాతం బెండర్లు పేస్తున్నాం ఆ డబ్బునంతా బెండర్స్‌కే ఖర్చు పెట్టే పరిస్థితి ఉంది గవూర్ గారు చెప్పినట్లు 50 మిలియన్ డాలర్లు జన్మభూమి కార్యక్రమానికి ఇవ్వమన్నాము. మొట్టమొదటి సారిగా వాళ్ళ నార్మ్స్ వదలుకొని జన్మభూమి కార్యక్రమానికి డబ్బు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. మీ గ్రామాలకు వెళ్లాం, అక్కడ చేసిన ఈకార్యక్రమం బాగుంది. కన్విన్స్ అయ్యాము అన్నారు మొదటిసారిగా వరల్డ్ బ్యాంకు ను కన్విన్స్ చేశాము అదేమాదిరిగా మిగిలిన డబ్బులు కూడా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుకుంటాము. రోడ్లపైన పెడతాము. ఎంప్లాయ్‌మెంటు జనరేషన్ కు పెట్టుకుంటామని చెబితే వాళ్ళు ఒప్పుకున్నారు మన కండిషన్స్‌కు ఎవరైనా డబ్బు ఇచ్చేటప్పుడు తిరిగి ఏ విధంగా ఇవ్వగలరని ఆలోచించి ఇస్తారు ఇక్కడ చాలామంది ఉన్నారు. ఎవరైనా లక్ష రూపాయలు ఇస్తారా అని నేను అడుగుతున్నాను వాజపేయి శక్తి ఉంటేనే ఇస్తారు అలాగే డబ్బు ఇచ్చేవారు ఎవరైనా సరే మన దగ్గర శక్తి చూస్తారు మనం చేయగలుగుతామనే ఉద్దేశంతోనే ప్రోగ్రామ్స్ మనకు వదిలి పెట్టారు

శ్రీ కె. బాపిరాజు :- శక్తి లేకపోయినా ఒక్కొక్కసారి క్యారెక్టర్‌ను చూసి కూడా ఇస్తారు

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు :- కరెక్ట్‌గా చెప్పారు ఈరోజు మన దగ్గర డబ్బు లేదని వరల్డ్ బ్యాంకుకు తెలుసు. బాపిరాజు గారు చెప్పినట్లు నమ్మకంతో నేను చేస్తాననే నమ్మకంతోనే ఇస్తున్నారు. ఆయన వొపెన్‌గా చెప్పారు. వరల్డ్‌బ్యాంక్ ప్రెసిడెంట్‌గాని ఎవరు వచ్చినా కూడా Andhra Government is capable of doing this . ముఖ్యంగా కన్విన్స్ అయ్యాము. ఇస్తామని చెప్పి ఫస్ట్ టైం వైస్ ప్రెసిడెంటును డైరెక్ట్‌గా పంపించారు ఒకటి రెండు నెలల్లో సైక్లోన్ ప్రాజెక్ట్‌ను క్లియర్ చేస్తారు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారు కూడా పస్ట్‌టైం వాషింగ్టన్ వెళ్లి క్లియర్ చేసుకొస్తే నేను డిల్లీలో కలిశాను తరువాత రెండు మూడు నెలల్లో క్లియర్‌చేశారు. ఇంతరవకు డైరెక్ట్‌గా ఒక రాష్ట్ర ప్రభుత్వానికి స్ట్రక్చరల్ చేంజెస్ కు డబ్బు ఇవ్వలేదు. ఏరాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఆర్థిక పరిస్థితిపై ఎప్పుడుకూడా వరల్డ్ బ్యాంక్ ఎనలైజ్ చేయలేదు. సెంట్రల్ గవర్నమెంటుకు మాత్రమే ఇస్తారు. పస్ట్‌టైం ఒక రాష్ట్రప్రభుత్వానికి స్ట్రక్చరల్ ఛేంజెస్ కోసం ఫెక్సిబిలిటీ ఇచ్చింది ఒక ఆంధ్రప్రదేశ్‌కే మీరు మెరిట్స్ డిస్కస్ చేయండి. మన మందరం డిస్కస్ చేద్దాం. డిస్కస్ చేసి ముందుకు పోదామని నేను తెలియచేస్తున్నాను.

ఈరోజు చాలమంది ఆవేదన చూపించారు. ప్రాజెక్టులు రావాలన్నారు. రోడ్లు రావాలన్నారు. వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. ఇవన్నీ అభివృద్ధి చేయాలంటే మాటలు కాదు. ఇంతకు ముందు అవన్నీ కట్టలు కట్టలు బీరువాలో ఉన్నాయి చూడమన్నారు. చూసినా కూడా మళ్ళీ కట్టలు కట్టి పెట్టవలసి వస్తుంది తప్ప డబ్బు లేకపోతే ఎవరూ ఏమీ చేయలేరు. డబ్బుంటే అన్ని పనులు చేసుకోవచ్చు.దీనికి కూడా అవకాశముంది. దయచేసి వరల్డ్‌బ్యాంక్ వరల్డ్ బ్యాంక్ అని హేళన చేయకుండా మన రిసోర్సెస్‌ను పెంచుకోవాలి. పది రూపాయలు తీసుకొచ్చి, ప్రొడక్టివిటీ చూపించి, తెచ్చిన డబ్బు ఒక్కరూపాయి కూడ దుర్వినియోగం కాకుండా రిసోర్సెస్‌ను పెంచుకొనేలా మిమ్మల్నిఆలోచించమని కోరుతున్నాను. చాలా సందర్భాలలో చెప్పాను. తెలుగుదేశం ప్రభుత్వం చాలా స్పష్టమైన నాలెడ్జితో ఉంది. అవగాహన ఉంది. డైరెక్షన్ ఉంది. అనుమానమొద్దు. అదరూ కలిసి పని చేయాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చెయాలనే ఉద్దేశంతో మేమున్నాము.

ఈరోజు మీరు చాలామంది మాట్లాడుతున్నప్పుడు చాలా విషయాలు చెప్పారు. బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌ని అభివృద్ధిచేయాలనీ, ఇంకా కొన్ని విషయాలు చెప్పారు. కొంతమంది కొన్నిఏరియాలలో రిసోర్సెస్ లేవని మాట్లాడారు. నేను ఒక్క విషయం చెబుతున్నాను. అయితే కొంతమంది అప్పుడప్పుడు అంటుంటారు. మేం మలేషియా గురించి మాట్లాడితే మలేషియా గురించి మాట్లాడుతున్నారంటారు.కొరియా గురించి మాట్లాడితే కొరియా గురించి మాట్లాడుతున్నారంటారు. సింగపూర్ గురించి మాట్లాడితే సింగపూర్ గురించి మాడ్లాడుతున్నారని అంటారు. ఒక్కసారి మీరు కూడా చూస్తే ఏవిధంగా ఆదేశాలు డెవలప్ అయ్యాయో తెలుస్తుంది. దీనిమీద ఒక పేపర్లో లెటర్స్ టుది ఎడిటర్‌లో ఒక ఆర్టికల్ కూడా వచ్చింది.- యం,.యల్.ఏ లుచూసి ఏంచేస్తారట, డబ్బు వేస్ట్ అని. అంటే మన మీద వారికి నమ్మకాలు లేవు. అంటే మనం చూసి నేర్చుకోకుండా ఏదో చేస్తామనే విధంగా రాయడం జరిగింది. ఆ దేశాలలో కూడా వనరులు లేవు. మలేషియా 20 సంవత్సరాల క్రిందట ఇండియా కంటే వెనుకబడి ఉంది. మన దగ్గర అప్పు తీసుకున్నారు. వాళ్లకు డెడికేషన్ ఉంది. డిటర్మినేషన్ ఉంది. హానెస్ట్ ఉంది. చేయాలనే తపన ఉంది. 15, 20 సంవత్సరాల్లో డెవలప్ చేశారు. ప్రజలను రెయిజ్ చేశారు. ఈరోజు అక్కడ రామెటీరియల్స్‌ను ఇంపార్ట్ చేసుకొని, మాన్యుఫ్యాక్చర్ చేసి మళ్ళీ పంపించి బ్రహ్మాండంగా డెవలప్ చేశారు.

ఇంతవరకు ఏదో తమాషాగా మాట్లాడుకున్నాం. దానిని వదిలిపెట్టితే, జన్మభూమి చూశారు. శ్రమదానం చూశారు. ప్రజలవద్ద పాలన చూశారు. రేపో మాపో వాటర్ రిసోర్సెస్ ప్రోగ్రాం పెట్టబోతున్నాం, సోషల్ ఆడిట్ పెట్టబోతున్నాం. నేను మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను పాత పద్ధతులు విడిచిపెట్టాలి. కొత్త ఆలోచనలు లేకపోతే అభివృద్ధి కాదు.కొన్ని ఉదాహరణలు తీసుకోండి. ఈ రోజు కోటేశ్వరులుగా పెద్ద పెద్ద ఎంప్లాయీస్‌ను క్రియేట్ చేసేవారు ఒకప్పుడు చాల చిన్నవారుగానో పేదవారుగానో పుట్టారు. 20 సంవత్సరాల్లో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందారు. రాష్ట్రంలో ఎన్నో వనరులున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వనరులు ఏ దేశంలో, ఎక్కడా లేవు. మలేషియాలో లేవు. సౌత్‌కొరియాలో లేవు. జపాన్‌లో లేవు. ఇన్ని వనరులు ఉన్నాకూడా నాయకత్వాన్ని డైరక్షన్‌ని ఇవ్వలేకపోయాము. అందరం కలిసి ఆ డైరక్షన్‌ను ఇద్దాం

మన నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోడానికి ముందుకు రావలసిన అవసరముంది. నేను ఇంకొక హామీ ఇస్తున్నాను. తెలగుదేశం పార్టీకి మెజారిటీ ఉంది మిత్రపక్షాలున్నారు. కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా 25, 26 మంది ఉన్నారు. నేను బలం గురించి మాట్లాడలేదు. అందరం కలిసి అభివృద్ధి చేయాలి. ఎవరు బాగా చేస్తే వారికి ఓట్లు వేస్తారు.నేను మీ అందరినీ కోరేది ఒక్కటే ఈ మూడు సంవత్సరాలు రాజకీయాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలకు అందరం కంకణం కట్టుకొని పని చేద్దాం. మీరందరూ ముందుకు రావలసిందిగా కోరుతున్నాను. కోదండరెడ్డిగారు మాట్లాడారు. ముత్యంరెడ్డి గారు ఒక మాట చెప్పారు. మనమందరం కూడా మండలాలను, నియోజక వర్గాలను, డివైడ్ చేసి ఎక్కడెక్కడ అభివృద్ధి జరగలేదో వార్స్ ఫిక్స్ చేసుకొని కొన్ని గైడ్‌లైన్స్ పెట్టుకొని ఆరు నెలలకొకసారి ఏం చేశాము. ఏ ప్రాంతం ఏవిధంగా అభివృద్ధి అయిందో ఆప్రెజల్ చేసుకుంటే ఏ ప్రాంతాలు బాగా వెనుకబడి ఉన్నాయి. ఎక్కడ వనరులు బాగున్నయి. ఎక్కడ అభివృద్ధి చేసుకుంటే ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవచ్చు ఇవన్నీ నిర్ణయించుకొని అభివృద్ధి చేద్దాం, దీనికోసం తెలుగుదేశం కంకణం కట్టుకొని చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలియ చేసుకుంటున్నాను.

8.40 రా॥ నేను మిమ్ములను అందరినీ కోరుతున్నాను. అందరం కలసి అభివృద్ధి కార్యక్రమాలలో బాగస్వాములం అవుదాము., ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోదాం. ఎప్పుడైనా సరే అభివృద్ధి జరగకపోతే రాష్ట్రంలో ఎప్పుడైనా ఫీలింగ్సు ఉంటాయి. సెంటిమెంట్సు ఉంటాయి. బాధలుంటాయి. అందులోనించి వయొలెన్స్ బాధలు వస్తున్నాయి. ఈరోజు ఎక్స్‌ట్రమిస్టును చూస్తున్నాం. ఇవుడే గవూర్‌గారు చెప్పారు. అదేమాదిరిగా వరదరాజులురెడ్డి గారు కూడా చెప్పారు. మాకు పని లేదని ఈ పని చేస్తున్నామని చెప్పారు. మేము మీకు పని కల్పిస్తాం పని చేసుకుందాం. అందరం కలుద్దాం.పేదరికాన్ని నిర్మూలిద్దాం. మనప్రాంతాన్ని మనం అభివృద్ధి చేసుకుందాం. కలసి ముందుకు రమ్మని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కలసి వస్తారని ఆశిస్తూ మీ అందరి దగ్గరసెలవు తీసుకుంటున్నాను. జై తెలుగుదేశం జైహింద్ జై జన్మభూమి

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి ప్రసంగం ఒక గంట విన్న తర్వాత, నిన్న అశోకగజపతిరాజు గారు బడ్జెట్ రిపై ఇచ్చారు. దాంట్లో మిగిలిపోయిన రిపై ఈరోజు ముఖ్యమంత్రిగారు పూర్తిచేసినట్లు కనిపిస్తోంది. వెనుకబడిన ప్రాంతాలగురించి చర్చ వుండదు సార్. అయితే దీని గురించి బిజినస్ అడ్వయిజర్ కమిటీలో మేము మీదృష్టికి తీసుకురావడం జరిగింది కాబట్టి చర్చ చేయాలి. తెలంగాణా ఇష్యూ గాని, రాయల సీమ ఇష్యూ గాని ఆంధ్ర ఇష్యూ గాని ఏదైనా మీరు జిల్లాల వారీగా డీటెయిల్స్ ఇస్తామని చెప్పారు. ఇపుడు తెలంగాణా ఎజిటేషన్ 1969 లో జరిగిన తర్వాత ఒక 6 పాయింట్ ప్రోగ్రాము తీసుకురావడం జరిగింది. దీని అమలు విషయంలోముఖ్యమంత్రి గారు ఏమి మాట్లాడలేదు. తర్వాత ఇచ్చంపల్లి ప్రాజెక్టు విషయంలో వారు ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ గోదావరి జలాలు చాలావరకు 40 నుండి 50 శాతం సముద్రంలో కలిసిపోవడం జరుగుతోంది. దీని గురించి ఒక న్యాయమూర్తిని నియమించి, మరి తెలంగాణా ప్రాంతాలలో నీరు వృధా కాకుండా వాటిని వినియెగించుకుంటే బాగుంటుందని మేము ముఖ్యమంత్రిగారికి

ఒక మెమోరండమ్ ఇవ్వడంకూడా జరిగింది దాని విషయం చెప్ప లేదు. ఇచ్చంపల్లి ప్రాజెక్కును త్వరగా పూర్తిచేస్తే బాగుంటుంది సార్ ఒక సంవత్సరం క్రిందట 1996 ఫిబ్రవరి మార్చిలలో వోట్ ఆన్ అకౌంట్ జరిగిన తర్వాత ఎట్టి పరిస్థితులలోను రెండు రూపాయల కిలో బియ్యం పత్సకుండా ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

(అంతరాయం)

సార్, మేము ముఖ్యమంత్రి ఇప్పటివరకు చెప్పింది విన్నాం మేము మాట్లాడితే వాళ్లకు ఎందుకు బాధసార్ ? రెండు రూపాయలకు కిలో బియ్యం ఏది ఏమయినా మేము అమలు చేస్తామని ముఖ్యమంత్రిగారు ఎన్నికలకు ముందు చెప్పడం జరిగింది. ఈరోజు అదే ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతున్నారంటే రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చినట్లయితే మనం అసెంబ్లీకి రాలేము, బడ్జెట్ విషయంలో చర్చించలేమని చెబుతున్నారు. సార్, ఈరోజు మాట్లాడిన మాటలు...

(అంతరాయం)

ఒక సంవత్సరం క్రిందట ఈ అసెంబ్లీలోనే పార్లమెంట్ ఎన్నికలకు ముందు రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు చెప్పడం జరిగింది. ఏది ఏమయినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో సంపూర్ణ మధ్య నిషేధం అమలు చేస్తామని చెప్పడం జరిగింది. ఇప్పుడు అమలుచేసే పరిస్థితి లేదని చెబితే అదిప్రజలను మోసం చేసినట్లు దగా చేసినట్లు కాదా అని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు ఒక సంవత్సరం తర్వాత ఆ మాటలు మీద నిలబడుతారని నమ్మకమేమిటి సార్? ఇపుడు మూడు రీజినల్స్‌లో మూడు డెలప్‌మెంట్ కమిటీలు పెట్టాలని మీద్వారా కోరడం జరిగింది సార్. ఎందుకంటే ఏప్రాంతానిక అన్యాయం జరిగినా, ఆ ప్రాంతానికి చెందిన రీజినల్ కమిటీలో ఇంతకు ముందున్నట్లు ఒకచైర్మన్ ఉంటే, దాని అభివృద్ధి గురించి ఆలోచించవచ్చని మీద్వారా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు మేము అక్కడ 80 కోట్లు ఇక్కడ 60 కోట్లు ఇచ్చామని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్ర వార్షిక ప్రణాళికలో రూ.1182 కోట్లు రెవెన్యూ లోటు చూపెట్టడం జరిగింది. రూ. 562 కోట్లు బడ్జెట్‌లో లోటు చూపెట్టడం జరిగింది. ఎక్కడు నుంచి ముఖ్యమంత్రి గారు డబ్బులు ఇస్తారో ? ప్రపంచం బ్యాంకు ఇస్తేనేతప్ప. జన్మభూమి కార్యక్రమం ప్రజలకు వద్దకు పాలన అన్ని ప్రాజెక్కులకు ప్రపంచ బ్యాంకునుంచి డబ్బులు తెస్తామని చెప్పడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కూడా ప్రపంచ బ్యాంకు నుంచి డబ్బులు తెస్తామని చెప్పడం జరిగింది

(అంతరాయం)

ఘమ్ములను మాట్లాడనీయక పోతే ఎలా సార్ ? ఇప్పటిదాకామేము గమ్మున ఉన్నాం గదా సార్ ఉన్నది ఉన్నట్లుగ ఆమాట్లాడితే ఎందుకు సార్ వాళ్ళకు బాధ ? మసిపూసి మారేడు కాయ చేసినట్లు చెబుతున్నారు ఎవరు నమ్ముతారు సార్. జై జన్మభూమి. జై తెలుగుదేశం అని

చెప్పుకుంటూ పోతే ఎవరు నమ్ముతారు సార్? ఏదైనా కొత్త పార్టీపెట్టాలని ఉద్దేశ్యం ఉందా? ముఖ్యమంత్రిగారు చెప్పిన దాంట్లో ఈమూడు రీజియన్స్‌కు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాల గురించి వారు ఏమీ చెప్పలేదు సార్ వారు మాట్లాడే మాటలు మోసం. దగా తప్ప ఏమీ లేదు. రీజినల్‌డెవలప్ మెంట్ కమిటీలు వేస్తారా లేదా? అసు సూత్రాల పధకం అమలు చేస్తారా? ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఎపుడు మొదలు పెడుతారు? ఈ విషయాల్నింటికి జవాబు చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను

శ్రీ వంకా సత్యనారాయణ :- అధ్యక్షా. ఈరోజు చర్చంతా ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలనే సమస్య మీద కొనసాగించాం.

ఈ సందర్భంలో ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఎన్నో అవకాశాలున్నాయని మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఒక్క విషయం బడ్జెట్ లో ఈ వెనుకబడిన ప్రాంతాలకు కేటాయించిన డబ్బును సక్రమంగా వాటాకి ఉపయోగిస్తారా? ఈ డబ్బును వేరే వాటికి మళ్లించకుండా చూస్తారా? కేటాయించి కోట్ల రూపాయలను ఈ ప్రాంతాల అభివృద్ధికి ముందు చెప్పిన ప్రకారం ఖర్చు పెడతారా? పీటన్నింట్ గ్యారంటీస్ ఏమిటి?

టెండర్ల విషయంలో వాళ్ళంతా ఒక రింగ్‌గా ఏర్పడి డబ్బును కాజేస్తున్నారని దాని అరికడతామని అన్నారు. అదే విధంగా లంచగొండి విధానం వల్ల ఉడబ్బు ఖర్చు కావడంలో అక్రమాలు జరుగుతున్నాయి. ఈ లంచగొండితనాన్ని అరికట్టడానికి. కేటాయించిన డబ్బును ఈ మూడు రీజియన్‌లలో వెనుకబడిన ప్రాంతాలకు ఖర్చుపెట్టడానికి ఏదైనా సిస్టమ్ ఇంట్రడ్యూస్ చేస్తారా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు సుదీర్ఘమయిన ప్రసంగంలో ప్రపంచబ్యాంకు వగైరా గురించి చెప్పారు. దీనిని అరచేతిలో స్వర్గమని నేను అనను కాని అభివృద్ధికోసం ధైర్యం చేస్తున్నారు. అందులో ధైర్యంచేసి కొన్ని పనులు చేస్తున్నమాట నేను కాదనడంలేదు. అయ్యా, మనం రెండు వేల సంవత్సరంలోకి పోతున్నాం. ఎస్.ఎల్.బి.సి చాలా కీలకమయినది. దీనివల్ల తెలంగాణా ప్రాంతంలో మూడు లక్షల ఎకరాలుసేద్యం అయ్యే అవకాశం ఉంది. 50 కోట్ల రూపాయలు కేటాయించి రెండు వేల సంవత్సరం నాటికి పూర్తి చేస్తారా? అదేవిధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది. రెండువేల తర్వాత వంద కిలోమీటర్లు కాలువ త్రవ్వినట్లయితే, వరంగల్.ఖమ్మం. నల్గొండ. జిల్లాలో ఇంకా మూడు లక్షల ఎకరాలు సేద్యంకావడానికి అవకాశం ఉంది. వాటిని గురించి ఒక్కమాట చెప్పరు. మీరు వనరులను సమకూర్చడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు చాలా సంతోషం. మనకు ఇలాంటి వనరులున్నాయి. సమకూర్చుకోవాలి. ఎస్.ఎల్ బి.సి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కోసం ఒక టైమ్ బౌండు పెడతామని అంటున్నారు సంతోషమే.

8.50 రా॥ కానిదీనిమీద స్పష్టమైన వివరణ ఇవ్వాలనీ. ఇది అమలు జరగడానికి చట్టబద్ధమైన ఏదో ఒకరకమైన మార్గాన్ని ఆలోచించాలనీ వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి మాటలవరకు చెప్పడం మాత్రమే కాకుండా ఆచరణలోఅమలు జరిగేట్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను దీనికి ముఖ్యమంత్రిగారు వివరణ ఇవ్వాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు బాగా స్టడీ చేసి సుదీర్ఘమైన ఉపన్యాసాన్ని ఇవ్వడం జరిగింది. బహుశా భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రిగారు ఇలాంటి బ్రహ్మాండమైన స్పీచ్ ఇవ్వరు. ఇది ఎందుకు చెప్పుతున్నానంటే వచ్చే మూడు సంవత్సరాలకు అందరం కలిసి మెలిసి పని చేద్దామంటున్నారు. ప్రతిపక్షాలతో సహా అందరం కలిసి పని చేయాలంటూ చివరికి మాత్రం జై తెలుగుదేశం అంటే మేము ఏమి అనుకోవాలి?

(సభలో నవ్వులు)

వారికి దక్కిన స్థానాలన్నింటిని ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టుకుని మిగతా వాటిని జాయింట్ ఎకౌంట్‌లో పెట్టుకోవాలన్న ప్రయత్నం తప్ప వేరేకాదు. . ఏమైనప్పటికి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన డాక్యుమెంట్‌ను మేం చదివి అందులోని పారపాట్లను ఎత్తి చూపడంలేదు. అశోక్‌గజపతిరాజుగారు కాన్‌సెంట్రేషన్ చేయలేదన్న ఆలోచన కాదు కాని ముఖ్యమంత్రిగారు ఇంకా సమర్థంతంగా చదవగలుగుతారు. వారి ప్రక్కనే చాలా సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆఫీసర్స్ ఉన్నారు కాబట్టి వారికి ఎక్కువ సమాచారం ఉంది. మా వెనుక మా పార్టీకి చెందిన మెంబర్స్ ఎంతమంది ఉన్నప్పటికి ముఖ్యమంత్రిగారు ప్రతిసారీ ఢిల్లీకి వెళ్ళడాన్ని దృష్టిలో పెట్టుకొని వారు మాట్లాడుతున్నారు. వారు జ్ఞాపకం చేస్తున్నారు. అదర్‌వైజ్ వి ఆర్ వెరీ నెగ్లిజబుల్ హియర్. ముఖ్యమంత్రిగారికిక ఢిల్లీఆలోచన ఉంటుంది కాబట్టి ప్రతిసారీ ఆలోచన చేస్తున్నారని నాకు అర్థమై పోయింది. ఇకపోతే విజయనగరం శ్రీకాకుళం, నిజామాబాద్ జిల్లాలలో పురుషుల కన్నా మహిళల జనాభా ఎక్కువగా ఉంది. అందుకు మహిళలను అభివనందించవలసిన అవసరం ఉంది. ఇలా ఎందుకు చెపుతున్నానంటే మహిళలు పుట్టిన తరువాత అత్యాచారాలకూ అవమానాలకూ గురి కావడమే కాదు. అసలు తల్లిగర్భంలో ఉన్నపుడే మహిళల్ని అణచివేసే ప్రవృత్తి మొత్తం దేశవ్యాప్తంగా ఉన్నపరిస్థితులలో ఈమూడు జిల్లాలలో సమర్థవంతంగా మహిళలు మెజారిటీని సాధించడం సంతోషించవలసినవిషయం అన్ని జిల్లాలలో కూడా మహిళలు పురుషుల జనాభాలో 50 , 50 శాతం ఉండాలని కోరుకుంటున్నాం.

ఇకపోతే పరిశ్రమలు విషయానికి వస్తే ముఖ్యమంత్రిగారు పరిశ్రమల గురించి చెప్పలేదు. వెనుకబడిన ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. కాని పరిశ్రమలలో పెట్టుబడులకు సంబంధించిన కేటాయింపులు లేవు. నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. లిటరసీ గురించి గాని ఇనిస్టిట్యూషన్స్ గురించి గానీ, అదేవిధంగా ఫ్యాక్టరీస్ మరియు వర్కర్స్ గురించి స్పష్టం చెప్పలేదు.

శ్రీఎన్.చంద్రబాబు నాయుడు :- నంబర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అండ్ వర్కర్స్ అంధ్రప్రదేశ్ అని క్లియర్‌గా చెప్పాం.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :- ఎన్ని వందల కోట్ల రూపాయలుఏఏ ప్రాంతాలలో పెట్టాలని ఉంది ? వాట్ ఎబౌట్ ఇండస్ట్రియలైజేషన్. ఫ్యాక్టరీస్‌కూ, ఇండస్ట్రియలైజేషన్ కూడా

తేడా ఉంది. ఏమైనప్పటికి ఒక ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని లెక్కలు చూపిస్తున్నాయి. మనం మూడు ప్రాంతాల్నీ అభివృద్ధి చేసుకోవాలన్న ధ్యేయంతో ఉన్నాం. అందులో భేధాభిప్రాయం లేదు. అయితే ఏ రీజన్ వెనుకబడి ఉందని ఏ విధంగానిర్ధారిస్తారు? ఏనుకబడిన ప్రాంతంగా ఒక ప్రాంతాన్ని గుర్తించడానికి మండలాన్ని ప్రాతిపదికగా తీసుకొంటారా లెక రీజయన్‌ను ప్రాతిపదికగా తీసు కొంటారా అన్న విషయంలో ఒక అవగాహనకు రావలసిన అవసరం ఉంది. ఇంత సుదీర్ఘ చర్చల తరువాత కూడా ఏ ప్రాంతం వెనుకబడి ఉంది అంటే మొత్తం పుస్తకం చూపించాలే తప్ప ముఖ్యమంత్రిగారు గానీ, అధికారులుగానీ ఒక అవగాహనకు రాలేని పరిస్థితి ఉంది. కాబట్టి దీనికి ఒక కమిటీని నిర్ణయం చేయండి. మీరు కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నారు. హైటెక్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు కాని అసలు వెనుకబాటుతనాన్నిఎ ప్రాతిపదికగా నిర్ణయిస్తారు జిల్లా ప్రాతిపదికగానో లేక ప్రాంతం ప్రాతిపదికనా అనే విషయంలో ఒక నిర్ణయానికి రావాలని నాసలహా. ఇకపోతే మా ప్రాంతానికి అన్యాయం జరుగుతొందని పొలిటికల్ రిహెబిలిటేషన్ గురించి అనేకసార్లు చర్చలు వస్తున్నాయి. కాబట్టి మాటి మాటికీ ఆలోచించి చర్చలు రాకుండా ఉండేందుకు తెలంగాణాకు సంబంధించి జంటల్‌మెన్ ఎగ్రిమెంట్ లేక 6 పాయింట్ ఫార్ములాలో పేర్కొన్న అంశాలను గురించి అధ్యయనం చేసి విశ్లేశించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. ఎందుకంటే తెంగాణా ప్రాంతంలో సెవిన్యూ చట్టాలు వేరే ఉన్నాయి.. ఇలా తెలంగాణాను ఆంధ్ర ప్రాంతాన్ని విడదీసే పద్ధతిలో చాలా చట్టాలు ఉన్నాయి., టెనెన్సీ చట్టాలుగానీ. మనీ లెండర్స్ ఇలా అనేక చట్టాలు వెపు వేరుగా కాకుండా అన్ని ప్రాంతాలలో ఒకే విధంగా ఉండేట్లు కాంప్రెహెన్సివ్ చట్టాలు రూపొందించవలసిన అవసరం ఉంది. చివరిగా నెనుమనవిచేసే విషయం ఏమిటంటే మన రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు రెండు ప్రాంతాలలోనడుస్తున్నాయి. అందువల్ల విశాఖపట్నంలో సమ్మర్ సెషన్ గానీ, వింటర్ సెషన్‌గానీ నడిచే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి. చినమల్లయ్యయ :-అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చంపల్లి గురించి చెప్పారు. దానిని త్వరగా ప్రారంభించాలని మనవి చేస్తున్నాను. అందుకు వారిని అభినందిస్తున్నాను. ఇక శ్రీరాంసాగర్‌కు సంబంధించిన వరదల కాలువ పనులుచేయడానికి శంఖుస్థాపన చేయబడి 45 మాసాలు అయిపోయింది అయితే 4 గ్రామాలలోని ప్రజలు అడ్డు తగులుతున్నందున శ్రీరాంసాగర్ వరద కాలువ వరదలో కొట్టుకు పోయేట్టు చేస్తున్నారు. దానికి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ప్రయత్నంచేస్తారా లేదా అనేది చెప్పాలి. ముఖ్యమంత్రిగారు సమదృష్టిలో వెనుకబడిన అన్ని ప్రాంతాల అభివృద్ధికి మండల వారీగా కార్యక్రమాలు చేస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను అదేవిధంగా ఇండ్లు. ఇండ్ల స్థలాల కేటాయింపులో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎక్కువ సంఖ్యలో ఇచ్చేట్లు చూడాలి. లేకుండా జిల్లాలలో నియోజక వర్గాల వారీగా పంచుకొంటే వ్యతిరేకత వస్తుంటే ఆ విధంగా జరగకుండా చూడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఇవన్నీడిమాండ్స్‌పై మాట్లేడటప్పుడు మాట్లాడండి.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- అధ్యక్షా, మేమెంతో ఊహించాం. మేము ప్రభుత్వం దృష్టికి తెచ్చిన అంశాలకు సంబంధించి ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటుందనుకున్నాం కాని ప్రభుత్వం స్పందించలేదు. మేము విద్యా విషయంలో తెలంగాణాకు అన్యాయం జరిగిందని చెప్పాం

మిస్టర్ స్పీకర్ :- క్లారిఫికేషన్ అడగండి

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి :- మేము నిరసన కూడా తెలుపుకోవద్దా? మెడికల్ అండ్ హెల్త్ వియంలో తెలంగాణాలో ఉన్న హాస్పిటల్స్ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తెచ్చాం, అదేవిధంగా పోచంపాడు ఫెజ్ - 1 ఫేజ్ - 2, నిజామాబాదులోని ఫుడ్ ఫో కెనాల్, జూరాల ప్రాజెక్టు, బిమా ప్రాజెక్టు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ ఇచ్చంపల్లి ప్రాజెక్టు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ వెట్టేంపాడు ఇలా 37 మీడియం ప్రాజక్టుల గురించి చెప్పాం. దానికి ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు సరైన సమాధానం ఇవ్వలేదు తెలంగాణా ప్రజలను అవమానపరుస్తున్నట్లు అపహాస్యం చెస్తూ్లు దీనిని తెలంగాణా ప్రజలు క్షమించరని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తే ప్రభుత్వం వైఖరి పట్ల తెలంగాణా ప్రజల తరపున నిసనను తెలియ చేస్తూ నేను, శ్రీ వై. కిష్టా రెడ్డిగారు, శ్రీ పి. పురుషోత్తమరావుగారుసభనుంచి వాకౌట్ చేస్తున్నాం.

(ఈ సందర్భంలో శ్రీ ఆర్ దామోదర్ రెడ్డి , శ్రీ వై కిష్టారెడ్డి మరియు శ్రీ పి పురుషోత్తమరావు గార్లు సభనుంచి వాకౌట్ చేసారు)

రా. 9 00 శ్రీ గాడె వెంకటరెడ్డి :- ప్రపంచ బ్యాంకు సహాయం గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు ఈ ప్రపంచ బ్యాంకుకు సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వం 30 శాతం పట్టుకుని 70 శాతం రాష్ట్రాలకు ఇస్తున్నది. ఇంటరెస్టు వచ్చేటప్పటికి ఇతర దేశాలకు సంబంధించి చాలా తక్కువగా ఉంటుంది కేంద్రప్రభుత్వం మనకు ఇంటరెస్టు ఎంత ? తరువాత లోన్ తీసుకోవడానికి గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఏక్సెప్టు చేయాలి. ఫైనాన్స్ మినిష్టరుగారు ఏక్సెప్టు చేయాలి లాస్టు టైమ్ కొంత పర్సెంటు వారు పెట్టుకున్నారు. ఇంటరెస్టులో డిఫరెన్సు ఉన్నది, నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్‌లో మాట్లాడిన సమస్యలను దీనిని కూడా పరిష్కారం చేయడానికి పూనుకుంటారా? వారు ఇచ్చే సహాయం కంటేముందు మీరు ఖర్చు చేయాలి ప్రపంచ సహాయానికి ఎవిధమైన చర్యలు తీసుకోబోతున్నారు నేను. రిసోర్సె'బీకు సాల్యూషన్ చెప్పాలని అడుగుతున్నాను. కాని, రాష్ట్ర శాసనసభలో జై తెలుగదేశం అనడం ఎంతవరకు ఔచిత్యమో ఆలోచించాలని కూడా స్పీకరుగారికి కూడా మనవి చేస్తున్నాను.

Sri Asaduddin Owaisi - Mr.Speaker , Sir, I request that three points have to be calrified. Under this Six Points Formula at least upto the first gazetted post the locals should be apoointed but that has not been followed. There is a blatant breach of that. Anothe r thing is for Hyderabad there is no drinkihg water. For the last 25 years various

Governments have come and promised. This is the Capital City of Our State. I want to know how and when this project will be finished. The State Government is providing water to Chennai. Whether the Government is going to establish Regional Development Board? Lastly, there is so-called organisation which is inflamating the situation. Through you, I submit that something should come out from theGovernment, Otherwise. the coming months of June and July will be very hot for them.

శ్రీ టి. జీవన్ రెడ్డి :- ముఖ్యంగా ,తెలంగాణా ప్రాంత పరిరక్షణకు సంబంధించినటువంటి సిక్సు పాయింటు ఫార్ములా గురించి ముఖ్యమంత్రిగారు ఏమీ చెప్పలేదు. తెలంగాణా ప్రాంతం పరిరక్షణ గురించి ఏర్పాటు చెయవలసిన తెలంగాణ రీజినల్ డెవలప్‌మెంటు బోర్డు గురించి వారు ఏర్పాటు చేస్తారని మనవి చేస్తూ వ్రాసి యిస్తున్నాను. (వ్రాసిన కాగితాన్ని స్పీకరుగారికి పంపించారు) దానితో పాటు తెలంగాణా ప్రాంతం విద్యలో పూర్తిగా వెనుకబడి ఉంది. ఈ మాట ఎందుకు చెబుతున్నాను అంటే అధ్యక్ష. డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు లేవు డిగ్రీ కాలేజీలు తెంగాణా లో 107 శాతం నియోజకవర్గాలలో ఉంటే కేవలం 47 మాత్రమే డిగ్రీ జూనియర్ కళాశాలలు ఉన్నాయి ప్రతి జిల్లాలో నియోజకవర్గంలో డిగ్రీకళాశాల లేదు. ఈ విద్యాసంవత్సరం ఆరంభంలో ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రిగారు చర్య తీసుకుంటారా? ఈ ప్రభుత్వం ఇచ్చిన నోట్ ప్రకారం విద్యుచ్ఛక్తి విషయంలో తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ వినియోగానికి కారణం ఏమిటంటే తెలంగాణా ప్రాంతంలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండడం వల్ల పంపుసెట్ల ద్వారా వినియోగం చేస్తున్నారు. విద్యుదుత్పత్తి ప్రతిపాదనల్ని మేజర్ ప్రాజెక్టులు గాని.చిన్నవి గాని తెలంగాణా ప్రాంతంలో ప్రతిపాదించడంలేదు. తెలంగాణాలో ప్రతిపాదించిన విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు కేవలం 1743 మె.వా ఉత్పత్తి చేస్తే ఇతర ప్రాంతంలో 7,477 మె వ ఉత్పత్తిచేసే పరిస్థితి ఉన్నది. దయచేసి, మీరువిద్యుచ్ఛక్తి వినియోగం ఎక్కడ అయితే ఎక్కువగా ఉన్నదో అక్కడ ప్రాజెక్టులను ఏర్పాటు చేయండి. తెలంగాణాలో కొల్ ఎవెలిబిలిటి ఎక్కువగా ఉన్నది. అక్కడ ప్రాజెక్టులను పెట్టండి. అంతేగాని కేవలం రామగుండం. కొత్తగూండెం మినహా ఎక్కడకూడా థర్మల్ ప్రాజెక్టును తెలంగాణాలో ప్రతిపాదించడం లేదు. వెంటనే సిక్సుపాయింటు ఫార్ములాను అమలు చేయాలి. రీజినల్ డెవలప్‌మెంట్ బోర్డులను వేయాలి. ఎక్కడెక్కడ అయితే నియోజకవర్గాలలో డిగ్రీ కళాశాలలు లేవో అక్కడ ఏఆర్పాటు చేయాలి పవర్ ప్రాజెక్టు గురించి ఖచ్చితమైన ఎస్యూరెన్సు ఇవ్వాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (ముఖ్యమంత్రి) :- చాలామంది సభ్యులు కొన్ని విషయాలను మళ్ళీ లేవనెత్తారు. ఇచ్చంపల్లి విషయంస్పష్టంగా చెప్పాను. ఇంటర్‌స్టేట్ డిస్‌ప్యూట్ ఉన్నది ఎంత హైటు పెరుతున్నారు. అనే విషయం మీద డిస్‌ప్యూట్ ఉన్నది హైటు తగ్గిస్తే మనం కట్టుకోడానికి అవకాశం ఉన్నది. అది కూడా ఎగ్జామ్ చేసుకోవచ్చు. ఆదేమాదిరిగా 15 లక్షలు ఖర్చుచేసి ఇంకాలిఫ్ట్ ఇరిగేషన్ ఎంతవరకు లిఫ్ట్ చేయగలిగితే

అది కూడా ఫైడీ చేయాలి అనుకుంటున్నాము. సిక్సుపాయింటు ఫార్ములా గురించి చాలామంది మాట్లాడారు. దాని గురించి ఎక్కడా డిస్‌ప్యూట్ లేదు. కోర్టులో ఉన్నది తప్ప ఈరోజువరకు ఏమీ లేదు. మొత్తం ఇన్‌ఫరమేషన్ అవెలెబుల్‌గా ఉంది. స్పెసిఫిక్‌గా ఉండే మాట్లాడుదాము దయచేసి, గవర్నమెంటుతో కోపరేట్ చేయండి ? అనుమానాలు ఉంటే చెప్పండి? ఏ ఆర్ ప్రిపేర్డ్ టు క్లారిఫై. రీజినల్ కమిటీస్ గురించి అడుగుతున్నారు కొంతమంది మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఇంకొ విషయం విద్యాసాగరరావుగారు చెప్పారు. జిల్లా వారిగా , మండలవారీగా ఎసెస్‌చేసుకుని. ఏ ఆంతంలో అయితే బాకువార్డ్‌గా ఉన్నయో వాటిని క్రెటేరియాగా పెట్టుకోవాలి . మీరందరు చెప్పండి ? ఆల్ పార్టీ లీడర్సును పిలిచి మనం కూర్చుని నిర్ణయం తీసుకుందాము. ఏమి చేస్తామో రెవ్యూ చేసుకుందాము. దాని ప్రకారంగా అభివృద్ధి చేస్తాము. అన్ని విషయాలు ఇచ్చాము. ఇంకా ఇన్‌ఫర్‌మేషన్ కావాలంటే ఇన్‌పర్‌మేషన్ ఇచ్చి నచ్చచెపుతాము. అందరికీ నచ్చ చెప్పవచ్చును గాని జనార్ధన్ రెడ్డి గారిని మాత్రం మెప్పించలేం. నావల్ల సాధ్యమయ్యె పని కాదు 'రామాయణం అంతా విని రాముడికి సీత ఏమి కావాలని ' అనే మాదిరిగా ఉన్నది తప్ప పట్టడం లేదు రెండు రూపాయలకిలో బియ్యం గురించి మాట్లాడారు

(ఇంటరప్షన్స్)

శ్రీ పి జనార్ధన్ రెడ్డి :- అ రామాయణం వారు చెప్పిందే కదాసార్ నాకు చెబుతున్నారు.

(అంతరాయం)

9.10 రా॥ శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- రామాయణం మేము చెప్పాము అంతి విని రాముడికి సీత ఏమవుతుంది అన్నటులగా ఉంది. ఈరోజు ఆలోచిస్తే రు 190కిలో బియ్యం ఇస్తామని రు. 3.50 6 నెలలు ఇచ్చారు. ఆవిషయం వారు మరచిపోతున్నారు ఎప్పుడు కూడా ప్రజల అభిమానం కోసం ఒక డైనమిక్ సిట్యేయేషన్‌లో కొన్ని డిసిషన్స్ తీసుకొవాల్సిన అవసరం ఉంది ఏదో 5 సంవత్సరాల క్రిందట తీసుకున్నాము కాబట్టి అవే పాలో అవుతాము డిషీసన్స్ మార్చే పని లేదంటే ఈ సభా అవసరం లేదు. ఆలోచించే పని లేదు. ఇవన్నీ ఉండవు. రాష్ట్రం ఇంట్రస్ట్ కోసం రాష్ట్ర ప్రయోజనాలు ప్రజల ప్రయోజనాలు కాపాడడం కోసం రాష్ట్రాభివృద్ధికి గానుఅవసరమయితే కరిన నిర్ణయాలు తీసుకుంటాము ఇంతకుముందు బోడేపూడి వెంకటేశ్వరావుగారు మాట్లాడుతూ టాక్సేషన్ గురించి అన్నారు. ఉదయమే చెప్పాను. ఏ ముఖ్యమంత్రి చెప్పని విధంగా చెప్పాను ఎవరయితే దొంగ కరెంటు వాడతారో, వారిని ఖచ్చితంగా శిక్షిస్తామని చెప్పాను కొన్ని కొన్నికరిన నిర్ణయాలయినా, చెడ్డపేరొచ్చినా ముందుకు పోవలసిన అవసరం ఉంది 95 శాతం ప్రజలంతా మనతో ఉన్నారు. వారికి మంచి పరిపాలన కావాలని, అవినీతి పరుల మీద చర్య తీసుకోవాలని అంటున్నారు. అటువంటి వారు ఒకటి, రెండు శాతం ఉంటారు. వారి కోసం ఇతరులుసాక్రిఫైజ్ చేయవలసిన అవసరం లేదు. భయపడే సమస్యా లేదు అందరి వద్దఉన్న సమాచారాన్ని

ఇవ్వమనండి. కరినంగా చర్యలు తీసుకొడానికి నేను వెనుకడడం లేదు టాక్స్ ఎగ్గొట్టేవారు గాని దొగతనంగా కరెంటును వాడినవారుగాని ఆటువంటివారి మీద చర్యల తీసుకుంటాను రీజనల్ కమిటీల గురించి అడిగారు రీజనల్ కమిటీల అవసరం లెదు. ఎందుకంటే ఒకేవేళ ఇచ్చినా కాంగ్రెస్‌వారికి పదవులు రావు మావారికే వస్తాయి అవసరంలెని పదవుల క్రియేట్ చేసి ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటొంది ఇంకా అడిషనల్‌గా ఖర్చవుతుంది ఆ డబ్బును ఒక చిన్న కాలువలకో, దాన్ని డెవలప్ చేయడానికోవినియోగిస్తే బాగుంటుంది

(అంతరాయం)

వారి పార్టీలో ఇంటికో నాయకుడు ఉండడు ఎవరియకే ఉన్నామె మాకు కలెక్టివ్ లీడర్‌షిప్ ఉంటుంది. డెమాక్రటిక్‌గా ఫంక్షన్ చేస్తాము. దాని గురించి అనుమానం అవసరం లేదు. ...

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- మన డెమాక్రసీ గురించి ప్రజలకు తెలుసు

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :-ప్రజలకు తెలుసు కాబట్టే జై ఎలక్షన్‌లో మిమ్ములను అక్కడ కూర్చునేనటట్లు చేసారు. మమ్ములను ఇక్కడ కూర్చునేటట్లు చేశారు ఎప్పుడూ అదే శాశ్వతంగా ఉంటుంది దాని గురించి బాధ అవసరం లేదు

(అంతరాయం)

డెమాక్రటిక్‌గా ఆరోజే చెప్పాము మా నాయకుడిగా ఎన్ టి రామారావుగారిని కొన్ని పరిస్థితులలో మేము అందరం ఎం.ఎల్ఏలుగా ఎన్నుకున్నాం. 5 సంవత్సరాల్లో ముగ్గురు ముఖ్యమంత్రులను వీరు ఢిల్లీ నుంచి ఎన్నుకున్నారు ఎమాత్రం ఇది లేకుండా వారు మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

వెంకటరెడ్డిగారు వారు అంటున్నారు, నేను గౌరవించి ఊరుకున్నాను నేను ఏవిదంగా మాట్లాడుతున్నానో వీరుఏవిధంగా మాట్లాడుతున్నారో ఎవరు ప్రొవోక్ చేస్తున్నారో బాపిరాజుగారే చెప్పాలి నేను కాదు.వంకా సత్యనారాయణగారు మాట్లాడుతూ టెండర్స్ విషయంలో కరప్షన్ గురించి చెప్పారు. టెండర్స్‌లో ఇంతకుముందు ఉంటే డిఫెక్టివ్ సిస్టమ్‌ని స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాము. 25 శాతం అంటే ఎక్సెస్ ఎవరు చేసినా ఇవ్వడం లేదు ఆటొమ్యాటిక్‌గా క్యాన్సిల్ చేయమంటున్నాము. 25.50 శాతం మైనస్ అయినా ఇవ్వవద్దని చెబుతున్నాము వీటన్నింటికిక సంబంధించి గైడ్‌లైన్స్ తయారు చేసాము. మళ్ళీ వీరికి ఒకసారి చూపించి ఫైనలైజ్ చేస్తాము పాత సిస్టంను మార్చి కరప్షన్‌లో స్కోప్ లేనటువంటి సిస్టంలో ముందుకు పొతున్నాము బోడే పూడివారు చెబుతున్నారు. 2000 సంవత్సరం వస్తుంది. మీరు ఏమి చేస్తున్నారు అని అన్నారు. ఎస్ఎల్.బి సి గాని, ఎస్ఎస్,ఆర్. ఎస్.పి కాని మిగిలిన ప్రాజెక్ట్స్‌కి రు 1,800 కోట్లు వరల్డ్ బ్యాంక్ సహాయంతో చేయాలి. ఎస్ ఆర్. ఎస్.పి ఎస్ ఆర్ బి.సికి రు 900 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. మనం ఖర్చుపెట్టగలిగితే 3 సంవత్సరాల్లో డబ్బులు వస్తాయి దానికక మన శక్త ఎంత

ఉంటే అంత ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంటుంది మన రిసోర్సెస్ మనము మొబలైజ్ చేద్దాము వరల్డ్ బ్యాంక్ నుండి తెచ్చుకుందాము. అందరూ కూడా తమ తమ నియోజక వర్గాలలోనిలబడి పనులు చేయించండి డబ్బులు ఖర్చుపెడతాము ఒక రూపాయి పెడితే ఐదు రూపాయలు పనులు కావాలి. దీనిలోకొన్ని నిర్ణయాలు తీసుకోవాలి అది తప్పదని మనవి చేస్తున్నాను వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ ఒకటన్నారు వరల్డ్‌బ్యాంక్ డబ్బులు ఇచ్చినా మనం కొంత డబ్బులు పెట్టాలని అన్నారు వారు రు 8,000 కోట్లు ఇచ్చినా 30శాతం మనం పెట్టాలంటె రు. 3,000 కోట్లు మనం మొబిలైజ్ చేయాలి. దెనికయినా సరే కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది వెంకటరెడ్డిగారు ఇంకో మాట అన్నారు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఈ అసెంబ్లీలో ఎన్నో సందర్భాల్లో కఠిన నిర్ణయం, కఠిన నిర్ణయమని కఠోరంగా అంటున్నారు అది ఏదో ఖచ్చితంగా చెప్పండి అయిపోతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- కఠిన నిర్ణయం కాదు కఠిన నిర్ణయాలని చెప్పాను. రిబొబైడ్‌గా చెబుతున్నాను. వారి ఉద్దేశం ఒకటే ఉన్నట్లు నాకనిపిస్తుంది. అది కాదు. చాలా తీసుకోవాలి. దానిలా సందేహం లేదు. డైరెక్ట్ లెండింగ్ గురించి కూడా వెంటకరెడ్డిగారు ప్రస్తావించారు వాస్తవం కూడా 70:30 ప్రపోర్షనేట్ ప్రకారం వస్తుంది అదేవిధంగా డైరెక్ట్‌గా కూడా అడుగుతున్నాము. కాని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రిన్సిపుల్ ఒప్పుకోవడం లేదు. ఎస్.డి.సి మీటింగ్‌లో కూడా మాట్లాడాను అయిన కూడా ఒప్పుకోలేదు. మనవారిని లెక్కచూడమన్నాను. ఒకవేళ డైరెక్ట్‌గా లెండింగ్ చేసుకున్నట్లయితే ఏమయినా తక్కువకి వస్తుందా అని అంటె పారెన్ ఫ్లక్చుయేషన్స్ డాలర్ ఫ్లక్చుయేషన్ అన్నీ చూస్తే ఇంకా ఎక్కువ పడుతుంది. ఈ 70:30 కి వారు ఇచ్చె వడ్డీరేటు చూసినట్లయితే ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది అయినా డైరెక్ట్‌గా ఇవ్వమంటున్నాము. మనకు ఇస్తారన్న రు 8,000 కోట్లకి సెంట్రల్ గవర్నమెంట్ అబ్జక్షన్ చేయడం లేదు. నిన్ననే చిదంబరం. ప్రధానమంత్రిమాట్లాడారు. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ వారితొ పర్సనల్‌గా ఆంధ్రప్రదేశ్ చాలా బాగా పనిచేస్తోంది. మేము కన్వెన్స్ అయ్యాము. మేము రు 8,000కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఫైనాన్స్ మినిస్టర్ వరల్డ్‌బ్యాంక్ ప్రసిడెంట్ చెప్పారు. ఆయన నాకు చెప్పారు. డబ్బులు రావడానికి అగ్రీ అయ్యారు. దీనిలా ఆమత్రం ఆలోచించుకుని చేయాలి. నేను మాట్లాడి తెలియచేస్తాను. ఇక టాక్సేషన్ ఎవేషన్ రిసోర్సెస్ విషయలా చాలా క్లియర్‌గా ఉన్నాము. ఎక్కడెక్కడ మొబిలైజ్ చేయాలా నిన్న చెప్పాను సేల్స్‌టాక్స్‌లో హై ఎస్ట్ కలెక్ట్ చేస్తున్నాము మోటార్ వెహికల్ టాక్స్‌లా ఆల్‌ఇండియాలా హైఎస్ట్ ఉన్నాము. మైన్స్ విషయంలో అందరి సలహాలు కావాలి. వీరందరితొ మాట్లాడతాను ఇంకా ఆదాయం రావడానికిగాను ఏమి ఏమి చర్యలు ఉన్నాయో అవన్నీ తీసుకుంటామని చెబుతున్నాను విద్యాసాగరరావుగారు ఒక మాట అన్నారు. ఎవరెవరు ఏ ఏ కళ్లతొ చూస్తే అదే కనబడుతుంది. వేరే విషయంలో కనబడవు. వారు మొత్తం వెదికి వెదికి ఒకె సమాచారం చెప్పారు. మహిళలు నిజామాబాద్.

శ్రీకాకుళం, విజయనగరంలో ఎక్కువగా ఉన్నారని అన్నారు. దీనిని బట్టి ఆయన ఏ దృష్టితో చూస్తున్నారుస్పష్టమవుతుంది.

(అంతరాయం)

నేను కొన్ని విషయాలు ఇందాకే క్లారిపై చేసాను ఈరోజు ఇన్‌ఫర్‌మేషన్ డిబేట్స్ అడిగారు .ఆల్‌పార్టీ లీడర్స్ ఏవిధంగా ఇవ్వమంటే, ఆ విధంగా ప్యూచర్‌లో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను సభ్యులొకరు విశాఖపట్టణంలో అసెంబ్లీ పెట్టమన్నారు ఇప్పుడే ఆర్థిక పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది విశాఖపట్టణంలో ఇంకో అసెంబ్లీ పెట్టించిన తరువాత రేపు కరీంనగర్‌లో పెట్టమని అంటే అప్పుడు చాలా సమస్యలు ఉత్పన్నమవుతాయి కాబట్టి హైదరాబాదులో నే బాగుంది కన్వీనియంట్‌గా ఉంది. చినమల్లయ్యగారు ఎస్.ఆర్.ఎస్ పని పూర్తి చేయాలని అన్నారు. ఇంతకుముందే చెప్పాను వరల్డ్ బ్యాంక్ ఏయిడ్ వస్తే ఫస్ట్ ఫేజ్ పూర్తవుతుంది ఫేజ్ 2 కూడా అయిపోతుంది. ఫుడ్ ప్లో కెనాల్ మాత్రం మన సొంత డబ్బులతో చేసుకోవాలి దానిమీద కూడా కాన్‌సన్‌ట్రేట్ చేస్తామని తెలియచేస్తున్నాను కొంత మంది ఇప్పుడు కూడా బయటకువెళ్ళారు దానికి గాను కొంత బాధాకరంగా ఉంది ప్రతిసారి రాజకీయ దృష్టితో చేస్తున్నారని నాకు ఒకసారి అనిపిస్తుంది దామోదరరెడ్డిగారు మూడు ప్రశ్నలు అడిగారు. వారడిగిన దానికి సమాధానం చెబుదామని అనుకునే లోపు అంతలో చెబితే ఎక్కడ కన్వెన్స్ అవుతామోనని అంతుముందే పుస్తకాలు పట్టుకుని వెళ్ళిపోయారు ఎది ఏమయినా వారి కోసం కాకుండా రాష్ట్ర ప్రజలకు తెలియ చేయాలి. ఈరోజు ఈ రాష్ట్రంలో ఎ బ్యాక్‌వర్డ్ ప్రాంతమయినా తప్పకుండా అభివృద్ధి చేసి తీరవలసిన బాధ్యత మన మీద ఉంది తెలుగుదేశం పార్టీ పరంగా నేను వీరందికి విత్ ప్లెడ్ హామీఇస్తున్నాను తప్పకుండా బ్యాక్‌వర్డ్ ప్రాంతాలకు కట్టుబడి పని చేస్తామని స్పష్టంగా తెలియచేస్తున్నాను రాజకీయంగా, ఇంకోపని చేస్తే ఏమి మాట్లాడను. వారు తిట్టినా, ఏమి మాట్లాడినా అందులో మంచి విషయాలుంటే స్వీకరిస్తాము. పనికి లేకపోతే వదిలేసి మా పని మేము చెస్తాము తప్ప వారిని ద్వేషించె పని లేదని దామోదరరెడ్డిగారికి , మిత్రులకు తెలియచేస్తున్నాను వారు మాట్లాడుతూ ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడారు మహబూబ్‌నగర్‌లో ప్రాజెక్టులన్నీ ఎక్కువగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. చేస్తామని తెలియచేస్తున్నాను ఒవైసీగారు డ్రింకింగ్ వాటర్‌రీజనల్ డెవలప్‌మెంట్ బోర్డ్ గురించి చెప్పారు దీనిలో సమస్య లేదు జూలై ఆగస్టునెలలో నీటి సమస్య అన్నారు. అలా ఏమీ రాదు. తెలుగుదేశం పార్టీ వచ్చినప్పట్ నుంచి ప్రతిరోజూ నీరు విడుదల చేస్తున్నాము అదేమాదిరిగా దేవుడు కరుణిస్తే అలా మూడు సంవత్సరాలు ఇవ్వడమే కాకుండా పర్మనెంట్‌గా ప్రతి రోజూ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని తెలియచెస్తున్నాను

9.20 రా॥ ఇకపోతే సిక్సు పాయింట్ ఫార్ములా పెద్ద సమస్య కాదు. నేను ముందుగా క్లారిపై చేశాను. జీవన్‌రెడ్డి గారు మాట్లాడుతూ పవర్ ప్రాజెక్టుల గురించి చెప్పారు. ఈరోజు కె.టి.పి.ఎస్ చూస్తే 500మెగావాట్లు అడిషనల్‌గా పోతున్నాం 250 మెగావాట్లు మార్చికి వస్తుంది. 250 మెగావాట్లు డిసెంబరుకి ప్లాను చేస్తున్నాం బి.పి ఎల్ అయితే రామగుండలో

500 మెగావాట్లతో పైనలైజు అయింది ఈ ప్రాంతాలలో ఇవన్నీ వస్తాయి. తర్వాత, అ నియోజకవర్గాలలో రిప్రజెంటెషన్ రావాలనే ఉద్దేశంతో ఐ టి.ఐ కాలేజిలను అన్ని ప్రాంతాలల ప్రతి ఒక్క నియోజకవర్గంలో మినిమమ్ ఒకటి ఇవ్వాలని నిర్ణయం తీసుకుంటున్నాం. విధంగా ఇస్తున్నాం ఏ నియోజకవర్గంలోరాలెదో ఆ నియోజక వర్గం నుంచి అప్లికేష పిలిపిస్తున్నాం. ఆ నియోజకవర్గంలో ఇచ్చాకనే వేరేనియోజకవర్గంలో ఇస్తామని మీకు తెలిం చేసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి :- అవి గవర్నమెంటువా ? ప్రైవేటువా?

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు :- ఏదైనా కావచ్చు, ప్రైవేటైనా, గరవ్నమెంటుదైం అన్ని నియోజక వర్గాలలో వస్తాయి. ఏదైనా, రీజినల్ యింబేలన్స్ గాని, బ్యాక్‌వర్డ్ గా ఉంచే గవర్నమెంటు ఇస్తాం. ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రభుత్వం బాధ్యత హయ్యరు ఎడ్యుకేష గాని టెక్నికల్ ఎడ్యుకేషను గాని పెంచవలసిన అవసరం ఉంది. మనం వెనకబడి ఉన్నాం వైనా మంచి దాతలు వచ్చి బ్యాక్‌వర్డ్ ఏరియాలలో కాలేజీలు పెడితే ఫస్టు ప్రిఫరెన్సు ఇస్తా, అందుకనే నల్గొండ లొ ఇంజనీరింగ్ కాలేజీ ఇస్తున్నాం రంగారెడ్డికి ఒకటి: కరీం నగర్‌క ఒకటి ఇచ్చాం. ప్రతి ఒక్కటీ రాజకీయం చేయాలంటే దానికి సమాధానంలేదు. నేను ఒక్కమా తెలియచేసు కుంటున్నాను అన్ని వెనుకబడిన ప్రాంతాలనూ అభివృద్ధి చేస్తామని అన్ని అభివృద్ధి కర్యాక్రమాలలో మీరు కూడా పాలుపంచుకోవాలనీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr.Speaker :- The House is adjourned to meet again at 9.00 AM tomorrow.

(The House then adjourned at 9.25 pm to meet again at 9.00 am on Thursday the 27th Febraury, 1997)

4.	ప్రకటన :	63
	వ్యవసాయరంగానికి విద్యుచ్ఛక్తి సరఫరా గురించి	
5	సభా కార్యక్రమము	79
6.	లఘుచర్చ :	89
	రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై	

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."